# ప్రజావిముక్తి

విషయ సూచిక


1. రష్యా దురాక్రణ యుద్ధం
2. అమరుల చరిత్ర
3. సింగరేణి
4. డాక్టర్ సలహా
5. సామ్రాజ్యవాద వ్యతిరేక దినం
6. పోరాట వార్తలు



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు), తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార పత్రిక

సంపుటి: 7 సంచిక: 1 జనవరి-ఏప్రిల్, 2022






సిలింగేర్ పోలీస్ క్యాంపుకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసీ ప్రజలు



తుమ్మిడిహెట్టి వద్ద ప్రయాణం చేస్తున్న ప్రజలు



వినతి పత్రాన్ని అందిస్తున్న ఏఎన్ఎంలు



కలెక్టర్ వాహనాన్ని అడ్డుకుంటున్న విద్యార్థులు



సచివాలయాన్ని ముట్టడించిన ఉపాధ్యాయులు



జర్ఖండ్‌లో సీఆర్‌పీఎఫ్ క్యాంపుకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న గిరిజనులు

# ఉక్రెయిన్ పై రష్యా దురాక్రమణ యుద్ధాన్ని ఖండించండి!

## రష్యా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉక్రెయిన్‌ను పావుగా వాడుకుంటూ యుద్ధానికి కారణమైన అమెరికా, యూరోపియన్ యూనియన్ (నాటో) సామ్రాజ్యవాదుల కుట్రలను బట్టబయలు చేయండి!!

సామ్రాజ్యవాదులు సృష్టించిన మహమ్మారి కరోనా ప్రపంచ దేశాలలో కోట్లాది మంది ప్రజల ప్రాణాలను బలి తీసుకుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదేలు పరిచి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేసింది. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లుగా సామ్రాజ్యవాద దేశాలైన రష్యా, అమెరికా ఉక్రెయిన్ దేశంపై తమ ఆధిపత్యం కోసం యుద్ధాన్ని సృష్టించాయి. సామ్రాజ్యవాదం ఒక సవాల్ పరిష్కారం కాకముందే మరో పెను సవాలైన యుద్ధాన్ని, సంక్షోభాన్ని ప్రపంచ ప్రజలపై మోపింది.

20వ శతాబ్దపు చివరి కాలంలో అమెరికా ప్రపంచ దేశాలను తన ఆధీనంలో పెట్టుకుంటూ ఆధిపత్య రాజ్యంగా, సామ్రాజ్యవాద అగ్రరాజ్యంగా ఎదిగింది. గత కొన్ని సంవత్సరాలుగా అగ్రరాజ్య హోదాను కోల్పోయిన అమెరికా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మీద తన ఆధిపత్యం దెబ్బతింటున్న కొద్దీ దానికి ఊతమివ్వడానికి తన భారీ యుద్ధ యంత్రాన్ని అమలులో పెడుతున్నది. సామ్రాజ్యవాదం దేశాల భూభాగాలను ఆక్రమించుకోవడమేకాక అక్కడి పాలనా యంత్రాంగాన్నీ, ఆర్థికవ్యవస్థనూ తన అవసరాలకు తగ్గట్టుగా మార్చుకుంటుంది.

1991లో సోవియట్ యూనియన్ 15 రిపబ్లిక్స్‌గా విడిపోయి ప్రత్యేక దేశాలుగా ఏర్పడాయి. వాటిలో ఉక్రెయిన్ కూడా ఉంది. 1991లో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తరువాత, ఏకధృవ ప్రపంచంలో అమెరికా సామ్రాజ్యవాద గుత్తాధిపత్యాన్ని స్థాపించాలని అమెరికా పాలక వర్గాలు నిర్ణయించాయి. భవిష్యత్తులో ఎలాంటి అంతర్జాతీయ పోటీ తలెత్తకుండా ఉండడానికే ముందుగా రష్యాను బలహీనపరచడం, యూరో ఆసియాలో దాన్నొక అసమర్థ శక్తిగా తయారు చేయడం కోసం తూర్పు దిశగా నాటోను విస్తరించడమనేది ప్రధాన సాధనంగా ఉంది.

రష్యాకు చిట్టచివరిగా ఉక్రెయిన్ దేశం ఉంది. 2008లో ఉక్రెయిన్‌కు నాటోలో సభ్యత్వం ఇస్తామంటూ అమెరికా, యూరోపియన్ యూనియన్ ముందుకొచ్చింది. ఉక్రెయిన్ నాటోలో భాగమైతే రష్యాకి పక్కలో బల్లెంగా మారవచ్చునని అమెరికా వ్యూహం. అమెరికా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఆధిపత్యం ఊగిసలాడటంతో రష్యాపై, చైనాపై తీవ్రమైన ఆంక్షలను విధిస్తుంది. రష్యాకు దగ్గరలో ఉన్న దేశాలపై అధిపత్యం కోసం అమెరికా తాపత్రయ పడుతున్నది. 2015 నుండి ఉక్రెయిన్



సైనిక బలగాలకు అమెరికా శిక్షణ ఇస్తూ వచ్చింది. రష్యాతో ఘర్షణ సృష్టించేందుకే కోట్లాది డాలర్ల విలువ చేసే ఆయుధాలను, మందుగుండు సామాగ్రిని ఉక్రెయిన్ దేశానికి ఎగుమతి చేస్తుంది. ఉక్రెయిన్‌లో అమెరికా నెలకొల్పిన నాజీ ప్రభుత్వం రష్యన్‌లకు ప్రతికూలంగా మారింది. నాటోలో చేరాలన్న లక్ష్యాన్ని ఉక్రెయిన్ కొత్త ప్రభుత్వం రాజ్యాంగంలో పొందుపరిచింది. దీంతో రష్యా ఉక్రెయిన్‌కు నాటోలో చేరొద్దని చెప్పింది. కానీ ఉక్రెయిన్ మాత్రం నాటో చేరడానికి ప్రయత్నం చేసింది. దీంతో రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ప్రకటించి యుద్ధానికి దిగింది. ప్రస్తుతం నాటోలో 30 దేశాలు ఉన్నాయి. సామ్రాజ్యవాదుల మధ్య పోటీ ఫలితమే ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణ గల కారణం. ఉక్రెయిన్‌పై రష్యా దాడి తర్వాత అమెరికా నాయకత్వం యూరోపియన్ యూనియన్ కలిసి రష్యాపై కఠిన ఆంక్షలు విధించారు.

ఉక్రెయిన్‌లో జెలెనిస్కీ నాయకత్వంలో పాలక వర్గాలు నాజీ పరిపాలనను నెలకోల్పి రష్యా జాతి ప్రజలను, ఇతర మైనార్టీలను, కమ్యూనిస్టులను, ప్రజాస్వామికవాదులను తీవ్రంగా అణచివేస్తున్నారు. ఈ పాలక ముఠా అమెరికా, యూరోపియన్ యూనియన్ (నాటో) తో కలిసి దేశంలో జాత్యాంహంకార విధానాలను అనుసరిస్తున్నది. రష్యా సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా వీరితో అంట కాగుతున్నది. ప్రస్థుత యుద్ధానికి ఈ నాజీ పరిపాలకులు కూడ ఒక కారణమే. ఉక్రెయిన్ ప్రజలు ఎలాంటి యుద్ధాన్ని కోరుకోవడం లేదు.

ఉక్రెయిన్‌లోని డోనేట్స్క్, లుహన్స్క్ ప్రాంతాలను స్వతంత్ర దేశాలుగా ప్రకటించిన రష్యా ఉక్రెయిన్ పై దాడి ప్రారంభించింది. ఉక్రెయిన్‌లో నెల రోజులకు పైగా నగరాలపై, గ్రామాలపై రష్యా చేస్తున్న దురాక్రమణ యుద్ధం రోజు రోజు పెరిగిపోతుంది.

పాఠశాలలు, హాస్పిటల్స్, నివాస భవనాలు ఇంకా శరణార్థులు తలదాచుకుంటున్న శిబిరాలపై రష్యా విమానాలు గగనతలం పై నుండి బాంబుల వర్షం కురిపిస్తూ ఉక్రెయిన్ ప్రజల జీవితాలను ఛిద్రం చేస్తున్నది. ప్రతి 5 సెకన్లకు ఒక బాంబుతో నగరాలను నేలమట్టం చేస్తున్నది. ఈ దాడిలో ఇప్పటికీ 2500 మందికి పైగానే అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఖ్య రోజు రోజు పెరుగుతుంది. ఉక్రెయిన్ దేశ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తూ ఒక్కొక్క నగరాన్ని స్వాధీనం చేసుకుంటూ రష్యా విధ్వంసాన్ని సృష్టిస్తుంది. ఎక్కడ చూసిన శవాలు గుట్టలు గుట్టలుగా కనిపిస్తున్నాయి. ఈ యుద్ధ తీవ్రతను తట్టుకోలేక 35 లక్షల సంఖ్యలో ఉక్రెయిన్ ప్రజలు శరణార్థులుగా ఇతర దేశాలలో తలదాచుకోవడానికి వలసలు పోయారు. ఇప్పటికీ వలస కొనసాగుతూనే ఉంది.

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నెత్తుటిలో ఈదుతూ, ఉన్మాదిగా, సంస్కృతిని, మానవత్వాన్ని ధ్వంసం చేస్తూ తమ ఆధిపత్యం కోసం అతి భయంకరమైన యుద్ధం చేస్తున్నాడు. రష్యా దేశంలో ప్రజలు పుతిన్‌కి వ్యతిరేకంగా, ఉక్రెయిన్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ ప్లకార్డులతో నిరసనలు తెలుపుతున్నారు. అయినప్పటికీ ఈ యుద్ధంలో రెండు దేశాల్లో ఎవరు వెనక్కు తగ్గకుండా ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు. యుద్ధాన్ని ఆపివేయాలనే ఉద్దేశ్యంతో చర్చలు జరిపినప్పటికీ ఎలాంటి ఫలితం కనిపించడం లేదు.

యుద్ధానికి అసలు కారకుడైన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఉక్రెయిన్‌కు మద్దతుగా ఉంటానని, ప్రపంచ శాంతిని కోరుతున్నామని ప్రగల్భాలు పలుకుతూ ఆయుధాలను సప్లై చేస్తూ ఆదాయాన్ని పొందుతూ, యుద్ధ తీవ్రతను పెంచుతున్నాడు. అంతేకాకుండా రష్యాకు వ్యతిరేకంగా అనేక దేశాలు మద్దతు ఇవ్వాలని, తమ ఆంక్షల నుండి ఎవరు తప్పించుకునేందుకు ప్రయత్నించినా, రష్యాకు సాయపడినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అమెరికా హెచ్చరికలు జారి చేస్తుంది. ప్రధానంగా చైనాపై గురి పెట్టింది.

రష్యాపై అమెరికాతో పాటు అనేక ప్రపంచ దేశాలు విధించిన ఆంక్షల మూలంగా రష్యా దేశ ఆర్థిక వ్యవస్థ దిగజారిపోతుంది. విదేశీ కంపెనీలు తమ కార్యాలయాలు, కంపెనీలు మూసివేసి వెళ్లిపోతున్నారు. దీంతో లక్షలాది మంది ప్రజలు రోడ్డున పడ్డారు. నిత్యావసర సరకుల ధరలు 50-100 శాతం పెరగడంతో వాటిని కొనే స్థోమత సామాన్యులకు లేదు. ఔషదాలకు కొరత ఏర్పడంతో దేశ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఉక్రెయిన్ దేశంలో కరెంట్, నీరు బంద్ అయ్యాయి. మొబైల్ కమ్యూనికేషన్ సదుపాయాలు అందటం లేదు. రష్యా చేస్తున్న దురాక్రమణ యుద్ధం కారణంగా ఉక్రెయిన్ దేశ ప్రజలు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు.

రష్యా, ఉక్రెయిన్‌పై చేస్తున్న యుద్ధ ప్రభావం ఒక్క ఉక్రెయిన్ దేశంపైనే కాదు ప్రపంచ దేశాలపై కూడా ఈ ప్రభావం పడింది. మన దేశానికి రష్యా నుండి ఆయుధాలు, బొగ్గు, ముడి చమురు,



పుతిన్ దురాక్రమణ యుద్ధానికి వ్యతిరేకిస్తున్న ప్రజలు

బంగారం, లోహాలు, ఎరువులు దిగుమతి అవుతాయి. ఉక్రెయిన్ దేశం నుండి లోహాలు, వ్యవసాయ ఉత్పత్తులు, ప్లాస్టిక్స్, పాలిమర్స్ దిగుమతి అవుతాయి.

రష్యా, ఉక్రెయిన్ పై చేస్తున్న దురాక్రమణ యుద్ధ ప్రభావం ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను సంక్షోభం వైపు నెట్టివేస్తున్నది. ఈ రెండు దేశాల్లో ఉత్పత్తి అయ్యే గోధుమలు, ఇతర పంటల సప్లయి ఆగిపోవడంతో ప్రపంచ వ్యాప్తంగా తిండి గింజల కొరత తీవ్రంగా ఏర్పడింది. అంతేకాకుండా పొద్దుతిరుగుడు నూనే, ఇంధనం, పెట్రోల్, బొగ్గు, సిమెంట్, స్టీల్, నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయి.

అంతేకాకుండా చదువుల కోసం వెళ్ళిన ఇతర దేశాల విద్యార్థులు స్వదేశం రావడానికి తల్లడిల్లుతున్నారు. మన దేశం నుండి 20,000కు పైగా ప్రజలు ఉక్రెయిన్‌లో ఉన్నారు. వీరిలో విద్యాభాసం కోసం వెళ్ళిన విద్యార్థుల సంఖ్య అత్యధికంగా ఉంది. యుద్ధం బద్ధలైన తరువాత వీరిని భారత ప్రభుత్వం మన దేశానికి తీసుకొని రావడంలో ముందు చూపుతో వ్యవహరించకపోవడంతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర కష్టాలు పడ్డారు. వీరంతా స్వంత ఖర్చులతో అనేక ఇబ్బందులు పడుతూ పక్క దేశాల్లోకి చేరుకొన్న తరువాత భారత ప్రభుత్వం ఆ దేశాల నుండి విమానాల ద్వారా భారత్‌కు తీసుకొచ్చింది. ఇప్పటికీ అనేక మంది ఉక్రెయిన్‌లో చిక్కుకొని ఉన్నారు. ఆ విద్యార్థులకు మన దేశంలోనే చదువును కొనసాగించే విధంగా సదుపాయాలు కల్పించాలి.

సామ్రాజ్యవాద దేశాలు తమ ఆధిపత్యం కోసం యుద్ధాలను సృష్టిస్తూ కుళ్ళి, కుశించి, నశించి మరణశయపై పడి ఉన్న సామ్రాజ్యవాదాన్ని బ్రతికించడానికి చేస్తున్న ప్రయత్నమే. సామ్రాజ్యవాదం అంటేనే దురాక్రమణ యుద్ధం. యుద్ధం అంటేనే మానవ హననం, ప్రకృతి విధ్వంసం చివరికి మిగిలేది మృత్యుకలి.

యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఉక్రెయిన్, రష్యా మధ్య శాంతి చర్చలు పరోక్షంగా అధికారుల మధ్య ఏడు దఫాలుగా జరిగాయి. ఇందులో ఫలితం ఏమి రాలేదు. టర్కీ మధ్యస్థంగా విదేశాంగ మంత్రుల మధ్య జరిగిన సమావేశం తర్వాత ఇరు పక్షాలు ఒక అంగీకారం రావడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ అందులో భాగంగా రష్యా బలగాలు

# ఉద్యోగుల విభజనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న 317 జీవోను వెంటనే రద్దు చేయాలి.

స్థానికత లేకుండా మెరిట్, సీనియార్టీ ఆధారంగా కొనసాగిస్తున్న బదిలీల ప్రక్రియ మూలంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొంటారు. ప్రభుత్వం అనాలోచిత చర్యలతో అన్నీ ప్రాంతాల స్థానిక విద్యార్థులు, రిజర్వేషన్ కలిగిన ఆదివాసీ ప్రాంతాల విద్యార్థులు ఉద్యోగా అవకాశాలను కోల్పుతున్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే విభజన ప్రక్రియ చేపట్టి స్థానిక నిరుద్యోగులకు తీరని అన్యాయం చేస్తుంది. అశాస్త్రీయంగా పద్ధతులలో కొనసాగిస్తున్న బదిలీలతో ఇప్పటికే ఉద్యోగులు అనేక సమస్యనలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం యొక్క అనాలోచిత చర్య మూలంగా ఉద్యోగులు మానసికంగానే కాకుండా ఆర్థికంగా కూడా ఇబ్బందులకు గురి అవుతారు.

టీఆర్ఎస్ ప్రభుత్వాపు అనాలోచిత చర్యను 3 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నప్పటికీ వారి అభిప్రాయాలను, అభ్యంతరాలను కనీసం పరిగణంలోకి తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా, అప్రజాస్వామిక పద్ధతుల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రక్రియను అమలు పరుస్తున్నారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువకులు ఐక్యమై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టమని పిలుపునిస్తున్నాం. స్థానికత, రిజర్వేషన్లపై ఆధారపడి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్న నిరుద్యోగులు, విభజన ప్రక్రియ ద్వారా బలి అవుతున్న ఉద్యోగులు, యువకులు ఏకమై జీవో నెం.317ను రద్దు చేసే వరకు పోరాడండి!

ఉక్రెయిన్ నుండి కీవ్ రాజధాని పరిసరాల నుండి తూర్పు ప్రాంతాల వైపు ఉపసంహరించుకున్నాయి. జెలెన్స్కి రష్యా డిమాండ్లను అంగీకరించడానికి సిద్ధమయ్యాడు. అయినప్పటికీ రేపు పరిణామాలు ఎలా పరిణమిస్తాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది.

అమెరికా, గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ ఒక వైపు, మరో వైపు రష్యా సామ్రాజ్యవాదుల మధ్య పాత సోవియట్ రిపబ్లిక్‌లలో జరుగుతున్న పిల్లి, ఎలుక చెలగాటం చివరకు యుద్ధానికి దారి తీసి ప్రపంచ ప్రజలను, ముఖ్యంగా యూరపు దేశాల ప్రజలను తీవ్ర ఇక్కట్ల పాలు చేస్తున్నది. రెండు ప్రపంచ యుద్ధాల్లో, ప్రచ్ఛన్న యుద్ధంలో ప్రపంచ మానవాళికి శాంతి కరువై సామ్రాజ్యవాదుల యుద్ధ పిపాసతో కోట్లాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుత యుద్ధ పరిస్థితులు, ఉద్రిక్తతలు మానవాళికి తీవ్ర నష్టం చేస్తాయి. సామ్రాజ్యవాదులు గొంతులోతుకు కూరుకుపోయిన ఆర్థిక, ద్రవ్య సంక్షోభం నుంచి బయటపడడానికి యుద్ధాలకు తలపడుతున్నాయి. ఆర్థిక, రాజకీయ, భౌగోళిక ఆధిపత్యం పోటీ చివరకు యుద్ధాలకు దారి తీస్తున్నది. సామ్రాజ్యవాదులు ప్రపంచ మానవాళిపై రుద్దుతున్న ఈ యుద్ధాన్ని యావత్తు ప్రజానీకం ఖండించాలి.

ప్రస్తుత యుద్ధంలో రష్యాపై కఠిన ఆంక్షలు విధిస్తూ, మరోవైపు ఉక్రెయిన్‌కు ఆర్థిక, సాయుధ సహాయం అందిస్తూ ఉక్రెయిన్ యుద్ధంలో కూరుకొనిపోవాలని అలా రష్యాను బలహీనపరిచి తమ అధిపత్యం సాధించే వ్యూహంతో అమెరికా (నాటో) పని చేస్తున్నది. ఉక్రెయిన్ యుద్ధంలో కూరుకొనిపోకుండా సాధ్యమైనన్ని ఫలితాలు సాధించాలని రష్యా వ్యూహంగా ఉంది. ఈ పరిస్థితుల్లో రష్యా, ఉక్రెయిన్‌లో ఉన్న కార్మిక వర్గం ఈ ఫాసిస్టు పాలక వర్గాలు తలపెట్టిన ఈ యుద్ధాన్ని వ్యతిరేకించాలి. ఈ యుద్ధం వలన ఏర్పడిన పరిస్థితిని వినియోగించుకొని విప్లవ పార్టీలను బలోపేతం చేసుకోవాలి. ఈ దేశాల్లో సోషలిస్టు విప్లవాలను విజయవంతం చేయడానికి కృషి చేయాలి. దురాక్రమణ యుద్ధానికి గురైన ఉక్రెయిన్‌లో కార్మిక వర్గం రష్యా దురాక్రమణ యుద్ధాన్ని ప్రతిఘటించడంతో పాటు నాజీ పాలకులైన జెలెన్స్కీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలి. స్వతంత్ర కార్యాచరణతో రష్యా దురాక్రమణకు వ్యతిరేకంగా ప్రజలను కదిలించి పోరాడాలి. అమెరికా, ఇతర సామ్రాజ్యవాద దేశాల్లో, పెట్టుబడి దేశాల్లో ఆ పాలక వర్గాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం యుద్ధ వ్యతిరేక కార్యక్రమం తీసుకొని పోరాడాలి. యుద్ధం వద్దు, ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలను ఉధృతం చేయండని ప్రజలను కదిలించాలి.

మోడీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం ఈ యుద్ధంలో రష్యా దురాక్రమణను, అమెరికా విస్తరణవాద, ఆధిపత్య విధానాలను వ్యతిరేకించకుండా తటస్థంగా ఉంది. ఈ రెండు సామ్రాజ్యవాద దేశాలకు అంటకాగుతూ యుద్ధానికి సహాయకారిగా ఉంటున్నది. మిస్సైల్ సిస్టమ్, ఆయుధాలు, ఆయిల్ కోసం భారతదేశం రష్యాను వ్యతిరేకించడం లేదు. అలాగే అమెరికాతో గల పీటముడితో అమెరికా కుట్రలను వ్యతిరేకించడం లేదు. యుద్ధానికి కారణమైన సామ్రాజ్యవాదులను వ్యతిరేకిస్తూ, ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ భారత పాలక వర్గాలను నిలదీయాలి.

సామ్రాజ్యవాదులు ఉక్రెయిన్‌లో ప్రారంభించిన ఈ యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయవలసిందిగా, ప్రజలను, ఈ భూమిని, ప్రపంచాన్ని రక్షించవలసిందిగా యావత్తు ప్రపంచ దేశాల కార్మికులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, జాతులు, మతపర అల్పసంఖ్యాక ప్రజలు, శాంతికాముకులు మొత్తంగా ప్రజానీకం గొంతెత్తి నినదించవలసిందిగా కోరుతున్నాం.

# భారత విప్లవ నాయకుడు, కేంద్ర కమిటి పోలిట్ బ్యూరో సభ్యుడు పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ అక్కిరాజు హరగోపాల్ (శీనివాస్, రామకృష్ణ, సాకేత్)కు అరుణారుణ జోహార్లు!

మన పార్టీ కేంద్ర కమిటి సభ్యుడు, పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ అక్కిరాజు హరగోపాల్,(శ్రీనివాస్, రామకృష్ణ, సాకేత్) అక్టోబర్ 14, 2021న మూత్ర పిండాల వైఫల్యంతో అమరుడయ్యాడు. రామకృష్ణ అమరత్వం భారత విప్లవోద్యమానికి వెంటనే తీర్చుకోలేని నష్టం. ఇది ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ-ఆంధ్ర) ప్రజలకు తీవ్ర దు:ఖాన్ని కలిగించింది.

రాజ్యలక్ష్మి, సదానందేశ్వర్‌రావు దంపతులకు గల నలుగురు సంతానంలో రెండవవాడుగా కామ్రేడ్ హరగోపాల్ 1957లో జన్మించాడు. శ్రీ సదానందేశ్వర్ రావు కుటుంబం ఉద్యోగ రీత్యా పల్నాడులోని తుమృకోట గ్రామంలో స్థిరపడింది. సదానందేశ్వర్‌రావుకి ప్రజాస్వామిక, ప్రగతిశీల భావాలుండేవి. కామ్రేడ్ హరగోపాల్‌కు బాల్యంలోనే తండ్రి నుండి ఆ భావాలు అలవడ్డాయి. ఆయన తుమృకోటలో హైస్కూల్‌లో విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన తర్వాత మాచర్ల పట్నంలో ఎస్.కే.బీ.ఆర్. కళాశాలలో డిగ్రీ వరకు చదివాడు.

70వ దశాబ్దంలో ఆంధ్రప్రదేశ్‌లో నక్సల్బరీ విప్లవ రాజకీయాల ప్రభంజనం కొనసాగుతుండింది. 1977లో రాడికల్ విద్యార్థి సంఘం కార్యకలాపాలు వుధృతమయ్యాయి. ప్రజాస్వామిక, ప్రగతిశీల భావాలు కలిగిన విద్యార్థిగా హరగోపాల్ సదా సామాజిక సమస్యల పరిష్కారాల కోసం ఆలోచించి రాడికల్ విద్యార్థి సంఘం రాజకీయాల వైపు ఆకర్షితుడయ్యాడు. తరువాత హరగోపాల్ పూర్తికాలం విప్లవ కార్యకర్తగా ఉద్యమంతో చేరాడు. సామాజిక సమస్యలకు విప్లవమే అంతిమ పరిష్కార మార్గమని నమ్మిన హరగోపాల్ తుదిశ్వాస విడిచే వరకు ఆ మార్గంలో కొనసాగుతూ పార్టీలో అత్యున్నత పోలిట్ బ్యూరో స్థాయికి ఎదిగాడు.

1980లలో తన కుటుంబం హైదరాబాదుకు తరలిపోయింది. ఆ సమయంలో తనకు ఎదురైన కిడ్నీ సమస్యకు ఆపరేషన్ జరగటంతో ఒక సంవత్సరం తరువాత 1981 నుండి పూర్తికాలం విప్లవకారుడుగా ఉద్యమంలో బాధ్యతలు స్వీకరించాడు. గుంటూరు జిల్లాలో నిర్వహించిన రాజకీయ తరగతులలో భాగమయ్యాడు. వ్యక్తిగత



అధ్యయనం, రాజకీయ బోధన ద్వారా క్రమంగా హరగోపాల్ పూర్తి నిబద్ధతతో కూడిన విప్లవకారుడిగా ఎదిగాడు.

కామ్రేడ్ హరగోపాల్ 1982 నుండి 1986 వరకు సీఓగా దాచేపల్లి ప్రాంతంలోని గామాలపాడును కేంద్రంగా చేసుకుని 'గోపాల్' పేరుతో టీచర్‌గా పనిచేసాడు. గామాలపాడు గోపాల్ పంతులుగా ప్రసిద్ధి చెందాడు. గ్రామంలోని దళితవాడ ఆయన నివాసంగా వుండేది. పగలు పిల్లలకు పాఠాలు చెప్పేవాడు. రాత్రిపూట పెద్దలకు వయోజన విద్య బోధించేవాడు. విప్లవ పాఠాలు చెపుతూ వారిలో విప్లవ భావాలను రేకెత్తించాడు. గ్రామాలలో దళితుల బతుకులు చూసి బాగా చలించిపోయేవాడు. పార్టీ కార్యకర్తగా ఆయన విప్లవ జీవితంలో తొలి నుండి చివరి దాకా దళిత సమస్యకు అత్యంత ప్రాముఖ్యత ఇచ్చాడు.

దాచేపల్లి ప్రాంతంలో కామ్రేడ్ హరగోపాల్ నాయకత్వంలో ప్రజలు దళిత సమస్యతో పాటు భూమి సమస్య, కూలిరేట్ల పెంపుదల తదితర

సమస్యలపై పలు పోరాటాలు చేశారు. గామాలపాడు గ్రామానికి పక్కనే వున్న దుర్గా సిమెంట్ ఫ్యాక్టరీలోని కార్మికుల్ని సంఘటితంచేసి పలు మిలిటెంట్ పోరాటాలు నడిపాడు. 1983లో మాచర్లలో ధనలక్ష్మి అనే మహిళపై జరిగిన అత్యాచారానికి, ఫిలిప్ అనే కార్మికుని లాకప్ హత్యకు, నరసరావుపేటలో అంజమ్మపై జరిగిన అత్యాచారానికి వ్యతిరేకంగా ఆర్ఎస్‌యు, ఆర్‌వైఎల్‌ల నాయకత్వంలో గుంటూరు జిల్లా వ్యాప్తంగా ప్రజాపోరాటాలు విస్తరించాయి. ఈ పోరాటాలను గైడ్ చేయటంలో కామ్రేడ్ హరగోపాల్ పాత్ర వుంది. 1985లో కారంచేడులో దళితుల హత్యాకాండకు నిరసనగా ప్రజలను, ప్రత్యేకించి దళితులను సమీకరించి ప్రదర్శనలు నిర్వహించాడు.

1986 డిసెంబర్‌లో జరిగిన గుంటూరు జిల్లా పార్టీ ప్లీనం కామ్రేడ్ హరగోపాల్‌ను జిల్లా కమిటీలోకి ఎన్నుకుంది. జిల్లా కమిటీ సభ్యునిగా హరగోపాల్ దాచేపల్లి, బెల్లంకొండ సెంటర్లను గైడ్ చేస్తూ, ప్రత్యేకంగా పట్టణ విద్యార్థి ఉద్యమ బాధ్యతలను కూడా చూశాడు. 1986-87 సంవత్సరాలలో నల్లమల అటవీ ప్రాంతానికి ఉద్యమాన్ని విస్తరింపజేసే లక్ష్యంతో పథకం రూపొందించటంలో ఆయన కీలక పాత్ర పోషించాడు.

1988-89 ప్రాంతంలో జిల్లా ఉద్యమంలో కొన్ని ముఖ్యమైన పోరాటాలు ముందుకు వచ్చాయి. గొల్లపేటలో ఫారెస్టు గార్డుపై గెరిల్లా దళం దాడి చేసి శిక్షించే విధంగా కామ్రేడ్ హరగోపాల్ నాయకత్వం వహించాడు. ఆ తర్వాత ఫారెస్టు వారి దోపిడీకి వ్యతిరేకంగా ప్రజాపోరాటం పల్నాడు ప్రాంతమంతటా విస్తరించింది. తునికాకు కూలీ రేట్ల పెంపుదల పోరాటం, సారా వ్యతిరేక పోరాటం, మత్స్యకార్మికుల సమస్యలపై పోరాటం, ఫారెస్టు భూముల, బంజరు భూముల ఆక్రమణ పోరాటం, నాపరాయి క్వారీల ఆక్రమణ పోరాటం, సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలపై పోరాటం మున్నాగు అనేక పోరాటాలు ముందుకు వచ్చాయి. ఈ ప్రజా పోరాటాలు అన్ని జిల్లాలోని విశాల గ్రామీణ ప్రాంతంలో పార్టీ సంఘటితం కావడానికి దోహదం చేశాయి.

1989 నాటికి జిల్లాలో ఆరు కేంద్రాలు దాచేపల్లి, బెల్లంకొండ, వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి, పుల్లల చెరువు ప్రాంతాల్లో 1+1, 1+2, 1+3గా గెరిల్లా దళాలు ఏర్పడ్డాయి. సుమారు 300 గ్రామాలకు పార్టీ కార్యకలాపాలు విస్తరించాయి. ఇందులో కామ్రేడ్ హరగోపాల్ కృషి ఒక ముఖ్య భూమికను పోషించింది. కామ్రేడ్ హరగోపాల్ 1989 ఫిబ్రవరిలో జిల్లాకమిటి కార్యదర్శి బాధ్యతలు చేపట్టాడు. అప్పటి నుండి 'శ్రీనివాస్' పేరుతో జిల్లా కమిటి కార్యదర్శిగా పనిచేశాడు. జిల్లా కార్యదర్శిగా గుంటూరు, తెనాలి, చుండూరు ప్రాంతాల ఉద్యమాలకు నాయకత్వాన్ని అందించాడు. 1993 ఫిబ్రవరిలో జిల్లా కమిటి కార్యదర్శి బాధ్యతల నుండి రిలీవ్ అయి దక్షిణ కోస్తా జిల్లాల రీజినల్ కమిటి(జెఆర్‌సి) కార్యదర్శి బాధ్యతలు చేపట్టాడు. ఆ తరువాత జరిగిన రాష్ట్ర ప్లీనంలో ప్రత్యామ్నాయ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు.

నిరంతరం కరువుతో తల్లడిల్లే పల్నాడు ప్రజలను కరువు వ్యతిరేక పోరాటాలలో సంఘటితం చేశాడు. 1990-91లలో ఎగువ పల్నాడు సాగు నీటి సమస్యకు పరిష్కారంగా దొమ్మర్లగొంది ఎత్తిపోతల పథకం కోసం జరిగిన ఐక్యసంఘటన పోరాటానికి మార్గదర్శకత్వాన్ని అందించాడు.

దాచేపల్లి ప్రాంతంలోని రామాపురంలో పార్టీ నాయకత్వంలో వర్గ పోరాటం కొనసాగటం అక్కడి అగ్రకుల భూస్వాములకు మింగుడు పడలేదు. వీరంతా రివిజనిస్టు పార్టీ అయిన సీ.పీ.ఐ.లో వుండేవారు. దళితులపై దాడి చేయాలని రివిజనిస్టు భూస్వాములు పథకం వేశారు. ఈ పథకాన్ని ముందుగా పసిగట్టిన పార్టీ తిప్పికొట్టాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా 1993లో గ్రామ భూస్వాములు అచ్చిరెడి, అంకిరెడ్డిలను నిర్మూలించడం ద్వారా దళిత సమస్యకు సాయుధ పోరాట కోణాన్ని జోడించడంలో క్రామేడ్ హరగోపాల్ తన వంతు కృషి చేశాడు. ఫలితంగా 'మీరు కారంచేడులు సృష్టిస్తే, మేము రామాపురాలు సృష్టిస్తాం' అనే నినాదం ముందుకు వచ్చింది. ఇది జిల్లాలోనూ, దక్షిణ కోస్తా ప్రాంతంలోనూ దళితుల ఆత్మగౌరవ పోరాటాలకు వూపునిచ్చింది.

జిల్లాలో పెంపొందుతున్న విప్లవోద్యమాన్ని దెబ్బతీయటంలో భాగంగా జిల్లాలో ఎస్.పీ మీనా ఆధ్వర్యంలో పోలీసు బలగాలు దాచేపల్లి దళ సభ్యుడు కామ్రేడ్ కోటేశ్వరరావును, సంఘ సభ్యుడు జయపాల్‌ను హత్య చేశాయి. 1992 ఏప్రిల్ 1న చంద్రవంక ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్స్ ఏసన్న (రాజన్న), రామకృష్ణ, మాధవీలతలను, నలుగురు జాలర్లను క్రూరంగా హత్య చేశాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ హరగోపాల్ తృటిలో తప్పుకున్నాడు. ఈ హత్యలకు నిరసనగా ప్రజా ప్రతిఘటనను పెంపొందించేందుకు కామ్రేడ్ హరగోపాల్ కృషి చేశాడు.

1990లో దక్షిణ తెలంగాణలో జరిగిన రాష్ట్రస్థయి మిలటరీ క్యాంపులో పాల్గొన్న హరగోపాల్, 1992లో గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల దళ కమాండర్లకు, సీఓలకు పార్టీ నిర్వహించిన దక్షిణ కోస్తా మిలిటరీ క్యాంపులో ఇన్‌స్ట్రక్టర్‌గా బాధ్యతలు నిర్వహించాడు. జిల్లాలోని దళాలను మిలిటరీపరంగా, నిర్మాణపరంగా సంఘటితం చేయడానికి కృషి చేశాడు. మిలటరి సెన్స్ పెంచేందుకు, గెరిల్లా పద్ధతులను అమలు పరచడం కోసం, దళం పని పద్ధతుల్లో మెరుగుదల తెచ్చేందుకు చాలా కృషి చేశాడు. జిల్లాలో గ్రామీణ ప్రాంత ఉద్యమం ఒక వైపు నడుస్తుండగా పట్టణాలలో విద్యార్థి, యువజన, మేధావి, మహిళా, కార్మికులలో విప్లవ కృషికి ఆయన దోహదం చేశాడు. పట్టణోద్యమాన్ని, గ్రామీణోద్యమాన్ని సమన్వయంతో నడిపించటంలో కామ్రేడ్ హరగోపాల్ పట్టుదలతో కృషి చేశాడు.

ఇయ్యాన్యుయేల్ రాజు అనే ఇంటలిజెన్స్ సీఐ సాయి అనే పార్టీ కార్యకర్తను కోవర్టుగా మార్చుకుని రాష్ట్ర నాయకత్వాన్ని అరెస్టు చేయించాడు. ఇమ్మాన్యుయేల్ రాజును విజయవాడ హొటల్‌లో యాక్షన్ టీం ద్వారా ఖతం చేయడానికి వేసిన పథకంలో కామ్రేడ్ హరగోపాల్ పాత్ర వుంది.

1993-94లో పల్నాడులోని అన్ని ప్రాంతాల్లో దేవుడు మాన్యం భూముల ఆక్రమణ పోరాటాలు వెల్లువగా ప్రారంభమై, ఇది ఉన్నత స్థాయికి చేరుకుని పట్టాభూముల ఆక్రమణ పోరాటంగా అభివృద్ధి చెందింది. ఈ భూపోరాటాల వెల్లువ 1998 వరకు కొనసాగింది.

భూపోరాట వెల్లువను కొనసాగించటంలో కామ్రేడ్ హరగోపాల్ దగ్గరగా ఉండి మార్గదర్శకత్వం అందించాడు.

1997లో రాష్ట్ర కమిటి సభ్యుడు మేకల దామోధర్ అమరుడైన తర్వాత దక్షిణ తెలంగాణ బాధ్యతలను పార్టీ కామ్రేడ్ హరగోపాల్‌కి అప్పగించింది. నిప్పులు చెరిగే నిర్బంధంలో ఎంతో మంది కామ్రేడ్స్ అమరులవుతున్న సమయంలో దక్షిణ తెలంగాణ తనకి కొత్త ప్రాంతమయినప్పటికీ ప్రజల మీద పూర్తి విశ్వాసంతో పార్టీ ఇచ్చిన బాధ్యతలను విప్లవ స్ఫూర్తితో స్వీకరించి కొద్ది కాలంలోనే అక్కడి క్యాడర్ల అభిమానాన్ని పొందాడు. ఉద్యమక్రమంలో ఎదురయ్యే అనేక సవాళ్ళను స్వీకరించి పరిష్కరించాడు.

దక్షిణ తెలంగాణాలో 1997 నుండి 2000 వరకు ఆ రీజనల్ కమిటీ కార్యదర్శిగా కొనసాగాడు. 1995 పార్టీ కాన్ఫరెన్స్‌లో నిర్దేశించుకున్న గెరిల్లాజోన్ కర్తవ్యాన్ని పరిపూర్తి చేసేందుకు అలుపెరగని కృషి చేశాడు. దోపిడీ వర్గాల అధికారాన్ని కూలదోసేందుకు వర్గపోరాటాన్ని తీవ్రతరం చేస్తూ గెరిల్లా జోన్‌లో గెరిల్లా బేస్‌ల నిర్మాణానికి సడలని దీక్షతో పని చేశాడు.

ప్రత్యేక మహిళా ఉద్యమాన్ని నిర్మించాలనే పార్టీ అవగాహనలో భాగంగా 1990లలో ఆ దిశలో పని ప్రారంభమైంది. 1990లలో గుంటూరు జిల్లాలో మహిళా ఉద్యమాన్ని పెంపొందించడానికి కామ్రేడ్ హరగోపాల్ ఎంతో కృషి చేశాడు. 1995 నుండి రాష్ట్ర కమిటీ నుండి గైడెన్స్ అందించాడు. మహిళా సమస్యల్ని అర్థం చేసుకోవటంలో వాటిని పరిష్కరించటంలో ఎంతో సునిశితంగా వ్యవహరించేవాడు. మహిళా కామ్రేడ్స్‌ని అర్థం చేసుకోవటంలో ఎంతో ఆర్ధ్రత కలిగి వుండేవాడు. మహిళా కామ్రేడ్స్‌తో ఆత్మీయంగా వుంటూ, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేవాడు.

ఉద్యమంలో పొడసూపిన కార్మిక వర్గేతర ధోరణులు, తప్పుడు పద్ధతుల మీద 1999 జనవరిలో జరిగిన రాష్ట్ర ప్లీనంలో చర్చించి యావత్తు పార్టీని సరిదిద్దుకునేందుకు రాష్ట్ర కమిటి ఒక సమగ్రమైన 'ఎడ్యుకేషన్, రెక్టిఫికేషన్' కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ రెక్టిఫికేషన్ క్యాంపెయిన్ సఫలం చేయడానికి కామ్రేడ్ హరగోపాల్ చురుకైన పాత్రని పోషించాడు.

1999 డిసెంబర్ 2న మన ప్రియతమ నాయకులు, కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళీలను చంద్రబాబు ప్రభుత్వ పోలీసులు కోవర్టు కుట్రతో హత్య చేశారు. అది యావత్తు పార్టీని షాక్‌కు గురి చేసింది. యావత్తు ఆంధ్ర రాష్ట్ర ఉద్యమానికి తీవ్ర నష్టాన్ని కలిగించింది. అటువంటి క్లిష్ట పరిస్థితిలో ఆంధ్రరాష్ట్ర విప్లవోద్యమాన్ని పురోగమింప చేయడానికి కామ్రేడ్ హరగోపాల్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బాధ్యతలు స్వీకరించాడు. ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా రాజకీయ అధికార పత్రిక 'క్రాంతి' పత్రికను నిర్బంధంలో కూడా తీసుకుని రావడానికి తీవ్రంగా ప్రయత్నించాడు. 2001లో జరిగిన మునుపటి పీపుల్స్‌వార్ పార్టీ 9వ కాంగ్రెస్‌లో కామ్రేడ్ హరగోపాల్ కేంద్రకమిటీ సభ్యునిగా ఎన్నికయ్యాడు.

నిప్పులు చెరిగే నిర్బధంలో కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతటా సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు మిలిటెంట్‌గా జరిగాయి. పీడిత ప్రజల్ని అంటిపెట్టుకుని పార్టీ వుండడంతో విప్లవ రాజకీయాల పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగి పార్టీని కాపాడుకోడానికి అన్ని రకాల త్యాగాలకు సిద్ధపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఆదేశాల కనుగుణంగా ఎల్‌ఐసి పాలసీని అమలు చేస్తూ, రాష్ట్రాన్ని సామ్రాజ్యవాదులకు తాకట్టు పెట్టిన సందర్భంలో కామ్రేడ్ హరగోపాల్ నాయకత్వంలో విప్లవోద్యమం వాటిని రాజకీయంగా, మిలటరీపరంగా ప్రతిఘటించి విజయం సాధించింది.

చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తున్న తీవ్ర నిర్బంధాన్ని ప్రతిఘటించడంలో భాగంగా పోలీస్ అధికారి ఉమేష్ చంద్రని హైదరాబాద్ నడిబొడ్డున యాక్షన్ టీం ఖతం చేసింది. 2000 మార్చ్ నెలలో ఆంధ్రరాష్ట్ర హోంమంత్రి మాధవరెడ్డిని రాజకీయ లక్ష్యంగా ఎంచుకుని యాక్షన్ టీం ఖతం చేసింది. 2003లో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడిపై దాడి చేయగా తృటిలో గాయాలతో తప్పుకున్నాడు. ఆ తరువాత మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధనరెడ్డిపై జరిగిన ప్రతిఘటన దాడి తృటిలో తప్పింది. మిలిటరీ పరమైన, రాజకీయ పరమైన టార్గెట్స్‌ని ఎంచుకుని దాడులకి పథక రచన చేయటంలో కీలకమైన పాత్ర పోషించాడు. నక్సలైట్ల మీద రెఫరెండం అంటూ ఎన్నికల బరిలోకి దిగిన తెలుగుదేశం పార్టీ 2004లో ఘోరంగా ఓడిపోయింది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మీద రాష్ట్రంలోని ప్రజాహిత మేధావులు, హక్కుల కార్యకర్తలు 'నక్సలైట్ల సమస్య సామాజిక, రాజకీయ సమస్య' అని విప్లవ పార్టీతో శాంతి చర్చలు జరపాలని తీవ్రమైన ఒత్తిడిని తెచ్చారు. ఈ మొత్తం క్రమంలో కామ్రేడ్ హరగోపాల్ (ఆర్.కే) పార్టీ ప్రతినిధిగా, శాంతి చర్చల బృందానికి నాయకుడిగా పార్టీ వైఖరిని వారి ముందుంచాడు. చర్చలలో పార్టీకి ప్రజల ప్రయోజనం తప్ప వేరే ప్రయోజనం ఏమీ లేదని వారంతా గ్రహించారు. వర్గ పోరాట రాజకీయాలతో బుద్ధి జీవులను కన్విన్స్ చేసుకోవటమే కాకుండా వారంతా దృఢంగా చర్చల పక్షం నిలిచేలా చేసి ప్రభుత్వ ప్రతినిధులతో రాజకీయ చర్చలు చేశాడు. పార్టీ ఉద్యమ చరిత్రలో అదో మైలురాయిగా నిలిచిపోయింది. రెండు విప్లవ స్రవంతుల విలీనంతో ఆవిర్భవించిన సీ.పీ.ఐ (మావోయిస్టు) ఏర్పాటును ఆ సందర్భంగానే హైదరాబాద్‌లో కామ్రేడ్ ఆర్.కే ప్రెస్‌మీట్ ఏర్పాటుచేసి బహిరంగంగా ప్రకటించాడు.

రాష్ట్రంలో మారిన విప్లవ రాజకీయ అనుకూల వాతావరణాన్ని ఇంకెంత మాత్రం సహించదలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు ఏకపక్షంగా స్వస్తి చెప్పి, 2005 జనవరి నుండి గతంలో ఎన్నడూ లేని విధంగా అణచివేతకి పూనుకుంది. కామ్రేడ్ ఆర్.కే.ని టార్గెట్ చేస్తూ జరిపిన అనేక దాడుల్లో నుండి ఆయన తృటిలో తప్పుకున్నాడు. ఈ అణచివేత దాడుల్లో 150 మందికి పైగా పార్టీ నాయకులు, కేడర్లు, విప్లవ ప్రజలు అసువులు బాసారు. 2007 నాటికి ఉద్యమం తాత్కాలిక సెట్‌బ్యాక్‌కు గురైంది. ఆయనను రక్షించుకోవటంలో భాగంగా ఏ.పీ. రాష్ట్ర కమిటీ కార్యదర్శి బాధ్యతల నుండి కామ్రేడ్ రామకృష్ణను రిలీవ్ చేసి, సీ.సీ. పని విభజనలో భాగంగా ఏ.ఓ.బీ ఉద్యమ బాధ్యత అప్పగిస్తూ పార్టీ 2006లో ఏపీ నుండి బదిలీ చేసింది.

అభివృద్ధి చెందిన పట్టణ, మైదాన ప్రాంతాలలో భిన్న సాంఘిక

సముదాయాల ప్రజలకు ప్రత్యక్షంగా నాయకత్వం వహించి గైడ్ చేసి అనుభవం గడించిన కామ్రేడ్ సాకేత్, దానికి కొంత భిన్నమైన ఏ.ఓ.బీ ప్రాంత ఉద్యమ బాధ్యతలను అప్పగించినప్పుడు మనస్ఫూర్తిగా స్వీకరించాడు. తూర్పు కనుమల ప్రాంతం ప్రధానంగా వ్యూహాత్మక ప్రాంతం. ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా వెనకబడిన వివిధ తెగలు, విభిన్న భాషలు కలిగిన ఆదివాసీ ప్రజలు నివసించే ప్రాంతం ఏ.ఓ.బీ.లోని నిర్దిష్టతనూ, ప్రత్యేకతలను కామ్రేడ్ సాకేత్ ఆకళింపు చేసుకుంటూనే ఉద్యమ వర్తమాన పరిస్థితులను, భవిష్యత్తు గమనాన్ని విశ్లేషిస్తూ, సంశ్లేషణకు పూనుకున్నాడు. 2006 లో జరిగిన జోన్ 3వ కాన్ఫరెన్స్ ఏ.ఓ.బీ. ఉద్యమం తాత్కాలిక వెనుకంజలో వుందని అంచనాకు రావటంతో పాటు, పునర్నిర్మాణానికి చేపట్టాల్సిన కర్తవ్యాలను రూపొందించింది. తాత్కాలిక వెనుకంజకు కారణంగా వున్న పార్టీలోని అన్యవర్గ ధోరణులను సరిదిద్దుకోడానికి జరిగిన దిద్దుబాటు ఉద్యమానికి నాయకత్వం వహించాడు. ఏ.ఓ.బీ. ఉద్యమంపై కొనసాగుతున్న ఎల్.ఐ.సీ దాడిని ఎదుర్కోడానికి ఎన్.టీ, ఏ.పీ. ఉద్యమాల తాత్కాలిక వెనుకంజ అనుభవాలు, గుణపాఠాల నుండి నేర్చుకుని శత్రువును ప్రతిఘటించి, ఓడించడానికి సైద్ధాంతిక స్థాయిలో విశ్లేషణ చేస్తూ ఎత్తుగడలు రూపొందించి పార్టీని నడిపించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేశాడు.

అప్పటి వరకు ఏ.ఓ.బీ. ఎస్.జెడ్.సీ. కార్యదర్శిగా పని చేస్తున్న కామ్రేడ్‌ను ఇతర ప్రాంత ఉద్యమ అవసరాల కోసం సీ.సీ. బదిలీ చేయటంతో 2008 చివరిల కామ్రేడ్ సాకేత్ సీ.సీ. నుండి ఏ.ఓ.బీ.కి ఇన్‌చార్జ్‌గా వుంటూనే ఏ.ఓ.బీ. ఎస్.జడ్.సీ. కార్యదర్శి బాధ్యతలను కూడా చేపట్టాడు. 2009లో ఏ.ఓ.బీ. ఉద్యమాన్ని లోతుగా సమీక్షించి, రాజకీయ, నిర్మాణ సమీక్షలను తయారు చేసి, జోన్ 3వ కాన్ఫరెన్స్ 1వ ప్లీనాన్ని జరిపి, ఏ.ఓ.బీ. జోన్ పార్టీలో, ఉద్యమంలో ఎదుర్కొంటున్న సమస్యలు, చేపట్టాల్సిన కర్తవ్యాలపై అన్ని స్థాయిల పార్టీ కమిటీలలో ఒకే రకమైన భావపరమైన ఐక్యత తీసుకుని రావడంలో, సరైన దిశానిర్దేశం కల్పించడంలో కామ్రేడ్ సాకేత్ కీలక భూమికను పోషించాడు.

2006లో కొరాపుట్‌లోని నారాయణ పట్నా, బందుగాం బ్లాకుల్లో బొరిగి, నాగులబెడా ప్రాంతాలలో భూస్వామ్య వ్యతిరేక సాయుధ రైతాంగ పోరాటం ప్రారంభమైంది. కరుడుగట్టిన నుండి భూస్వామి మార్కండేయ చౌదరిని ఖతం చేసి, భూస్వాముల భూములను పార్టీ నాయకత్వంలో ప్రజలు స్వాధీనం చేసుకుని పీ.ఎల్.జీ.ఏ. అండతో సాగుచేసుకుంటున్నారు. 2009లో నారాయణపట్నా ప్రాంతంలో పీ.ఎల్.జీ.ఏ. కొనసాగించిన ప్రతిఘటన ప్రోగ్రాంలో నాల్కొ రెయిడ్, ఆ తర్వాత పాలూరు దగ్గర ఆంబుష్ చేసి శత్రువుని దెబ్బతీసి ఆయుధాలను స్వాధీనం చేసుకోవటం స్థానిక ప్రజలపై పాజిటివ్ ప్రభావాన్ని వేసింది. అవి ప్రజా ఉద్యమాలను కూడా ప్రభావితం చేసి, పార్టీని ఆ ప్రాంత ప్రజలకు మరింత చేరువ చేశాయి. నారాణయపట్నా సాయుధ రైతాంగ పోరాటానికి సరైన దిశానిర్దేశం చేసి బీజప్రాయంలో ప్రజారాజ్యాధికారాన్ని స్థాపించి నూతన అనుభవాన్ని పార్టీకి అందించాడు.

కామ్రేడ్ సాకేత్ నారాయణపట్నా రైతాంగ ఉద్యమంపై కేంద్రీకరిస్తూనే, జోన్‌లోని విశాఖ-తూర్పు గోదావరి డివిజన్‌లో బాక్సైట్ గనుల వ్యతిరేక పోరాటానికి, కాఫీ తోటల స్వాధీన పోరాటానికి, కొరాపుట్‌లోని దేవమాలి బాక్సైట్ విస్తాపన వ్యతిరేక పోరాటానికి గైడెన్స్ అందించాడు.

పార్టీలోని మితవాద, అతివాద, అవకాశవాద పంథా రాజకీయాలను తిప్పికొడుతూ పార్టీ పంథాను ఎత్తిపట్టాడు. నారాయణపట్నా ఉద్యమ నాయకుడు నాచికలింగా శత్రు దాడిని ప్రతిఘటించి ప్రజా యుద్ధాన్ని ముందుకు తీసుకునిపోవడానికి సిద్ధపడక ఎన్నికల పంథాని ముందుకు తెస్తే, దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథాని ఎత్తిపడుతూ కామ్రేడ్ సాకేత్ నారాయణ పట్నా ప్రజల్ని సరైన పంథావైపు నిలబెట్టాడు.

ఏ.ఓ.బీ. ఎస్.జడ్.సీ.ఎమ్.గా వున్న శ్రీరాములు శ్రీనివాస్ (లక్మ) పార్టీపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పార్టీ నుండి తొలగుతానని ప్రకటించాడు. అతని అతివాద, అవకాశవాద తప్పుడు పంథాని వ్యతిరేకిస్తూ కామ్రేడ్ సాకేత్ దిశానిర్దేశంలో ఆ తప్పుడు పంథాను పార్టీ ఏకగ్రీవంగా ఓడించింది. ఆ పంథాను తిప్పికొడుతూ పార్టీ ఒక లేఖని కూడా విడుదల చేసింది.

ఏ.ఓ.బీ. ఎస్.జడ్.సీ.ఎమ్. విజయ్ అరెస్టయి జైల్లో రాజకీయంగా బలహీనపడి స్థానిక సంస్థల ఎన్నికలలో పాల్గొనాలనే అతని మితవాద ఎత్తుగడను తిప్పికొడుతూ కామ్రేడ్ సాకేత్ రాజకీయంగా విమర్శిస్తూ దీటుగా జవాబు చెప్పాడు. ఒడిశాలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటి కార్యదర్శి సవ్యసాచిపండా ముందుకు తెచ్చిన మితవాద, అవకాశవాద రాజకీయాలను ఎమ్.ఎల్.ఎమ్. వెలుగులో తిప్పికొడుతూ, పార్టీ పంథాను ఎత్తిపడుతూ పండాకు జవాబు ఇస్తూ ఒక పుస్తకాన్ని సీ.సీ. విడుదల చేసింది. పండా అవకాశవాద రాజకీయాలను ఓడించడంలో కామ్రేడ్ సాకేత్ తన వంతు పాత్ర నిర్వహించాడు.

సిద్ధాంతాన్ని ఆచరణకు అన్వయిస్తూ, సాధారణత్వాన్ని నిర్దిష్టత్వానికి జోడించి ఎత్తుగడలను అభివృద్ధి చేశాడు. 'ఉత్పత్తి విధానం, ఉత్పత్తి సంబంధాలపై, సామాజిక పరిశోధన-మన కార్యక్రమం' పత్రాన్ని ఫైనల్ చేసి, ఎత్తుగడలను అభివృద్ధి చేసిన కృషిలో కామ్రేడ్ సాకేత్ కీలక భూమిక పోషించాడు. సిద్ధాంతాన్ని ఆచరణకు అన్వయిస్తూ రూపొందించుకున్న ఎత్తుగడల ఆధారంగా వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేస్తూ, గెరిల్లా యుద్ధాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని స్థాయిల పార్టీ కమిటీలకు ఫీల్డ్ ట్రైనింగ్ అందించటంలో నిరంతరం గైడ్ చేశాడు.

ఏ.ఓ.బీ. ఎస్.జడ్.సీ. అధికార రాజకీయ పత్రికగా 'బోల్షివిక్' పత్రికను 2013 నుండి క్రమం తప్పకుండా ప్రతి 6 మాసాలకు ఒకటి చొప్పున ప్రచురించి పార్టీ క్యాడర్ల, ప్రజా సంఘ నిర్మాణాల, ప్రజల రాజకీయ చైతన్యం పెంచే విధంగా సృజనాత్మక పద్ధతిలో పత్రికను తీసుకురావటంలో కామ్రేడ్ సాకేత్ గొప్ప రాజకీయ కృషి చేశాడు. కేంద్ర కర్తవ్యం అమలులో భాగంగా విముక్తి ప్రాంత లక్ష్యంతో నడుస్తున్న డీ.కే. ఉద్యమానికి ఏ.ఓ.బీ. గెరిల్లా జోన్ నుండి అన్ని రకాలుగా మద్దతుని ఇవ్వటంలో తమ శక్తి మేరకు కృషి చేశాడు.

శత్రువు తలపెట్టిన హంతక పథకాలను వమ్ముచేస్తూ ప్రజాయుద్ధాన్ని

ముందుకు నడిపిన నాయకుడు కామ్రేడ్ సాకేత్ 2006లో రక్షణ రీత్యా ఏ.పీ. నుండి బదిలీ అయ్యి, ఏ.ఓ.బీ. బాధ్యతలు చేపట్టినప్పటికి అక్కడ కూడా శతృవు ఆయనను ప్రధానలక్ష్యంగా ఎంచుకొని దాడులు కొనసాగించాడు. 2016 అక్టోబర్ 24న రాంగూడ వద్ద శతృవు పకడ్బందీ పథకంతో అన్నివైపుల నుండి చుట్టి ముట్టి దాడి చేసి 31 మంది కామ్రేడ్స్‌ను హత్య చేశాడు. ఆనాటికి పార్టీ చరిత్రలో అది అతి పెద్ద విషాదకర సంఘటనగా నిలిచిపోయింది. ఈ సంఘటనలో కామ్రేడ్ సాకేత్ గాయపడ్డాడు. కామ్రేడ్ సాకేత్‌ను లక్ష్యంగా చేసుకొని పదుల సంఖ్యలో భారీ సైనిక ఆపరేషన్స్ చేపట్టినప్పటికీ, ప్రజల పీ.ఎల్.జీ.ఏ. మద్దతుతో, ప్రతిఘటనతో ఆయన రక్షింపబడ్డాడు. ఏ.ఓ.బీ.లో కఠినతరమైన టెర్రైన్ వున్నప్పటికీ, తీవ్ర అనారోగ్య సమస్యలు వేధించినప్పటికీ, ప్రత్యక్షంగా కేడర్లతో వుంటూ క్షేత్రస్థాయి సమస్యలను అధ్యయనం చేస్తూ చివరి వరకూ గైడెన్స్ అందించాడు.

విప్లవోద్యమం గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్న సందర్భాలలో విప్లవ దీక్షతో కామ్రేడ్ సాకేత్ దక్షిణ తెలంగాణా రీజనల్ కమిటీ కార్యదర్శిగా (1997-2000), ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకమిటి కార్యదర్శిగా (2000-2006), ఏఒబి ఎస్‌జెడ్‌సి కార్యదర్శిగా (2008-2017) బాధ్యతలు నిర్వహించాడు. తీవ్ర నిర్బంధ పరిస్థితులలో ఆ ఉద్యమాలకు సరైన మార్గదర్శకత్వాన్ని అందించి, కమిటీలలో రాజకీయ ఐక్యతను పెంపొందిస్తూ ప్రతిఘటనా ఎత్తుగడలతో ఉద్యమాన్ని కాపాడటంలో, రాజకీయంగా విప్లవ ప్రజల్లో విశ్వాసాన్ని కల్పించడంలో, అనేక ప్రజా పోరాటాలలో ప్రజలను విస్తృతంగా కదిలించడంలో రాజకీయ దక్షతను చూపించాడు.

కుల వివక్షని వ్యతిరేకించటంలో చాలా జాగరూకంగా వుండేవాడు. ఎక్కడ కులాల పట్టింపు, వివక్ష కనిపించినా వ్యతిరేకించేవాడు. తోటి కామ్రేడ్స్ ఆరోగ్యాల విషయంలో ఎంతో శ్రద్ధ కనబరిచేవాడు. కానీ, తన ఆరోగ్య సమస్యల్ని ఎవరికీ చెప్పేవాడు కాదు. ఎన్ని ఆరోగ్య సమస్యలు వున్నా గానీ, నిత్య నిర్బంధంలో, శత్రుదాడుల మధ్య పార్టీ తనకు అప్పగించిన కర్తవ్యాన్ని నెరవేర్చాలనే పట్టుదలతో పనిచేసాడు. ఒకసారి సీసీ మీటింగ్ కోసం డీకేకి వచ్చిన సందర్భంలో, 'ఇక్కడికి వస్తే ఆరోగ్యము. జ్ఞానం దొరుకుతాయి' అని, కాబట్టి ఎంతో నిర్బంధం వున్నా, ఎంత దూరమైనా సంతోషంగా నడిచి వస్తానని అన్నాడు.

భారత విప్లవోద్యమంలో అత్యున్నత స్థాయి నాయకుడిగా ఎదిగినప్పటికీ, తనను తాను గొప్పవాడిగా చెప్పుకునే భేషజాలకు ఏనాడు పోలేదు. అత్యంత నిరాడంబరంగా ఉంటూ, సాదాసీదా జీవితం గడిపాడు. తాను నమ్మిన సిద్ధాంతానికీ, అంతిమ ఆశయానికి కట్టుబడి పని చేసాడు. స్వార్థాన్ని దరిచేరనీయలేదు. ప్రజల, విప్లవ ప్రయోజనాలకన్నా మిన్నగా దేనినీ భావించలేదు. 40 సంవత్సరాల సుదీర్ఘ విప్లవ జీవితంలో విప్లవోద్యమంలోని అనేక మలుపులు, ఆటుపోట్లు, గెలుపోటములు, కష్టనష్టాలలో స్వయంగా భాగస్వామిగా ఉన్నాడు. విజయాలకు పొంగిపోవడం, ఓటములకు కృంగిపోవడం చేయలేదు. విజయాల్లో తనను ముందుంచుకోవడం చేయలేదు. ప్రతి ఓటమిలో తన బాధ్యతను గుర్తించడంలో నిజాయితీగా ముందుండేవాడు. ఉద్యమంలో ప్రతి సమస్యను సరైన మార్క్సిస్టు పద్ధతిని అనుసరిస్తూ, విశ్లేషించి సంశ్లేషించేవాడు. పార్టీ అంతరంగిక చర్చలలో చురుకుగా పాల్గొన్ని సూటిగా మాట్లాడేవాడు.

వ్యక్తిగత జీవితంలో కూడా కుటుంబాన్ని విప్లవకరంగా తీర్చిదిద్దడంలో సఫలమయ్యాడు. తన ఏకైక కుమారుడు పృథ్వీని తల్లి శిరీష ప్రేమతో పెంచుకున్నది. పృథ్వీకి యుక్తవయస్సు తో పెరిగిన సామాజిక స్పృహకు తోడు, తండ్రి విప్లవ జీవితం ఆయనను సహజంగానే విప్లవమార్గం పట్టించింది. కామ్రేడ్ సాకేత్ పార్టీ నాయకుడిగానే కామ్రేడ్ పృథ్వీకి సరైన దిశానిర్దేశం చేసాడు. పృథ్వీ అభివృద్ధి ఎలా ఉంది? మార్క్సిస్టు తత్వశాస్త్ర భావనలను అర్థం చేసుకుంటున్నాడా? అతని రాతల్లో ఆ దృష్టి ఉందా? అని ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టేవాడు. పీడిత ప్రజలు, వర్గపోరాటం, పార్టీ కామ్రేడ్ పృథ్వీని విప్లవకారుడిగా తీర్చిదిద్దగా, ఆయన తన జీవితాన్ని సమాజ మార్పు కోసం అర్పించి, 2016 అక్టోబర్ 24, రాంగూడ ఎన్‌కౌంటర్‌లో అమరుడయ్యాడు.

కొడుకు మరణవార్త తల్లి శిరీషకు తీవ్రమైన దుఃఖాన్ని కలిగించినా, పీడిత ప్రజల కోసం తన కొడుకు ప్రాణాలర్పించడం ఎంతో గర్వంగా ఉందని సగర్వంగా ప్రకటించింది. ఈ సందర్భంగా సుదూరంగా ఉన్న తన సహచరి కామ్రేడ్ శిరీష దుఃఖంలో తాను పాలుపంచుకుంటూనే, 'మున్నాకు తల్లిగా ఆలోచించినంతకాలం బాధను భరించాల్సి వస్తుంది. అనేక మంది పిల్లలకు తల్లిని అనుకుంటే బాధను అధిగమించవచ్చు' అని కామ్రేడ్ సాకేత్ పంపిన సందేశం ఎంతోస్ఫూర్తిదాయకమైనది. కామ్రేడ్ సాకేత్ అమరత్వం సందర్భంగా తన సహచరి అంతులేని విషాదాన్నీ, వేదనను, కన్నీళ్ళను దిగమింగుకుంటూ చేసిన చైతన్యవంతమైన ప్రకటనల్లో ఆమె ప్రదర్శించిన మనోనిబ్బరం వెనక సహచర జీవితంలో కామ్రేడ్ సాకేత్ నెలకొల్పిన గొప్ప ఆదర్శాలనూ, ప్రేరణను మనం చూడవచ్చు.

కామ్రేడ్ సాకేత్ తన విప్లవ జీవితంలో అనుక్షణం కమ్యూనిస్టు మానవ సంబంధాలనూ, విలువలను భోదించి, కమ్యూనిజం లక్ష్యంగా పోరాడుతూ ఆ ఉన్నత విలువలతోనే జీవించి నూతన మానవుడికి ఒక నమూనాగా నిలిచాడు. అందుకే అందరి ప్రేమాభిమానాలు చురగొనగలిగాడు. కార్మికవర్గ ఉత్తమ పుత్రుడుగా కామ్రేడ్ సాకేత్ సదా మనల్ని తన విప్లవ జీవిత ఆచరణ ద్వారా మేల్కొల్పుతూనే ఉంటాడు.

ఉద్యమంలో ఎన్ని ఆటు-పోట్లు, కష్ట-నష్టాలెదురైనా దృఢసంకల్పంతో, గొప్ప త్యాగనిరతి, నిస్వార్థంగా, సాదాసీదాగా జీవించడం, ప్రజల ప్రయోజనం కోసం, విప్లవ లక్ష్యం కోసం అవిశ్రాంతంగా పని చేయటం, క్యాడర్లతో ప్రజాస్వామికంగా వ్యవహరించడం, ఎటువంటి కష్ట కాలంలోనైనా క్యాడర్లను, ప్రజలను అంటిపెట్టుకొని వుండటం వంటి అనేక ఉత్తమ కమ్యూనిస్టు ఆదర్శాలను నెలకొల్పిన కామ్రేడ్ రామకృష్ణ ఇక భౌతికంగా మన మధ్య లేడు. అయితే ఆయన నెలకొల్పిన ఉత్తమ విప్లవ ఆదర్శాలు, ఆయన చూపిన మహత్తరమైన విప్లవ బాట మనందరి ముందు ఉన్నాయి. విప్లవకారులందరికి సుపరిచితుడైన ఆయన భారతదేశంలోని పీడిత తాడిత ప్రజలలో, ప్రత్యేకించి నేటి యువతలో, విద్యార్థి, మేధావులలో ఒక చెరగని ముద్రవేసాడు. వారి మనస్సులలో నిరంతరం మెదులుతూ వారికి ప్రేరణనిస్తూనే వుంటాడు.

# కేంద్ర కమిటీ సభ్యులు అమరులు
# కామ్రేడ్ చింతన్‌దాకు రెడ్‌సెల్యూట్స్!



సీపీఐ (మావోయిస్టు) కేంద్రకమిటీ సభ్యులు కామ్రేడ్ నరేంద్ర సింగ్ (అశోదా, చింతన్‌దా) ఒక పట్టణంలోని ఆసుపత్రిలో 2020 జనవరి 6న అంతిమశ్వాస విడిచారు. ఆయన దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. 2018 నుంచి కోమాలో ఉన్నారు. ఆయన వయసు 74 సంవత్సరాలు. ఆయన బిహార్ రాష్ట్రంలో తూర్పు చంపారన్ జిల్లా, కేసరియా పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించారు. ఆయనకు ఒక సోదరి ఉన్నారు. ఆయన అవివాహితులు. పోలీసుల తీవ్రమైన చిత్రహింసలతో సుదీర్ఘకాలం అనారోగ్యంగా ఉంటూ, కోమాలోకి వెళ్లి తుదకు 2020 జనవరి 6న అంతిమశ్వాస విడిచిన కామ్రేడ్ చింతన్‌దాకు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్రకమిటీ వినమ్రంగా విప్లవ జోహార్లర్పిస్తున్నది. ఆయన ఆశయాలను పరిపూర్తి చేస్తుందని శపథం చేస్తోంది.

స్వగ్రామంలోనే ఆయన ప్రాథమిక విద్య పూర్తి చేసారు. ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఉన్నత విద్య అభ్యసించారు . హిమాలయ ప్రాంతంలో బిహార్-నేపాల్ సరిహద్దున తెరాయి ప్రాంతంలో నివసించే థారూ ఆదివాసీ ప్రజలపై ఆయన పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. పీహెచ్‌డీ చేసిన తర్వాత ఆయన ఉద్యోగం చేయాలని భావించలేదు. దోపిడీకి తావులేని సమాజ స్థాపనకై పీడిత ప్రజలలో కృషి చేయనారంభించారు. చదువుకునేటప్పుడే ఆయన మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వైపు ఆకర్షితులయ్యారు. దానిని విస్తారంగా అధ్యయనం చేసారు. విద్య పూర్తి చేసుకున్న తర్వాత ఢిల్లీలో కార్మికుల మధ్య పని ఆరంభించారు. ఢిల్లీలో జనరల్ వర్కర్స్ యూనియన్ స్థాపకులలో ఆయన ఒకరు. ఈ యూనియన్‌లో కార్మికులను సంఘటితం చేసారు. ఈ కాలంలో, 1998-99 మధ్య ఆయన మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ (ఎంసీసీ) సభ్యులకు పరిచయం అయ్యారు. 2001లో ఆయన బిహార్ పార్టీలో భాగమయ్యారు. ఎంసీసీ కార్యకర్తగా ఆయన గ్రామాలలో రైతాంగాన్ని సంఘటితం చేయసాగారు. ఆయన పరిశోధన చేసే కాలంలో పశ్చిమ చంపారన్ జిల్లాలో థారూ, ఒరాన్ ఆదివాసుల, దళితుల, భూమిలేని రైతుల దుర్భర పరిస్థితులను చూసి కదిలిపోయారు. అక్కడి రైతాంగం భూస్వామ్యం నుంచే కాకుండా బందిపోటు దొంగల నుంచి కూడా పీడనను ఎదుర్కొంటున్నారని అర్థం చేసుకున్నారు. దాంతో ఆ ప్రాంత ప్రజలు భయంతో ఉండేవారు.

ఆ ప్రాంతానికి ఆయన వెళ్లగానే 'జన్ శిక్షా కేంద్ర్' (ప్రజా విద్యా కేంద్రం) పేరుతో నాలుగు స్కూళ్లను ప్రారంభించారు. అందులో దళిత, ఆదివాసీ పిల్లలకు విద్యను అందించనారంభించారు. ఆ స్కూళ్లలో స్కూల్ విద్యతో పాటు సామాజిక మార్పు గురించిన విద్యను కూడా అందించారు. ఆ స్కూళ్లలో చదివిన కొంతమంది విద్యార్థులు తర్వాతి కాలంలో వర్గ పోరాటంలో సైతం భాగమయ్యారు.

ఆ కాలంలో బిహార్‌లో విముక్తి ప్రాంతాల పర్‌స్పెక్టివ్‌తో విప్లవోద్యమ కృషి కొనసాగుతున్నది. ఆయన ఆ ప్రాంత ప్రజల మధ్య విప్లవోద్యమ నిర్మాణానికి కృషి చేశారు. ప్రజాపునాదిని అభివృద్ధి చేసారు. క్రాంతికారీ కిసాన్ కమిటీలను, గెరిల్లా దళాలను ఏర్పరచారు. ఆయన విప్లవ కృషి ప్రారంభించిన తొలిరోజుల్లో ఒక సంఘటన చోటు చేసుకుంది. బందిపోటు దొంగలు సుందర్‌పుర్ స్కూల్‌కు పక్కనున్న ఒక మైనారిటీకి చెందిన కుటుంబంపై దాడి చేసారు. ఆ ఇంటి పురుషులు ఆ సమయంలో పనికి వెళ్లారు. ఇద్దరు ఆడపిల్లలు, తల్లి మాత్రమే ఉన్నారు. బందిపోట్లు వారిపై లైంగిక దాడికి ప్రయత్నించారు. ఆ మహిళలు కేకలు పెట్టారు. ఆ కేకలు విని కామ్రేడ్ అశోదా ఒక కర్ర పట్టుకుని తన తోటి విద్యార్థులు, ఆ పరిసరాల్లోని ప్రజలతో కలిసి ఆ ఇంటి వైపుగా వెళ్లారు. దౌర్జన్యాన్ని ఆపమని బందిపోట్లను హెచ్చరించారు. దానితో అక్కడ నెలకొన్న వాతావారణంలో ఒక ఎర్ర సైనికుని శక్తివంతమైన గర్జనతో, గ్రామ ప్రజల ప్రతిఘటనతో బందిపోట్లు కలవరపడి పరుగు లంకించుకున్నారు. ఆయన ఆ కుటుంబాన్ని అదే రోజు రాత్రి స్కూల్‌కు తీసుకొచ్చి చాలా రోజుల పాటు అక్కడ ఆశ్రయం కల్పించారు. ఈ సంఘటన అక్కడి ప్రజలను సంఘటితం చేయడానికి, వారిని పోరాటాలలో కదిలించడానికి తోడ్పడింది. పశ్చిమ చంపారన్‌లోని ఈ అటవీ ప్రాంతం గెరిల్లాజోన్‌గా అభివృద్ధి చెందింది. అక్కడ పెంపొందిన విప్లవోద్యమంతో దోపిడీ భూస్వాముల వద్ద గల అక్రమ భూములు, ఆయుధాలు ప్రజల స్వాధీనమయ్యాయి. విచక్షణా రహితంగా భూస్వాములు, ప్రభుత్వాలు కొనసాగించే అడవుల నిర్మూలనను ప్రజలు అడ్డుకొని వాటిని సంరక్షించారు. ప్రజలకు బెడదగా మారిన బందిపోట్లను తరిమికొట్టారు. ప్రజలపై తరచుగా దాడులకు దిగుతున్న పోలీసులపై, పోలీసు క్యాంపులపై గెరిల్లా దాడులు చేసారు. వారి నుండి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

ఎంసీసీ ఉత్తర బిహార్ కమిటీ ఏర్పడిన వెంటనే, కామ్రేడ్ చింతన్‌దా అందులో సభ్యుడయ్యారు. కానీ ఆ తరువాత జరిగిన ఉద్యమ విస్తరణలో భాగంగా ఏర్పడిన 3యు (ఉత్తర బిహార్-ఉత్తరప్రదేశ్-ఉత్తరాఖండ్) స్పెషల్ ఏరియా కమిటీ లో సభ్యునిగా ఎన్నికయ్యారు. 2004లో ఎంసీసీఐ, సీపీఐ (ఎంఎల్) (పీపుల్స్‌వార్) విలీనమైనప్పుడు ఐక్యపార్టీ కేంద్రకమిటీ సభ్యుడయ్యారు. ఆ క్రమంలోనే కేంద్ర కమిటీ ఏర్పరచిన ఉత్తర రీజినల్ బ్యూరో (ఎన్‌ఆర్‌బీ)లో భాగమయ్యారు. కానీ, 2011 తరువాత ఉత్తర్ రీజియన్‌లో పార్టీకి ఎదురైన నష్టాలతో ఆ బ్యూరో రద్దవడంతో అంతిమ శ్వాస వదిలే వరకు చింతన్‌దా సీసీఎంగా కొనసాగారు.

కామ్రేడ్ చింతన్‌దా స్కూల్ విద్యను మాత్రమే కాకుండా, మార్క్సిజాన్ని కూడా బోధించే ఒక మంచి టీచర్. ఆయన పార్టీ కేడర్లకు విద్య గరిపే బాధ్యతలు తీసుకున్నారు. ఉద్యమ ప్రాంతాలలో కేడర్లకు మార్క్సిస్టు తత్వశాస్త్రం, మార్క్సిస్టు అర్థశాస్త్రం, విప్లవ రాజకీయాలు బోధించారు. ఆయన బోధనా పద్ధతి సరళంగా, సహజంగా ఉండేది. జటిల విషయాలను సరళంగా వివరించేవారు. ఆయన మార్క్సిజాన్ని ఆచరణకు అన్వయిస్తూ వర్తమాన ఉదాహరణల ద్వారా వివరించేవారు. ఆయనకు ఇంగ్లీషు, హిందీ భాషలలో మంచి పట్టు ఉండేది. ఆ రెండు భాషల్లో వ్యాకరణం బోధించేవారు.

కామ్రేడ్ చింతన్‌దా ఉత్తర బిహార్‌లో మూడు సార్లు అరెస్టయ్యారు. మొదట 2005లో ఉత్తర బిహార్‌లో, చివరగా 2010లో ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో అరెస్టయ్యారు. జైలు నుంచి విడుదలైన వెంటనే ప్రతిసారీ ఆయన్ని తిరిగి అరెస్టు చేసారు. కాన్పూర్‌లో ఆయన అరెస్టు మరింత భయానకమైంది. అక్కడ తీవ్రమైన చిత్రహింసలకు గురయ్యారు. ఆయనను ఆ పాశవిక చిత్రహింసలు శారీరకంగా, మానసికంగా ప్రభావితం చేశాయి. పోలీసుల చిత్రహింసల కారణంగా ఆయన మూడుసార్లు మెంటల్ షాక్‌కు గురయ్యారు. 2010 నాటికి ఒక చెవి వినికిడి శక్తి కోల్పోయారు. జైలులో ఉన్నప్పుడు బోన్ (ఎముకలు) టీబీ వచ్చింది. అంతేకాకుండా ఆయనకు బీపీ, హెర్నియా, పైల్స్ జబ్బులు కూడా ఉండేవి. 2014లో విడుదల అయిన తరువాత ఇక గురుతరమైన బాధ్యతలేవీ చేపట్టలేకపోయారు. క్రమంగా తన శరీరంపైనా, మెదడుపైనా అదుపు కోల్పోయారు. పోలీసులు, జైలు అధికారుల పీడన ఆయన శరీరాన్ని మరింతగా క్షీణింపజేసింది. మానసిక సంతులనం కోల్పోయారు. చికిత్స జరిగినప్పటికీ పూర్తిగా కోలుకోలేకపోయారు. తుదకు కామ్రేడ్ చింతన్‌దా అనారోగ్యం నుండి బయటపడలేకపోయి 2020 జనవరి 6వ తేదీన ఈ ప్రపంచానికి వీడ్కోలు పలికారు. భౌతికంగా ఇక ఆయన మనకు లేరు.

ఇవాళ కామ్రేడ్ చింతన్‌దా మన మధ్య లేరు. కానీ ఆయన జ్ఞాపకాలు, ఆదర్శాలు, ఆశయాలు మనకు ఉన్నాయి. ఆయన రాజకీయ కృషి, త్యాగం, అంకితత్వం, సాహసం మనకు ఎల్లప్పుడూ ప్రేరణను, మార్గదర్శకత్వాన్నీ అందిస్తూ ఉంటాయి. ఆయన స్మృతులు మనకు బలాన్నిస్తాయి. ఆయన అద్భుతమైన, అవిస్మరణీయమైన అనుభవాన్ని స్మరించుకుందాం.

కాన్‌పూర్ జైలు నుంచి విడుదల అయిన తరువాత కామ్రేడ్ చింతన్‌దా బిహార్-ఝార్ఖండ్ సరిహద్దు ప్రాంతానికి వెళ్లారు. అక్కడ అర్ధసైనిక బలగాలతో ఎదురుకాల్పులు జరిగాయి. ఫైరింగు, షెల్లింగు జరిగాయి. కానీ ఆయన భయపడలేదు, నిరాశపడలేదు. శారీరకంగా బలహీనంగా ఉన్నారే కానీ ఆయన గొంతు మహా శక్తిమంతంగా ఉన్నది. నిబ్బరంగా, వీరోచితంగా సమరంలో పురోగమించారు. పీఎల్‌జీఏ యోధులను ఉత్సాహపరుస్తూ శత్రువుపై దాడిలో పాల్గొన్నారు. 'కామ్రేడ్స్! అర్థసైనిక బలగాలు సింహాలు కాదు. పీఎల్‌జీఏ యోధులు బతికి ఉన్న పులులు. చిరకాలం వర్ధిల్లుతారు. స్నేహితులారా, ముందుకు ఉరకండి, వారిని తుడిచిపెట్టివేయండి'. ఈ ప్రేరణను అందుకున్న పీఎల్‌జీఏ యువ యోధులు శత్రువుపై దునుమాడారు. అర్థసైనిక బలగాలు వెనకడుగు వేయక తప్పలేదు.

కామ్రేడ్ చింతన్‌దా సరైన పద్ధతిలో స్వయం విమర్శ చేసుకునేవారు. తన వైపు నుంచి తప్పు జరిగిందని అర్థమయిన తరువాత దాన్ని అంగీకరించడానికి, సరిదిద్దుకోవడానికీ ఏ మాత్రం వెనుకాడేవారు కాదు. రోజువారీ జీవితంలో కచ్చితమైన క్రమశిక్షణ పాటించేవారు. తన తోటి కామ్రేడ్స్‌తో మంచిగా వ్యవహరించేవారు. జైలులోనూ,

# కామ్రేడ్ నేరళ్ల పెద్ద నర్సయ్యకు విప్లవ జోహార్లు



**కామ్రేడ్ నేరళ్ల పెద్ద నర్సయ్య చివరి వరకు విప్లవ సాను భూతిపరుడిగా వుంటూ తన 70వ యేటా అనారోగ్యంతో తుది శ్వాస విడిచాడు. విప్లవ రైతుకూలి సంఘంలో చురుకుగా పని చేస్తూ 90 దశకంలో నిత్య నిర్బంధంలో కూడా దళాలకు రహస్యంగా సహకరించాడు. తన పుత్రికకు విద్యా బుద్ధులు నేర్పించి విప్లవోద్యమానికి అందించిన త్యాగధనుడు. కా॥ నేరళ్ల నర్సయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ జోహార్లు అర్పిస్తున్నాము.**

చివరికి స్పృహ లేని పరిస్థితి ఏర్పడే వరకు కూడా ఎంతో క్రమశిక్షణాయుతంగా ఉన్నారు. అవిశ్రాంతంగా చదివే, రాసే, మాట్లాడే శక్తిని మానసిక షాక్ వల్ల కోల్పోయారు.

**ఆయన జీవితం నుంచి కొన్ని ఉల్లేఖనలు, గుణపాఠాలు**

1. కామ్రేడ్ చింతన్ దోపిడీ కులంలో పుట్టి పెరిగి పీడిత ఆదివాసీ, దళిత, వెనుకబడిన శ్రామిక కులాల పక్షాన నిలబడ్డారు. విప్లవం కోసం తన యావత్ జీవితాన్ని అర్పించారు. దోపిడీ కుల అహంకారాన్ని ఈషణ్మాత్రం కూడా ప్రదర్శించేవారు కాదు. ఉత్తమ లక్షణాలు ఉన్న మంచి కమ్యూనిస్టు.

2. దేశంలో ప్రతిష్టాకరమైన విద్యా సంస్థలో ఉన్నత విద్యను అభ్యసించారు. ఏ విశ్వవిద్యాలయం లోనైనా ఆచార్యులు కాగలిగేవారు. కానీ సౌకర్యవంతమైన జీవితాన్ని వదిలిపెట్టి విప్లవ కమ్యూనిస్టుగా మారారు. కార్మికునిగా కార్మికవర్గానికి సేవ చేసారు. ఆయన త్యాగం, అంకితభావం ఆదర్శవంతమైనవి, అభినందనీయమైనవి.

3. భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తి చేయడానికి ఏదీ అడ్డం రాకూడదని ఆయన భావించాడు. చివరి నిముషం వరకు సాయుధ పోరాట మైదానంలో దృఢంగా నిలబడ్డారు.

4. పదవి, డబ్బు ఆశ విప్లవానికి శత్రువులు. వీటి పట్ల ఆయన జాగరూకత కలిగి ఉండేవారు. తన వారసత్వ ఆస్తిని వదిలివేసి పార్టీలో, ప్రజలలో కార్మికునిగా జీవించారు. తన ఇంటిని, కుటుంబాన్ని త్యాగం చేసి సహచర కామ్రేడ్స్‌నే తన కుటుంబంగా భావించారు. వారి మధ్యనే ప్రాణాలు వదిలారు. కష్టకాలంలో తన కామ్రేడ్స్ వద్దకు వెళ్లారే తప్ప కుటుంబం వద్దకు వెళ్లలేదు. తన పరిస్థితులు, లక్ష్యాలకు అనుగుణంగా జీవించారు. పార్టీ బయట ఎవ్వరితో రాజీ పడలేదు.

5. మనం జీవించి ఉండకపోయినా ఈ ప్రపంచం మారుతుంది. మన జీవిత కాలంలోనే విప్లవం పరిపూర్తి కావాలని లేదు. అయితే దాన్ని పరిపూర్తి చేయవలసిన బాధ్యత మనకు ఉన్నది. మిగిలిన పనిని భవిష్యత్తు తరం నెరవేరుస్తుంది. ఆయన ఈ విషయాన్ని ఆకళింపు చేసుకుని తన యావత్తు జీవితం అమలు చేసారు.

6. నైజీరియా కవి, నాటక రంగ ప్రముఖుడు బోల్ షోయెంకా చెప్పిన మాటను ఆయన నిజం చేసారు. రెండు సంవత్సరాలకు జైలు నుంచి విడుదల అయిన తరువాత షోయెంకా తన జైలు జీవితం గురించి ఇలా అన్నారు – 'జైలుకు వెళ్లే ముందు దేన్నైతే నమ్ముతామో విడుదల అయిన తరువాత కూడా అదే నమ్ముతాం. అయితే ఈ నమ్మకం ఇంకా బలపడుతుంది'. మూడు సార్లు అరెస్టై, చిత్రహింసలకు గురి అయ్యి కూడా కామ్రేడ్ చింతన్‌దా నిరాశపడిపోలేదు, లొంగిపోలేదు, భయపడలేదు. ప్రాణం కన్న మిన్నగా పార్టీ రహస్యాన్ని కచ్చితంగా కాపాడారు. ఆయన వల్ల పార్టీకి ఏ రకమైన నష్టం కానీ జరిగినట్లుగా ఏ రాష్ట్రం నుంచి కూడా రిపోర్ట్‌లు లేవు. విడుదల అయిన ప్రతిసారీ ఆయన మరింత రాటుదేలి నిశ్చయంగా వర్గ పోరాటంలో, ప్రజా యుద్ధంలో భాగం అవుతూ వచ్చారు.

7. ఆయన జీవితంలో ఒక ప్రత్యేక లక్షణం ఉన్నది. అత్యంత కష్టతరమైన పరిస్థితులలో విప్లవంలో, ప్రజలలో నమ్మకం నిలబెట్టుకున్నారు. పార్టీ అధికారిక పంథాను అంటిపెట్టుకుని ఉన్నారు. వర్గ పంథా–ప్రజా పంథాపై, మార్క్సిజం–లెనినిజం–మావోయిజంపై బలంగా నిలబడ్డారు.

కామ్రేడ్ చింతన్‌దా గొప్ప ఉపాధ్యాయుడు, జనరంజకమైన ఉపన్యాసకుడు, ఉన్నత విద్యావంతుడు, అలుపెరుగని కార్యకర్త. ఆయనలో ఉన్న కార్మికవర్గ లక్షణాలు ఆయనను బలమైన కమ్యూనిస్టుగా, నిశ్చయమైన మార్క్సిస్టు–లెనినిస్టు–మావోయిస్టుగా నిలబెట్టాయి. మన ప్రియతమ కామ్రేడ్, సహచర యోధుడు, ఉపాధ్యాయునికి కేంద్రకమిటీ కన్నీటి నివాళి అర్పిస్తున్నాది. ఆయన ఆశయాన్ని పరిపూర్తి చేస్తామని శపథం చేస్తున్నది. కామ్రేడ్ చింతన్‌దా జీవితం నుంచి అవిరామ విప్లవ కృషిని, చొరవను, పట్టుదలను, నిబద్ధతను విప్లవ శ్రేణులన్నీ నేర్చుకోవాలి. ఆయన అమరత్వం కలిగించిన ఆవేదనను శక్తిగాను, కన్నీటిని దోపిడీ రాజ్యంపై క్రోధంగాను మార్చుకోవాలి. అమరవీరుల ఆశయాలను పరిపూర్తి చేస్తామని మళ్లీ మళ్లీ శపథం చేద్దాం,

'కామ్రేడ్, చేతిలో ఎర్రజెండాతో, గుండెల్లో మీ జ్ఞాపకాలతో ముందడుగు వేస్తుంటాం

**మీ అమరత్వం కలిగించిన దుఃఖాన్ని దిగమింగుతూ ముందుముందుకే సాగుతాం'.** ✪

# భారత విప్లవ నేత, సృజనశీలి కామ్రేడ్ మిలింద్ బాబురావ్ తేల్తుంబ్డే (దీపక్‌దా) కు విప్లవ జోహార్లు


**13** నవంబర్ 2021 మహారాష్ట్రలోని గడ్‌చిరోలీ జిల్లా విప్లవోద్యమ చరిత్రలో అత్యంత విషాదకరమైన రోజుగా మిగిలిపోతుంది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు జిల్లా గడ్‌చిరోలిలోని ధనోరా తాలూకా గ్యారపత్తి పోలీసు స్టేషన్ పరిధిలో గల పారేవా అడవిలో 10 గంటలకు పైగా జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ దీపక్ (మిలింద్ బాబురావ్ తేల్తుంబ్డే) సహా 27 మంది కామ్రేడ్స్ అమరులైనారు. శత్రువుతో వీరోచితంగా పోరాడి అసువులు బాసిన వీరయోధులకు వినమ్రంగా తలవంచి విప్లవ జోహార్లు చెబుదాం.

కామ్రేడ్ దీపక్‌దా 5 ఫిబ్రవరి 1964లో యవత్‌మాల్ జిల్లా వణీ తాలుకా రాజూరాలో పేద కార్మిక కుటుంబంలో శ్రీయుతులు బాబురావు, అనసూయలకు ఏడవ సంతానంగా జన్మించాడు. ఆయన హైస్కూల్ విద్య పూర్తి చేసి ఐటిఐలో ఫిట్టర్ కోర్సులో శిక్షణ పొందాడు. ఆ తరువాత మొదట బల్లార్‌పూర్ పేపర్ మిల్లులో అప్రెంటీస్‌గా ఆ తదుపరి వెస్టర్న్ కోల్ ఫీల్డ్స్‌లో కార్మికుడిగా పని చేశాడు. ఆ క్రమంలో మొదట గని శ్రామిక ట్రేడ్ యూనియన్ నాయకుడిగా ఆ తదుపరి భారత గని కార్మికుల ఫెడరేషన్ నాయకులలో ఒకరిగా ఎదిగివచ్చి కార్మికుల సమస్యల పరిష్కారానికి అనేక మిలిటెంట్ పోరాటాల ద్వార కృషి చేశాడు. ఆయనకు 1982 నాటికి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు - లెనినిస్టు) (పీపుల్స్‌వార్)తో పరిచయాలు ఏర్పడినాయి. కార్మికవర్గంలో పని చేస్తూ విప్లవ రాజకీయాలతో రాటుతేలుతున్న కామ్రేడ్ మిలింద్ 1992లో పూర్తికాలం విప్లవకారుడిగా బాధ్యతలు చేపట్టాడు. కొంత కాలం ఆయన మహారాష్ట్రలోని 'నౌజవాన్ భారత్ సభ'కు అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించాడు. ఈ క్రమంలోనే ఆయన తను ప్రేమించిన కామ్రేడ్ ఏంజిలాను వివాహమాడాడు.

కామ్రేడ్ మిలింద్ కార్మిక రంగంలో పనిచేస్తున్న క్రమంలో 2000లో జరిగిన మహారాష్ట్ర రాష్ట్ర పార్టీ కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. విదర్భలోని అనేక పట్టణాలలోని కార్మికుల, సూరత్ బట్టల మిల్లుల కార్మికులతో ఆయనకు విస్తృతంగా సంబంధాలు ఉండే. అక్కడ నౌజవాన్ భారత్ సభ కార్యకర్తలతో కలిసి అనేక సమ్మెలలో పాల్గొని నాయకత్వం వహించాడు. 2005 నాటికి విదర్భలోని కార్మిక, విద్యార్థి, యువజన సంఘటిత శక్తికి కేంద్రబిందువుగా చంద్రపుర్‌ను నిలపడంలో ఆయన పాత్ర విశిష్టమైనది. ఆ సమయంలో విదర్భ విద్యార్థులలో విప్లవ బీజాలు బలపడకూడదనీ చంద్రపుర్ పోలీసులు చేపట్టిన కేంపెయిన్ 'మిషన్ మృత్యుంజయ' పేరుతో విద్యార్థులపై నిఘా పెంచారు. అయినప్పటికీ విద్యార్థులను సంఘటితం చేయడంలో ఆయన దక్షత అనుపమానమైనది. ఫలితంగా, చంద్రపుర్, బల్లార్‌పుర్, రాజూరా మున్నగు పట్టణాల నుండి వందలాది మంది విద్యార్థులు, యువకులు, కార్మికులు విప్లవోద్యమంలో సంఘటితమయ్యారు. ఒకవైపు పట్టణరంగ బాధ్యతలు నిర్వహిస్తూనే మరోవైపు 'విదర్భ పరిస్పెక్టివ్'లో భాగంగా అడవి ఉద్యమాన్ని అర్థం చేసుకుంటూ పార్టీ అప్పగించిన బాధ్యతల రీత్యా 2008లో కామ్రేడ్ మిలింద్ అటవీ ఉద్యమానికి బదిలీ అయ్యాడు. అప్పటినుండి ఆయన దీపక్‌గా విప్లవ ప్రజలలో తన విప్లవ కృషిని కొనసాగించాడు.

2009లో మొట్ట మొదట సౌత్, వెస్ట్ రీజనల్ బ్యూరో నిర్వహించిన ఎల్‌టిపి (లీడర్‌షిప్ ట్రేనింగ్ ప్రోగ్రాం) క్లాసుల్లో కామ్రేడ్ దీపక్ పాల్గొని మహారాష్ట్ర ఉద్యమ సమస్యలను లోతుగా చర్చించాడు. అక్కడ జరిగిన చర్చల నేపథ్యంలో తిరిగి మహారాష్ట్ర కేడర్‌కు రాజకీయ తరగతులు నిర్వహించాడు. ఆ వరుసనే పార్టీ రాష్ట్ర ప్లీనం జరగగా, అందులో కార్యదర్శి బాధ్యతలు చేపట్టి 2006 కాన్ఫరెన్స్ చేపట్టిన విదర్భ పరిస్పెక్టివ్‌కు ఆచరణ రూపం ఇవ్వడానికి నిర్దిష్ట రోడ్‌మ్యాప్ రూపొందించాడు. కానీ వరుసగా జరిగిన నష్టాలతో ఆ పథకం అమలు కాలేదు.

సిద్ధాంత, రాజకీయాల అధ్యయనంలో ఎంత పట్టుదలతో కృషి చేసేవాడో, అదే విధంగా కేడర్‌ను ఎద్యుకేట్ చేయడంలో కూడా అంతే పట్టుదలతో కృషి చేసేవాడు. ఎమ్ఎమ్‌సీలో తనతో ఉన్న కేడర్‌కు, డీకే కేడర్‌కు క్లాసులు చెప్పి, రాజకీయంగా వారి ఎదుగుదలకు చాలా కృషి చేశాడు. గఢ్‌చిరోలి కేడర్‌కు జరిగిన ఎల్‌టీపీ క్లాసుల్లో ప్రారంభం నుండి (2014) భాగమై అక్కడి కేడర్‌ను ఎద్యుకేట్ చేయడంలో తుది వరకు పాల్గొన్నాడు. స్థానిక సమస్యల పట్ల అవగాహన పెంచడంలోనూ గడ్డు పరిస్థితులలో 5వ షెడ్యూల్, 6వ షెడ్యూల్, పెసా చట్టం, గ్రామసభల వినియోగ ప్రాధాన్యతను వారిచే గుర్తింప చేయడంలో గొప్ప రాజకీయ కృషి సలిపాడు. దీపక్ దాదా ఉంటే ఎక్కడైనా మంచి ఉత్సాహకరమైన రాజకీయ చర్చలు ఉంటాయని, అనేక విషయాలు అర్థం చేయించి ఎంతటి విపత్కర పరిస్థితులలోనైనా కేడర్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాడనీ కేడర్ ఆయన్ని సదా గుర్తు చేసుకుంటారు. స్నేహశీలి దీపక్ దాదా అందరితో ఆత్మీయంగా ఉంటూ వారిలోని టాలెంట్స్‌ను ఎంతగానో ప్రోత్సహించేవాడు.



1992-2021 మధ్య ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)లో వివిధ స్థాయిలలో పని చేస్తూ భారత విప్లవోద్యమానికి నాయకత్వం వహించాడు. 2008 తర్వాతి నుండి మహారాష్ట్ర విప్లవోద్యమంలో ఒకదాని వెంట మరోటి భారీ నష్టాలు చోటుచేసుకొని 2012 నాటికి ఆ ఉద్యమం తీవ్రంగా దెబ్బతింది. రాష్ట్ర కమిటీలో ఏకైక కామ్రేడ్ దీపక్ మిగిలాడు. ఆయన జీవిత సహచరి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ రాషీ కూడ 2011లో అరెస్టు అయ్యి దాదాపు దశాబ్దకాలం అనేక తప్పుడు కేసులను ఎదుర్కొంటూ కటకటాల వెనకే గడపక తప్పలేదు. ఆమె విడుదలయ్యే నాటికి ఆయనను రాజ్యం వదలని లక్ష్యంగా చేసుకొని ఎడతెరిపి లేని దాడులు కొనసాగిస్తున్న ఫలితంగా ఆయన ఆమెను చివరి వరకు ప్రత్యక్షంగా కలువలేకపోయాడు. తన మల్లియను కలవడానికి ఆయన తుదివరకూ చేసిన ప్రతి ప్రయత్నం విఫలమైంది. ఆమె ఆయన పార్థివ శరీరాన్నే చూడగలిగింది.

మహారాష్ట్ర దళిత ప్రజా జీవితాలలో ఖైర్లాంజీ అత్యంత విషాదకర ఘట్టాలలో ఒకటి. ఖైర్లాంజీలోని దళిత కుటుంబంపై దోపిడీ వర్గాలు, కులాల దుష్ట శక్తులు జరిపిన ఘోరమైన అత్యాచారం, హత్యాకాండకు నిరసనగా యావత్ రాష్ట్రం భగ్గుమంది. ఖైర్లాంజీ దళితులకు న్యాయం జరగాలనీఈ దళిత ప్రజలు, ప్రజాస్వామికవాదులు వీధుల్లోకి వచ్చారు. ఆ ప్రజా నిరసనలలో కామ్రేడ్ దీపక్ పాల్గొని వాటికి మిలిటెంట్ రూపం ఇవ్వడంలో కెటాలిస్టిక్ పాత్ర పోషించాడు. చంద్రపూర్‌లో ఒక బస్సుకు నిప్పంటించగా అది దోపిడీ ప్రభుత్వ, పాలకుల గుండెల్లో మంటలు రేపింది. తుదకు ఆ కుటుంబానికి చట్టపరంగా రక్షణ కల్పించి, నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం ఆమోదించిక తప్పలేదు. ఆయనలోని పోరాట పటిమకు, మిలిటెన్సీకి అది కేవలం ఒక నమూనా మాత్రమే.

మహారాష్ట్ర విప్లవోద్యమాన్ని పునర్వికసింపచేయడానికి తుది వరకూ ఆయన ఎంతగానో శ్రమించాడు. మహారాష్ట్ర విప్లవోద్యమాన్ని తిరిగి అభివృద్ధి చేయడం ఆయన జీవిత లక్ష్యాలలో అత్యంత ప్రాముఖ్యత కలిగినదిగా ఉండింది. ఆయన జీవిత లక్ష్యాలలో అత్యంత ప్రాముఖ్యత కలిగినదిగా ఉండింది. కానీ, అది అసంపూర్తిగానే మిగిలిపోయింది. ఆ ఆశయాన్ని ఆయన రాజకీయాలతో, ఆదర్శాలతో చైతన్యవంతులై వందలాది కార్మికులు, విద్యార్థులు, అభిమానులు, మిత్రులు తప్పక నెరవేరుస్తారనీ ఆశిద్దాం.

2013లో గఢ్‌చిరోలి జిల్లాలో జరిగిన అనేక నష్టాలతో అక్కడి ఉద్యమాన్ని త్వరలోనే ఇక సమూలంగా నిర్మూలిస్తామని పోలీసులు సవాళ్లు విసురుతున్నప్పుడు ఆ ఉద్యమాన్ని కాపాడుకోవడానికి ఆయన అనేక నూతన రూపాలలో పార్టీని సంసిద్ధం చేశాడు. జల్- జంగల్-జమీన్ కోసం పోరాడుతున్న ఆదివాసీ ప్రజలను విప్లవ రాజకీయాలతో సుసంఘటితపరుస్తూ కోర్చీ తహశీల్ జెండేపార్, ఆగ్రీ, మసేలీలలో ప్రతిపాదిత గనుల తవ్వకాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమానికి కొత్త రూపం ఇచ్చాడు. యువతను సంఘటితం చేశాడు. వారిని ప్రజా మిలీషియాలో తీర్చిదిద్దాడు. మరోవైపు, గ్రామ పంచాయితీల సర్పంచులను సమీకరించి ప్రజా ప్రతినిధులుగా ప్రజల అడవులను రక్షించడానికి ముందుకు రావాలనీ కోరాడు. వారిని సంఘటితపరిచి వారితో నిరహారదీక్షలు జరిపించాడు. వారి దీక్షా పోరాటాలు రాష్ట్ర విధానసభలో పెద్ద చర్చలకు దారి తీశాయి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ప్రతిపాదిత గనుల తవ్వకాన్ని నిలిపివేసింది. గఢ్‌చిరోలీ జిల్లాలోని 25కు పైగా స్థలాల్లో 40 వేల ఎకరాలకు పైగా భూభాగంలో గనుల తవ్వకాలను చేపట్టడానికి ప్రభుత్వం రూపొందించిన పథకానికి వ్యతిరేకంగా ప్రజలను సంఘటితపర్చడంలో ఆయన ఎనలేని కృషి సలిపాడు. ఆ కృషి ఫలితంగా గఢ్‌చిరోలీ జిల్లాలోని ఆదివాసీ గ్రామాలన్నిటా పెసా చట్టం ప్రకారం గ్రామ సభలు ఏర్పడి అడవులపై ఆదివాసులకు హక్కులు దక్కాయి. గఢ్‌చిరోలీ ఆదివాసీ ప్రజల పోరాట ఫలితంగా మహారాష్ట్రలోని నందుర్‌బార్ సహ అన్ని జిల్లాల ఆదివాసుల సభలు ఏర్పడి అడవులపై ఆదివాసులకు హక్కులు దక్కాయి. గఢ్‌చిరోలీ ఆదివాసీ ప్రజల పోరాట ఫలితంగా మహారాష్ట్రలోని నందుర్‌బార్ సహ అన్ని జిల్లాల ఆదివాసులకు అనేక ప్రయోజనాలు చేకూరాయి. మరోవైపు దేశవ్యాపితంగా ఆదివాసులను పెసా గ్రామసభల విషయంలో జాగరూకులను చేయడంలో ఆ జిల్లా ఉద్యమం చుక్కానిలా పని చేసింది. 2018 నాటికి దేశంలోని ప్రబల ఆదివాసీ ప్రాంతాలలో

ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్‌లలో పత్థల్‌గడీ ఉద్యమం ఒక ప్రజా వెల్లువ రూపాన్ని సంతరించుకుంది.

కామ్రేడ్ దీపక్ 2013లో కేంద్రకమిటీ సభ్యుడయ్యాడు. 2016లో నూతనంగా ఏర్పడిన యంయంసీ జోన్‌కు ఆయన ప్రత్యక్ష నాయకత్వం వహిస్తూనే దెబ్బతిన్న మహారాష్ట్ర ఉద్యమాన్ని తిరిగి బలోపేతం చేయడానికి అకుంఠిత దీక్షతో పూనుకున్నాడు. కామ్రేడ్ దీపక్ మార్క్సిస్టు మూల గ్రంథాలను అధ్యయనం చేయడంతో పాటు బాబా సాహెబ్ అంబేడ్కర్ రచనలను జౌపోసన పట్టాడు. భారతదేశానికి ప్రధానంగా కుల నిర్మూలనకు డాక్టర్ అంబేడ్కర్ చేసిన కృషిని సోదర కామ్రేడ్స్‌కు విశదీకరించడంలో ఆయన ఎంతగానో శ్రద్ధాసక్తులు కనపరిచేవాడు. ఆయనకు కార్మికుల సమస్యలపై మంచి పట్టు ఉండింది. దేశంలో కుల నిర్మూలన, దళిత ప్రజల విముక్తి విషయంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాలలో జరగాల్సిన కృషిపై స్పష్టత ఉండింది. భారతదేశ ఆదివాసులకు ప్రభుత్వాలు చట్టాల రూపంలో ఇస్తున్న అమలుకాని హామీల అమలుకు వారిని కదలించడంలో మంచి అనుభవాన్ని సంపాదించాడు. వ్యవసాయ విప్లవమే ఇరుసుగా సాగే భారత నూతన ప్రజాతంత్ర విప్లవంలో రైతుల పట్ల, వ్యవసాయ సమస్యల పట్ల లోతైన అవగాహన ఉండింది. ఢిల్లీలో రైతులు కొనసాగిస్తున్న వినాశకర సాగు చట్టాల వ్యతిరేక పోరాటంపై రాసిన అనేక వ్యాసాలే అందుకు ప్రబల నిదర్శనం. ఆయన మన దేశంలో, ప్రపంచంలో జరుగుతున్న పర్యావరణ వినాశనం గురించి ఎంతగానో ఆందోళన చెందేవాడు. పర్యావరణంపై ప్రత్యేక అధ్యయనాన్ని చేపట్టాడు. కానీ, ఆయన ప్రాజెక్టు పూర్తి కాకముందే ఆయన్ని రాజ్యం పొట్టన పెట్టుకుంది.

కామ్రేడ్ దీపక్ 2016లో కేంద్రకమిటీ పనిపై ఒడిశా వెళ్లాడు. కానీ అక్కడ పార్టీ తలపెట్టిన కార్యక్రమం బహిర్గతం కావడంతో పోలీసులు గాలింపు చర్యలను తీవ్రతరం చేశారు. ఆయన ఆ ప్రత్యేక పని రీత్యా అక్కడ గడిపిన నాలుగు మాసాలలో మూడు సార్లు పోలీసుల కాల్పులకు గురయ్యాడు. ఆ సందర్భంగా పీఎల్‌జీఏ గెరిల్లాలు తమ ప్రాణాలను ధారపోసి నాయకత్వ కామ్రేడ్స్‌ను కాపాడారు. కామ్రేడ్ దీపక్ ప్రతి దాడి నుండి సురక్షితంగా తప్పుకున్నాడు.

కామ్రేడ్ దీపక్ ఉక్కు క్రమశిక్షణ కలిగిన కామ్రేడ్. హెల్త్‌కేర్ విషయంలో కడు జాగ్రత్తగా ఉండేవాడు. ఆయన 57 ఏండ్ల వయసులో రోజూ ఉదయాన్నే తప్పనిసరిగా వ్యాయామం చేసేవాడు. ఆయన ఏమాత్రం అవకాశం ఉన్నప్పటికీ రోజు ఉదయాన్నే రెండు గంటలు తప్పనిసరిగా మార్క్సిస్టు మూల గ్రంథాలను (క్లాసిక్స్) అధ్యయనం చేసేవాడు. ఆ టైం అతను చాలా ప్రైం టైంగా భావించేవాడు. ఆ సమయంలో సాధారణంగా ఆయన ఎవరితోనూ వెచ్చించడానికి సిద్ధపడకపోయేవాడు. చదవడం, నోట్సులు తయారు చేసుకోవడం, తదుపరి సహచరులతో సదరు విషయాలపై చర్చించడం ఆయన దినచర్యలో ఎంతో ఆసక్తితో చేసే పనులు. ఆయన మాంసాహారాన్ని అమితంగా ఇష్టపడేవాడు. బ్రాహ్మణీయ హిందుత్వ ప్రభుత్వాలు గోమాంసంపై నిషేధాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ప్రకటించినపుడు కొంతలో కొంతైనా పేద దళితులకు, ఆదివాసులకు, ముస్లిం సహోదరులకు దొరికే పౌష్టికాహారాన్ని బ్రాహ్మణీయ శక్తులు అందకుండా చేస్తున్నాయనీ మండిపడేవాడు.

కామ్రేడ్ మిలింద్ సాహితీ రచనలో మంచి ఆసక్తి కల్గినవాడు. విప్లవోద్యమంలో చేరిన తరువాతే ఆయన అనేక ప్రజా సమస్యలపై, ఉద్యమంలో అసువులు బాసిన సహచర కామ్రేడ్స్‌పై జలపాతంలా రచనలు చేశాడు. భావస్ఫోరకమైన కవిత్వాలతో పాటు పాటలూ రాసేవాడు. ఆయడమే కాదు పాడేవాడు కూడా. ఆయన జ్వాలాముఖి పేరుతో రచనలు చేసేవాడు. ఇటీవలి సంవత్సరాలలో తన తల్లి మరణించిన వార్త విన్న తరువాతి నుండి ఆయన, అమితంగా ప్రేమించే ఆ మాతృమూర్తి స్మృతిలో తన కలం పేరు అనసూయగా మార్చుకున్నాడు. ఆయన తన కుటుంబంలో తనకన్నా ముందరి సోదరిని, ఆనంద్‌ను ఎంతో ప్రేమించేవాడు. ఆయన తన విప్లవ సహచరులతో వాళ్లను తరచుగా గుర్తుచేసుకునేవాడు. తనకన్నా చిన్నవాడు, ఆదివాసులపై పరిశోధనా పత్రం (పీహెచ్‌డీ) తయారు చేసే క్రమంలో గడ్‌చిరోలీ చేరి మలేరియా వాతపడగా తక్షణమే బయటికి చేర్చినప్పటికీ దక్కకుండా పోయిన కనిష్ట సోదరుని జ్ఞాపకాలను తన గుండెల్లో భద్రంగా దాచుకున్నాడు. వాళ్ళందరి గురించి ఆయన అంతరంగంలో చెదిరిపోని అమర జ్ఞాపకాలెన్నో .....! అన్నీ ఆయనతోనే, ఆయనలోనే ఉండిపోయాయి.

కామ్రేడ్ దీపక్ దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ హత్యకు పథకం రూపొందించి తన సోదరుడు ప్రముఖ మేధావి ప్రొ.ఆనంద్ తేల్తుంబ్డే సహ అనేక మంది మేధావులను గైడ్ చేశాడంటూ భారత దోపిడీ పాలకవర్గాలు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం, వర్తమాన హిందుత్వ శక్తులు చేసిన కల్పిత ఆరోపణలు జగద్విదితమే. మన దేశంలో బ్రాహ్మణీయ కుట్రలకు నగ్నమైన నమూనాగా నిలిచిన నయాపేశ్వాయిల భీమాకోరేగాం విధ్వంసానికి ఆయనే సూత్రదారి అంటూ అనేక కట్టుకథలతో, తప్పుడు ఆరోపణలతో కొనసాగిస్తున్న దుష్ప్రచారం, ప్రజాస్వామికవాదులపై, రచయితలపై, కళాకారులపై, వకీళ్లపై, ఆదివాసీ శ్రేయోభిలాషులపై చేసిన, చేస్తున్న దాడులు, వారి ఇండ్లపై జరుగుతున్న సోదాలు, వారి అక్రమ అరెస్టులు దేశ ప్రజలకు తెలిసినవే. వారందరినీ అర్బన్ మావోయిస్టులంటూ తలోజా జైలులో నిర్బంధించడం, వారి వయస్సులు, అనారోగ్యాలనైనా పరిగణనలోకి తీసుకోకుండా బెయిల్‌లు నిరాకరిస్తూ వారిని మృత్యువు ఒడిలోకి నెట్టడం చూస్తున్నాం. వారి పట్ల బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు 84 యేళ్ల వయోవృద్ధుడు కామ్రేడ్ స్టాన్‌స్వామి మరణంపై సహ్యాద్రి పేరుతో మహారాష్ట్ర రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి స్పందన కామ్రేడ్ దీపక్‌లోని మానవీయ సంవేదనకు అద్దం పడుతోంది.

ఒక పక్క అర్బన్ మావోయిస్టులపై దాడులు కొనసాగిస్తూ మరోపక్క అడవులలో గత మూడేళ్లకు పైగా రాజ్యం ఆయన్ని ఒక ముఖ్య లక్ష్యంగా చేసుకొని దాడులను ముమ్మరం చేసింది. ఆయన అనేక పోలీసు దాడులలో గెరిల్లాలకు నాయకత్వం వహిస్తూ శత్రువును ప్రతిఘటిస్తూ

సురక్షితంగా బయటపడగలిగాడు. కానీ తన బాధ్యతల రీత్యా గడ్చిరోలి నుండి దాదాపు 60 మంది సహచరులతో యంయంసీ వెళ్తున్న క్రమంలో దారిలో 13 నవంబర్ రోజు ఆయన శత్రువు వలలో చిక్కాడు. పోలీసులు రాకెట్ లాంచర్లు, మోర్టర్లు సహ ఆధునిక ఆయుధాలతో వారిని చుట్టుముట్టి తూటాల వర్షం కురిపిస్తున్న సమయంలో ఎంతో ధైర్యంగా నిలిచి దాదాపు 10 గంటలు రణరంగంలో నిబ్బరంగా బలగాలను గైడ్ చేస్తూ, పోరాడుతూ కామ్రేడ్ దీపక్ వీర మరణం పొందాడు. భారత కార్మికవర్గ అగ్రగామి దళ శీర్ష నాయకులలో ఒకరైన కామ్రేడ్ మిలింద్ బాబురావు తేల్తుంబ్డే తను నమ్మిన ఆశయాల సాధన కోసం దృఢంగా పోరాడుతూ అమరుడయ్యాడు. గడచిన ఎనిమిదేళ్లకు పైగా కామ్రేడ్ దీపక్ రక్షణ సిబ్బందిలో ఉంటూ ఆయనను కంటికి రెప్పలా చూసుకుంటూ నిల్చిన కామ్రేడ్ భగత్‌తో పాటు ఆయనకు వైద్యం, కంప్యూటర్ పనులలో సహాయకురాలుగా ఉంటున్న కామ్రేడ్ యోగితా ఆయనతో పాటే ఆ దాడిలో నేలకొరిగారు. వారిద్దరూ ఆ ప్రాంతం ఆదివాసీ బిడ్డలే. ఈ దేశ నూతన చరిత్ర నిర్మాణంలో దళితులు, ఆదివాసులే ముందుంటారనీ వీరి త్యాగాలతో మరోసారి నిరూపితమవుతోంది.

కామ్రేడ్ దీపక్ శ్రోతలు మెచ్చిన వక్త. జాతీయ, అంతర్జాతీయ పరిణామాల మీద విశ్లేషణతో కూడిన సమగ్ర సమాచారాన్ని అందిస్తూ మంచి వరవడితో ఆసక్తికరంగా మాట్లాడేవాడు. కార్మికవర్గ అంతర్జాతీయతను, వర్గకసిని, విప్లవ చైతన్యాన్ని కల్పించడంతో పాటు వాస్తవిక దృష్టితో కార్యాచరణకు పూనుకునేలా కేడర్‌కు వెన్నుతట్టేవాడు.

మహారాష్ట్ర పార్టీ కమిటీ అధికార ప్రతినిధిగా రైతుల క్రాంతి యాత్రలు, మరాఠీల రిజర్వేషన్లు, గనులు తవ్వకాలకు వ్యతిరేకంగా, రైతాంగ పోరాటం, మిత్రులు ఏకనాథ్‌రావ్ సాడ్వే, న్యాయమూర్తి సావంత్‌ల మరణంపై సంతాపంతో పాటు అనేక రాజకీయ పరిణామాలపై ప్రకటనలను విడుదల చేసాడు. మరాఠీ ప్రజల సమస్యలను విశ్లేషించడంతో పాటు వాటి మూలాలను అర్థం చేయించి పాలక వర్గాల చీలిక రాజకీయాలను ఎండగట్టాడు. మరాఠీ ప్రజల సమస్యల పరిష్కారం భూమి సమస్యతో ముడిపడి ఉందనీ యువత గడ్చిరోలీ వైపు చూడాలనే దిశా నిర్దేశనం చేశాడు.

ఒకప్పుడు మహారాష్ట్ర కమిటీకి నేతృత్వం వహించి, కేంద్ర కమిటీలో పోలిట్ బ్యూరో సభ్యుడిగా కొనసాగిన కోబాడ్ గాంధీ అరెస్టయిన తర్వాత ఆయనలో రాజకీయ దిగజారుడు మొదలై 'ఫ్రాక్చర్డ్ ఫ్రీడం' పేరుతో బహిర్గతమైన ఆయన మితవాద, ఆధ్యాత్మిక ధోరణులతో పాటు వ్యక్తమైన విప్లవ వ్యతిరేక భావాలు, నర్మ గర్భంగా దళితులను అవమానించడాన్ని గుర్తించిన దీపక్ కోబాడ్ గాంధీలో మారిన ఆలోచనలను, ఆచరణను నిశితంగా విమర్శిస్తూ క్రిటిక్ డాకుమెంట్ తయారు చేసి పార్టీ నాయకత్వానికి అందించాడు.

కామ్రేడ్ దీపక్ అధ్యయనం, అనుభవాల నుండి కలిగిన చైతన్యంతో ఉద్యమ పథంలో అనేక కష్ట నష్టాలకు ఓర్చి, విప్లవోద్యమంలో అనేక రంగాలకు నాయకత్వం అందించగల స్థాయికి ఎదిగాడు. అలాగే అనేక సమస్యల పట్ల స్పష్టమైన వైఖరితో విప్లవోద్యమ పురోగమనానికి సహకరించాడు. కామ్రేడ్ దీపక్ దళితుల సమస్య గురించి, డాక్టర్ అంబేద్కర్‌ను అర్థం చేసుకోవడం గురించి విస్తృతంగా, లోతుగా చర్చ చేసి కులం డాక్యుమెంటును సంపద్వంతం చేయడంలో ఆయన ఒక డైనమిక్ పాత్ర నిర్వహించాడు.

కామ్రేడ్ మిలింద్ పార్థివ శరీరం స్వగ్రామం రాజూరాకు చేరాక అక్కడికి ఆయన బంధు మిత్రులంతా చేరుకున్నారు. నిర్జీవంగా, ఆపాదమస్తకం నెత్తుటి గాయాలతో చితిపై పడున్న అతన్ని చూస్తుంటే వెస్టర్న్ కోల్ ఫీల్డ్స్‌లో మళ్లీ నిప్పు రాజుకుంటుందన్న విశ్వాసం పెంపొందుతోంది. ఆయన త్యాగాలు వృధాపోవనే భరోసా కలుగుతోంది. ఆయన పార్థివ శరీరాన్ని మోస్తూ రాజూరా గ్రామ వీధుల వెంట నడిచి శ్మశాన వాటిక చేరి ఆయన భౌతికకాయానికి నిప్పంటించాక చితిమంటలలో నుండి ఎగిసిపడుతున్న అగ్నికీలల ప్రకాశవంతమైన వెలుతుర్లలో అమరుడు మిలింద్‌కు జోహార్లు అంటూ బొగ్గుగని కార్మికులు వినువీధులలో విన్పించిన విప్లవ నినాదాలే హోరెత్తుతున్నాయి. అక్కడ కన్నీళ్లతో నిల్చిన ఆయన మిత్ర బృందంలోని ప్రతి ఒక్కరి గుండెల్లో మిలింద్ రూపమే, ఆయన చెప్పిన మాటలే, ఆయన విన్పించిన విప్లవ సందేశాలే పదే పదే పొటమరించాయి.

భవిష్యత్తు భారత విప్లవోద్యమంలో ఎన్నో ప్రాంతాలు, ఎన్నో రంగాలు వికసిస్తున్న క్రమంలో దీపక్ వంటి ఒక డైనమిక్ కామ్రేడ్ లేకపోవడం భారత విప్లవోద్యమానికి తీవ్రమైన నష్టం. ఈ నష్టాల నుండి బయటపడేందుకు కామ్రేడ్ దీపక్ నెలకొల్పిన విప్లవ ఆదర్శాలతో యువతను విప్లవ మార్గం పట్టిద్దాం.

కామ్రేడ్ దీపక్ అమరత్వంతో నిస్సందేహంగా పార్టీ, విప్లవోద్యమం వివిధ రంగాలలో అనుభవమున్న ఒక సీనియర్ నాయకత్వ కామ్రేడ్‌ను కోల్పోయింది. నేడు దేశంలో సామ్రాజ్యవాదానికి నమ్మినబంటుగా నిల్చిన బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా, నిర్మాణపరంగా, సాంస్కృతికంగా, సైనికంగా మంచి పట్టు ఉన్న కామ్రేడ్ దీపక్ అమరుడు కావడం ఈనాటి పరిస్థితులలో భారత విప్లవోద్యమానికి పెద్ద లోటు. ఆ కామ్రేడ్ పీడిత వర్గాల, ప్రత్యేకంగా సాంఘిక ప్రజా సముదాయాల దళితుల, ఆదివాసీల, మహిళల, మత మైనార్టీల అభిమాన నాయకుడు. ఆయన పీడిత ప్రజల, పార్టీ కేడర్ల అపార విశ్వాసాన్ని చూరగొన్న నాయకుడు. అలాంటి నాయకుల అవసరం ఈనాడెంతో ఉంది. కానీ, అలాంటి వారినే భారత దోపిడీ పాలక వర్గాలు లక్ష్యంగా చేసుకొని అంతమొందిస్తున్నాయి. వారు భౌతికంగా మన మధ్యలేనప్పటికీ, వారు అందించిన రాజకీయాలు, నెలకొల్పిన ఆదర్శాలు సదా విప్లవాభిమానులను ప్రేరేపిస్తుంటాయి. వారు అనుసరించిన మార్గంలో ఆయన విప్లవ వారసులుగా మనం వారి ఆశయాల సాధనకై తుది వరకు పోరాడుతామని శపథం చేద్దాం. అదే ఆ కామ్రేడ్‌కు మనం అందించే నిజమైన నివాళి కాగలదు.

**పారేవా అమరుల ఆశయాలను కొనసాగిద్దాం!**

# జననాట్యమండలి కళాకారుడు
# కామ్రేడ్ 'డప్పు' రమేష్‌కు విప్లవ జోహార్లు



'డప్పు' రమేష్‌గా పేరు పొందిన కామ్రేడ్ రమేష్ జననాట్యమండలి కళాకారునిగా ప్రజాయుద్ధంలో సాంస్కృతిక యోధునిగా నలభై సంవత్సరాల పాటు తన గళంతో, డప్పుతో ఎనలేని సేవలు అందించాడు. పీడిత ప్రజలపై దోపిడీ, పీడనలు చూసి చలించిన ఆయన వాటిని పరిష్కరించే విప్లవం వైపు నడిచి చివరి వరకు విప్లవం కోసం అవిరామంగా కృషి చేసాడు. బీపీ, షుగర్ వ్యాధులతో బాధపడుతూ, చివరి రోజులలో శత్రు వేధింపులతో మరింతగా ఆరోగ్యం క్షీణించి, మార్చ్ 18వ తేదీన అమరుడయిన కామ్రేడ్ రమేష్‌కు 'ప్రజావిముక్తి' వినమ్రంగా అరుణారుణ జోహార్లు చెబుతున్నది.

1980-81లో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నప్పుడు గుంటూరు జిల్లా తెనాలి తాలూకా అంగలకుదురు గ్రామానికి చెందిన కామ్రేడ్ పట్టపు ఏలియాజర్ జననాట్యమండలి, రాడికల్ స్టూడెంట్స్ యూనియన్‌లకు పరిచయమయ్యాడు. ఆనాటి నుంచి విప్లవోద్యమంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన సాంస్కృతిక రంగంలో సేవలు అందించాడు. ప్రజల కష్టాలను తనవిగా భావించిన ఆయన వాటి పరిష్కారానికి విప్లవమే మార్గమని బలంగా నమ్మాడు. రమేష్ మారిన ఏలియాజర్ తన పాటలో ఆటలో, డప్పు వాయిద్యంలో ఆ కష్టాన్ని ఎంతో హృద్యంగా చిత్రీకరించేవాడు. ఆ కష్టాలకు పరిష్కారమయిన విప్లవం గురించి అంతటి వీరరసమూ ప్రదర్శించేవాడు.

'ఒరే ఒరే ఒరే కూలన్నా ఇంక లేవరో' అంటూ పేద రైతు కూలీలను జాగరూకులను చేసిన పాటయినా, 'దళిత పులులమ్మా..కారంచేడు భూస్వాములతోని కలబడి నిలబడి పోరు జేసినా...' అంటూ పీడక కుల భూస్వాముల అత్యాచారాలను ఎదుర్కొన్న దళితులను ఎత్తిపట్టిన పాటయినా, 'ఎర్ర సేన దళందే జయం..ప్రజా సేన దళందే జయం' అని ప్రజా సైన్యంపై అచంచల విశ్వాసాన్ని పెంపొందించే పాటయినా కామ్రేడ్ రమేష్ పూర్తిగా నిమగ్నమై పాడేవాడు. మార్క్సిజం-లెనినిజం-మావోయిజం సిద్ధాంతం పట్ల, విప్లవ పార్టీ రాజకీయ-సైనిక పంథా పట్ల, విప్లవ విజయం పట్లా చెదిరిపోని విశ్వాసం ఉండడం వల్లనే అలా నిమగ్నం కాగలిగేవాడు.

కామ్రేడ్ రమేష్ రాజకీయ కార్యాచరణ రాష్ట్రంలో విప్లవాభివృద్ధితో పాటుగానే సాగింది. విద్యార్థిగా విప్లవ రాజకీయాల ప్రచారంలో పాలు పంచుకుంటూ గ్రామాలకు తరలండి కార్యక్రమానికి వెళ్లాడు. జననాట్యమండలి తెనాలి బృందం ఏర్పడినప్పుడు కామ్రేడ్ రమేష్ అందులో చేరాడు. కాలేజీలో విద్యార్థుల సమస్యలపై ఆర్ఎస్‌యు ఆధ్వర్యంలో జరిగే ఆందోళనా కార్యక్రమాలలో పాల్గొనేవాడు. ఈ కార్యక్రమాల ద్వారా అందుకున్న రాజకీయ చైతన్యంతో డిగ్రీ 3వ సంవత్సరంలో చదువు విడిచిపెట్టి పూర్తి కాలం కార్యకర్తగా మారాడు. జననాట్యమండలి రాష్ట్ర 2వ శిక్షణా శిబిరానికి హాజరయ్యాడు.

1983 నుంచి జననాట్యమండలి గుంటూరు జిల్లా బృందంలో సభ్యుడిగా ఉన్నాడు. ఈ బృందం గుంటూరు, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో కార్యక్రమాలు ఇచ్చేది. జననాట్యమండలి శిక్షణా శిబిరాలు నిర్వహించేది. విశ్వవిద్యాలయాలు, పాలిటెక్నిక్, మెడికల్, డిగ్రీ, జూనియర్ కాలేజీలు, హాస్టళ్లలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చేది. 1983లో

జననాట్యమండలి కళాకారిణి అమరురాలు కామ్రేడ్ కుమారి, కామ్రేడ్ రమేష్‌లు వివాహం చేసుకున్నారు.

1984లో ఖమ్మంలో ప్రదర్శన ఇచ్చి తిరిగి వస్తున్నప్పుడు పోలీసులు పట్టుకుని తీవ్ర చిత్రహింసలు పెట్టి చనిపోయే పరిస్థితిలో విడిచిపెట్టారు. పార్టీ ఆధ్వర్యంలో నడిచే వివిధ విప్లవ ప్రజా సంఘాల రాష్ట్ర, అఖిల భారత మహాసభలలో జననాట్యమండలి ఇచ్చిన ప్రదర్శనలలో కామ్రేడ్ రమేష్ పాల్గొన్నాడు. 1985 జులై 17వ తేదీన ఆనాటి ఆంధ్రప్రదేశ్‌లో కారంచేడులో పీడక కులం పీడిత దళిత కుల ప్రజలపై దాడి చేసిన తరువాత పార్టీ చేపట్టిన ప్రచార, మద్దతు కార్యక్రమాలలో భాగంగా గుంటూరు జిల్లా జననాట్యమండలి బృందం ఆ ప్రాంతంలో మూడు నెలల పాటు ప్రజల మధ్య ప్రచార, ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించింది. గుంటూరు జిల్లా పల్నాడు, ఆ చుట్టుపక్కల ప్రాంతాలే కాకుండా, రాయలసీమ జిల్లాలలో కూడా ఈ బృందం ప్రజలతో ఉంటూ ప్రదర్శనలు ఇచ్చేది.

1985లో ఎన్‌టీఆర్ ప్రభుత్వం 'ఆటా మాటా పాటా బంద్' చేస్తూ బహిరంగ కార్యక్రమాలపై అప్రకటిత నిషేధం అమలు చేసింది. ఆ పరిస్థితులలో, 1981లో రాష్ట్ర బృందంగా ఏర్పడి ఆ తరువాత కాలంలో సెంట్రల్ జననాట్యమండలి బృందంగా రూపొందిన బృందం ఆడియో, వీడియో కార్యక్రమాలు రికార్డ్ చేయడంపై దృష్టి పెట్టింది. ఈ బృందం సభ్యుడిగా ఆనాటి నుంచి జననాట్యమండలి సాంకేతిక అభివృద్ధికి కామ్రేడ్ రమేష్ విశేష కృషి చేశాడు. రాష్ట్రంలో నిషేధం ఉన్నా, కొన్ని ప్రాంతాలలో, ఇతర రాష్ట్రాలలో ఉన్న అవకాశాలను ఉపయోగించుకున్నది జెఎన్‌ఎం.

జననాట్యమండలి కళాకారులు సాంస్కృతిక ఆర్గనైజర్‌లుగా పని చేశారు. ఇలా పని చేస్తూనే 'ఆర్‌ఎస్‌యూ చరిత్ర', 'చంద్రబాబు పథకాలు' వంటి వీధి నాటికలు రూపొందించారు. కొన్నింటిని వీడియో కూడా తీసారు. వివిధ జిల్లాలకు వెళ్ళినప్పుడు ఆ ప్రాంతంలో ఉన్న జానపద కళా రూపాలను నేర్చుకుని వాటిని విప్లవీకరించేందుకు కృషి చేశారు. అలాగే వివిధ వాయిద్యకారులను పరిచయం చేసుకుని ఆ వాయిద్యాలను జననాట్యమండలి ప్రదర్శనలు, రికార్డింగ్‌లలో ఉపయోగించారు. ఈ కృషిలో కామ్రేడ్ రమేష్ భాగస్వామ్యం ఎనలేనిది.

1990లో రాష్ట్రంలో కొద్ది కాలం పాటు ప్రజా సంఘాల కార్యక్రమాలకు కలిగిన వెసులుబాటును జననాట్యమండలి విప్లవోద్యమ ప్రచారానికి విస్తృతంగా వినియోగించుకుంది. పార్టీ మార్గదర్శకత్వంలో వివిధ ప్రజా సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో బహిరంగ సభలు నిర్వహించింది, సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చింది. ఈ సమయంలో వివిధ జానపద కళలను ప్రోత్సహించేందుకు కూడా కృషి చేసింది. పార్టీ నాయకత్వంలో విస్తరిస్తున్న ఉద్యమంతో పాటుగా జననాట్యమండలి మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్ మొదలయిన రాష్ట్రాలకు వెళ్లింది. అక్కడ కేవలం కార్యక్రమాలు ఇవ్వడమే కాకుండా విప్లవ సాంస్కృతిక సంస్థలతో పరిచయాలు పెంచుకుంది. దేశవ్యాప్త విప్లవ సాంస్కృతిక రంగానికి దోహదం చేసింది.

పార్టీ సాంస్కృతిక విభాగంగా కొనసాగుతూ వచ్చిన జననాట్యమండలి కృషిని సమీక్షించిన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ 1995లో సాంస్కృతిక పర్స్‌పెక్టివ్‌ను రూపొందించింది. ఈ పర్స్‌పెక్టివ్ వెలుగులో జెఎన్‌ఎం సాయుధ దళాలలో భాగమయింది. కామ్రేడ్ రమేష్ సాయుధ జననాట్యమండలికి శిక్షణ కొనసాగిస్తూ, మైదాన ప్రాంతాలలో ఉన్న అవకాశాలను కూడా వినియోగించుకుని కృషి చేశాడు. ఆడియో క్యాసెట్‌లు తయారు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ ప్రాంతాలకు అందించేందుకు కృషి చేయడంలో పాల్గొన్నాడు.

1997 ఆగస్టులో, ఆనాటికి ఒక డివిజన్‌గా ఉండి నేడు ఏఓబీ స్పెషల్ గెరిల్లా జోన్‌లో భాగంగా ఉన్న ఈస్ట్ ప్రాంతంలో సాయుధ జెఎన్‌ఎం బాధ్యునిగా కామ్రేడ్ రమేష్ బాధ్యత చేపట్టాడు. ఏఓబీ ఏర్పాటు తరువాత జెఎన్‌ఎం 4 డివిజనల్ దళాలుగా అభివృద్ధి చెందింది. డివిజనల్ కమిటీ సభ్యుని హోదాలో జెఎన్‌ఎం బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చాడు. పార్టీ స్పెషల్ జోనల్ సాంస్కృతిక సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి దాని కార్యదర్శి బాధ్యతను కామ్రేడ్ రమేష్‌కు ఇచ్చింది. 2004లో పార్టీ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు వెళ్లిన కాలంలో బహిరంగ కార్యక్రమాల కోసం బహిరంగమయిన కామ్రేడ్ రమేష్ ఆనాటి నుంచి తుది శ్వాస విడిచే వరకు అదే రూపంలో కృషి చేస్తూ వచ్చాడు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో కామ్రేడ్ రమేష్ సాంస్కృతిక రంగంలో మరువలేని సేవలు అందించాడు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో వివిధ కళా బృందాల కృషి ఎంతో విలువైనది. జననాట్యమండలి స్ఫూర్తితో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కోసం అనేక కళా బృందాలు ముందుకు వచ్చాయి. ఆ ఉద్యమంలో పాల్గొంటూ తెలంగాణ ప్రజల జీవన పరిస్థితుల గురించి, తెలంగాణపై జరుగుతున్న దోపిడీ పీడనల గురించి కామ్రేడ్ రమేష్ అనేక పాటలు అల్లాడు. తెలంగాణాలో ఉన్న జానపద కళాకారులను పెద్ద ఎత్తున ముందుకు తీసుకురావడంలో కామ్రేడ్ రమేష్ కృషి ఎంతగానో ఉన్నది. జననాట్యమండలి అనుభవంతో రాష్ట్రంలో ఉన్న వివిధ విప్లవ కళా సంస్థలకు రాజకీయ మద్దతు అందించాడు. సహచర విప్లవ ప్రజా సంఘాల కార్యక్రమాలలో సందర్భోచితంగా పాటలు, ప్రదర్శనల ద్వారా పాలు పంచుకున్నాడు. విప్లవ కళా రంగంలో ఉండి పెడ తోవ పట్టిన వారికి భిన్నంగా కామ్రేడ్ రమేష్ విప్లవం పట్ల మొక్కవోని విశ్వాసంతో, ప్రజల విముక్తి పట్ల ఎనలేని నమ్మకంతో చివరి వరకు నిజమైన విప్లవ కళాకారునిగా కొనసాగాడు.

విప్లవం కోసం కామ్రేడ్ రమేష్ ప్రజల గుండె చప్పుడును జననాట్యమండలి డప్పుల చప్పుడుగా మలిచాడు. అమరులపై, వర్తమాన ప్రజా సమస్యలపై మొత్తంగా 86కు పైగా పాటలు రాశాడు. జననాట్యమండలి కృషిని సోషల్ మీడియాలో ప్రచారం చేయడంలో, ఆధునిక సాంకేతిక పద్ధతులలో సంక్షిప్తం చేయడంలో విశేష కృషి చేశాడు. అన్నింటికీ మించి, జననాట్యమండలికి యాభై సంవత్సరాలు పూర్తి కానున్న సందర్భంలో త్వరలో విడుదల కానున్న జననాట్యమండలి చరిత్ర రచనలో కామ్రేడ్ రమేష్ కృషి అమూల్యమైనది.

విప్లవ సాంస్కృతిక కార్యకర్తలకు అపారమైన అనుభవాన్ని అందించిన కామ్రేడ్ రమేష్ కృషిని పురోగమింపజేయడమే కామ్రేడ్ రమేష్‌కు నివాళి.

**గళంతో, డప్పుతో విప్లవ సాంస్కృతిక రంగానికి ఎనలేని సేవలు అందించిన విప్లవ సాంస్కృతిక సేనాని కామ్రేడ్ డప్పు రమేష్‌కు జోహార్లు.**

# అమరుడు కామ్రేడ్ రవికి వేనవేల ఎర్ర దండాలు!



మన పార్టీ కేంద్రకమిటీ స్టాఫ్ సభ్యుడు కామ్రేడ్ రవి 2020, జూన్ 25న ఒక దుర్ఘటనలో అమరుడయ్యాడు. ప్రజా యుద్ధాన్ని బలోపేతం చేయడం కోసం ఆయన ఒక పేలుడు పదార్థాన్ని తయారు చేసి, పరీక్షిస్తున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. పరీక్షిస్తున్న సమయంలోనే పేలుడు పదార్థం విస్ఫోటనం చెంది నిండు భవిష్యత్ వున్న కామ్రేడ్ రవి అమరుడయ్యాడు.

కామ్రేడ్ రవి ఒక గెరిల్లా యోధుడికి ఆదర్శ నమూనా. అతను కంప్యూటర్ నడపడం నుండి మొదలుకొని అత్యాధునిక ఆయుధం ఉపయోగించే వరకూ ఏదైనా చాలా నైపుణ్యంగా చేసేవాడు. కామ్రేడ్ రవి 'లాల్ చింగారి' కోసం తెలుగు భాషలోని వ్యాసాలను హిందీలోకి అనువాదం చేశాడు. వాటిని పలు లాల్ చింగారి సంచికల్లో ప్రచురించాము. అలాగే లాల్ చింగారి ప్రచురణ, మేకప్‌లో అతను ముఖ్యమైన పాత్ర వహించాడు. లాల్ చింగారి సంపాదక మండలి కామ్రేడ్ రవికి విప్లవ శ్రద్ధాంజలి అర్పిస్తున్నది. అతని కలలను నెరవేర్చుడానికి శపథం చేస్తున్నది.

కామ్రేడ్ రవితో గడిపిన క్షణాలను గుర్తు చేసుకుంటూ ఒక కామ్రేడ్ ఇది రాశాడు. ఇది చదివితే మీరు కామ్రేడ్ రవిలోని కమ్యూనిస్టు గుణాల గురించి తెలుసుకుంటారు.

– సంపాదక మండలి, లాల్ చింగారి.)

ఇంత తొందర ఏముచ్చింది కామ్రేడ్! ఇప్పుడు మనం కలిసి ఎన్నో యుద్ధాలు చేయాల్సి వుండె. ఎన్నెన్నో విజయ బావుటాలను ఎగరేయాల్సి వుండె. ఇప్పుడిప్పుడే నువ్వు జీవితంలో 30 వసంతాలను చూసేవేమో. నువ్వు మమ్మల్ని వదిలేసి ఇంత త్వరగా ప్రాణత్యాగం చేస్తావని అనుకోలేదు. నేను అమరుడనైతే నా జీవిత చరిత్ర రాస్తానని నువ్వు నాకు వాగ్దానం కూడా చేశావు. కానీ నువ్వు నీ వాగ్దానాన్ని వదిలేశావు. నీ గురించి నేను రాయాల్సి వస్తున్నది.

నేడు నేను ఈ వాక్యాన్ని రాస్తున్నప్పుడు, నిజం చెప్తున్నాను కామ్రేడ్, నాకు ఇప్పుడు కూడా నువ్వు నవ్వుతూ వస్తావని, ఉత్సాహంగా చేతులు కలుపుతూ "ఆప్ కైసీ హై కామ్రేడ్?(కామ్రేడ్ రవి తెలుగు భాషీయుడు. అందుకని మాట్లాడేప్పుడు తరచుగా స్త్రీలింగ-పులింగ తప్పులు దొర్లేవి) అంటావని అనిపిస్తోంది. *(ఆప్ కైసీ హైం అని మహిళలను అడుగుతారు. పురుషులనైతే ఆప్ కైసే హైం అని అడుగుతారు-అను.)*

నేటికి దాదాపు మూడు నెలల క్రితం నీ అమరత్వపు కబురు నాకు తెలిసింది. అప్పటి నుండి నేను నీ గురించి రాయాలని అనుకుంటున్నాను, కానీ కలం ఎత్తే ధైర్యం రాలేదు. నీ గురించి రాయాలని ఆలోచిస్తేనే శరీరంలో కంపనం మొదలవుతుంది. నా కళ్ల నుండి జాలువారే కన్నీళ్లపై నియంత్రణ కోల్పోతాను.

నువ్వు అమరుడైన సరిగ్గా రెండు నెలల తర్వాత ఒక గెరిల్లా క్యాంపులోని టెంట్లో మసక వెలుతురులో రాత్రి దాదాపు 12 గంటలకు నీ అమరత్వం గురించి నాకు ఒక కామ్రేడ్ చెప్పాడు. మొదట నమ్మలేకపోయాను. కానీ ఎప్పుడైతే వాస్తవాన్ని స్వీకరించానో కండ్ల నుండి కన్నీళ్లు రాలి పడుతాయనిపించింది. నేను నా కన్నీళ్లను నియంత్రించుకోగలిగాను కామ్రేడ్, కానీ ఒక సిగరెట్‌ను ముట్టించకుండా నన్ను నేను నిగ్రహించుకోలేకపోయాను. సిగరెట్ దమ్ము పీలుస్తున్నప్పుడు నువ్వు మరో టెంట్లో నుండి బయటకు వచ్చి "కామ్రేడ్ మీరు సిగరెట్ తాగుతున్నప్పుడు బాగుంటారు, కానీ మీరు



కామ్రేడ్ రామ్మోహన్ మార్చి 8న అనారోగ్యంతో మరణించారు. కామ్రేడ్ రామ్మోహన్ నాగర్‌కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం గంద్రావ్‌పల్లి గ్రామంలో జన్మించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా కేంద్రంలో ఆరు దశాబ్దాలు ప్రజాస్వామ్య సమస్యలపై పోరాడారు. ఉపాధ్యాయ వృత్తి చేస్తూనే విరసం సభ్యుడిగా పని చేశాడు. తెలంగాణ తొలిదశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. ఉపాధ్యాయ ఉద్యమాలు, ప్రజాస్వామ్య ఉద్యమాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు.

కామ్రేడ్ రామ్మోహన్ మరణానికి చిందిస్తూ వారి కుటుంబానికి, బంధుమిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాము.

సిగరెట్‌ను వదిలేయాలి" అని అంటావని అనిపించింది.

నీ మొదటి పరిచయం నాకు గుర్తుకొస్తోంది. అది ఝార్ఖండ్‌లోని కోల్హాన్ అడవిలోని ఒక గెరిల్లా క్యాంపు. అక్కడికి మా టీం రాత్రి పొద్దుపోయాక చేరుకుంది. రాత్రి ఒక సీనియర్ కామ్రేడ్‌తో మాట్లాడి నేను నిద్రపోయాను. పొద్దున రోల్‌కాల్‌లో వందలాది కామ్రేడ్స్‌తో నేను చేతులు కలుపుతున్నప్పుడు, నువ్వు చేతులు కలిపిన పద్ధతి నాకు కొంచెం వేరుగా అనిపించింది. అది బహుశా 2015 అక్టోబర్ నెల. రోల్ కాల్ తర్వాత నేను నా సెక్షన్‌కు పోయినప్పుడు నిన్ను నేను అదే సెక్షన్‌లో చూసాను. నేను కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్తున్నప్పుడు కమాండర్ నా రక్షణ కోసం నిన్నే పంపించాడు.

అప్పుడు నీ గురించి స్వయంగా చెప్పుకున్నావు. మీ టీం ఛత్తీస్‌గఢ్ నుండి నడుచుకుంటూ ఝార్ఖండ్ వచ్చిందనీ, ఇప్పుడు నువ్వు ఈఆర్‌బీలోనే సీసీ స్టాఫ్‌లో పని చేస్తావని చెప్పావు. మొదటిసారే మనం దాదాపు రెండు నెలలు కలిసి వున్నాం. అక్కడ నేను నీ కార్యకలాపాలన్నింటినీ దగ్గరి నుండి చూశాను. నీ ముఖ్యమైన పని టెక్నికల్ (పార్టీ ప్రెస్)కు సంబంధించింది. కానీ నువ్వు సాధారణ గెరిల్లా యోధుడి వలె సెంట్రీ డ్యూటీ, కిచెన్ డ్యూటీ, కట్టెలు తేవడం, పీటీ-డ్రిల్ చేయడం, సరుకులు తేవడానికి గ్రామాల్లోకి వెళ్లడం, పార్టీ క్లాసుల్లో పాల్గొనడం మొదలైనవన్నీ చాలా ఆసక్తిగా చేసేవాడివి. గెరిల్లా యుద్ధ అభివృద్ధి కొరకు మరింత నాణ్యమైన విస్ఫోటక పదార్థాన్ని తయారు చేయడంలో కూడా నీకు చాలా ఆసక్తి వుండేది.

2015 అక్టోబర్ నుండి మొదలైన నీ పరిచయం దాదాపు మూడేళ్ళ కొనసాగింది. ఈ కాలంలో మనం పదుల సార్లు కల్సుకున్నాం. కల్సిన ప్రతిసారీ నువ్వు అదే తీరులో కనిపించేవాడివి. తెలుగు భాషీయుడివి అయినప్పటికీ నువ్వు ఛత్తీస్‌గఢ్‌లో వున్న కాలంలో చాలా మనసు పెట్టి, కష్టపడి గోండీ (కోయ) భాష నేర్చుకున్నావు. ఝార్ఖండ్‌కు వచ్చాక కొద్ది రోజుల్లోనే మంచి హిందీ కూడా నేర్చుకున్నావు. ప్రెస్ పనిని కూడా నువ్వు చాలా ఆధునీకరించావు. ప్రింటెడ్ పోస్టర్లను తీర్చిదిద్దడం సహా ప్రెస్‌కు సంబంధించిన అనేక పనులను అభివృద్ధి చేయడంలో నీ కృషి ముఖ్యమైనది.

నాతో మాట్లాడుతున్నప్పుడు నువ్వు తరచుగా సైనిక యుద్ధాన్ని ఉన్నతీకరించడం గురించి మాట్లాడేవాడివి. నీకిప్పుడు ప్రెస్ పనిపై మనసు లగ్నం కావడం లేదు. సైనిక రంగంలో పని చేస్తానని నువ్వు పార్టీ ముందు ప్రతిపాదన కూడా పెట్టావు. పార్టీ నీ ప్రతిపాదనను అంగీకరించింది కూడా. కానీ సైనిక రంగంలోకి వెళ్లిన తర్వాత నేను నిన్ను కలువలేకపోయాను. సైనిక రంగంలో నీ అనుభవం ఎలా వుందో కూడా నేను తెలుసుకోలేకపోయాను. నీ కబుర్లు మధ్య మధ్యలో తెలుస్తూనే వుండేవి. నిన్ను కలుస్తాననే ఆశ నాకెప్పుడు వుండేది. కానీ ఇంత త్వరగా నీ అమరత్వం కబురు వింటానని నేను ఎప్పుడూ అనుకోలేదు.

నువ్వు కోపంగా వుండడం నేనెప్పుడూ చూడలేదు. అలాగే ఏ పనీ పాటా లేకుండా కూర్చొని వుండడం చూడలేదు. నువ్వు ఎప్పుడూ లాప్‌టాప్‌లో పని చేస్తూనో లేదంటే టాబ్‌లెట్‌లో ఏదైనా తెలుగు పుస్తకం చదువుకుంటూనో కనపడేవాడివి. నువ్వు కామ్రేడ్స్ అందరితోనూ ప్రేమగా మాట్లాడేవాడివి. అందుకని నిన్నెవ్వరూ కలిసినా వాళ్లు నీ భక్తులయిపోయేవారు. నీలో నేర్చుకునే జిజ్ఞాస మెండుగా వుండేది.

నా ప్రియమైన కామ్రేడా, నీ గురించి రాయాలంటే నాకు వందల పేజీలైనా సరిపోవు. అందుకని కామ్రేడ్ ఇక రాయడం ఆపివేస్తాను.

ఆఖరుగా, నువ్వు నడిచిన దారిలో జీవితాంతం నడుస్తూనే వుంటాననీ, నీ కలలనూ, నీ వంతు యుద్ధాన్ని ఇప్పుడు నా భుజాలకెత్తుకుంటానని నేను నీకు వాగ్దానం చేస్తున్నా. అన్నట్టు కామ్రేడ్ నేను సిగరెట్లు తాగడం చాలా తగ్గించాను. బహుశా త్వరలోనే దీన్ని వదిలేయగల్గుతాను. మా ప్రియమైన కామ్రేడ్ రవీ, నువ్వు వేలాది గెరిల్లా యోధుల గుండెల్లో నిరంతరం సజీవంగా వుంటావు.

# కామ్రేడ్ దామాల్‌కు విప్లవ జోహార్లు

కామ్రేడ్ దామాల్ మహారాష్ట్ర, గడ్చిరోలి జిల్లా గట్ట ఏరియా దాగున్‌టోలా గ్రామం నుండి 2003లో పార్టీలోకి రిక్రూట్ అయ్యాడు. కామ్రేడ్ దామాల్ పుట్టింది ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, నారాయణపూర్ జిల్లా, ఓర్చా బ్లాక్‌లోని కోంగే గ్రామంలో కడుపేద నోరోటి కుటుంబంలో 32 సం.రాల క్రితం జన్మించాడు. కామ్రేడ్ దామాల్ తల్లిదండ్రులు అనారోగ్యంతో మరణించారు. కా॥ దామాల్ కోంగే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి వరకు చదువుకున్నాడు. ఆ తర్వాత అన్న, చెల్లితో కలిసి కా॥ దామాల్ మహారాష్ట్రలోని దాగున్‌టోలా గ్రామానికి బతుకు దేరువు కోసం వచ్చారు.

కా॥ దామాల్ తన చిన్న నాటి నుండే సేవాగుణం అలవర్చుకున్నాడు. గ్రామంలో చిన్న పెద్ద అందరితో కలిసి పోయి ఎవరు ఏపని చెప్పిన కూడా కాదనకుండా చేస్తుండేవాడు. దానితో కా॥ దామాల్‌ను గ్రామంలోని ప్రజలందరు తమ స్వంత కుటుంబంలో ఒకనిగా చూస్తుండేవారు. తను కూడా ఆ పేరును నిలబెట్టుకునే విధంగా వ్యవహరిస్తుండేవాడు.

దాగూన్‌టోలా గ్రామానికి మావోయిస్టు పార్టీ నాయకత్వంలోని లోకల్ గెరిల్లా దళం వస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజలకున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారిస్తుండటాన్ని కా॥ దామాల్ చూస్తూ వచ్చాడు. దళం గ్రామంలోకి వచ్చినప్పుడు కా॥ దామాల్ తను అందరితో కలిసి దళం వద్దకు పోతూ పార్టీ పాటల రూపంలో, నాటకాల రూపంలో చెప్పే రాజకీయాలను వింటూ పార్టీ రాజకీయాల వైపు ఆకర్షితుడయ్యాడు. కా॥ దామాల్‌ను బాలల సంఘంలో పెట్టి దళం గ్రామానికి పోయినప్పుడల్లా కా॥ దామాల్‌ను కలుస్తూ పనులు చెప్పుతుండేది దానితో కా॥ దామాల్ ఇంకా ఉత్సాహంతో తను చేయగలిగిన పనులు చేస్తుండేవాడు.

బాలల సంఘం నుండి డివికేఎంఎస్‌లో ఉంటూ పార్టీ గ్రామంలో ఏ ప్రోగ్రాం తీసుకున్న (అవి పీఎల్‌జీఏ ఆవిర్భావ దినం డిసెంబర్ 2, అమరుల వారోత్సవాలు జూలై 28, ఇంక నిరసన దినాలు) సందర్భంలో కా॥ దామాల్ ముందుండి పనులు చేస్తుండేవాడు. అలాగే అన్ని మీటింగ్‌లకు ప్రజలను తరలిస్తూ తను హాజరయ్యేవాడు.

కా॥ దామాల్‌కు పార్టీ అంటే ప్రాణం ఎందుకంటే తన చిన్న నాటి నుండి పార్టీని చూస్తూ పెరిగాడు. పార్టీ పేద ప్రజలకు చేస్తున్న సేవ చూశాడు, అలాగే నమ్మిన ప్రజల కోసం ప్రాణత్యాగం చేయడం చూసిన తను పార్టీ అంటే ప్రాణం కన్న మిన్నగా చూస్తూ తను కూడ



పెద్దయ్యాక అదే పార్టీలో చేరి నేను కూడా ప్రజల కోసం పాటుపడాలని నిర్ణయించుకున్నాడు. అనుకున్నదే తడవు తన నిర్ణయాన్ని పార్టీ ముందు ఉంచాడు.

పార్టీ కా॥ దామాల్‌లో వున్న పట్టుదలను చూసి 2003లో లోకల్ దళంలోకి రిక్రూట్ చేసుకుంది. పార్టీలో పోవాలని అనుకున్న కల నిజమైనందుకు కా॥ దామాల్ ఉత్సాహానికి అంతేలేకుండా పోయింది. కొంత కాలం దళంలో పని చేశాక కా॥ దామాల్‌లో వున్న పట్టుదల, క్రమశిక్షణను చూసి పార్టీ అవసరాల రీత్యా కా॥ దామాల్‌ను 2004 లో 22వ ప్లాటూన్‌లోకి బదిలీ చేసింది. ఆ బదిలీని కా॥ దామాల్ మనస్ఫూర్తిగా అంగీకరించి మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేయసాగాడు.

కా॥ దామాల్ పీఎల్‌లో వున్న అందరు సభ్యులతో కలిసిమెలసి ఉంటూ ప్రతి పనిని ఎంతో బాధ్యతతో చేస్తూ అందరి మన్ననలు పొందాడు. ప్లాటూన్ ఎక్కడికి పోతే అక్కడి ప్రజలతో కా॥ దామాల్ మమేకం అయ్యి మంచి పేరు తెచ్చుకోవడం అతని ప్రత్యేకత. చిన్న పెద్ద ఎవరితోనైన తొందరగా కలిసి పోతుండేవాడు. ప్లాటూన్ దక్షిణ బస్తర్‌లో ఉన్న సందర్భంగా కిష్టారం ఏరియాలో ప్రజల్లోకి వెళ్లి అక్కడి బాష రాకున్న నేర్చుకుంటూ వాళ్ళలో ఒకడిగా కలిసిపోయి పని



**భారత విప్లవోద్యమానికి నిస్వార్థంగా వీర పుత్రున్ని అందించిన కామ్రేడ్ శిఖమూరి కోటేశ్వరరావు అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాము.**

**తమ రక్తాన్ని పంచుక పుట్టిన బిడ్డలను కంటికి రెప్పలా కాపాడుతూ అల్లారు ముద్దుగా పెంచి, పెద్దచేసి , విద్య, బుద్ధులు నేర్పించి భారత విప్లవోద్యమానికి నిస్వార్థంగా అందించిన తల్లిదండ్రులు త్యాగధనులు మహోన్నతులు.**

చేశాడు. 2006లో కిష్టారం ఏరియాలోని వీరాపురం వద్ద గ్రేహౌండ్స్ పోలీసులపై చేసిన ఫైరింగ్‌లో కా॥ దామాల్ పాల్గొన్నాడు. అలాగే నేషనల్‌పార్క్ ఏరియాలో ప్లాటూన్ ఉన్నప్పుడు అక్కడి క్యాడర్‌తో, ప్రజలతో కలిసిమెలసి పని చేశాడు. 22వ ప్లాటూన్‌లో పని చేస్తున్న క్రమంలోనే సెక్షన్ డిప్యూటి కమాండర్, తర్వాత సెక్షన్ కమాండర్ బాధ్యతలు నిర్వహించాడు. సెక్షన్ కమాండర్‌గా వుంటూ తన సెక్షన్‌కు అప్పగించిన బాధ్యతను తన సెక్షన్ సభ్యులను ప్రతి పనిలో పాల్గొనే విధంగా ఎడ్యూకేట్ చేస్తూ తను ముందు ఉండేవాడు. కా॥ దామాల్ 2009లో 22వ ప్లాటూన్ నుండి పార్టీ అవసరాల రీత్యా రీజినల్ 2వ, కంపెనీకి బదిలీ అయ్యి అమరుడయ్యే వరకు అక్కడే పని చేశాడు.

## సైనికంగా కా. దామాల్:

కా॥ దామాల్ రీజినల్ 2వ కంపెనీలోకి వచ్చిన నుండి (2009 నుండి 2021 అక్టోబర్ 25 వరకు) కంపెనీ పాల్గొన్న అనేక మిలటరీ చర్యలలో పాల్గొన్నాడు. 2010లో దక్షిణ్ బస్తర్‌లోని ముకురం ఆంబూష్‌లో కా॥ దామాల్ పాల్గొన్నాడు. ఆ చారిత్రాత్మక ఆంబుష్‌లో 76మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు మరణించగా మరికొంత మంది జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. ఆ ఆంబూష్‌లో అత్యాధునిక ఆయుధాలు, మందుగుండు సామగ్రీ, ఇంకా ఇతర మిలటరీ సామాన్లు స్వాధీనం అయ్యాయి. ఈ ఆంబుష్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఒక్కసారిగా కుదిపేసింది.

ఆ ఆంబుష్ తర్వాత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాదాపుగా ఒక సంవత్సరం పాటూ మావోయిస్టు పార్టీ పై (ప్రజలపై) దాడులు ఆపుకోవాల్సి వచ్చింది. దేశవ్యాప్తంగా వున్న పేద ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచింది. కా॥ దామాల్ ఆ ఆంబుష్‌లో తనకు అప్పగించిన బాధ్యతను చాలా చురుకుగా అమలు చేస్తూ తోటి సభ్యులకు ధైర్యం చెప్పుతూ అడ్వాన్స్ అయ్యాడు. ఆ ఆంబుష్‌లో తను ఉన్న ప్లాటూన్ నుండి, కంపెనీ నుండి ముగ్గురు కామ్రేడ్స్ అమరులైన కూడా వెనకడుగు వెయ్యలేదు. 2011లో కంపెనీ ఒడిశా ఆపరేషన్ కోసం పోయిన సందర్భంగా ఒడిశాలోని నియంగిరి నుండి మహానది దాటి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోకి దారి వేసే టీంలో ఉండి కా॥ దామాల్ తనకు అప్పగించిన పనులను చురుకుగా చేశాడు. ఆ దారివేసే పనిని పూర్తి చేయడంలో తన పాత్ర ఎంతో ఉంది.

అలాగే 2011 నవంబర్‌లో చేసిన శ్రీరాంపూర్ ఆంబుష్‌లో పాల్గొన్నాడు. అందులో ముగ్గురు డాగ్ స్క్వాడ్ జవాన్లు మరణించగా మరో 4 గురు గాయపడ్డారు. ఒక డాగ్ స్క్వాడ్‌కు సంబంధించిన కుక్క కూడ చచ్చింది. 2012 ఒడిశా నుండి ఎఓబీకి వచ్చి అక్కడ ప్రతిఘటనలో బాగంగా గోవిందపల్లి ఏరియాలో ఒక అపార్చునిటీ ఆంబుష్ చేయడం జరిగింది అందులో పాల్గొన్నాడు.

2012 డిసెంబర్‌లో తెలంగాణ డికే బార్డర్‌లోని చర్ల మండలం కుర్నపల్లి దగ్గర గ్రేహౌండ్స్ పోలీసులపై అపార్చునిటి ఆంబూష్ చేసి ఒక పోలీసును ఖతం చేసి మరో ఇద్దరిని తీవ్రంగా గాయపర్చిన ఘటనలో కా॥ దామాల్ పాల్గొని తన సెక్షన్‌కు అప్పగించిన బాధ్యతను నేరవేర్చడంలో ముందున్నాడు. 2013లో డికే సౌత్ బ్యూరోలోని దర్భ డివిజన్‌లో టీసీఓసీలో పాల్గొని జీరంఘాటీ వద్ద సల్వాజుడుం నాయకుడు (బస్తర్ టైగర్‌గా పిలువబడే) మహేంద్రకర్మ, మాజీ కేంద్ర మంత్రి విసీ శుక్లా, ప్రతిపక్ష నాయకుడు నందకుమార్ పటేల్‌తో పాటు 30 మంది పోలీసులు, కాంగ్రెస్ నాయకుల కాన్వాయ్‌పై చేసిన డెలిబరేట్ ఆంబుష్‌లో పాల్గొని తను సెక్షన్‌ను ముందుకు నడిపిస్తూ ఆంబుష్‌ను విజయవంతం చేసి నిర్మూలించడంలో కా॥ దామాల్ ముందున్నాడు.

2014లో ఎఓబీ టీసీఓసీలో, డీకే, ఎఓబీ బార్డర్ టీసీఓసీలో పాల్గొని టీసీఓసిలను విజయవంతం చేయడానికి కృషి చేశాడు. అదే టైంలో కాంగెర్‌ఘాటి ఏరియాలో పోలీసు ఇన్ఫార్మర్‌గా పని చేస్తున్న ఒక పూజారీని శిక్షించాలని అక్కడి పార్టీ దామాల్ నేతృత్వంలో ఒక టీంను పంపిస్తే పూజారిని పట్టుకొని వస్తున్న క్రమంలో అతనికి

# కామ్రేడ్ అల్లం పద్మకు విప్లవ జోహార్లు



గత కొద్ది రోజులుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఫిబ్రవరి 22వ తేదిన తుదిశ్వాస విడిచింది. అల్లం పద్మకు మా పార్టీ సంతాపాన్ని తెలియజేస్తుంది.

ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అల్లం పద్మ తనవంతు బాధ్యత వహించింది. ప్రజాస్వామిక తెలంగాణ కోసం ఎంతో పరితపించి శక్తి వంచన లేకుండా శ్రమించి, పోరాడుతున్న ఉద్యమకారులకు మద్దతునందించి స్ఫూర్తిని, ధైర్యాన్ని నింపింది. తాను ఇచ్చిన స్ఫూర్తితో ఉద్యమకారులు ఉత్సహాంగా విరోచితంగా పోరాడారు. విరామం ఎరుగక పోరాడిన పోరాట శ్రేణులకు అలసట లేకుండా ఎంతో ఓపికతో భోజనాలు ఏర్పాటు చేసి ఎన్నో సేవలందించింది. అందరికి అప్యాయతలు పంచిన అల్లం పద్మ తెలంగాణ అమ్మగా గుర్తింపు పొందింది. తల్లి పాత్ర పోషించి, స్ఫూర్తిని నింపిన అల్లం పద్మను తెలంగాణ సమాజం, ముఖ్యంగా ప్రజాస్వామిక తెలంగాణ నినాదంతో పోరాడిన ఉద్యమ శక్తులు ఎన్నటికీ మరిచిపోవు. అల్లం పద్మ మరణం మా పార్టీని తీవ్రంగా కలతకు, బాధకు గురి చేసింది. అందరిలో ఎంతో గుర్తింపు పొందిన పద్మ భౌతికంగా తెలంగాణ సమాజంలో లేదనడానికి చింతిస్తున్నాం. అల్లం పద్మకు మా పార్టీ ప్రగాఢ సంతాపాన్ని తెలిచజేస్తుంది.

సంబంధించిన గ్రామస్తులు మన టీం వెంటపడి పూజారిని తప్పిస్తే పారిపోతున్న వాడిని వెంట పడి ఖతం చేయడం జరిగింది. ఆ ఘటనలో కా॥ దామాల్ ముందుండి అతనికి అప్పగించిన బాధ్యతను పూర్తి చేసాడు.

2015లో కంపెనీ నుండి ఒక ప్లాటూన్ ప్రొటెక్షన్‌లో బాగంగా ఒడిస్సా పోయిన సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లలో పాల్గొని శత్రువును ప్రతిఘటిస్తూ తోటి కామ్రేడ్స్‌తో రిట్రీట్ అయ్యాడు. తన సెక్షన్ వేరుపడిపోయిన కూడా ఉన్న సెక్షన్ సభ్యులతో పాటు కలిసి ధైర్యం చెప్పుతూ అక్కడి లోకల్ కామ్రేడ్స్ కలిసే వరకు వాళ్ళను కలవడం కోసం ప్రయత్నం చేశాడు. అక్కడి టెర్రయిన్ తెలియదు. భాష రాదు అయిన పెట్టుకున్న ఆర్వికి పోయి కలిశాడు. ఎన్ని సమస్యలు ఎదురైనా ఏ నాడు వెనక్కి తగ్గకుండా నిలబడ్డాడు.

2017లో పార్టీ కామ్రేడ్ దామాల్‌ను పీఎల్ డిప్యూటీ కమాండర్ బాధ్యతల్లో నియమించింది. 2017లో ఎఓబీలోని కలిమెల ఏరియాలో మనం ఎస్ఓజీ పోలీసులపై చేసిన ఆంబూష్‌లో కూడా కామ్రేడ్ దామాల్ పాల్గొన్నాడు. 2019 లోక్ సభ ఎన్నికల సందర్భంగా పామేడ్ ఏరియాలోని జారపల్లి దగ్గర చేసిన ఆపార్చునిటి ఆంబూష్‌లో ఆల్గొన్నాడు. 2020 టీసీఓసిలో భాగంగా పామేడ్ ఏరియాలోని ఎర్రపల్లి (ఎర్రం) దగ్గర కోబ్రా, సీఆర్‌పీఎఫ్, డీఆర్‌జీ బలగాలపై మనం చేసిన దాడిలో కా॥ దామాల్ పాల్గొన్నాడు. ఇందులో ఇద్దరు సీఆర్‌పీఎఫ్ జవాన్లు చావగా 10 నుండి 14 మంది గాయపడ్డారు అందులోమరో 6 గురు తీవ్రంగా గాయపడ్డారు.

అలాగే తొండమర్క, కస్సల్‌పాడు దాడిలో పాల్గొన్నాడు. ఈ దాడిలో కూడా పోలీసులకు తీవ్రంగా నష్టం చేయడం జరిగింది. 2020లోనే జరిగిన మినప దాడిలో పాల్గొని ఆ దాడిని విజయవంతం చేయడంలో కూడ కా॥ దామాల్ పాత్ర ఉంది. ఇందులో శత్రువును తీవ్రంగా నష్ట పరిచి (19 మంది చావగా మరో 20 గాయపడ్డారు) 17 ఆయుధాలు, మందుగుండు సామగ్రీతో పాటు ఇతర మిలటరీ సామాన్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

2021 టీసీఓసీలో భాగంగా జీరగూడెం దగ్గర మన మకాం తెలిసి మన పిఎల్‌జీఏను  నిర్మూలించడంలో భాగంగా వచ్చినటువంటి డీఆర్‌జీ, సిఆర్‌పీఎఫ్, కోబ్రా కమాండో బలగాలను వెంబడించి 750 మందిని చుట్టు ముట్టి చేసిన దాడిలో 28 మంది కమాండోలను నిర్మూలించి మరో 31 మందిని గాయ పరిచి అత్యాధునిక ఆయుధాలు మందుగుండు, ఇతర మిలటరీ సామాన్లు స్వాధీనం చేసుకున్న జీరగూడెం దాడిలో కా॥ దామాల్ పాల్గొని తన సెక్షన్‌కు నాయకత్వం అందించాడు.

ఇలా కా॥ దామాల్ అనేక చిన్న, పెద్ద మిలటరీ దాడులలో పాల్గొని తన వంతు పాత్రను పోషించాడు. కా॥ దామాల్ రీజినల్ కంపెనీ-2 ఏ జోన్‌కు వెళ్ళిన అక్కడి క్యాడర్‌తో, ప్రజలతో కలిసిపోతుండేవాడు. కా. దామాల్‌కు 2014లో అదే కంపెనీలో ఉన్న కా. కుమిలిని పెళ్లి చేసుకున్నాడు. కా॥ దామాల్ నుండి మనం నేర్చుకొనే విషయాలు ఏ ప్రాంతానికి వెళ్ళిన అక్కడి ప్రజలతో కలిసి పోవడం, కష్టపడి పని చేయడం, ప్రజలు పెట్టింది తినడం ఈ మూడు విషయాలను మనందరం తప్పకుండా అలవర్చుకుంటేనే అమరుడు కా॥ దామాల్‌కు నిజమైన నివాళ్ళు అర్పించిన వాళ్ళం అవుతాము.

**కామ్రేడ్ దామాల్ ఆశయాలను కొనసాగిద్దాం!**

# పీఎల్‌జీఏ డాక్టర్, గెరిల్లా యోధుడు
# కామ్రేడ్ పూణెం బద్రు, (కల్లు)కు విప్లవ జోహార్లు



కామ్రేడ్ బద్రు పశ్చిమ బస్తర్, బీజాపూర్ జిల్లా, గంగలూర్ ఏరియా పెద్ద కోర్మా గ్రామంలో పూనెం మొర్మాల్, పూనెం గుట్టోల 5వ కుమారుడుగా కామ్రేడ్ బద్రు 25 సం.రాల క్రితం జన్మించాడు. కా. బద్రుకు ముగ్గురు అక్కలు, ఒక అన్న, ఒక తమ్ముడు ఉన్నారు. (ఈ మధ్య కాలంలో తల్లిదండ్రులు అనారోగ్యంతో చనిపోయారు.) కా॥ బద్రు తన చిన్న నాటి నుండే కష్టపడటం నేర్చుకున్నాడు. అమ్మ, నాన్నలతో కలిసి అన్ని పనులను నేర్చుకుంటూ నాన్న అడుగుల్లో అడుగులేస్తూ నాగలి చెక్కడం, (నాగలి తయారు చేయడం) దగ్గర నుండి దున్నడం, వడ్లు అలకడం వరకు అన్ని నేర్చుకున్నాడు.

2005లో సల్వాజుడుం గుండాలు గ్రామంపైన దాడి చేసి గ్రామస్తులు పండించుకున్న పంట నుండి మొదలు అన్ని రకాల సంపదను (డబ్బులు, గొడ్లు, పందులు, మేకలు, కోళ్ళు) దోచుకోవడం, పంటలను నాశనం చేయడం, గ్రామాన్ని చుట్టుముట్టి దొరికినటువంటి 7గురు గ్రామస్తులను చంపడం కా॥ బద్రు చిన్నప్పుడే చూశాడు. బాలల సంఘంలో ఉంటూ తోటి పిల్లలతో కలిసి గొడ్లు, మేకలు మేపుకుంటూ విప్లవ పాటలు పాడేవాడు. గ్రామానికి దళం వస్తే కా॥ బద్రు బియ్యం, కూరసామాను జమ చేసి తీసుకుపోయి ఇస్తుండేవాడు.

దళం గ్రామంలో మీటింగ్ పెడితే సీఎన్ఎం కామ్రేడ్స్ పాడే విప్లవ పాటలు, పార్టీ రాజకీయాలు శ్రద్ధతో వింటుండేవాడు. విన్న పాటలు, రాజకీయాలను బాలల సంఘంలో ఉన్న మిగత (తోటి) పిల్లలకు పాటలు పాడి వినిపిస్తూ, విన్న రాజకీయుల నుండి గుర్తున్నటువంటి వాటిని చెప్పుతుండేవాడు. కా॥ బద్రు ఏప్పటికి ఎర్రజెండా చేతిలో పట్టుకొని ప్రజల ముందు ఉత్సాహంతో పాటలు పాడుకుంటూ ఎగిరేటోడు.

2005లో ప్రారంభం అయిన సల్వాజుడుం అది చేసే అకృత్యాలు కా॥ బద్రునే కాదు అతని లాంటివాళ్ళను ఎందరినో విప్లవం వైపుకు ఆలోసింపజేశాయి. కామ్రేడ్ బద్రు అన్ని పనులలో ముందుండి చేయడం చూసి పంచాయితీ (ఆర్‌పీసీ) మిలిషియా ప్లాటూన్‌లో పెట్టారు. మిలీషియాలో ఉంటూ మిలీషియాకు అప్పగించిన ఏ పనినైన ఉత్సాహంతో చేస్తుండేవాడు. గ్రామానికి పోలీసులు వస్తే మిలీషియాతో కలిసి బాణాలు, బర్మార్‌లతో పోలీసులపై ఫైరింగ్ చేస్తూ, బాణాలు వేస్తూ చికాకు పరిచే చర్యలు అనేకం చేసిన దాంట్లో కా॥ బద్రు పాల్గొన్నాడు అదే కాకుండా గ్రామంలో ప్రతిరోజు సెంట్రీలు, పెట్రోలింగ్‌లు చేస్తూ వ్యవసాయ పనులు చేస్తున్న ప్రజలకు రక్షణ కల్పిస్తుండేవాడు.

పార్టీ ప్రోగ్రాంల (డిసెంబర్-2, 28జూలై, సెప్టెంబర్ 21 లాంటి) సందర్భంగా పోలీసు క్యాంపుల దగ్గర సెంట్రీలు ఉంటూ ఆ ప్రోగ్రాంలను విజయవంతం చేయడంలో ముందుండేవాడు. అలాగే కా॥ బద్రు పార్టీ ఇచ్చే బంద్ పిలుపుల సందర్భంగా కూడా తను మిలీషియాతో కలిసి ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం కోసం చేసే ప్రచార కార్యక్రమంలో పాల్గొంటూ, బందులను విజయవంతం చేయడానికి రోడ్లు తవ్వడం, కల్వార్టులు ధ్వంసం చేయడం, రోడ్డు నిర్మాణ పనులకు ఉపయోగించే వెహికిల్స్‌ను కాలబెట్టడం లాంటి ఘటనలలో ఉత్సహంగా పాల్గొంటుండేవాడు.

కా॥ బద్రు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై చేస్తున్న దమనకాండను చూసి తను చెలించిపోయి దమనకాండ ఆగాలన్న ప్రజలు ప్రశాంతంగా జీవించాలన్న నూతన ప్రజాస్వామిక విప్లవంతోనే సాధ్యం అన్న నిజాన్ని గుర్తించి కా॥ బద్రు 2012 సెప్టెంబర్‌లో పార్టీలోకి పూర్తి కాలం కార్యకర్తగా వచ్చాడు. వచ్చిన వెంటనే కొత్తగా రిక్రూట్ అయిన వాళ్ళకు ఇచ్చే మిలటరీ ట్రెనింగ్‌లో పాల్గొన్నాడు. అందులో కా॥ బద్రు సంతోషంగా పాల్గొని ప్రాథమిక మిలటరీ విషయాలు నేర్చుకున్నాడు. 2012 నవంబర్‌లో కా॥ బద్రును పార్టీ అవసరాల రీత్యా పశ్చిం బస్తర్ గంగులూర్ ఏరియా నుండి మాడ్ డివిజన్‌లో ఒక ఎస్‌జెడ్‌సీఎంకు గార్డుగా బదిలీ చేయడం జరిగింది. బదిలీ తీర్మాణం చెప్పడంతో కా॥ బద్రు సంతోషంగా ఆ తీర్మాణాన్ని ఒప్పుకొని గార్డుగా పోయాడు. 2012 డిసెంబర్ నుండి 2017 మధ్య వరకు గార్డు బాధ్యతను నిర్వహించాడు. ఏ నాడు నాకు ఇబ్బంది అయితాంది నేను గార్డుగా ఉండను అనకుండా పార్టీ నాకు ఏ బాధ్యత ఇచ్చిన చేస్తాను అనే ఆత్మవిశ్వాసంతో ఉండేవాడు. కా॥ బద్రు నిర్మాణ పద్ధతులు కచ్చితంగా పాటిస్తూ ఇతరులు పాటించకపోతే విమర్శ

చేస్తూ సరిదిద్దడం కోసం ప్రయత్నం చేసేవాడు అందరితో కలుపుగోలుపుగా ఉండే కా॥ బద్రు చదువడం, రాయడం నేర్చుకునే విషయంలో ముందుండేవాడు. నేర్చుకున్న దాన్ని ఇతరులకు నేర్పిస్తుండేవాడు. గార్డుగా పని చేస్తూనే తెలుగు మాట్లాడటం, చదవటం కూడా నేర్చుకున్నాడు.

కా॥ బద్రులో నేర్చుకోవాలనే పట్టుదలను చూసి 2017లో బీసీటీఎస్ ట్రైనింగ్‌కు పంపడం జరిగింది. ఒక సంవత్సరం పాటు నేర్చుకున్న తర్వాత అవసరాల రీత్యా గార్డు నుండి బదిలీ చేసి 2018 మార్చిలో కా॥ బద్రును 2వ రీజినల్ కంపెనీకి బదిలీ చేయడం జరిగింది. కా॥ బద్రు కంపెనీకి వచ్చిన తర్వాత తన పేరును కల్లుగా బదిలీ చేసుకొని అమరుడయ్యే వరకు అదే పేరుతో కొనసాగాడు. కా॥ కల్లు కంపెనీకి బదిలి అయిన తర్వాత కంపెనీలోని 2వ ప్లాటూన్ సభ్యునిగా వుంచి ప్లాటూన్‌లో చదువు నేర్పే టీచర్‌గా పెట్టడం అయ్యింది కా॥ కల్లు ఆ బాధ్యతను సంతోషంగా స్వీకరించి తనకు ఇచ్చిన బాధ్యతను నేరవేర్చడం కోసం ఎక్కువ ప్రయత్నిస్తుండేవాడు. కొంత కాలానికి కంపెనీ టీచర్‌గా, ప్లాటూన్‌లో డాక్టర్ బాధ్యత కూడా ఇవ్వడం జరిగింది. ఈ రెండు బాధ్యతలను కూడా కా॥ కల్లు నిర్వహిస్తూ వచ్చాడు.

కా॥ కల్లు డాక్టర్ బాధ్యత తీసుకున్న కొంత కాలానికే కొవిడ్-19 కరోనా వైరస్ దేశవ్యాప్తంగా విస్తరిస్తూ 2021 మే, జూన్ నాటికి మన పార్టీలోకి వ్యాప్తి చెందింది. అయితే మన పార్టీ అన్ని విధాల జాగ్రత్తలు తీసుకొంటూ వైద్యం అందించడంతో రెండు నెలల్లో మాములు స్థితికి వచ్చింది. ఈ కాలంలో కా॥ కల్లు పేషెంట్లందరికి ఓపికతో వైద్యం చేస్తూ తెలియని మెడిషిన్ తెలుసుకుంటూ కరోనాకు సంబంధించిన మెడిషన్ ఇస్తూనే పేషెంట్లు మంచి తిండి తినే విధంగా చూసుకొనేవాడు. ప్రతి పేషెంట్ వద్దకు పోయి వాళ్ళ పరిస్థితి తెలుసుకుంటూ వాళ్ళు ఏది తినాలనిపిస్తే వాటిని అందించి తినే విధంగా చూస్తుండేవాడు. ఆ టైంలో కా॥ కల్లు తను తిండి తిప్పలు మరచిపోయి పేషెంట్ అయిన కామ్రేడ్స్‌కు సేవ చేస్తుండేవాడు. అలాగే గ్రామాలల్లో ప్రజలు ఎవరైన అనారోగ్యంగా ఉంటే ట్రీట్‌మెంట్ చేయడానికి పంపిస్తే వెంటనే మెడిషిన్ సర్దుకొని గ్రామానికి వెళ్లి ప్రజలకు వైద్యం చేసి వస్తుండేవాడు. దానితో పామేడ్ ఏరియాలోని ప్రజలు కా॥ కల్లును గుండెల్లో నింపుకున్నారు.

కా॥ కల్లు టీచర్‌గా, డాక్టర్‌గానే కాకుండా మంచి గెరిల్లా సైనికుడు కూడా. కంపెనీకి వచ్చిన నుండి కా॥ కల్లు అనేక మిలటరీ చర్యలలో పాల్గొన్నాడు. 2019 ఎన్నికల సందర్భంగా పామేడ్ ఏరియాలోని జారపల్లి దగ్గర పోలీసుల పైన చేసిన దాడిలో కా॥ కల్లు పాల్గొన్నాడు. ఆ దాడిలో పోలీసులకు తీవ్ర నష్టం చేయడం జరిగింది. 2020 టీసీఓసిలో భాగంగా పామేడ్ ఏరియాలోని ఎర్రపల్లి వద్ద పీఎల్‌జీఏ పై దాడి చేయడానికి వచ్చిన సీఆర్‌పీఎఫ్, డీఆర్‌జీ పోలీసులపై చేసిన దాడిలో పాల్గొన్నాడు. ఇందులో నలుగురు సీఆర్‌పీఎఫ్ పోలీసులు చనిపోగా మరో 14 మంది పోలీసులు గాయపడ్డారు. ఇందులో 6 గురు తీవ్రంగా గాయపడ్డారు. అదే టీసీఓసీలో భాగంగా తోండమర్క, కస్సల్‌పాడు దాడిలో కా॥ కల్లు పాల్గొన్నాడు. పోలీసులు మన గెరిల్లా బేస్‌లో........వచ్చారని తెలిసి వెతుకుంటూ పోయి దాడి చేసి మన గెరిల్లా బేస్ ఏరియా నుండి తరిమివేయడం జరిగింది. ఈ దాడులలో ఇద్దరు పోలీసులు మరణించగా 6 నుండి 10 మంది వరకు గాయపడ్డారు.

21/3/2020న మినప దగ్గర పోలీసుల వెంటపడి చేసిన పెద్ద దాడిలో కల్లు పాల్గొన్నాడు. ఈ దాడిలో 19 మంది పోలీసులు మరణించగా మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల నుండి మనం 17 ఆధునిక ఆయుధాలు, తూటాలు, ఇతర మిలటరీ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నాము ఈ దాడిలో వీరోచితంగా పోరాడి ముగ్గురు మన కామ్రేడ్స్ అమరత్వం చెందారు. ఈ అన్ని దాడుల సందర్భంగా కా॥ కల్లు కంపెనీ డాక్టర్‌గా బాధ్యతలు చూశాడు. తను దాడులలో పాల్గొంటూనే గాయపడ్డ మన కామ్రేడ్స్‌కు ట్రీట్‌మెంట్ చేయడంలో పాల్గొనేవాడు. ఇట్లా ఎంతో మంది కామ్రేడ్స్ కోలుకునే వరకు సేవ చేశాడు.

2021 టీసీఓసీలో భాగంగా ఏప్రిల్ 3న జెగూర్‌గొండ ఏరియాలోని జీరగుడెం దగ్గర పీఎల్‌జీఏ పోలీసు కమాండో బలగాలపై చేసిన దాడిలో 28 మంది జవాన్లు మరణించగా 31 మంది జవాన్లు గాయపడ్డారు. పోలీసుల నుండి 14 ఆధునిక ఆయుధాలు, రెండు వేలకు పైగా తూటాలు ఇతర మిలటరీ సామాన్ స్వాధీనం చేసుకున్న దాడిలో పాల్గొని తన బాధ్యతను నేరవేర్చాడు. ఈ టీసీఓసిలోను కా॥ కల్లు కంపెనీ డాక్టర్‌గా వుంటూనే ఆ దాడిలో తన వంతు పాత్రను పోషించాడు.

2019లో ఆరాణ్‌పూర్ ఘటీపైన కొండసావల్ దగ్గర చేసిన ఆంబూష్‌లో కా॥ కల్లు పాల్గొన్నాడు. ఈ ఆంబూష్ కా॥ కల్లుకు మొట్టమొదటి ఆంబూష్ అయిన వెనక్కి రాకుండా నిలబడి కొట్లాడాడు. అందులో ఇద్దరు పోలీసులు మరణించగా మరో నలుగురు గాయపడ్డారు. ఒక ఇన్సాస్ రైఫిల్ పోచ్, కొన్ని మిలటరీ సామాన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. 2020లో తెలంగాణలోని జెఎండబ్ల్యూపి ఏరియాలో ఆర్గనైజెషన్ దళాలకు మద్దతుగా కంపెనీ నుండి పంపించిన టీంలో కా॥ కల్లు ఉన్నాడు. అక్కడి ప్రజలు, టెర్రయిన్ తెలియకపోయిన లోకల్ కామ్రేడ్స్‌తో కలిసి ప్రతిరోజు గ్రామాలకు వెళ్ళి వస్తుండేవాడు. అట్లా అక్కడి ప్రజలను పరిచయం చేసుకొని తెలుగును మాట్లాడటం నేర్చుకోవడం కోసం బాగ ప్రయత్నించేవాడు.

కా॥ కల్లు కంపెనీకి వచ్చిన నాటి నుండి చూస్తే కమిటీ ఏ పని చెప్పిన కచ్చితంగా చేస్తుండేవాడు క్రమశిక్షణతో ఉంటూ పార్టీ రాజకీయాలను, మిలటరీ టెక్నిక్స్, వైద్యం చేయడంతో పాటు ప్రతి విషయాన్ని నేర్చుకునేవాడు. కంపెనీలో డాక్టర్‌గా ఎదుగుతున్న కా॥ కల్లును కోల్పోవడం ఎంతో నష్టం. కా॥ కల్లు నుండి మనం నేర్చుకోవల్సిన అంశాలు ప్రజలకు చివరి వరకు సేవ చేయాలనే పట్టుదల, (సేవగుణం) పార్టీ క్రమశిక్షణను తూచ తప్పకుండా పాటించడం, దాడులలో ఆదేశాలను పాటించడం వంటివి కా॥ కల్లు నుండి మనం తప్పకుండా నేర్చుకోవాలి. వాటిని కచ్చితంగా ఆచరణలో అమలు చేయాలి అప్పుడే మనం కల్లుకు అందించే నిజమైన నివాళి.

**కామ్రేడ్ కల్లు ఆశయాలను**
**కొనసాగిద్దాం!**

# కామ్రేడ్ సోడి రామాల్ (సంతోష్)కు విప్లవ జోహార్లు

బీజాపూర్ జిల్లా బాషగూడెం పోలీసు స్టేషన్ పరిధిలోని మల్లెపాడు గ్రామంలో కా॥ సోడి రామాల్ 22 సంవత్సరాల క్రితం ఒక రైతుకూలీ కుటుంబంలో జన్మించాడు. కామ్రేడ్ రామాల్ తల్లి అనారోగ్యంతో చనిపోగా తండ్రి ముగ్గురు పిల్లలను పెంచిపెద్ద చేశాడు. కా॥ రామాల్‌కు ఒక అన్న, ఒక చెల్లి వున్నారు. చిన్న తనం నుండి కష్టాలలోనే కా॥ రామాల్ పెరిగాడు. తండ్రితో కలిసి అన్న, వ్యవసాయ పనులు, కూలీకిపోతే చిన్నదైన చెల్లెలును ఎత్తుకొని ఆడిస్తూ ఉండేవాడు. అలాగే 7,8 సంవత్సరాలు వచ్చే సరికి వడ్ల దంపడం, బువ్వ, కూర వండిపెట్టడంతో పాటూ ఇంటి పనులు అన్ని తనే చేస్తుండేవాడు. తోటి పిల్లలతో ఆడుకునే బాల్యాన్ని కోల్పోయి చిన్న నాటి నుండే కష్టాల్లో పెరిగి పెద్దయ్యాడు.



మల్లెపాడు గ్రామానికి పార్టీ ఎప్పటికి వస్తూ పోతు ఉండేది. దానితో కా॥ రామాల్ బాలల సంఘంలో చేరాడు. అది విస్తృతంగా సల్వాజుడుం దాడులు జరుగుతున్న కాలం దానితో గ్రామాలన్ని ఖాలిచేసి ప్రజలందరు అడవిలో తల దాచుకుంటూ పార్టీ, పీఎల్‌జీఏ, ప్రజా మిలీషియా రక్షణలో వ్యవసాయ పనులు చేసుకుంటుండేవారు. కా॥ రామాల్ తన కుటుంబం, ప్రజలతో కలిసి అడవిలో ఉంటూ సల్వాజుడుం గుండాలు చేసే అకృత్యాలను కల్లారా చూశాడు. దానితో కా॥ రామాల్ పార్టీ చెప్పే రాజకీయాలను శ్రద్ధగా వింటూ పెద్దయ్యాక నేను పార్టీలో చేరి ప్రజల సమస్యలను పరిష్కరించాలి. సల్వాజుడుంను ఓడించాలి, అప్పుడే ప్రజలంత ప్రశాంతంగా జీవిస్తారు. అని ఆలోచించడం ప్రారంభించాడు. కా॥ రామాల్ బాలల సంఘంలో చురుకుగా పాల్గొనడంతో పాటూ, ఇంటి పనులు కూడా అంతే చురుకుగా చేసేవాడు.

కా॥ రామాల్ పెద్దయ్యాక ప్రజా మిలీషియాలో చేరాడు. ప్రతిరోజు సెంట్రీలు చేస్తూ, పెట్రోలింగ్ చేస్తూ ప్రజలకు అండగా నిలబడ్డాడు. పోలీసులు మల్లెపాడు గ్రామానికి గాని లేదా పక్క గ్రామాలకు వచ్చిన కాని ప్రజలను అలార్ట్ చేసి మిలీషియా పోలీసులను చికాకు పరిచే (బోంగలు తవ్వడం, క్లేమోర్ మైన్స్ పెట్టడం) చర్యలు చేస్తూ పోలీసులు తిరిగి క్యాంపుకు వెళ్ళే వరకు వెంటపడేవారు. అలాంటి అనేక చర్యల్లో కా॥ రామాల్ స్వయంగా పాల్గొన్నాడు. పార్టీ నిర్వహించే ప్రోగ్రాంలను (జూలై28 అమరుల వారోత్సవాలు, సెప్టెంబర్ 21 పార్టీ ఆవిర్భావ దినం, డిసెంబర్-2 పీఎల్‌జీఏ ఆవిర్భావ దినం) వాటిని విజయవంతం చేయడానికి కా॥రామాల్ తోటి మిలీషియా సభ్యులతో ముందుండేవాడు. అంతే చొరవతో విప్లవ నిరసన దినాలు, పార్టీ ఇచ్చే బందుల సందర్భంగా పార్టీ పిలుపులను అందుకొని వాటిని విజయవంతం చేయడంలో చురుకుగా పాల్గొంటుండేవాడు.

అలాగే దళం గ్రామంలోకి వచ్చిందంటే అందరికన్న ముందుంటూ దళంకు కావల్సిన ఏర్పాట్లన్ని చూసేవాడు. దళం గ్రామం నుండి వెళ్లిపోయే వరకు కంటికి రెప్పలా చూసుకునేవాడు. పార్టీ ఏ పని అప్పగించిన దాన్ని పూర్తి చేసేవాడు. తన చిన్ననాటి కలను నిజం చేసుకునేందుకు 2017 డిసెంబర్‌లో బాసగూడెం దళంలో పూర్తి కాలం పీఎల్‌జీఏ సభ్యునిగా చేరాడు. కొద్ది కాలం బాసగూడెం దళంలో పని చేసిన తర్వాత 2018 ఫిబ్రవరిలో సీఆర్‌సీ 2వ కంపెనీలోకి బదిలీ అయ్యి వచ్చాడు. కా॥ సోడి రామాల్ కంపెనీలోకి వచ్చాక కా॥ సంతోష్ పేరుతో పని చేశాడు. కా॥ సంతోష్ కంపెనీకి వచ్చిన కొద్ది రోజుల్లోనే పూజార్ కాంకేర్ వద్ద పెద్ద ఎన్‌కౌంటర్ జరిగి 10 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు అందులో కంపెనీ నుండి 6గురు కామ్రేడ్స్ అమరులయ్యారు. కంపెనీకి అంతపెద్ద నష్టం జరిగిన కా॥ సంతోష్ వెనుకాడకుండా ఇంక గట్టి పట్టుదలతో పనిచేయసాగాడు. కా॥ సంతోష్‌లోని పట్టుదల, క్రమశిక్షణను చూసి కంపెనీ కమాండర్ గార్డుగా నియమిస్తే ఆ బాధ్యతను స్వీకరించి క్రమశిక్షణతో నిర్వహించాడు. కా॥ సంతోష్‌కు చెవుల సమస్య ఉండి దూరం నుండి మాట్లాడితే సరిగా వినిపించదు అయినా ఏరోజు ఆ సమస్యను ఎక్కువ చేసి ఆలోచించకుండా పని చేసేవాడు. కంపెనీలో కిచన్ బాధ్యత, సెంట్రీ బాధ్యతలు అప్పగిస్తే ఆ బాధ్యతల వచ్చే చిన్నచిన్న సమస్యలను అర్థం చేసుకొని కమిటీ ద్వారా పరిష్కరించుకుంటూ నిర్వహించేవాడు.

రక్షణ విషయంలో అస్సలు నిర్లక్ష్యం వహించకుండా అలార్ట్‌గా ఉండేవాడు. ఎల్.ఎం.జీ. మ్యాన్ పనికి పోవడంతో తాత్కాలికంగా కా॥ సంతోష్‌కు ఎల్.ఎం.జీ. ఇవ్వడంతో ఎప్పటి నుండో పట్టుకోవాలనే కోరిక నెరవేరడంతో చాలా ఉత్సహంగా పట్టుకొని ప్రాణం కన్న ఎక్కువగా దాన్ని చూసుకోనేవాడు. కా॥ సంతోష్ ఏ లక్ష్యం కోసం పార్టీలోకి వచ్చిండో ఆ లక్ష్యం కోసం తన చివరి శ్వాస వరకు పార్టీ అప్పగించిన బాధ్యతలు నిర్వహిస్తూ అక్టోబర్ 25/10/2021న భీమదేవర వద్ద డెన్‌పై జరిగిన దాడిలో వీరోచితంగా తన వద్దనున్న ఎల్ఎంజీతో పోరాడుతూ తుది శ్వాస విడిచాడు.

**కామ్రేడ్ సంతోష్ ఆశయాలను కొనసాగిద్దాం.**

# కామ్రేడ్ మాడవి సుక్కి (వెన్నెల)కి విప్లవ జోహార్లు

కామ్రేడ్ వెన్నెల చిత్తూరు మండలం, కాటెపాడు పంచాయితీలోని అల్లివాగు గ్రామంలో పేద ఆదివాసీ రైతు కుటుంబంలో జన్మించింది. తల్లిదండ్రులు మాడవి సుక్కి, మాడవి అడ్మాల్ లకు ముగ్గురు సంతానంలో మూడో సంతానంగా కామ్రేడ్ వెన్నెల 18 సంవత్సరాల క్రితం పుట్టింది. ఇంటిలో పెట్టిన పేరు మాడవి సుక్కి. కా. వెన్నెలకు ఒక అన్న, ఒక అక్క ఉన్నారు. వెన్నెల పుట్టిన సంవత్సరానికి నాన్న చనిపోవడంతో వెన్నెల అమ్మ మరో వ్యక్తిని పెళ్లి చేసుకుంది. దాంతో కా. వెన్నెల అక్క ఇంటిలో పెరిగింది. కామ్రేడ్ వెన్నెల చిన్నతనం నుండి అక్కతో పాటు వ్యవసాయ పనులు నేర్చుకుంటూ, ఎండకాలంలో కూలీ పనులకు పోతూ ఇంటి పనులను కూడా బాధ్యతగా చేసేది.

కామ్రేడ్ వెన్నెలది పేద కుటుంబం కావడంతో చిన్నప్పటి నుండి ఎంతో శ్రమించి తన బ్రతుకు బండిని లాగింది. కామ్రేడ్ వెన్నెల కుటుంబంలో చిన్నదైన, జీవిత కష్టాల అనుభవంలో పెద్దదే. సమాజంలోని కష్టాలను అర్థం చేసుకుంది. కామ్రేడ్ వెన్నెలకు శబరి దళంతో పరిచయం అయ్యింది. ఆ తరువాత బాలల సంఘంలో కొద్దికాలం పని చేసింది. పార్టీకి సహాయ, సహకారాలు అందించేది.

ఈ క్రమంలో కామ్రేడ్ వెన్నెలకు పెళ్లి చేయాలని వాళ్ళ అక్కా, బావ నిర్ణయం చేశారు. ప్రభుత్వాలు ప్రజలపై చేస్తున్న దోపిడి దాడిని చూస్తూ, మహిళల విముక్తికై పోరు దారిలో నడవాలని నిర్ణయించుకుంది. మహిళలపై జరుగుతున్న హింసలను ఎదిరిస్తూ ఆకాశం సగం మనం పోరాటంలో సగం మనం అంటూ ఇష్టంలేని పెళ్ళిని వ్యతిరేకించి 2020 ఫిబ్రవరి 27న పూర్తికాలం కార్యకర్తగా శబరి దళంలోకి రిక్రూట్ అయ్యింది. ఆ తరువాత కామ్రేడ్ వెన్నెలను పార్టీ అవసరాల రిత్యా బీకేటీజీ పీఎల్‌కు బదిలి చేయటం జరిగింది.

కామ్రేడ్ వెన్నెల కొత్తగా రిక్రూట్ అయినప్పటికీ పార్టీ నిర్ణయానికి కట్టుబడి బీకేటీజీ పీఎల్ సభ్యురాలిగా పని చేసింది. పీఎల్ పనుల్లో చురుకుగా ఉండేది. తన అనారోగ్యాన్ని కూడా లెక్కచేయకుండ పనులు చేసింది. మిలిటరీ పరంగా కూడా చొరవగా నేర్చుకునేది. విషయాలను నేర్చుకోవడంలో సిగ్గు పడేది కాదు. ఎవరితోనైనా కలివిడిగా మాట్లాడేది. పీఎల్ కమిటీ కామ్రేడ్ వెన్నెల ఏ బాధ్యత ఇచ్చిన మనస్ఫూర్తిగా ఆ బాధ్యతను స్వీకరించి బాధ్యతగా పనులు చేసేది. చర్ల ప్రాంతంలో శత్రువు నెట్‌వర్క్‌ను కంట్రోల్ చేయడంలో, నిర్మూలించడంలో తన వంతు బాధ్యతను నిర్వహించింది. జీరగూడెం గ్రామంలో పీఎల్‌జీఏ శత్రువుపై చేసిన దాడిలో తనకు అప్పగించిన పనులను సమర్థవంతంగా నేరవేర్చింది. చర్ల ఏరియాలో జరిగిన విప్లవ వారోత్సవాలను, బంద్ పిలుపులను విజయవంతం చేయడంలో తన వంతు పాత్రను నిర్వహించింది. కామ్రేడ్ వెన్నెల పీఎల్ కామ్రేడ్స్‌తో



కలిసి మెలిసి నవ్వుతూ రాజకీయాలను నేర్చుకుంది. పార్టీపై శత్రువు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలకు అర్థం చేయించేది.

కామ్రేడ్ వెన్నెల ఇంటి దగ్గర చదువుకోలేదు. పార్టీలో ఎంతో శ్రద్ధతో చదువు నేర్చుకున్నాది. అంతేకాకుండా తనకి తెలిసిన పదాలతో పార్టీ సాహిత్యం శ్రద్ధగా చదివేది. అర్థం కాని విషయాలను అడిగి తెలుసుకునేది. ప్రజలతో కలిసి పోవడంతో పాటు కమాండర్ ఆజ్ఞలను పాటించేది. సమావేశాలలో ప్రజల సమస్యలను చర్చించేది. పీఎల్ సమావేశాలలో తోటి కామ్రేడ్స్ తప్పులను చెబుతూ తన తప్పులను విమర్శలు పెట్టిన వాటిని ఒప్పుకుని సరిచేసుకోవడానికి ప్రయత్నం చేసేది.

ఈ దోపిడి ప్రభుత్వం పార్టీని నిర్మూలించాలనే లక్ష్యంతో ఇన్‌ఫార్మార్ నెట్‌వర్క్‌ను ఉపయోగించి దొరగూడెం–పెసలపాడు మధ్యలో దళం ఉన్న డేరాను ఖచ్చితమైన సమాచారంతో తెలంగాణ గ్రేహౌండ్స్ బలగాలు, ఛత్తీస్‌గఢ్ బలగాలు కలిసి 2021, డిసెంబర్ 27న చుట్టుముట్టి దాడి చేశారు. ఈ దాడిలో రిట్రీట్ అవుతున్న క్రమంలో నిరాయుధంగా ఉన్న కామ్రేడ్ వెన్నెలను పట్టుకొని చిత్రహింసలు పెట్టి, హత్య చేశారు. కామ్రేడ్ వెన్నెలను శత్రువు ఎంత హింసించినా పార్టీ రహస్యాన్ని కాపాడి, ప్రజల కోసం చివరి వరకు పోరాడుతూ తన ప్రాణాలు అర్పించింది. కామ్రేడ్ వెన్నెల వయస్సులో చిన్నదైన తనలో ఉన్న వర్గకసి తనను వేలాది అమరుల సరసన నిలిపింది.

**కామ్రేడ్ వెన్నెల ఆశయాలను ఎత్తిపడుదాం!**

# కామ్రేడ్ సన్నాల్‌కు విప్లవ జోహార్లు

కామ్రేడ్ సన్నాల్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కొరు గ్రామం నుండి భూమి కోసం తెలంగాణ రాష్ట్రం, చర్ల మండలం, తిప్పాపురం గ్రామ పంచాయితీ, కాటెపాడు గ్రామానికి వలస వచ్చి స్థిరపడ్డారు. కామ్రేడ్ సన్నాల్ తల్లి సోమే, తండ్రి కోసాల్ దంపతులకు పది మంది సంతానంలో కామ్రేడ్ సన్నాల్ నాల్గొవాడు. సన్నాల్ కు ఒక అక్కా ఎనిమిది మంది అన్నదమ్ములు ఉన్నారు. కామ్రేడ్ సన్నాల్ నిరుపేద ఆదివాసీ రైతు కుటుంబంలో 30 సంవత్సరాల క్రితం పుట్టాడు.

కాటెపాడు గ్రామంలో మిలీషియా, ప్రజలు కలిసి ఫారెస్టు అధికారులకు వ్యతిరేకంగా పోరాడి భూమిని సాగుచేసుకున్నారు. కామ్రేడ్ సన్నాల్ తల్లిదండ్రులతో పాటు వ్యవసాయం పనులు చేశాడు. చిన్నతనం నుండి విప్లవోద్యమ ప్రభావంతో పెరిగాడు. చిన్నప్పుడు బాలల సంఘంలో పని చేశాడు. దళం ఊర్లోకి పోతే దళంతో పాటే ఉంటూ సహాయం అందించే వాడు. ఆ తరువాత మిలీషియాలో చేరి పని చేయడం ప్రారంభించాడు. కామ్రేడ్ సన్నాల్ మిలీషియాలో సెక్షన్ కమాండర్‌గా ఉంటూ చర్ల ఏరియాలో దళాలు చేసిన అన్ని ఘటనల్లో తన భాగస్వామ్యం ఉంది. కామ్రేడ్ సన్నాల్‌కు పార్టీపై గాఢమైన విశ్వాసం ఉండేది. పార్టీ లేకుంటే ప్రజలకు భూమి దక్కదని, పేద ప్రజల బ్రతుకు మారదని ప్రజలకు న్యాయం చేయాలని పట్టుదలతో మిలిషియాలో సెక్షన్ కమాండర్‌గా పని చేశాడు. కామ్రేడ్ సన్నాల్ క్రమశిక్షణగా ఉంటూ సెక్షన్ కామ్రేడ్స్‌ను కూడా క్రమశిక్షణగా నడిపించే వాడు.

కామ్రేడ్ సన్నాల్ అక్కా, అన్నలు పెళ్లిలు చేసుకొని ఎవరి జీవితాలు వారు కొనసాగించారు. కామ్రేడ్ సన్నల్ నాల్గొవాడు కావడంతో తనపై కుటుంబ బాధ్యత పడింది. తమ్ముళ్ల బాధ్యత, తల్లిదండ్రుల బాధ్యతలను చూస్తూనే పార్టీ పనిని కొనసాగించాడు. ఈ క్రమంలో పోలీసులు అరెస్టు చేసి జైళ్ళో నిర్బంధించినప్పటికి బెయిల్‌పై బయటకు వచ్చాడు. జైళ్ళో నుండి రిలీజ్ అయిన తరువాత కూడా భయపడకుండ పనిని కొనసాగించాడు. కామ్రేడ్ సన్నాల్ సభ్యులకు మిలటరీ ట్రైనింగ్ ఇవ్వడం, పార్టీలోకి కొత్తవాళ్లను రిక్రూట్ చేయడానికి కూడా తన వంతు ప్రయత్నం చేసేవాడు. మిలీషియాలో పని చేస్తున్న క్రమంలో తనతో పాటు పనిచేసే దొరమంగ్ గ్రామ మహిళను పెళ్లి చేసుకున్నాడు. ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కామ్రేడ్ సన్నాల్ పార్టీ సభ్యుడిగా సభ్యత్వం పొందే ముందు ప్రతిజ్ఞ చేసిన విధంగానే ఎన్ని కష్టాలు వచ్చిన పార్టీకి కట్టుబడి పని చేశాడు.



ప్రజలకు మద్దతుగా మిలీషియాను నిలిపేవాడు. చర్ల పోలీసులు మిలీషియాపై దాడి చేయాలని ప్రయత్నాలు చేస్తున్నప్పటికి శత్రువుకు తారస పడకుండ మిలీషియాను సురక్షితంగా ఉంచడంలో కామ్రేడ్ సన్నల్ పాత్ర ముఖ్యమే. ఏరియాలో దళం పెట్టే మీటింగ్స్, పార్టీ విప్లవోత్సవాల ప్రచార ప్రోగ్రాంలలో దళానికి మద్దతుగా ఉండేవాడు. ఎంత నిర్బంధంలోనైన పార్టీ ప్రోగామ్స్, మీటింగ్స్, ప్రచారాలు, సమావేశాలు, సభలు నిర్వహించే విధంగా కృషి చేసేవాడు. దాదాపు 15 సంవత్సరాలు మిలీషియాలో పార్టీ సభ్యుడిగా పని చేశాడు. 2021, డిసెంబర్ 27న దొర్లగూడెం గ్రామ పరిధిలో దళం, మిలీషియా సమాచారం తెలుసుకున్న తెలంగాణ గ్రేహౌండ్స్, ఛత్తీస్‌గడ్ పోలీసు కుక్కలు దేరాను చుట్టిముట్టి చేసిన ఎన్‌కౌంటర్‌లో సాహెూసోపేతంగా పోరాడుతూ తోటి కామ్రేడ్స్‌ను కాపాడుతూ కామ్రేడ్ సన్నాల్ తన ప్రాణాలను ప్రజల కోసం త్యాగం చేశాడు. శత్రువుతో వీరోచితంగా పోరాడుతూ అమరుడైన కామ్రేడ్ సన్నాల్‌కు విప్లవ జోహార్లు అర్పిస్తూ అమరుల ఆశయాలను, ఆదర్శాలను చివరి వరకు ఎత్తిపడుతూ అమరులు కలలను సఫలం చేద్దాం.

**కామ్రేడ్ సన్నాల్ ఆశయాలను ఎత్తిపడుదాం!**

# కామ్రేడ్ పున్నెం కోసి అమర్ రహే!



దక్షిణ్ బస్తర్ డివిజన్, కిష్టారం ఏరియా, పొట్టెమంగు గ్రామంలో ఆదివాసీ వ్యవసాయ కుటుంబంలో ఇడిమే, లింగాలకు 30 సంవత్సరాల ముందు నాల్గొవ సంతనంగా కామ్రేడ్ పున్నెం కోసి జన్మించింది. కామ్రేడ్ కోసికి ముగ్గురు అక్కలు, ఇద్దరు తమ్ముల్లు, ఇద్దరు చెల్లెలు ఉన్నారు.

బ్రతుకుదెరువు కోసం కాయేర్‌దూలోడు నుండి పొట్టెం గ్రామంకు వచ్చి స్థిరంగా ఉంటూ వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. చిన్నప్పుడే కామ్రేడ్ కోసి నాన్న లింగాల్ చనిపోయారు. కామ్రేడ్ కోసి చిన్నప్పటి నుండి అమ్మకు అన్ని విధాలుగా సహాయకంగా ఉంటూ పనులు నేర్చుకుంది. కామ్రేడ్ కోసి బాలల సంఘంలో పని చేసింది. పార్టీకి గ్రామ రిపోర్టును తెలియజేసేది. పెద్దగా అవుతూ గ్రామ కేఏయమ్ఎస్ సంఘంలో సభ్యురాలిగా ఉంటూ పని చేస్తూ పితృస్వామ్య హింస వ్యతిరేకిస్తూ పోరాడింది.

అదే క్రమంలో సలాం గ్రామంకు చెందిన సింగాల్‌ను 2005 సంవత్సరంలో కోసి పెండ్లి చేసుకుంది. కామ్రేడ్ కోసికి ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు. సలాం గ్రామంలో కూడా కామ్రేడ్ కోసి గ్రామ కేఏయమ్ఎస్ సంఘంలో పని చేసింది.

మహిళా సంఘంలో కోసి పని విధానం చూసి పార్టీ, ప్రజలు 2018 పంచాయితీ కేఏయమ్ఎస్ అధ్యక్షురాలిగా బాధ్యతను ఇచ్చారు. మహిళా సంఘంలో ఉంటూ మహిళలపై భూస్వాములు చేస్తున్న పెత్తనాన్ని వ్యతిరేకించింది. మహిళలను చైతన్యపరచడం చురుకుగా పని చేస్తూన్న క్రమంలో పార్టీ కోసికి పార్టీ సభ్యత్వం ఇవ్వడం జరిగింది.

2020లో ఏరియా కేఏయమ్ఎస్ మహాసభలో కామ్రేడ్ కోసి కిష్టారం ఏరియా కమిటీ సభ్యురాలుగా ఎన్నుకోవటం జరిగింది. కామ్రేడ్ కోసి బాలల సంఘంలో పని చేస్తూ పార్టీ పట్ల, ప్రజల పట్ల బాధ్యగా పని చేస్తూ ఏరియా కేఏయమ్ఎస్ సభ్యురాలిగా ఎదిగింది. ఏరియాలో, గ్రామంలో జరిగే విప్లవ వారోత్సవాలలో, బ్లాక్‌డేలలో, ప్రజా ఉద్యమాలలో ప్రజలను కదిలిస్తూ నాయకత్వం వహించింది.

కేఏయమ్ఎస్ కమిటీలో వచ్చే సమస్యలను పరిశీలన చేసి కమిటీతో చర్చించి పరిష్కారం చేసేది. కామ్రేడ్ చేసిన పనుల గురించి ఎప్పటికప్పుడు ఏరియా కమిటీకి రిపోర్టు చెబుతూ ఉండేది. కామ్రేడ్ కోసి పార్టీ కామ్రేడ్స్ ఎవరు ఇంటికి వెళ్లిన అన్నం పెట్టి ఆదరించేది.

ఏరియా కేఏయమ్ఎస్ కమిటీ మీటింగ్ చేయడానికి వెళ్లిన కోసి 2021 డిసెంబర్, 27న ఉదయం 6 గంటల 30 నిమిషాలకు తెలంగాణ గ్రేహౌండ్స్, ఛత్తీస్‌ఘడ్ పోలీసులు కలిసి డేరాను చుట్టుముట్టి నిరాయుధంగా ఉన్న కామ్రేడ్ కోసి పట్టుకొని చిత్రహింసలు పెట్టి హత్య చేశారు. ఈ ఘటనలో ఆరుగురితో పాటు కామ్రేడ్ కోసి అమరురాలైంది. కామ్రేడ్ కోసి అమరత్వంతో కిష్టారం ఏరియా కమిటీకి పెద్ద నష్టం జరిగింది. ఈ వార్త విన్న ప్రజలు, కుటుంబ సభ్యులు దు:ఖ సముద్రంలో మునిగారు.

**కామ్రేడ్ కోసి ఆశయాలను ఎత్తిపడుదాం!**

# కామ్రేడ్ పొజ్జయ్యకు విప్లవ జోహార్లు

కామ్రేడ్ పొజ్జల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చర్ల మండలంలోని పుల్లిగూడెం పంచాయితీ కొర్కొట్‌పాడు గ్రామంలో మాడవి ఇంట్లో 30 సంవత్సరాల క్రితం జన్మించాడు. కామ్రేడ్ పొజ్జయ్య తల్లి గంగి, తండ్రి అడ్మాల్ లకు, ఎనిమిది మంది సంతానంలో నాల్గొవ సంతనంగా జన్మించాడు.

కామ్రేడ్ పొజ్జయ్య కుటుంబం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుండి బ్రతుకు దెరువు కోసం తెలంగాణకు వలస వచ్చారు. కూలి పనులు చేయడం. కొర్కొట్‌పాడు గ్రామంలో పోడు భూమిలో వ్యవసాయం చేస్తూ జీవించేవారు. ఫారెస్టు అధికారులు అడవిని నాశనం చేశారని గ్రామంలోని ప్రజలతో పాటు కామ్రేడ్ పొజ్జయ్య కుటుంబాన్ని కూడా అరెస్టు చేసి జైళ్లో పెట్టారు. అంతేకాకుండా అనేక రకాల ఇబ్బందులకు గురి చేశారు.

పోలీసుల, ఫారెస్టు అధికారుల దౌర్జన్యాలను విప్పి చెబుతూ ఫారెస్టు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలను కదిలించడంలో మిలీషియాతో పాటు కామ్రేడ్ పొజ్జయ్య పెద్దఅన్న ముందు ఉంటూ నాయకత్వం వహించాడు. ఆ విధంగా పార్టీ నాయకత్వంలో మిలీషియా, ప్రజలు పోరాడి సాధించుకున్న భూముల్లో వ్యవసాయం చేస్తున్నారు.

కామ్రేడ్ పొజ్జయ్య 2010లో కొర్కొట్‌పాడు గ్రామ కమిటీ సభ్యుడుగా ఉన్నాడు. పార్టీ నాయకత్వంలో భూమి సమతలీకరణ పనులు గ్రామంలో చేసేందుకు ప్రజలను చైతన్యవంతం చేస్తూ పనులు చేయించడంలో కామ్రేడ్ పొజ్జయ్య పాత్ర ఉంది. కమిటీలో తీసుకున్న బాధ్యతను సమర్థవంతంగా పూర్తి చేసేవాడు.

కామ్రేడ్ పొజ్జయ్య 2010లో చర్ల పోలీసులను చికాకు పరచడంలో భాగంగా తిప్పాపురంలో మైన్ పెట్టి పోలీసులను గాయపరిచిన సంఘటనలో పాల్గొనాడు. ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా పార్టీ బంద్ పిలుపు సందర్భాల్లో రోడ్లను దిగ్బందం చేయడం లాంటి చర్యల్లో కూడా పాలుపంచుకున్నాడు. కామ్రేడ్ పొజ్జయ్య ఎన్నో సార్లు శత్రువు నిర్భందాన్ని ఎదుర్కొన్నాడు. అయినప్పటికీ ఎప్పుడు వెనకడుగు వేయకుండా పార్టీకి తన వంతు కృషిగా పని చేశాడు.



చెన్నాపురంలో గ్రామసభ అనుమతి లేకుండా బేస్ పోలీసు క్యాంపు నిర్మాణం చేయడానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేయడంలో తన పాత్ర ఉంది. ఈ విధంగా ప్రజల కోసం పనులు చేస్తున్న దళం, మిలీషియా సమాచారం విప్లవ వ్యతిరేకులైన ఇన్ఫార్మర్ ద్వారా పక్కా సమాచారంతో 2021, డిసెంబర్ 27న పెసలపాడు-దొరగూడెం మధ్యలో తెల్లవారుజామున దేరాను చుట్టుముట్టి తెలంగాణ గ్రేహౌండ్స్ బలగాలు, ఛత్తీస్‌గడ్ పోలీసులు కలిసి జరిపిన ఎన్‌కౌంటర్‌లో హూరా హూరీగా పోరాడుతూ తూటాకు తూటా జవాబు ఇస్తూ రిట్రీట్ అవుతున్న క్రమంలో కామ్రేడ్ పొజ్జయ్య అమరుడయ్యాడు.

కామ్రేడ్ పొజ్జయ్య అమరత్వపు వార్త తెలిసిన కాటెపాడు గ్రామ ప్రజలు సుక్మా జిల్లా నుండి కామ్రేడ్ పొజ్జయ్య శవాన్ని గ్రామానికి తీసుకొచ్చారు. వందల మంది ప్రజలు కదిలి విప్లవ నినాదాలతో కామ్రేడ్ పొజ్జయ్య అంత్యక్రియలు జరిపారు. కామ్రేడ్ పొజ్జయ్య ఆశయాలను కొనసాగిద్దామని నినాదాలు ఇచ్చారు.

**కామ్రేడ్ పొజ్జయ్య ఆశయాలను ఎత్తిపడుదాం!**

# కామ్రేడ్ మాడవి కోసికి విప్లవ జోహార్లు



దక్షిణ్ బస్తర్ డివిజన్, కిష్టారం ఏరియా, పొట్టెమంగుం గ్రామంలో ఆదివాసీ వ్యవసాయ కుటుంబంలో తల్లిదండ్రులు ఇడిమే, లింగాలకు 30 సంవత్సరాల క్రితం నాల్గొవ సంతానంగా కామ్రేడ్ మాడవి కోసి జన్మించింది. కామ్రేడ్ కోసికి ముగ్గురు అక్కలు, ఇద్దరు తమ్ముళ్లు, ఇద్దరు చెల్లెల్లు ఉన్నారు.

బ్రతుకుదెరువు కోసం కాయేర్‌దూలోడు నుండి పొట్టెమంగుం గ్రామంకు వచ్చి స్థిరంగా ఉంటూ వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. చిన్నప్పుడే కామ్రేడ్ కోసి తండ్రి లింగాల్ చనిపోయారు. కామ్రేడ్ కోసి చిన్నప్పటి నుండి అమ్మకు అన్ని విధాలుగా సహాయంగా ఉంటూ పనులు నేర్చుకుంది. కామ్రేడ్ కోసి బాలల సంఘంలో పని చేసింది.

పార్టీకి గ్రామ రిపోర్టును తెలియజేసేది. పెద్దైన తరువాత గ్రామ కేఏయమ్ఎస్ సంఘంలో సభ్యురాలిగా పని చేస్తూ పితృస్వామ్యంకు, మహిళలపై జరిగే హింసలకు వ్యతిరేకంగా పోరాడింది.

అదే క్రమంలో సలాం గ్రామంకు చెందిన సింగాల్‌ను 2005 సంవత్సరంలో కోసి పెండ్లి చేసుకుంది. కామ్రేడ్ కోసికి ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు. సలాం గ్రామంలో కూడా కామ్రేడ్ కోసి గ్రామ కేఏయమ్ఎస్ సంఘంలో పని చేసింది.

మహిళా సంఘంలో కోసి పని విధానం చూసి పార్టీ, ప్రజలు 2018 పంచాయితీ కేఏయమ్ఎస్ అధ్యక్షురాలిగా బాధ్యతను ఇచ్చారు. మహిళా సంఘంలో ఉంటూ మహిళలపై పెత్తందారులు చేస్తున్న పెత్తనాన్ని వ్యతిరేకించింది. మహిళలను చైతన్యపరచడం చురుకుగా పని చేస్తూన్న క్రమంలో కా. కోసికి పార్టీ సభ్యత్వం ఇవ్వడం జరిగింది.

2020లో ఏరియా కేఏయమ్ఎస్ మహాసభలో కామ్రేడ్ కోసి కిష్టారం ఏరియా కమిటీ సభ్యురాలుగా ఎన్నుకోవటం జరిగింది. కామ్రేడ్ కోసి బాలల సంఘంలో పని చేస్తూ పార్టీ పట్ల, ప్రజల పట్ల బాధ్యతగా పని చేస్తూ ఏరియా కేఏయమ్ఎస్ సభ్యురాలిగా ఎదిగింది. ఏరియాలో, గ్రామంలో జరిగే విప్లవ వారోత్సవాలలో, బ్లాక్‌డేలలో, ప్రజా ఉద్యమాలలో ప్రజలను కదిలిస్తూ నాయకత్వం వహించింది.

కేఏయమ్ఎస్ కమిటీలో వచ్చే సమస్యలను పరిశీలన చేసి, కమిటీతో చర్చించి పరిష్కారం చేసేది. తను చేసిన పనుల గురించి ఎప్పటికప్పుడు ఏరియా కమిటీకి రిపోర్టు చెబుతూ ఉండేది. కామ్రేడ్ కోసి పార్టీ కామ్రేడ్స్ ఎవరు ఇంటికి వెళ్లిన అన్నం పెట్టి ఆదరించేది.

ఏరియా కేఏయమ్ఎస్ కమిటీ మీటింగ్ చేయడానికి వెళ్లిన కామ్రేడ్ కోసి 2021 డిసెంబర్, 27న ఉదయం 6 గంటల 30 నిమిషాలకు తెలంగాణ గ్రేహౌండ్స్, ఛత్తీస్‌గడ్ పోలీసులు కలిసి దేరాను చుట్టుముట్టి నిరాయుధంగా ఉన్న కామ్రేడ్ కోసిని పట్టుకొని, చిత్రహింసలు పెట్టి హత్య చేశారు. ఈ ఘటనలో ఆరుగురితో పాటు కామ్రేడ్ కోసి అమరురాలైంది.

కామ్రేడ్ కోసి అమరత్వంతో కిష్టారం ఏరియా కమిటీకి పెద్ద నష్టం జరిగింది. ఈ వార్త విన్న ప్రజలు, కుటుంబ సభ్యులు దు:ఖ సముద్రంలో మునిగిపోయారు.

**కామ్రేడ్ కోసి ఆశయాలను**

**ఎత్తిపడుదాం!**

# కామ్రేడ్ ఎర్రంరెడ్డి అనసూయమ్మకు ఎర్రెర్ర జోహార్లు

నాటి తెలంగాణా సాయుధ పోరాట కాలంలో కమ్యూనిస్టు భావజాలాన్ని సంతరించుకుని తుది శ్వాస వరకు విప్లవ కమ్యూనిస్టు రాజకీయాలపై నమ్మకంతో జీవించి, 97 సంవత్సరాల వయసులో 2022 జనవరి 30వ తేదీన మరణించిన కడివెండి గ్రామ వీరనారి కామ్రేడ్ ఎర్రంరెడ్డి అనసూయమ్మకు విప్లవ జోహార్లు. అనసూయమ్మ కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకూ తెలంగాణా రాష్ట్ర కమిటీ తరఫున మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం. దేశ విముక్తి కోసం ఎన్నో రకాలుగా సేవ చేసిన ఆమె జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి.



తెలంగాణా పోరాట చరిత్రలో కడివెండి గ్రామానికి విశేష చరిత్ర ఉన్నది. ఆ తరువాత 1980 నుంచి ప్రారంభమయిన సాయుధ పోరాట రాజకీయాలలో కూడా ఈ గ్రామం ముందు పీఠిన ఉన్నది. అటువంటి గ్రామంలో పీడక కుల కుటుంబానికి చెందిన కామ్రేడ్ అనసూయమ్మ పేద ప్రజల పక్షాన నిలబడింది. గ్రామంలో విప్లవ ప్రజా సంఘాలకు చేయూతనిచ్చి విప్లవ రాజకీయాల వ్యాప్తికి దోహదపడింది. తన ముగ్గురు కొడుకులను ఉద్యమ కార్యకర్తలుగా ఎదిగించింది.

నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనా కాలంలో ఉద్యమంపై విరుచుకు పడిన నిప్పులు చెరిగే నిర్బంధ కాలంలో ఎంతో ధైర్యంతో విప్లవ కార్యకర్తలకు ఆశ్రయం ఇచ్చింది. వారికి ఎంతో ధైర్యం అందించింది. విప్లవం పట్ల చెక్కు చెదరని విశ్వాసం కలిగి ఉన్నది.

వివిధ రాజకీయ పంథాలు ఆచరణలో ఉన్న తమ గ్రామంలో వాటి మధ్య ఘర్షణలలో సరైన పంథాతో నిలిచింది అనసూయమ్మ. అందరితో ఐక్యం అవుతూనే తాను నమ్మిన వాస్తవాన్ని నిక్కచ్చిగా తెలియజేసేది. తన కుటుంబంలో ఈ ఘర్షణలు ప్రతిబింబించినప్పుడు గానీ, వెనుకా ముందాడినప్పుడు గానీ సంయమనం పాటించి రాజకీయాలకు దూరం కాకుండా కాపాడింది.

1999లో శత్రువు కోవర్టు చర్యలో హత్య చేసిన కామ్రేడ్ ఎర్రంరెడ్డి సంతోష్‌రెడ్డి అనసూయమ్మ మూడో కొడుకు. ఆయన గురించి మాట్లాడుతూ, 'చిన్నప్పటి నుంచి చాలా కరెక్టు మనిషి. చాలా మంచి గుణాలు. అందుకనే విప్లవంలోకి వెళ్లాడు' అంటూ ప్రజల కోసం ప్రాణాలు ధారపోసాడన్న గౌరవం వ్యక్తం చేసింది. అనసూయమ్మ నమ్మిన ఆశయాల పరిపూర్తికి జరుగుతున్న ప్రజాయుద్ధ చరిత్రలో ఆమె ఆచరణ, పాటించిన కమ్యూనిస్టు విలువలూ ఎల్లకాలం నిలిచిపోతాయి.

తెలంగాణా, నక్సల్బరీ పోరాట స్ఫూర్తిని ఎత్తిపట్టిన వీర అనసూయమ్మ అమరత్వంతో నేడు కష్ట సమయంలో ఉన్న తెలంగాణా ఉద్యమం వెన్ను తట్టి దన్ను నిలిచే ఒక శక్తిని కోల్పోయింది. ఈ లోటును పరిపూర్తి చేసుకునేందుకు రెట్టించిన విప్లవ స్ఫూర్తితో మరింత ధైర్యంతో మునుముందుకు సాగుతామని, ఆమె ఆశయాలను తుదికంటా కొనసాగిస్తామనీ ఈ సందర్భంగా ప్రతిన బూనుతున్నాం.

# కామ్రేడ్ మడకం ఇడిమేకి విప్లవ జోహార్లు

కామ్రేడ్ మాడవి కోసి దక్షిణ్ బస్తర్ డివిజన్, కిష్టారం ఏరియా, సాక్లేర్ పంచాయితీ, సలాం గ్రామంలో 30 సంవత్సరాల క్రితం మధ్యతరగతి కుటుంబంలో 3వ సంతానంగా జన్మించింది. కామ్రేడ్ మడకం ఇడిమేకు ఇద్దరు అక్కలు, చెల్లి, తమ్ముడు ఉన్నారు. కామ్రేడ్ ఇడిమే తన స్వగ్రామంలోని రవ్వ నందాల్‌ను పెళ్లి చేసుకుంది. కామ్రేడ్ ఇడిమే కుటుంబ పనులు చేసుకుంటూ పార్టీ పనులు చేశారు. కామ్రేడ్ ఇడిమే కుటుంబం పార్టీకి చాలా సహాయంగా ఉంటూ వారి బాధ్యతలను నిర్వహించారు. కామ్రేడ్ ఇడిమే కుటుంబం పార్టీ కుటుంబంగా మరియు అమరత్వ కుటుంబంగా చరిత్రలో నిలిచింది.

కామ్రేడ్ ఇడిమే బాలల సంఘంలో పని చేసింది. గ్రామంలోకి పార్టీ వస్తే పార్టీ అవసరాలు తీరుస్తూ పని చేసింది. బాలల సంఘంలో ఆడుతూ పాడుతూ పని చేసింది. చిన్నప్పటి నుండి తన కష్టంపై ఆధారపడి బ్రతికింది.

కామ్రేడ్ ఇడిమా కేఏయమ్ఎస్ సంఘంలో గ్రామ ఉపాధ్యక్షురాలిగా పని చేసింది. పార్టీ కామ్రేడ్ ఇడిమేకు ఇచ్చిన బాధ్యతను చేపట్టి పనులు చేసింది. ఈ క్రమంలో కామ్రేడ్ ఇడిమే బర్రెం గ్రామం నుండి సల్లెతోంగు గ్రామంకు వలస వచ్చారు. సల్లెతోంగు పోడు భూమిని సాగుచేసుకొని వ్యవసాయం చేస్తూ బ్రతికారు. కామ్రేడ్ ఇడిమే కొడుకు చనిపోవడంతో చినాన్న కొడుకును పెంచుకుంది.

ఏరియా కేఏయమ్ఎస్ మీటింగ్ కోసం వెళ్ళిన కామ్రేడ్ ఇడిమే 2021 డిసెంబర్, 27న ఉదయం 6 గంటల 30 నిమిషాలకు తెలంగాణ గ్రేహౌండ్స్, ఛత్తీస్‌ఘడ్ పోలీసులు చేసిన దాడిలో అమరురాలై మనందరికీ స్ఫూర్తిగా మన ముందు నిలిచింది.

**కామ్రేడ్ మడకం ఇడిమే ఆశయాలను సాధిద్దాం!**

**కామ్రేడ్ మడకం ఇడిమే అమర్ రహే!** ✪

# కామ్రేడ్ గోంసే సింగే (శాంత) అమర్ రహే!

కామ్రేడ్ గోంసే సింగే (అనిత, శాంత) వెంకటపురం-మద్దెడు సరిహద్దు ప్రాంతంలో కర్రెగుట్ట అడవుల్లో 2022, జనవరి 18న తెలంగాణ గ్రేహౌండ్స్ బలగాలు, ఛత్తీస్‌గడ్ సీఆర్‌పీయఫ్, డీఆర్‌జీ బలగాలు కలిసి సంయుక్తంగా చేసిన దాడిలో విరోచితంగా పోరాడుతూ తన అమూల్యమైన ప్రాణాన్ని ప్రజల కొరకు అర్పించింది.



కామ్రేడ్ శాంత దండకారణ్యంలో పామేడు ఏరియా, బొట్టెం గ్రామంలో గోంసే వాళ్ళ కుటుంబంలో 37 సంవత్సరాల క్రితం పుట్టి పెరిగింది. కామ్రేడ్ శాంత తల్లిదండ్రులకు పెద్ద బిడ్డ. తల్లిదండ్రులు పెట్టిన పేరు సింగే. కామ్రేడ్ శాంతకి ఇద్దరు చెల్లెలు ఉన్నారు. కామ్రేడ్ శాంత కుటుంబం దంతెవాడ జిల్లా, గోండేం గ్రామం నుండి భూమి కోసం బొట్టెం గ్రామానికి వలస వచ్చారు. కామ్రేడ్ సింగే బాలల సంఘంలో పని చేసింది. ఆ తరువాత బొట్టెం గ్రామ మహిళా సంఘంలో పని చేస్తూ మహిళలపై పెత్తందార్లు చేస్తున్న దాడులను, పితృస్వామ్య అణచివేతలను వ్యతిరేకిస్తూ రేంజు కమిటీ సభ్యురాలిగా పని చేస్తున్న క్రమంలో తునికాకు ధరకై కృషి చేసింది. దళం గ్రామానికి వస్తే ముందుండి పని చేసింది. పార్టీకి ఏ అవసరం వచ్చిన తన వంతు సహాయం చేసేది. ఈ విధంగా పని చేస్తున్న క్రమంలో మహిళలపై రాజ్యం చేస్తున్న క్రూర అత్యాచారాలకు, హత్యలకు వ్యతిరేకంగా పోరాడుతూ మహిళలను చైతన్యపరిచింది. ఈ దోపిడీ ప్రభుత్వాల కుట్రలను అర్థం చేసుకుంది. కానీ కామ్రేడ్ శాంత ఆలోచనలకు వ్యతిరేకంగా వాళ్ళ అమ్మనాన్నలు పెళ్లి చేయాలని నిర్ణయించారు. కామ్రేడ్ శాంత ఇష్టంలేని పెళ్లిని వ్యతిరేకించింది. పోలీసులు ఆదివాసీ ప్రజలపై చేస్తున్న దౌర్జన్యాలను కళ్ళారా చూసింది. ఈ సమస్యలన్నింటికీ కారణాలను తెలుసుకొని శాశ్వత పరిష్కారానికై 2001 జులై లో పూర్తికాలం కార్యకర్తగా పామేడ్ ఏరియా దళంలోకి రిక్రూట్ అయ్యింది.

కామ్రేడ్ శాంత పామేడ్ ఏరియా దళంలో సంవత్సరకాలంగా పని చేసింది. ఆ తరువాత పార్టీ అవసరాల రీత్యా 2002లో తెలంగాణ వెంకటపురం దళానికి బదిలీ అయ్యి 2004 వరకు అదే దళంలో పని చేసింది. 2004లో ఉత్తర తెలంగాణ ప్రోటెక్షన్ దళంకు బదిలీ అయ్యింది. 2004నుండి 2007 వరకు పని చేసింది. 2006లో పీపీసీయమ్‌గా ప్రమోట్ అయ్యింది. పార్టీ అవసరాల రీత్యా 2007లో కబాంట్ పీఏల్‌కు బదిలీ అయ్యింది. 2007 నుండి 2011 వరకు పీఎల్‌లోనే పని చేసింది. పీఎల్ రద్దు అయిన తరువాత కామ్రేడ్ శాంత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ అయ్యింది. 2011 నుండి 2015 వరకు మంగీ దళ కమాండర్‌గా పని చేసింది. పార్టీ అవసరాల రీత్యా 2015లో కేకేడబ్ల్యూ(ఖమ్మం, కరీంనగర్, వరంగల్) కు బదిలీ అయ్యింది. 2015 నుండి 2021 జులై వరకు ఇల్లందు-నర్సంపేట ఏరియా దళ కమాండర్‌గా పనిచేసింది. 2019 ఇల్లందు-నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శిగా బాధ్యత చేపట్టింది. 2021 జులైలో వెంకటపురం-వాజేడు ఏరియాలోకి బదిలీ అయ్యింది. ఏరియా కమిటీ కార్యదర్శిగా, కమాండర్‌గా బాధ్యతను చేపట్టి పట్టుదలగా పని చేసింది. 2008 మిలటరీ క్యాంపులలో ఎంతో శ్రద్ధతో నేర్చుకుంది. కబాంట్ పీఎల్ సెక్షన్ డీప్యూటీ కమాండర్‌గా ఉంటూ పని చేసింది. 2009లో కమాంట్ పీఎల్‌లో పీపీసీలోకి ప్రమోట్ అయ్యింది. ఏ పనినైనా నైపుణ్యంతో చేసేది. ప్రతి పనిని నేర్చుకుంటూ చేస్తూ నేర్పించేది.

కామ్రేడ్ శాంత ఇంటి దగ్గర చదువుకోలేదు. దళంలోనే తెలుగు,

కోయ భాషలను చదవటం, రాయటం నేర్చుకుంది. ఇంగ్లీష్‌ను కూడా కొద్ది కొద్దిగా నేర్చుకుంటూ డాక్టర్‌గా పని చేసింది. కమాండర్‌గా, ఏరియా కమిటీ కార్యదర్శిగా, దళం, డివిజన్ డాక్టర్, టీచర్‌గా తనకు ఇచ్చిన అన్ని బాధ్యతలను ఓపికతో చేసేది. దండకారణ్య ప్రాంతంలో పుట్టినప్పటికీ తెలంగాణ ప్రజలతో అక్కడే పుట్టి, పెరిగినట్లు తెలుగు భాషను, యాషను నేర్చుకొని ప్రజలతో కలిసి పోయి ప్రజల బాధలను తెలుసుకునేది. పార్టీ విస్తరించాలనే లక్ష్యంతో పని చేసింది. కామ్రేడ్ శాంత 2006లో పెళ్లి చేసుకుంది. కామ్రేడ్ శాంత పెళ్లి చేసుకున్న కొన్ని రోజులకే సహచరుడు మోసం చేసి వేరే అమ్మాయితో వెళ్ళిపోయిన ఏ మాత్రం వెనకడుగు వేయకుండ విప్లవానికి అంకితమై, ప్రజలపై నమ్మకంతో పోరాటంలో ముందుకే సాగింది.

కామ్రేడ్ 2010లో మళ్లీ పెళ్లి చేసుకుంది. ఏ పని చెప్పిన ఏ తడబాటు, ఊగిసలాటలు లేకుండా ఆనందంతో చేసేది. కామ్రేడ్ శాంత దళ సభ్యురాలిగా, కమాండర్‌గా, ఏరియా కార్యదర్శిగా పని చేసింది. విషయాలను నేర్చుకోవాలనే పట్టుదల ఉండేది. పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన రాత్రి, పగలు అని చూడకుండా ఎంత కష్టమైన బాధ్యతతో పని చేసేది. కామ్రేడ్ శాంత నుండి ఓపికను, పట్టుదలను, నేర్చుకోవాలనే జిద్దును, ధైర్య సాహసాలను మనం నేర్చుకోవాలి. వేరు వేరు నిర్మాణాలలో పని చేస్తున్నప్పుడు వాళ్లలో కలిసిపోయి పని చేసింది. ఆదివాసీ రైతాంగ కుంటుంబంలో పుట్టి పెరిగి, దోపిడీ పాలక వర్గాలు ప్రజలపై చేస్తున్న రాజ్యహింస చూసింది. దోపిడీలేని రాజ్యం కోసం పోరాడి వేలాది అమరుల సరసన చేరింది. కామ్రేడ్ శాంత నిర్మాణ రాహిత్యంగా ఉండేది కాదు.

శత్రువుపై పీఎల్‌జీఏ చేసిన బూర్కపాల్ దాడిలో కామ్రేడ్ తన వంతు పాత్రను పోషించింది. కామ్రేడ్ శాంత పోలీసులు చేసిన అంబూష్‌లలో, మకాంలపై చేసిన దాడుల నుండి పోరాడుతూ రిట్రీట్ అయ్యింది. ఒక్కొక్క రోజు మూడు నాలుగు ఫైరింగ్‌ల నుండి కూడా చకచౌక్యంగా ఫైరింగు నుండి తప్పించుకుంటూ కమాండర్ బాధ్యతను నిర్వహించింది. కామ్రేడ్ శాంత ఆదిలాబాద్ జిల్లాలో శత్రువు చేసిన ఎన్నో దాడులను తిప్పికొడుతూ పోరాడింది. అనేక శత్రువు దాడులకు వెరవకుండ చివరి వరకు పని చేసింది. కామ్రేడ్ శాంత చిన్నప్పటి నుండే విప్లవ రాజకీయాలను నేర్చుకుంటూ చివరి వరకు పార్టీకీ, ప్రజలకు కట్టుబడి పని చేసింది. విప్లవ రాజకీయాలను నమ్మి ప్రజా యుద్ధంలో తన వంతుగా ఎంతో కృషి చేసింది. కామ్రేడ్ శాంత 21 సంవత్సరాల విప్లవ జీవితంలో వెనకడుగు వెయకుండ ధృడంగా నిలబడి ప్రజా రాజ్యాధికారానికై పని చేసింది. ప్రజల కోసం పని చేస్తూ చివరి వరకు సేవ చేస్తూ అమరురాలైంది.

**కామ్రేడ్ శాంత ఆశయాలను కొనసాగిద్దాం!** ✪

---

తరువాయి 36వ పేజీ ...

వచ్చినప్పటికీ ప్రజలతో కలిసి పోయి పనులు పూర్తి చేసేవాడు. ప్రజలందరికి బుచ్చన్న అంటే చాలా అభిమానాన్ని ఏర్పర్చుకున్నాడు. పార్టీ ఉద్యమం అవసరాల రీత్యా ఇల్లందు-నర్సంపేట దళంకు బదిలీ చేసింది. ప్రతిఘటన పార్టీలో ఉన్నప్పుడు ఇల్లందు-నర్సంపేట ఏరియాలో చాలా గ్రామాలలో ఉన్న పరిచయాలతో ఏరియాకి వెళ్ళినప్పుడు ప్రజలతో అప్యాయంగా మాట్లాడుతూ విప్లవ రాజకీయాలు చెబుతూ తనకు తెలిసిన పరిచయాలను పార్టీకి పరిచయం చేసి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడు.

కామ్రేడ్ బుచ్చన్నను పోలీసులు అరెస్టు చేసినప్పుడు పెట్టిన చిత్రహింసల వల్ల చలికాలంలో ఆ దెబ్బలు నొప్పివచ్చేవి అయినా వాటిని లెక్కచేయకుండ రాత్రి, పగలు కష్టపడేవాడు. ఎక్కడ వీలైతే అక్కడ ప్రజల దగ్గరకు వెళ్ళి మాట్లాడేవాడు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం ప్రజలను పోరాటం అవసరాన్ని అర్థం చేయించేవాడు. ప్రజలను సంఘటితం చేయడం కోసం నిరంతరం కృషి చేసేవాడు. ఏరియా ఆదివాసీ ప్రాంతాలలో పోడు భూముల సమస్యలను, వడ్డీ వ్యాపార్థులు చేసే దోపిడినీ, నిత్యావసర అధిక ధరలు ఇలా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు అర్థం చేయిస్తూ ప్రజలను మిలిటెంట్ పోరాటాలను చెయ్యాలని చెప్పేవాడు.

ఏరియాలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ప్రభుత్వ విధానాలకు ఎక్స్‌పోజ్ చేస్తూ పోస్టర్స్, కరపత్రల ద్వారా రాజకీయ ప్రచారం చేయడంలో కామ్రేడ్ బుచ్చన్న తన వంతు పాత్ర నిర్వహించాడు. కామ్రేడ్ బుచ్చన్న ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రజలను కలవడంతో ముందు ఉండేవాడు. చదువు సరిగ్గా రానప్పటికీ తన చైతన్యవంతం కావడానికి చదువు నేర్చుకుంటూ పార్టీ సాహిత్యం చదివేవాడు. ప్రజల సమస్యలు చర్చిస్తూ రోజు రోజుకు రాజకీయ పరిజ్ఞానం పెంచుకునేవాడు.

2019లో ఇల్లందు-నర్సంపేట ఏరియాలోకి బదిలీ అయ్యాడు. 2021 జూలై నెలలో ఏసీలోకి తీసుకొని అదే దళానికి దళ కమాండర్‌గా బాధ్యతను ఇవ్వటం జరిగింది. 2020 నవంబర్ 10నాడు లెంకలగడ్డ వద్ద జరిగిన ఫైరింగ్‌లో, కర్రగుట్ట మీద తిరుగుతున్న క్రమంలో దళ సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్టోబర్‌లో భీమాదేవర వద్ద జరిగిన దాడిలో శత్రువును ప్రతిఘటిస్తూ కామ్రేడ్ బుచ్చన్న అందరితో పాటు రిట్రీట్ అయ్యాడు. 2022 జనవరి 18నాడు దేరాను చుట్టిముట్టి చేసిన దాడిలో పోరాడుతూ అమరుడైనాడు.

నిప్పులు చెరిగే నిర్భందంలో ఎన్ని కష్టాలు ఎదురైన చివరి వరకు ప్రజల కోసం పని చేస్తూ అమరుల సరసన చేరాడు. కామ్రేడ్ బుచ్చన్న అమరత్వం ఇల్లందు-నర్సంపేట ఏరియాకు, డివిజన్ ఉద్యమానికి వెంటనే తీర్చుకోలేని లోటు.

**కామ్రేడ్ బుచ్చన్న ఆశయాలను చివరి వరకు కొనసాగిద్దాం!** ✪

# రేగొండ నిప్పురవ్వ కామ్రేడ్ నరేష్ (బుచ్చన్న) అమర్ రహే!

కామ్రేడ్ కొమ్ముల నరేష్ (బుచ్చన్న) వెంకటపురం-మద్దెడు సరిహద్దు ప్రాంతంలో కర్రెగుట్ట అడవుల్లో 2022, జనవరి 18న తెలంగాణ గ్రేహౌండ్స్ బలగాలు, ఛత్తీస్‌గడ్ సీఆర్‌పీయఫ్, డీఆర్‌జీ బలగాలు కలిసి సంయుక్తంగా చేసిన దాడిలో వీరోచితంగా పోరాడుతూ తన అమూల్యమైన ప్రాణాన్ని ప్రజల కొరకు అర్పించాడు.



కామ్రేడ్ కొమ్ముల నరేష్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా, రేగొండ మండలం, జగ్గయ్యపేట గ్రామంలో నిరుపేద దళిత కుటుంబంలో గట్టమ్మ, ఐలయ్యలకు ఐదుగురి సంతానంలో రెండవ కొడుకుగా జన్మించాడు. కామ్రేడ్ కొమ్ముల నరేష్ ఇంటి దగ్గర మూడొవ తరగతి వరకు చదువుకున్నాడు. కుటుంబ పరిస్థితి బాగా లేకపోవడంతో చదువును మధ్యలోనే ఆపేశాడు.

కామ్రేడ్ కొమ్ముల నరేష్ నిరుపేద దళిల కుటుంబంలో జన్మించాడు. కామ్రేడ్ నరేష్ పేదరికంలో ఉండి కూలీ పనులు చేస్తే తప్ప పొట్ట గడవని పరిస్థితి. పైగా భూస్వాముల దోపిడీ అణచివేతలు, వెట్టిచాకిరికి తోడు సామాజిక అణచివేత, అంటరానితనాన్ని కళ్ల నిండ చూసి అనుభవించాడు. ఈ దోపిడీ వ్యవస్థ ఉన్నంత వరకు పేదల జీవితాలు ఇలాగే ఉ ంటాయని ఆలోచిస్తుండేవాడు. ఈ దోపిడీని నిర్మూలించాలంటే వ్యవస్థను నిర్మూలించి నూతన వ్యవస్థను స్థాపించాలని ఆలోచించేవాడు. ఆ క్రమంలో గొర్లు మేపుతూ ప్రతిఘటన పార్టీకి 1998లో పరిచయం అయ్యాడు. ఆ పార్టీ చెప్పిన పనులు చేస్తూ 2001లో ప్రతిఘటన పార్టీలోకి రిక్రూట్ అయ్యాడు. ప్రతిఘటన పార్టీలో కామ్రేడ్ బక్కన్న పేరుతో ప్రజలకు పరిచయం అయ్యాడు.

కామ్రేడ్ నరేష్ పని చేస్తున్న క్రమంలో 2004లో కాంగ్రెసు ప్రభుత్వంతో చర్చలు ముగిసిన వెంటనే ప్రభుత్వం తీవ్ర నిర్బందం అమలు చేయడంతో 2006లో ప్రతిఘటన పార్టీ సెట్‌బ్యాక్‌లోకి వెళ్ళింది. ఆ పార్టీ దళాలు దెబ్బతినడంతో ఇంటి వెళ్లి సాధారణ జీవితం గడిపాడు. అదే పార్టీ ప్రజాసంఘాలలో పని చేస్తున్న క్రమంలో 2009లో అరెస్టు అయ్యి పోలీసుల చిత్రహింసలకు గురై సంవత్సర కాలం జైలు జీవితం గడిపాడు.

ఆ పార్టీ రాజకీయాలు, సిద్ధాంతాలు అర్థం చేసుకొని ఈ మార్గం సరైనది కాదని ఉద్దేశ్యంతో 2011లో పార్టీ నుండి బయటకు వచ్చి సాధారణ జీవితం గడిపాడు. 2014 జూన్‌లో ప్రత్యేక తెలంగాణ ఏర్పడింది. ఎన్నికల ముందు టీఆర్‌ఎస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తానని బంగారు తెలంగాణను తీసుకొస్తాననే ఎన్నో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది. కానీ అధికారంలోకి వచ్చాక బంగారు తెలంగాణ కాదు ప్రజలు బ్రతకలేని తెలంగాణను నిర్మించాడు. ప్రజలు మాట్లాడుకునే హక్కును కూడా లేకుండా చేస్తున్న దోపిడీ పాలక వర్గాల పాలనను చూపి ఈ దోపిడీ వ్యవస్థ ఉన్నంత వరకు పేదోల్ల బ్రతుకులు మారవని ఆలోచించిన కామ్రేడ్ నరేష్ మావోయిస్టు పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నాడు.

2018 ఏప్రిల్ నెలలో పార్టీలోకి రిక్రూట్ అయ్యాడు. కామ్రేడ్ కొమ్ముల నరేష్ పేరును బుచ్చన్నగా పేరు మార్చుకున్నాడు. జేయమ్‌డబ్ల్యూపీ డివిజన్‌లో, ఏటూరునాగారం – మహదేవపూర్ దళంలో సభ్యుడిగా పని చేశాడు. దళంలోని కామ్రేడ్స్ అందరితో కలిసి మెలిసి ఉండేవాడు. ఈ దళంలో ఒక సంవత్సర కాలం పని చేశాడు. పార్టీ ఏ పని చెప్పిన ఎలాంటి తటపటయింపులు లేకుండ అన్ని పనులను పట్టుదలతో చేసేవాడు. కోయ భాష కొద్ది కొద్దిగా

మిగతా 35వ పేజిలో....

# కట్టె కళ్యాణ్ ఉద్యమంలో ఉద్భవించిన కామ్రేడ్ మూయల్ కైలాస్)కు విప్లవ జోహార్లు



దంతెవాడ జిల్లా, కట్టె కళ్యాణ్ బ్లాక్, చీక్‌పాల్ గ్రామంలో 23 సంవత్సరాల క్రితం ఆదివాసీ పేద రైతుకూలీ కుటుంబంలో కోవాసి హిడిమే, భీమాల్‌కు నలుగురు సంతానంలో కామ్రేడ్ కోవాసి మూయాల్ మూడవ సంతనంగా జన్మించాడు. కామ్రేడ్ మూయాల్‌కు అన్న, అక్క, చెల్లెలు ఉన్నారు. కామ్రేడ్ మూయాల్ చిన్ననాటి నుండి తల్లిదండ్రులతో పాటు వ్యవసాయ, కూలీ పనులకు పోతూ అన్ని పనులు నేర్చుకుంటూ వాళ్ళకు చేదోడు వాదోడుగా ఉన్నాడు. కష్ట నష్టాలను, మంచి, చెడులను చూస్తూ పెరిగాడు. చిన్నతనం నుండే కుటుంబ సభ్యులతో పాటూ గ్రామంలో నిర్వహించే అన్ని సమిష్టి పనులలో భాగం అవుతుండేవాడు. కామ్రేడ్ మూయాల్‌కు 10 సంవత్సరాల వయస్సు వచ్చాక గ్రామ బాలల సంఘంలో చేరాడు.

చీక్‌పాల్ గ్రామం మన పార్టీ బస్తర్ జిల్లాలోని దర్భ డివిజన్‌లోకి విస్తరించినప్పటి నుండి మన పార్టీకి ఒక బలమైన గ్రామంగా ఉంటూ వస్తుంది. గ్రామంలో పెత్తందారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా విప్లవ ప్రజా కమిటీ, ప్రజలు చేస్తున్న పోరాటాలను చూసి కామ్రేడ్ మూయాల్ అందులో భాగం అయ్యేవాడు. చీక్‌పాల్ గ్రామానికి దళం వచ్చినప్పుడు కామ్రేడ్ మూయాల్ తప్పకుండా దళం వద్దకు పోయి గ్రామంలో జరుగుతున్న మంచి చెడులను దళానికి చెప్పేవాడు. కామ్రేడ్ మూయాల్‌లో ఉన్న చురుకుతనాన్ని చూసి మిలీషియాలో పెట్టారు.

మిలీషియాలో ఉంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చే ప్రజా వ్యతిరేక విధానాలను విప్లవ చైతన్యంతో ప్రజలతో కలిసి ఎదుర్కొంటూ మిలీషియాలో చురుకుగా ఉంటూ అన్ని పనులలో పాలు పంచుకునేవాడు. అలాగే గ్రామంలో జరిగే అన్ని రకాల సమిష్టి పనులలో ప్రజలతో పాటు పాల్గొంటూ ప్రజలకు ఇంకా దగ్గరయ్యాడు. కామ్రేడ్ మూయాల్ మిలీషియాలో ఉంటూనే పార్టీ అవసరాల కోసం జీపు డ్రైవింగ్ కూడా నేర్చుకున్నాడు. ఆ విధంగా కామ్రేడ్ మూయాల్‌కు ఎంతో ముందు చూపు ఉండేది.

మన పార్టీని నిర్మూలించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ప్లాన్ ప్రకారం పెడుతున్న కార్పెట్ సెక్యూరిటీ క్యాంపుల మధ్య తిరుగుతూ మిలీషియాతో కలిసి ఎన్నో మిలటరి చర్యలలో కామ్రేడ్ మూయాల్ భాగమయ్యాడు. పోలీసులు తమ గ్రామానికి వచ్చినప్పుడు మిలీషియాతో కలిసి ప్రజలకు రక్షణ కల్పిస్తుండే వాడు. ప్రతిరోజు గ్రామంలో సెంట్రీలు, పెట్రోలింగ్ లు చేస్తూ పోలీసుల సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు, పార్టీకి అందిస్తూ అప్రమత్తం చేస్తుండేవాడు.

పార్టీ పిలుపునందుకొని విప్లవ కార్యక్రమాలకు హాజరవుతుండేవాడు. అలాగే పార్టీ ఇచ్చే బందు పిలుపులు, నిరసన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవాడు. నిరసన కార్యక్రమంలో భాగంగా పార్టీ నిర్ణయించిన విధంగా రోడ్లు బ్లాక్ చేయడం, ప్రభుత్వ ఆస్తులను (ప్రజా వ్యతిరేకమైనవి) ధ్వంసం చేయడం లాంటి చర్యలలో కామ్రేడ్ మూయాల్ ముందుండేవాడు. పార్టీ అవసరాల రిత్యా కమిటీ

మిటింగ్‌ల సందర్భంగా ప్రొటెక్షన్‌గా లేదా టీసీఓసీల సందర్భంగా మిలీషియా నుండి పిలిస్తే వచ్చి దళంతో ఎన్ని రోజులైన ఉండేవాడు. అలా వచ్చినప్పుడు కామ్రేడ్ మూయాల్‌లోని రాజకీయ చైతన్యం పెరిగి భారతదేశంలో పేదలపైన జరుగుతున్న దోపిడీ పోవాలంటే నా లాంటి వాళ్ళు (యువతి, యువకులు) పీఎల్‌జీఏలో చేరకుండా, మన పేదల బ్రతుకులు మారవని గ్రహించాడు.

కామ్రేడ్ మూయాల్ 2016 మొదట దర్భ డివిజన్‌లోని కట్టెకళ్యాణ్ ఏరియా దళంలో పూర్తికాలం కార్యకర్తగా రిక్రూట్ అయ్యాడు. కొంత కాలం అక్కడ పని చేసిన తరువాత కామ్రేడ్ మూయాల్‌లోని క్రమశిక్షణ, పట్టుదల, ప్రజల పట్ల అంకితభావం, దోపిడీ వర్గాలపై ఉన్న వర్గ కసి, పార్టీ ఆదేశాలను శిరస వహించి ఎక్కడికైనా వెళ్ళి పని చేయాలనే పట్టుదల, శత్రువంటే ముందుకు ఉరుకే తెగింపు ఇవన్ని కామ్రేడ్ మూయాల్‌లో చూసిన అక్కడి కమిటీ 2016లో ఏప్రిల్‌లో దర్భ డివిజన్ నుండి సీఆర్‌సీ కంపెనీ 2 కి బదిలీ చేసింది. బదిలీ తీర్మాణాన్ని ఎంతో సంతోషంగా ఆహ్వానించి కంపెనీలో భాగమయ్యాడు.

కంపెనీలో కామ్రేడ్ కైలాష్ పేరుతో అందరితో కలిసి మెలిసి ఉండేవాడు. కంపెనీకి వచ్చాక ఫార్మేషన్‌లో భాగంగా ప్లాటూన్ కమాండర్‌కు గార్డుగా నియమించడం జరిగింది. కమిటీ నిర్ణయాన్ని సంతోషంగా స్వీకరించి 2016 సెప్టెంబర్ నుండి 2017 మార్చి వరకు ఎంతో క్రమశిక్షణగా గార్డుగా తన కర్తవ్యాన్ని పూర్తి చేశాడు. 2017 మార్చిలో ఆ కమాండర్ నైతికంగా పథనం అయ్యి కంపెనీని వదిలి పారిపోయాడు. అయిన కైలాష్ వెనక ముందు కాకుండా, తనూ ఏ లక్ష్యం కోసం అయితే అన్నింటినీ వదిలి వచ్చాడో దాని కోసం ఎంతో పట్టుదలతో కొనసాగాడు.

2016 నవంబర్ నుండి 2017 డిసెంబర్ వరకు కంపెనీ పై కమిటీ నిర్ణయించిన ప్రకారం ఏఓబీలో ప్రతిఘటన కోసం పోయిన సందర్భంగా కామ్రేడ్ కైలాష్ కొత్త ప్రాంతం అనేది ఆలోచించకుండా ప్రతి పనికి పోవడానికి ముందుండేవాడు. అట్లా కామ్రేడ్ కైలాష్ ఏఓబీలోని పెదబయిలు, కొరుకొండ ఏరియాలలో ఎంతో మంది ప్రజలతో కలిసి మెలిసి ఉంటూ ప్రజలతో మాట్లాడి తెలుగు, కువ్వి భాష నేర్చుకోవడానికి ప్రయత్నం చేసేవాడు.

ప్రతిఘటనలో భాగంగా కొరుకొండ ఏరియా, లోతుగడ్డ గ్రామం దగ్గర గ్రేహౌండ్స్ పోలీసులపై చేసిన ఆంబూష్‌లో ఒక హెూంగార్డు (ముఖ్యమైన పోలీస్ డ్రైవర్) చచ్చాడు. అక్కడ చేసిన ఆంబూష్ ప్రయత్నాలలో కామ్రేడ్ కైలాష్ చురుకుగా పాల్గొన్నాడు. పెద్దబయిలు ఏరియాలో నెట్‌వర్క్ క్లీయర్ చేయడం కోసం ఎంగేజ్ అయిన బ్యాచ్‌లో కామ్రేడ్ కైలాష్ పాల్గొన్నాడు. 2018 జనవరిలో తెలంగాణ బలగాలతో కలిసి టీసీఓసీలో భాగంగా కర్రెగుట్ట పైకి పోయినప్పుడు ఆ సమాచారం తెలంగాణ గ్రేహౌండ్స్ పోలీసులకు తెలిసి 2018 మార్చి 2న ఉదయం దేరాను చుట్టూ ముట్టి చేసిన దాడిలో 10 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. ఆ దాడిలో కామ్రేడ్ కైలాష్ తన వద్ద ఉన్న బీజీఎల్ తుపాకితో శత్రువుపై ఫైర్ చేస్తూ నాయకత్వంతో పాటు తోటి సభ్యులు రిట్రీట్ కావడంలో ముఖ్య భూమిక పోషిస్తూ సురక్షితంగా రిట్రీట్ అయ్యాడు.

ఆ ఎన్‌కౌంటర్‌లో కంపెనీ కామ్రేడ్స్ ఆరుగురు. అందులో నలుగురు కమాండర్స్ అమరులు అయినప్పటికీ కామ్రేడ్ కైలాష్ దు:ఖాన్ని దిగమింగుతూ అమరుల ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి తన సాయశక్తులా కృషి చేసాడు. 2019 లోక్‌సభ ఎన్నికల బహిష్కరణ క్యాంపెన్‌లో భాగంగా పామేడ్ ఏరియాలోని జారపల్లి దగ్గర పోలీసులపై చేసిన దాడిలో కామ్రేడ్ కైలాష్ పాల్గొన్నాడు. అదే సంవత్సరం సాకిలేర్ దగ్గర మన పీఎల్‌జీఏ దేరా ఎక్స్‌పోజ్ కావడంతో తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ పోలీసులు పక్క సమాచారంతో దాడి చేయగా మన కామ్రేడ్స్ 10 మంది అమరులైయ్యారు. అదే సమయంలో మనం పోలీసులపైన దాడి చేసి ఇద్దరిని చంపి కొంత మంది పోలీసులను గాయపర్చిన దాడిలో కామ్రేడ్ కైలాష్ పాల్గొన్నాడు.

అలాగే 2021 దక్షిణ్ బస్తర్ డివిజన్ టీసీఓసీలో పాల్గొని జీరగూడెం దాడిలో చురుకుగా ముందుకు అడ్వాన్స్ అవుతూ తన సెక్షన్ కమాండర్ ఆదేశాలను పాటిస్తూ 28 మంది పోలీసులను ఖతం చేసి 31 మందిని గాయపరిచి, తుపాకులు, తూటాలు, ఇంకా మిలటరీ సామాన్లు స్వాధీనం చేసుకున్న దాడిలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నాడు. కామ్రేడ్ కైలాష్ మిలటరీ చర్యలైనా, నాయకత్వ రక్షణ (ప్రొటెక్షన్) లో నైనా చాలా బాధ్యతయుతంగా వ్యవహరించేవాడు. కంపెనీలో ఏ బాధ్యత అప్పగించిన (కిచెన్, సెంట్రీ) వెనక ముందు కాకుండ నిర్వర్తించేవాడు. కంపెనీలోకి వచ్చిన నుండి కంపెనీ సీఎన్‌యమ్‌లో ఉంటూ పార్టీ ప్రోగామ్‌ల సందర్భంగా ప్రజా మిటీంగ్‌లలో పాటలు, నాటికలు ప్రదర్శిస్తూ ప్రజలలో మంచి గుర్తింపు పొందాడు. ఎక్కువ తెలంగాణ బార్డర్ గ్రామాల ప్రజల మన్ననలు పొందాడు.

కంపెనీ క్యాడర్ తోనే కాకుండా మిగత నిర్మాణాల క్యాడర్‌తో, కలిసి మెలిసి ఉండేవాడు. ఎప్పటికీ చిరునవ్వుతో ఉండే కామ్రేడ్ కైలాష్ తెలంగాణ ఆర్గనైజన్‌లో భాగంగా కర్రెగుట్ట పైకి వెళ్ళినప్పుడు తెలంగాణ గ్రేహౌండ్స్, ఛత్తీస్‌గడ్ పోలీసులు కలిసి దేరా సమాచారం ఆధారంగా ఎలిమిడి పోలీసు స్టేషన్ పరిధిలోని శ్యామల దొడ్డి అడవి ప్రాంతంలో జనవరి 18, 2022న దళం దేరాను చుట్టూ ముట్టి చేసిన దాడిలో తోటి సభ్యులను రిట్రీట్ చేస్తూ శత్రువుతో వీరోచితంగా పోరాడుతూ తన నులి వెచ్చని రక్తాన్ని పేద ప్రజల కోసం ధారపోశాడు. కామ్రేడ్ కైలాష్ అమరుడు కావడం కంపెనీకి నష్టదాయకమే కానీ ఆ నష్టాన్ని పూడ్చుకోవడానికి మనందరం కూడా తన ఆశయాన్ని ముందుకు తీసుకుపోతూ, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడానికి శాయశక్తుల కృషి చేయడం ద్వారానే కామ్రేడ్ కైలాష్ (కోవాసి మూయాల్)కు నిజమైన నివాలి అర్పించిన వారమవుతాము.

**కామ్రేడ్ కైలాష్ (కోవాసి మూయాల్) ఆశయాలను కొనసాగిద్దాం!**

# కామ్రేడ్ ఐతాల్ (రాజు) కు విప్లవ జోహార్లు!



దక్షిణ్ బస్తర్ డివిజన్ పామేడ్ ఏరియా ఊసూర్ యల్ఓఎస్ పరిధిలోని తేమెల్‌బట్టి గ్రామంలో మధ్య తరగతి కుటుంబంలో 25 సంవత్సరాల క్రితం కార్తం మంగుడు, సోమ్డీల పెద్ద కొడుకుగా కామ్రేడ్ ఐతాల్ (రాజు) పుట్టాడు. కామ్రేడ్ ఐతాల్‌కు చెల్లెలు, తమ్ముడు ఉన్నారు.

కామ్రేడ్ ఐతాల్ చిన్ననాటి నుండి తన తల్లిదండ్రులతో కలిసి పనులకు పోతూ అన్ని రకాల వ్యవసాయ పనులు నేర్చుకున్నాడు. గ్రామానికి అందుబాటులో బడి లేనందువల్ల కామ్రేడ్ ఐతాల్ చదువుకోలేదు.

తేమెల్‌బట్టి గ్రామానికి వచ్చి పోయే దళాన్ని చూస్తూ కామ్రేడ్ ఐతాల్ పెరిగాడు. కామ్రేడ్ ఐతాల్ 2006లో బాలల సంఘంలో చేరి పని చేస్తూ దళానికి పరిచయం అయ్యాడు. పరిచయం అయిన నుండి గ్రామానికి దళం వచ్చిందంటే అన్నం, నీళ్లు, జావ (అంబలి) తోటి పిల్లలతో కలిసి జమచేసి తీసుకు వస్తుండేవాడు. అలాగే గ్రామంలో గ్రామ పెద్దల్ చేసే దోపిడీ దౌర్జన్యాలను దళానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తుండేవాడు. కామ్రేడ్ ఐతాల్ అందరితో కలిసి పోయి, కలుపుకు పోతుండే వాడు. దానితో తక్కువ టైంలో బాలల సంఘం అధ్యక్షుడు అయ్యాడు. అధ్యక్ష బాధ్యతను తీసుకున్న తరువాత పార్టీకి ఇంకా దగ్గరయ్యి తనకు అప్పగించిన పనిని తన శక్తి మేరకు చేస్తూ మిగతా పిల్లలను బాలల సంఘంలో చేరాలని ప్రోత్సాహించేవాడు. దళం పాడే రాజకీయ పాటలు, నాటికలను శ్రద్ధ పెట్టి వింటుండేవాడు. విన్న వాటిని తోటి పిల్లలకు చెప్పడానికి ప్రయత్నం చేస్తూండేవాడు. అట్లా 2010 వరకు అదే బాధ్యతలో కొనసాగాడు.

కామ్రేడ్ ఐతాల్‌లో ఉన్న చురుకుదనాన్ని చూసి 2010లో అక్కడి కమిటీ జీఆర్‌డీ బాధ్యతను ఇచ్చింది. గ్రామంలో సెంట్రీలు, పెట్రోలింగ్‌లు చేస్తూ దళానికి రక్షణగా ఉండేవాడు. 2011లో జీఆర్‌డీ నుండి బదిలీ చేసి పంచాయితీ మిలీషియాలో పెట్టడం జరిగింది. పంచాయితీ మిలీషియాలో ఉంటూ గ్రామాన్నే కాదు పంచాయితీ పరిధిలోని గ్రామాలను తిరుగుతూ రక్షణ ఇవ్వడంలో చురుకుగా ఉండేవాడు. సమిష్టి పనులలో ప్రజలతో కలిసి పాల్గొంటూ తన మాటలతో ప్రజలను ఉత్సాహ పరిచేవాడు.

ఆర్‌పీసీ గ్రామాలలో తిరుగుతున్న క్రమంలోనే మహిళలపైన జరుగుతున్న పితృస్వామ్య అణచివేతలను చూసి ఈ సమస్య మా గ్రామంలోనే కాదు అన్ని గ్రామాలలో కూడ ఇదే సమస్య కొనసాగుతుందని అర్థం చుసుకున్నాడు. కామ్రేడ్ ఐతాల్ ఈ అణచివేత నుండి బయటపడి విముక్తి పొందాలంటే మావోయిస్టు పార్టీ నేతృత్వంలో జరుగుతున్న నూతన ప్రజాస్వామిక విప్లవం ఒకట్టే మార్గమని అర్థం చేసుకొని నేను ఆ విప్లవంలో భాగం కావాలని నిర్ణయించుకున్నాడు. తన నిర్ణయాన్ని కమిటీకి తెలియజేసి, 2013 సెప్టెంబర్‌లో రిజినల్ 2వ కంపెనీలోకి పూర్తికాలం పీఎల్‌జీఏ సభ్యునిగా చేరాడు.

కంపెనీలోకి రిక్రూట్ అయినప్పటి నుండి కామ్రేడ్ కార్తం ఐతాల్ కామ్రేడ్ రాజుగా పేరు మార్చుకున్నాడు. కంపెనీలో ఎంతో క్రమశిక్షణగా ఉంటూ అందరితో కలిసి మెలిసి నవ్వుతూ ఉండేవాడు.

కమాండర్స్ చెప్పిన ప్రతి పనిని పట్టుదలతో చేస్తూండేవాడు. అతనిలోని క్రమశిక్షణ, సౌమ్యత, పట్టుదలతో పని చేయడం చూసి 2014 సెప్టెంబర్‌లో కంపెనీ కమాండర్ గార్డుగా పెట్టడం జరిగింది.

కామ్రేడ్ రాజు తనకు ఇచ్చిన గార్డు బాధ్యతను సంతోషంగా స్వీకరించి, 2015 డిసెంబర్ వరకు నిర్వహించాడు. కంపెనీ కమాండర్‌కు రక్షణ కల్పించడంతో పాటు మిగతా పనులలో



**భారతదేశ పీడిత ప్రజల విముక్తికై జరుగుతున్న సాయుధ పోరాటంలోకి నిస్వార్థంగా కొడుకున్ని, కోడల్ని, మనుమడ్ని, మనుమరాల్ని విప్లవోద్యమంలోకి సాగనంపిన లోకేటి కిష్టాబాయి ధన్యురాలు.**

**కొడుకు, కోడలు, మనుమరాలు, మనుమడ్ని తనివితీర చూసుకొని ముద్దాడాలని 3 దశాబ్దాలుగా పరితపిస్తూ ఆ కోరిక తీరకుండానే అనారోగ్యానికి గురై ఫిబ్రవరి 18న 90 ఏళ్ళ వయస్సులో తుదిశ్వాస విడిచారు. కామ్రేడ్ లోకేటీ కిష్టాబాయి ధన్యురాలు, త్యాగమూర్తి.**

**కామ్రేడ్ కిష్టాబాయి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాము.**

చేదోడువాదోడుగా ఉండేవాడు. అలాగే 2015 జులై లో కామ్రేడ్ రాజుకు పార్టీ సభ్యత్వం ఇవ్వడం జరిగింది.

2015 తర్వాత నుండి కామ్రేడ్ రాజు తనకు అప్పగించిన కిచన్ బాధ్యత, సెంట్రీ బాధ్యతలను ఎంతో పట్టుదలతో నిర్వహించేవాడు. అందులో వచ్చే సమస్యలను విమర్శ స్వయం విమర్శ పద్ధతుల ద్వారా పరిష్కరించుకుంటూ తనలోని రాజకియా జ్ఞానాన్ని పెంచుకోవడాని ఎంతో ప్రయత్నం చేస్తూండేవాడు.

కామ్రేడ్ రాజు కంపెనీకిలోకి రిక్రూట్ అయిన తక్కువ టైంలోనే చదవడం, రాయడం నేర్చుకున్నాడు. రాజు నేర్చుకున్నది ఇతర కామ్రేడ్స్‌కు చెప్పడం కోసం ప్రయత్నం చేసేవాడు. అలాగే పని చేసేది మిలటరి నిర్మాణం (మెయిన్ పోర్స్) కనుక ప్రతి రోజు ఎక్సర్‌సైజ్ చేస్తూ మిలటరి టెక్నిక్స్ నేర్చుకోనేవాడు. అర్థం కాని విషయాలను బాధ్యులను అడిగి తెల్సుకొని నేర్చుకొనేవాడు.

కామ్రేడ్ రాజు కంపెనీ ఏ ప్రాంతానికి పోయిన అక్కడి ప్రజలతో కలిసి పోతూ వాళ్ళు మాట్లాడే భాషను నేర్చుకోవడానికి ప్రయత్నం చేస్తూ తెలుగు, కువ్వి, ఒడియా భాషలలో ప్రజలతో మాట్లాడుతూ వాళ్ళతో కలిసిపోయేవాడు.

కంపెనీ వేరే జోన్లకు పోయేటప్పుడు దూర ప్రయాణాలు చేయాల్సి వచ్చేది. ఎంత దూరం ప్రయాణం చేసిన కామ్రేడ్ రాజు తనకు అప్పగించిన బరువులు మోస్తూనే ఇతర పేషెంట్ కామ్రేడ్స్ బరువులు కూడ తీసుకొని మోసేవాడు. ఇతర కామ్రేడ్స్‌కు సాకరించడంఓ ముందుండేవాడు. దానితో కామ్రేడ్ రాజు కంపెనీలోకి అందరి మన్ననలు పొందాడు.

కామ్రేడ్ రాజు కంపెనీలో రిక్రూట్ అయినప్పటి నుండి కంపెనీ చేసిన మిలటరీ చర్యలలో పాల్గొని తన వంతు కృషి చేసేవాడు. 2014, 2017లో ఏఓబీలో టీసీఓసీలో పాల్గొని తనకు అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించేవాడు. కొన్ని సందర్భలలో స్కౌట్ బాధ్యతను కూడ అప్పగించిన, ఆదేశాలను తూ చ తప్పకుండ పాటిస్తూ పనులను శ్రద్ధతో చేసేవాడు. అలాగే తెలంగాణలో టీసీఓసీ, ప్రతిఘటనలలో పాల్గొంటూనే ఆర్గనైజెషన్ పనులకు మద్దతుగా ప్రొటక్షన్ పనులకు మద్దతుగా ప్రొటెక్షన్ పనులను కూడా చేసేవాడు.

2018 నవంబర్ 26న తెలంగాణ గ్రేహౌండ్స్ పోలీసులు, ఛత్తీస్‌గడ్ డీఆర్‌జీ పోలీసులు కలిసి సంయుక్తంగా చేసిన సాకిలేర్ దాడిలో .... మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. తరువాత మనం పోలీసులపై చేసిన దాడిలో ఇద్దరు డీఆర్‌జీ పోలీసులు చనిపోగ మరికొంత మంది గాయపడ్డారు. అలాగే 2020 టీసీఓసీలో భాగంగా పోలీసులపై ఎర్రపల్లి దగ్గర ఫిబ్రవరి 10న చేసిన దాడిలో ఇద్దరు సీఆర్‌పీయఫ్ జవాన్లు చనిపోగా మరో 6గురు గాయపడ్డారు. తొండమర్క, కస్సల్‌పాడ్, పాలోడ్ దాడిలో ఇద్దరు పోలీసులు మరణించగా 10 మంది వరకు గాయపడ్డారు. శత్రువు పీఎల్‌జీఏ చేసిన ఈ దాడులలో కామ్రేడ్ రాజు చురుకుగా పాల్గొన్నాడు.

కామ్రేడ్ రాజు 2021 మధ్య నుండి అనారోగ్యంతో బాదిపడుతూనే పని చేశాడు. 2022 ఫిబ్రవరి హస్పటల్‌కు వెళ్లటం జరిగింది. ఫిబ్రవరి 21న కామ్రేడ్ రాజు హస్పటల్‌లో తుది శ్వాస విడిచాడు. 22న తన స్వగ్రామం ప్రజలు తేమెల్‌బట్టిలో కుటుంబ సభ్యుల మధ్యనే విప్లవ సంప్రదాయాలతో అంత్యక్రియలు జరిపి వీడ్కోలు పలకడం జరిగింది. కామ్రేడ్ రాజు అమర్ రహే!

**కామ్రేడ్ రాజు ఆశయాలను ఎత్తిపడుద్దాం!** ✪

**మీ అమరత్వం వృద్ధ కాదు**
**మీ త్యాగం వృద్ధ పోదు.**
**మీ నెత్తుటి కోనేరులో నవలోకం వికసించును**
**మీ మృత్యు సన్నిధిలో జీవ రవళి వినిపించును**

# బొగ్గు గనుల నిర్మాణం పని విధానం

ప్రపంచంలో అన్నీటికన్నా ఎక్కువ ప్రమాదకరమైన, ఎక్కువ కష్టతరమైన, భయంకరమైన, ఉత్పత్తి పని స్థలాలు ఏమంటే, మృత్యుగుయ్యారాల్లాంటి భూగర్భ (అండర్ గ్రౌండ్) బొగ్గు గనులని చెప్పుకోవచ్చు. 1970 దశకానికి ముందు సింగరేణి మినహా భారతదేశంలోని బొగ్గు గనులు ప్రైవేటు సంస్థల నిర్వహణలో వుండటం, సింగరేణితో పాటు మొత్తం బొగ్గు గనుల్లో సైన్సు, టెక్నాలజీ ఉత్పత్తి విధానం తగినంత అభివృద్ధి కాలేకపోవడం మూలంగా బొగ్గు గనుల్లో అనేక ప్రమాదాలు జరుగుతుండేవి. ''తాల్లెక్కి' కల్లుగీయబోయినోల్లు, బాయిల దిగి బొగ్గుతీయ బోయినోల్లు తిరిగి ప్రాణాలతో ఇంటికి రావడం నమ్మకం లేనిదని" అనుకునేటోల్లు "ఎక్కడేం బతుకులేనోడే బొగ్గుబాయిల పనికి పోతాడు" అని అనుకునేటోల్లు, 1973 అనంతరం దేశంలో గనులను జాతీయం చేయడం, బొగ్గు అవసరాలు పెరుగుతుండం, గనుల చట్టాలు, రక్షణ నిబంధనలు రూపొందడం, సైన్సు టెక్నాలజీ అభివృద్ధి కావడం, ఆధునిక యంత్రాలు వాడుకలోనికి రావడం జరిగాక కూడా పాలకుల దోపిడి వర్గవిధానాల మూలంగా బుర్జువా, రివజనిస్టు యూనియన్ల దివాలాకోరు విధానాల వల్ల ఇతరత్రా పరిశ్రమలకు మల్లే బొగ్గుగని కార్మికులు గనిలో, పనిలో, జీవనంలో అనేక సమస్యల్ని ఎదుర్కొంటూ, సమస్యల పరిష్కారం కోసం తెగించి పోరాటాలు చేయక తప్పని పరిస్థితులకు నెట్టబడారు.

వందలూ, వేల అడుగుల భూగర్భం (అండర్ గ్రౌండ్) లోతుల్లోకి పోయి కార్మికులు బొగ్గును కూల్చుతూ ఉత్పత్తి చేస్తుంటారు. డిప్స్ (లోతు), లెవల్స్ అడ్డంగా పిలువబడే దాదాపు 10 అడుగుల వెడల్పుతో అడ్డం, పొడువు (లోతు) దారులను (సోరంగాలను) తోలుస్తూ ముందుకు కుడి, ఎడమ పక్కలకు అడ్వాన్స్ అవుతుంటారు. బొగ్గు పొరలతో పాటు తొలచిన దారులన్నీ ఏటవాలుగా, జారిపడేలా వుంటాయి. సింగరేణిలో సాధారణంగా 1.3 మీటర్ల గ్రేడియంటు తక్కువలో తక్కువ 1.6 మీ. గ్రేడియంట్ ఏటవాలుతో బొగ్గు పొరలుంటాయి. అంటే మూడు మీటర్లు ఏటవాలు ఒక మీటరు లోతుకు సమానమన్నమాట. సింగరేణి ప్రాంతంలోనైతే భూగర్భంలో ఐదారు బొగ్గు పొరలు (సీములు) ఉంటాయి. ఒక పొరకు మరొక పొరకు మధ్య 30-40 అడుగుల మందపు బండ పొరవుంటుంది. కొన్ని గనులల్లో 70 మీటర్ల మందంబండ పొరలు కూడా ఉన్నాయి. బొగ్గు పొరల మందం 8నుండి 10 అడుగులు, ఆపై వరకు కూడా ఉంటుండగా కొన్ని గనుల్లో ఒకటి, రెండు పొరలు అతి తక్కువగా నాలుగైదు అడుగుల మందపు బొగ్గు పొరనే కలిగి వుంటాయి. అలాంటి సీముల్లో తలపై బొగ్గు తట్ట ఎత్తుకుని మోయటం సాధ్యంగాక, వీపుపై బొగ్గు తట్ట ఎత్తుకుని వంగి నడుస్తూ మోస్తుంటారు. అలాంటి సీములను వంగు తట్ట సీములంటారు. వీటిల్లో పని చేయడం కార్మికులకు చాలా కష్టంగా వుంటుంది. అడ్డం పొడవు (లోతు) దారులుగా బొగ్గును తవ్వాక పైకప్పుగా ఉన్న బండ పొర కూలి పడకుండా ఉ ఒడేందుకుగాను నలువైపుల ఎటూ వంద నుండి నూటయాభై అడుగుల బొగ్గు దిమ్మె (పిల్లర్)ను వదిలి పెడూతు 10 అడుగుల వెడల్పుతో దారులుగా బొగ్గును తొలుస్తూ తొల్చిన (బ్లాస్టింగ్‌తో కూల్చిన) బొగ్గును లేవల్‌లో ట్రాక్‌లైన్‌పై వుంచిన లాడిసుల్లో (టబ్బుల్లో) తట్టల ద్వారా బొగ్గు మోసుకువచ్చి నింపి, ఇనుప త్రాడు ద్వారా హాలర్ యంత్రంతో టబ్బుల్ని గని ఉపరితలంపైకి పంపడం జరుగుతుంది. బొగ్గు త్రవ్విన స్థలంలో పైకప్పు బండ బలహీనంగా వుంటే అది కూలిపడకుండా ప్రమాదాలు జరగకుండా కర్రలతో లేదా ఇనుప పరికరాలతో దాట్లు దిమ్మెలు క్రాస్ బార్లు అమర్చడం జరుగుతుంది. ఈ రక్షణ పనులను టింబర్ మెన్స్ చేస్తూంటారు. బలహీనంగా ఉన్న బండను సులభంగా కూల్చగలిగే అవకాశం ఉంటే సపోర్టులను అమర్చటం గాకుండా కూల్చడమే జరుగుతుంది. మిషన్‌తో బొగ్గును డ్రిల్స్ (రంధ్రాలు) చేస్తూ బొగ్గును కూల్చే వారిని కోల్‌కట్టర్స్ అని, బొగ్గును తట్టలతో మోసి లాడేసుల్లో నింపేవారిని కోల్ ఫీల్లర్స్ లేదా లాడీసోల్లు అని, రక్షణ పరికరాలు అమర్చే వారిని టింబర్ మెన్ అని, ట్రాక్‌లైన్స్ అమర్చే వారిని లైన్‌మెన్ అని, టబ్బులను సప్లయి చేసే వారిని ట్రామర్స్ అని అంటారు. ఇలా వివిధ పనులు చేస్తూ వివిధ డిజిగినేషన్ పేర్లతో పిలువబడేవారు సింగరేణిలో పదుల సంఖ్యల్లో వుంటారు.

**డిపిల్లరింగ్:** అడ్డం లోతు దారులుగా బొగ్గును తొలుచుకుంటూ ముందుకెల్లడం, (బొగ్గు ఫీల్లర్ల దిమ్మెలు లేదా బొగ్గు పాయలు) పై పైకప్పు ఆగివుంటుందని చెప్పుకున్నాం. ఒక్కో గనిలో నాలుగైదు అంతస్థులుగా బొగ్గు పొరలు (సీములు) ఉంటాయని చెప్పుకున్నాం. కాగా ఈ అన్ని సీములకు కలిపి రెండు ముఖ ద్వారాలు ఉంటాయి. ఒక ముఖద్వారం గుండా ట్రాక్ లైన్, హాలర్ ద్వారా బొగ్గు ఉత్పత్తి జరుగుతుండగా మరొక ముఖద్వారం గుండా కార్మికులు గనిలోకి దిగి పోవడం, ఈ మ్యాన్‌వే ముఖ్యద్వారం వద్ద పెద్దఫ్యాన్ అమర్చబడి ఉండి గనిలోని చెడుగాలిని ఈఫ్యాన్ బయటకు లాగేస్తుంటే ఉత్పత్తి తీసేటి ముఖద్వారం గుండా గని ఉపరితలపు మంచిగాలి గనిలోపలికి పని స్థలాలకు చేరుకుంటుంది. ఇదంతా కలిపి ఒక గనిగా వ్యవహరించబడతుంది. కాగా 1990 నాటి వరకు సింగరేణిలో (ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని గనుల ప్రాంతంలో దాదాపు 70 వరకు అండర్ గ్రౌండ్ గనులు, దాదాపు 8 వరకు ఓపెన్‌కాస్టు (ఉపరితల) గనులు ఉండేవి. నాలుగైదు సీములు గల అండర్ గ్రౌండ్ గని (ఒక గని) జీవితకాలం ఎక్కువలో ఎక్కువ 50 సంవత్సరాల వరకు కూడా ఉండగలదు. అంటే రోజు మూడు షిఫ్టలల్లో కలిపి దాదాపు 1500 మంది కార్మికులు ఒక గనిలో 50 ఏండ్ల పాటు బొగ్గు ఉత్పత్తి తీయగలరన్నమాట. అలాంటి గనిలో



కుడి ఎడమల 50 వరకు మరియు లోతుల్లో అంటే లేవల్స్, డిఫ్స్ 50, 50కి పైబడి ఉండవచ్చు. అంటే గని పొడవు లోతులు 2కి.మీ వరకు ఉండవచ్చు. కాగా బొగ్గు తవ్వకాలు ఇక ముందుకు పోలేని పరిస్థితుల్లో అంతటితో అడ్వాన్స్ కావడం ఆపివేసి తిరిగి వెనక్కి ఉత్పత్తి జరుగుతుంది. అంటే ఆ పైకప్పు కూలకుండా అపేందుకు వదిలి పెట్టిన బొగ్గు పిల్లర్స్ (బొగ్గు దిమ్మెలను) కూడా కూల్చుతూ ఉత్పత్తి చేయడం జరుగుతుంది. దీనినే "డిపిల్లరింగ్" అంటారు. ఈ డిపిల్లరింగ్ ఇసుక నింపూతు బొగ్గు తీసే (స్యాండ్ స్టోవింగ్) పద్ధతితోనూ లాంగ్‌వాల్ పద్ధతిలోనూ కూడా జరుగుతుంది. డిపిల్లరింగ్‌లో బొగ్గు ఫిల్లర్లను కూల్చిన కాడ పై కప్పును ఆపేటి ఆధారం కోల్పోతూ పైకప్పు కూలిపోతుంటుంది. కొన్నిసార్లు విస్తారమైన స్థలంలో బొగ్గు ఫిల్లర్లు కూడా పడిపోతూ పెద్ద మొత్తంలో పైకప్పు కూలుతుంటుంది. అలాంటప్పుడు బండ విరిగిపోతూ, పడిపోతూ భయంకరమైన పిడుగులు పడుతున్నట్లుగా ధ్వనులు వినపడుతుంటాయి. భూకంపం వచ్చినట్లవుతుంది. తుఫాన్‌లాగా దూళి, గాలి చిమ్మబడుతూ గాలి తాకిడికి ట్రాక్‌పై గల టబ్బులు పని స్థలాలలోని మనుషులు ఆకుల్లా కొట్టుకుపోయే ప్రమాదముంటుంది. సునామీ లాంటి భయంకర ప్రమాదం నుండి ప్రాణాలను కాపాడుకునేందుకు పని ముట్లను వదిలిపెట్టి పని స్థలాల నుండి కార్మికులు పరుగేడుతుంటారు. బండ కూలిన వైపు వెనక్కి గాలిలో కొట్టుకు పోకుండా వీలైన మేరకు ముందుకు పరిగెట్టి ట్రాక్‌లైన్ పట్టుకుని పడుకుంటారు. కార్మికులు గాయాల పాలవ్వడం కొన్ని సార్లు కొందరు బండ కింద పడిపోతూ గుర్తుపట్ట వీలుగాకుండా శరీరాలు ముక్కలుగా చితికిపోవడం, శవాల ముక్కల్ని అంటే మాంసపు ముద్దలు, బొక్కల ముక్కల్ని తట్టల్లో నింపుకురావడం, నడుముకు ఉండేటి సేఫ్టిలైటు యొక్క బ్యాటరీపై ఉండేటి నెంబర్ల ఆధారంగా చనిపోయిన వారి పేర్లను తెల్సుకోవడం జరుగుతుంది. కొన్నిసార్లు కూలిన బండను తీయడం సాధ్యం కాదని శవాలను తీయకుండా వదిలిపెట్టడం జరుగుతుంది. డిపిల్లరింగ్ ప్రాంతపు పని స్థలాలు అతి ప్రమాదకరమైనవి. కాబట్టి ఇలాంటి పని స్థలాల్లో అనుభవమున్న పర్మినెంటు కార్మికులను మాత్రమే పంపాలని కొత్తగా ఉద్యోగంలో చేరిన బదిలీ కార్మికుల్ని పంపకూడదని నియమాలున్నాయి. గనుల్లో జరిగేటి వివిధ రకాల ప్రమాదాలకు లోనై గాయపడి అంగాలు కోల్పోయినవారు, ప్రాణాలు కోల్పోయినవారు సింగరేణి చరిత్రలో వేల సంఖ్యల్లో వుంటారు. సింగరేణి అనేది ఒక ప్రభుత్వ రంగ సంస్థ. ఇందులో 51 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా, 49 శాతం కేంద్ర ప్రభుత్వ వాటా కలిగి ఉంటూ రాష్ట్ర ప్రభుత్వ అజమాయిషీలో ఉండేటి సంస్థ అయినప్పటికి కార్మికుల రక్షణకు ప్రాముఖ్యత నివ్వకుండా కేవలం బొగ్గు ఉత్పత్తికే ప్రాధాన్యత ఇస్తూ కార్మికులను ప్రమాదాలకు, అకాల మరణాలకు గురిచేయడం జరుగుతుంటుంది. గాయపడి అంగాలు కోల్పోయిన వారికి, చనిపోయిన వారికి నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుంది. కాబట్టి కార్మికులు చనిపోయిన ఫర్వాలేదు గానీ, విలువైన నల్లబంగారాన్ని మాత్రం వదిలి పెట్టకూడదనేది కంపెనీ పాలసీగా పాలకుల విధానంగా వుంటున్నది.

**మైనింగ్ సేఫ్టీ రూల్స్:** దేశవ్యాప్తంగా దశాబ్దాల తరబడి గని కార్మికులు చేసిన పోరాటాల ఫలితంగా బొగ్గు గనులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం సేఫ్టీరూల్స్ (రక్షణ నిబంధనలు) రూపొందించింది. వాటి అమలు విషయంలో పరిశీలనా సంస్థను కూడా నియమించింది. బొగ్గు గనులకు సంబంధించిన రక్షణ నియమ నిబంధనల ప్రకారం గనిలోని పని స్థలాలలో సరిపడు చల్లని గాలిని సప్లయి చేయాలి. అందుకుగానూ సరైన ఫ్యాన్లు, గాలి వృధా పోకుండా గాలి గోడలు కట్టాల్సి వుంటుంది. కార్మికులు కాలు జారి పడకుండా పని స్థలాల్లో తంతెలు కట్టిస్తుండాలి. దుమ్ము, దూళి, వేడి, మంటలు, పేలుల్లు జరగకుండా వివిధ రకాల గ్యాసులు ఉత్పన్నం కాకుండా బొగ్గు పాయలపై బండబుకిని (స్టోన్‌డస్ట్) చల్లడం, కూల్చిన బొగ్గుపై నీళ్లు చల్లించడం, జెలిటిన్‌తో బ్లాస్టింగ్ జరగినాక వదిలిన ఘాటైన పొగలు పని స్థలం నుండి తొందరగా బయటకు వెళ్లే విధంగా గాలి సప్లయి జరుగాలి. బ్లాస్టింగ్‌కు ముందూ ఆ తర్వాత గ్యాసు పరీక్షలు జరుపాలి. నిబంధనల ప్రకారం గాలి సప్లయి జరుగుతున్నదీ లేనిది తెలిసేందుకు పరీక్షలు జరుపుతుండాలి. బ్లాస్టింగ్ జరిగిన ప్రతిసారీ బొగ్గుపాయలు, పైకప్పు, దిమ్మెలు, దాట్లు లాంటి సపోర్టులు సరిగా వున్నదీ లేనిదీ చెక్‌చేస్తూ వుండాలి. పని స్థలాల ప్రాంతంలో సురక్షితమైన స్థలంలో కార్మికులకు విశ్రాంతి స్థలం, త్రాగునీటి పైపు ఏర్పర్చాలి. ఫస్ట్ ఎయిడ్ స్టేషన్, మ్యాగజైన్ ఏర్పర్చాలి. సకాలంలో బూట్లు, టోపీలు, తట్టలు సప్లయి చేయాలి. సక్రమంగా వెలిగే సేఫ్టీ క్యాపులాంపు ఇవ్వాలి. మంచి గాలి సప్లయి అవుతూ, సురక్షితంగా వుండే మార్గం కార్మికులు గనిలోకి దిగే, గనిపైకి వచ్చే మ్యాన్‌వే మార్గం తంతెలతో ఏర్పాటు చేయాలి. కార్మికులు గాయపడితే గనిలోనే ప్రథమ చికిత్స జరిపేందుకు ఫస్ట్ ఎయిడ్ స్టేషన్‌తో బాటు ప్రతి ఓవర్‌మెన్, సర్దార్ వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్టు ఉండాలి. గాయపడిన వారిని వెంటనే గనిపైకి పంపేదుకు ట్రాలీలు, హాస్పిటల్‌కు పంపేందుకు గనిపైన ఆంబులెన్స్ ఎప్పుడూ

వుండాలి. గనిపైన కూడా ఫస్ట్ ఎయిడ్ రూము ఉండాలి. క్యాంటీన్ సౌకర్యం, విశ్రాంతి గది ఉండాలి. ఈ విధంగా ఇంకా అనేక నియమ నిబంధనలు తప్పకుండా అమలు చేయాల్సి ఉంటుంది. యాజమాన్యం లేదా మేనేజ్‌మెంట్ ఆయా నియమ నిబంధనలను అమలు చేస్తున్నదీ లేనిదీ చెక్‌చేస్తూ అమలు చేయించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో గల గనుల రక్షణశాఖ పర్యావేక్షిస్తుంది.

అయితే రక్షణ సంబంధ నియమ నిబంధనలు గానీ ఇతర చట్టాలు, కార్మిక యాజమాన్య ఒప్పందాలు గాని కాగితాలకే పరిమితమవుతూ అచరణలో సరిగ్గా అమలు కావనేది పరిపాటి. వాటిని ఖచ్చితంగా అమలు చేస్తే కార్మికుల సంఖ్య, ఉత్పత్తి ఖర్చులు పెరుగిపోతాయని, ఇబ్బడి ముబ్బడిగా పెట్టుకునే ఉత్పత్తి లక్ష్యం మేరకు ఉత్పత్తి తీయడం సాధ్యం కాదనే ఆలోచణతో నియమ, నిబంధనలను, ఒప్పందాలను తుంగలో తొక్కి తక్కువ సిబ్బందితో, తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో అధికోత్పత్తిని, అధిక లాభాలను రాబట్టకునేందుకు అక్రమ పద్ధతులను అవలంబించడం జరుగుతుంది. పని భారం, శ్రమ దోపిడి, అసౌకర్యాలకు తోడు గనిలో, పనిలో రక్షణ నియమ నిబందనలను అమలు చేయకపోవడం వల్ల కార్మికులు అనేక కష్టాలకు, అనేక విధాలైన ప్రమాదాలకు గురవుతూ అంగాలను కోల్పోవడం, అకాల మరణాలకు గురవ్వడం, అనేక ధీర్ఘకాలిక వ్యాధులకు గురవుతూ అర్ధాంతరంగా ఉద్యోగ విరమణ పోదడం లేదా రోగాలతో మరణించడం జరుగుతుంటుంది. ప్రభుత్వాలు, కంపెనీ యాజమాన్యం తమ దోపిడి దాహానికి కార్మికులను బలిచేస్తూ వస్తుంటుంది. అందుకే సింగరేణిలో జరిగిన ప్రతి సమ్మె పోరాటం, ప్రతి ఒక ఆందోళన రక్షణ నిబంధనల్ని సరిగ్గా అమలు పర్చాలని, ఒప్పందాలను అమలు పర్చాలని పోరాడినప్పటికీ, ఆసమ్మెల నన్నింటిని చట్ట విరుద్ద సమ్మెలుగానే పెర్కొంటూ కార్మిక వర్గంపై, సమ్మెలకు నాయకత్వం వహించిన విప్లవ సంస్థలపై అణిచివేతల్ని, నిర్బంధకాండల్ని ప్రయోగించడం జరుగుతూ వచ్చింది. ఎదురుకాల్పుల పేరుతో పదుల సంఖ్యల్లో పార్టీ కార్యకర్తల్ని, సంఘాల నాయకులు, సభ్యుల్ని, సాధారణ కార్మికుల్ని, సైతం కాల్చిచంపుతూ వచ్చారు. జాతీయ దొంగ ట్రేడ్‌యూనియన్లు సైతం కార్మికుల న్యాయమైన పోరాటాలను విచ్ఛిన్నం చేసేందుకు, నాయకత్వాలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తూ వచ్చారు. ప్రాణాలను కాపాడేందుకు అత్యవసరమైన గాలి కోసం కూడా గని కార్మికులు నిరవధిక సమ్మెలు సాగించవల్సి వచ్చిందంటే పాలకులు, కంపెనీ యాజమాన్యం వారికి తొత్తులుగా మారిన జాతీయ ట్రేడ్‌యూనియన్లు ఎంతటి దుర్మార్గంగా వ్యవహరించే వారో అర్థం చేసుకోవచ్చు.

**వాస్తవస్థితి:** గనిలో చిమ్మని చీకటిగా వుంటుంది. నడుముకు బ్యాటరీ, టోపికి అమర్చే లైట్ వెలుగుతోనే కార్మికుడు పనిచేస్తుంటాడు. ఆ లైట్ ఆరిపోతే కార్మికుడు కాలు కదిపేందుకు కూడా భయంగానే ఉంటుంది. లైట్లు గుడ్డిగా వెలుగడం, దారి సరిగ్గా కనిపించకపోవడం. ఏటవాలు నేలపై తంతెలు లేకపోవడం, అడుగు తీసి అడుగు వేసిన ప్రతిసారి ఎప్పుడు, ఎక్కడ జారీ పడుతానో అనేభయంతోనే కార్మికుడు పని చేస్తుంటాడు. ఏకాలంలోనైనా గనిలో వేడిగానే వుంటుంది. దీనికి తోడు సరిపడునంత మంచిగాలి సప్లయిగాక పని స్థలాల్లో 30 నిమిషాల సేపు పని చేస్తేనే శరీరాలు చాలా వేడెక్కి, చెమటలు కారుతూ, కాల్లు బూట్లు చెమటతో నిండుకుంటాయి. శరీరం నుంచి వేడి అవిరిపొగలు వెలువడుతుంటాయి. వేడిని తట్టుకోలేక మాటిమాటికి అలసిపోవడం, శరీరాలను చల్లబర్చుకునేందుకు పశువుల్లాగా నల్లటి బొగ్గు నీటి గుంతల్లో దీపుల్లో మునిగిరావడం తప్పనిరి అవుతుంది. కూల్చిన బొగ్గు పై నీరు చల్లక, పాయలపై బండ బుకిని చల్లక, గాలిసప్లయి సరిగ్గాలేక పని స్థలాలల్లో దుమ్ము, దూళి, పొగలు రేగుతూనే ఉంటాయి. ఘాటైన పొగలో కండ్లు మండుతూవుంటే దగ్గుతూ, దనుస్తూ చల్లటి గాలి కోసం తండ్లాడుతూ పనిచేస్తూ వుంటారు. బొగ్గు దుమ్ము, పొగ కడుపులోకి పోతూ ఊంచిన, దగ్గిన, దొడ్డికి పోయిన నల్లగా వెలువడుతుంటుంది. పని స్థలాలకు దగ్గరలో శుభ్రమైన తాగు నీరు సప్లయి కూడా వుండనికాడ వేడిని దాహాన్ని తట్టుకోలేక కలుషిత బొగ్గు నీటినే తప్పనిసరై తాగవల్సిన దుస్థితి వుంటుంది. పని స్థలల్లో ప్రమాదాలు పొంచివున్నా పని చేస్తూవుంటారు. రక్షణ నిబంధనలు అమలుగాక, అనేక విషవాయువులు ఉత్పత్తి అవుతూ, కార్మికులు అనేక ధీర్ఘకాలిక వ్యాధులకు గురి అవుతుంటారు. 45-50 ఏండ్ల వయసు నాటికే వృద్ధులుగా, రోగులుగా మారుతూ, మృత్యువాత పడుతుంటారు. ప్రతి రోజు, ప్రతి షిఫ్టులో, ప్రతి పని స్థలంలో, ఎవరో ఒకరు, చిన్నదో, పెద్దదో దెబ్బతాకిడికి గురై నెత్తురు చిందిస్తూనే వుంటారు. గాయపడే వారికి గనిలో ప్రథమ చికిత్స కూడా కరువే. సూపర్‌వైజర్ల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు కూడా ఉండక, దెబ్బ తాకినకాడ ఉచ్చ (మూత్రం) పోస్తే అదే మానుతుందని చెప్పేటి మైనింగ్ సర్దార్లు, ఓవర్ మెన్లు అంటుండే వారంటే గనిపైన అంబులెన్స్ సౌకర్యం కూడా ఉండదంటే ఆక్సిడెంట్లకు రిపోర్టు రాయకపోవడం, హస్పిటల్‌లో 15 రోజుల పైబడి బెడ్‌పై ఉంటే పరిహారం చెల్లించవల్సి ఉంటుందనే ఆలోచనతో పరిహారం ఎగ్గొట్టేందుకు బలవంతంగా డిశ్చార్జ్ చేయడం జరిగిందంటే, కార్మికుల రక్షణ పట్ల యాజమాన్యం ఎంతటి నిర్లక్ష్యంతో, నిర్ధయతో, దుర్మార్గంగా ఉండేదో అర్ధం చేసుకోవాలి.

కోల్‌కట్టర్స్, కోల్ ఫిల్లర్స్, టింబర్‌మెన్ గని పని స్థలాల్లో అందరికన్నా ఎక్కువ కష్టాలను, ప్రమాదాలను ఎదుర్కోవల్సి వస్తుంటుంది. సింగరేణిలో అనేక క్యాటగిరీల, అనేక సెక్షన్ల కార్మికులు పని చేస్తుండగా, కేవలం బొగ్గును తట్టల ద్వారా లాడీసుల్లో నింపేటి కోల్ ఫీల్లర్స్ (లాడీసు కార్మికులు) మాత్రమే పీస్‌రేటు వర్కర్లు అంటే ఆనాటి 8 గంటల డ్యూటీ కాలంలో ఎన్ని టబ్బుల్లో బొగ్గు నింపగల్గితే,



టన్నుల లెక్క ప్రకారం ఉత్పత్తి తీసిన ఆ మేరకే వేతనం పొందుతుంటారు. కాబట్టి గిట్టుబాటు వేతనం పొంద గలిగేందుకు తప్పనిసరై అనుకూల, ప్రమాదకర పని స్థలాల్లో అనేక కష్ట నష్టాలను ఎదుర్కొంటూ పని చేస్తూంటారు. ఇంతటి బాధల కోర్చుతూ టబ్బుల్లో బొగ్గు నింపాక దాదాపు కొన్ని వందల అడుగుల దూరం గులాయి వరకు ట్రాక్‌లైన్‌పై అతి కష్టంతో టబ్బుల్ని నెట్టుకుంటూ పోయే క్రమంలో ట్రాక్‌లైను సరిగ్గా లేక టబ్బులు పడిపోతే కష్టపడిన శ్రమంతా వృథా అవుతుంది. ఆ నష్టాన్ని లాడీసు కార్మికులే భరించాల్సి వస్తుంది. బొగ్గు కూలి వున్న స్థలం నుండి ట్రాక్‌లైన్‌పై వున్న లాడీసుల వరకు బొగ్గు మోసే దూరానికి అలాగే పని స్థలం నుండి గులాయి వరకూ ట్రాక్‌లైన్‌పై ట్రబ్బుల్ని నెట్టుకెళ్లే దూరానికి అంటే లీడ్ పుష్‌లను ప్రతీరోజు కొలవడం, కొలతలు రికార్డు చేయడం జరగదు. తద్వారా లీడ్‌పుష్‌ల అలవెన్స్‌లను తక్కువగా చెల్లిస్తూ కార్మికుల శ్రమను కొల్ల గొట్టడం జరుగుతుంది. మేనేజిమెంట్ కారణంగా పనులకు అంతరాయం కలుగుతూ లాడీసు కార్మికులు కనీస వేతనం కూడా పొందలేకపోతే వారికి కనీస వేతనం 'ఫాల్ బ్యాక్ వేజస్' చెల్లించాల్సి వుండగా దానిని కూడా ఎగ్గొట్టడానికి ప్రయత్నిస్తారు. ఇతర అన్ని సెక్షన్ల (దినసరి వేతన) కార్మికులపై పలు విధాలుగా పని భారం పెంచుతూ, ఒత్తిడి చేస్తూ శ్రమశక్తిని మరింతగా కొల్లగొట్టడం జరుగుతుంటుంది. ప్రమాదకర పని పరిస్థితులకు అతి కష్టమైన పనులకు, అసౌకర్యాలకు, అదనపు పని భారాలు తోడవుతూ, కార్మికులు అతి తొందరలో శ్రమ శక్తిని కోల్పుతూ ఆలసిపోతూ, ప్రమాదాలకు గురవ్వడం కూడా జరుగుతుంటుంది.



**పిట్‌కమిటీ సేఫ్టీ కమిటీ:** కార్మిక ప్రతి నిధుల సూచనలు, సలహాలూ, నిర్ణయాల్లో వారి భాగస్వామ్యంతోనే గనుల్లో రక్షణ చర్యలు చేపట్టడం, పనిలో కార్మికుల సమస్యలు పరిష్కరించడం జరుగుతున్నట్లు అందుకు గానూ నిబంధనల ప్రకారం కార్మికుల ప్రతీనిధులతో ప్రతీ గని (పిట్) పై పిట్ కమిటీ, సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆ కమిటీల నిర్ణయాలకు అనుగుణంగానే చర్యలు గైకొంటున్నట్లు కంపెనీ యాజమాన్యం నమ్మబలుకుతుంటుంది.

మాట వరసకు కమిటీలు ఉన్నప్పటికి వాటిల్లో కంపెనీకి తొత్తులుగా వ్యవహరించే ఆయా దొంగ ట్రేడ్ యూనియన్ల డెలిగెట్లు, మరియు కంపెనీ చెంచాలు మాత్రమే వుంటారు. ఈకమిటీల సమావేశాలు సరిగా జరుగక పోవడం, సమావేశాలు జరగినప్పుడైనా సమస్యల పరిష్కారం కోసం చర్చలు, నిర్ణయాలు, పరిష్కారాలు గానీ జరుగవు. సమావేశం రోజు డ్యూటీ చేయకున్నా జీతం చెల్లించడం లడ్డూ చాయ సప్లయి చేయడం తప్పకుండా జరుగుతుంది. కాబట్టి ఈ కమిటీలను కార్మికులు "లడ్డూ-చాయ" కమిటీలు అంటారు. సమస్యలు పరిష్కారం గాక కార్మికులు తప్పనిసరై ఆందోళనలకు, సమ్మెలకు పూనుకుంటుంటే ఈ కమిటీల సభ్యులే కంపెనీకి వంత పాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ సమ్మెల విచ్ఛిన్నానికి, ద్రోహానికి పాల్పడుతుంటారు.

**ఓపెన్‌కాస్టు గనులు:** ప్రభుత్వ మరియు ప్రైవేటు పరిశ్రమలకు విద్యుత్తు, బొగ్గు అవసరాలు పెరిగిపోతున్న పరిస్థితుల్లో ఒకవేల అండర్ గ్రౌండ్ గనుల సంఖ్యను పెంచితే వేలాది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పెరగగలవు. అయితే దోపిడివర్గ ప్రభుత్వాలకు ప్రజల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణతో పని వుండదు. ఉత్పత్తుల్లో వివిధ పనుల్లో పాల్గొనగలిగే నిరుద్యోగ శ్రామికుల చేతులకు పనులు కల్పించి తద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించి, శ్రామికులకు శ్రమకు తగ్గ జీతాన్ని చెల్లించి, తద్వారా శ్రామికుల కొనుగోలు శక్తిని పెంచి, మార్కెట్టు సరుకుల ధరలను అదుపులో వుంచి, శ్రామికులకు పలు రకాల సౌకర్యాలు, హక్కులు కల్పించాలని, పనిలో, గనిలో, ఉద్యోగాల్లో శ్రామికులకు రక్షణ కల్పించాలని, వీటన్నిటి ఫలితంగా శ్రామిక వర్గ ప్రయోజనాలను పరిరక్షించాలని పాలకవర్గ పార్టీలకు, ప్రభుత్వాలకు ఏ కోషానా లేదు, ఉండదు కూడా. కాబట్టే దేశంలో నిరుద్యోగం, విస్థాపన, అప్పుల బాధలు, ఆత్మహత్యలు, ఉద్యోగ ఆభద్రత, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు, పలు రకాల విధ్వంసాలు తదితర విష పరిణామాలు తీవ్రతరమవుతూ వస్తున్నాయి. దేశంలోని అన్ని రంగాలూ, అన్ని సంస్థల్లో లాగే బొగ్గు రంగంలో అందులో భాగంగా సింగరేణిలో కూడా ఈ సమస్యలు దినదినం తీవ్రమవుతున్నాయి.

సామ్రాజ్యవాదులు నిర్దేశించిన ప్రపంచీకరణ విధానాలు, అందుకు అనుగుణంగా భారతదేశంలో అమలవుతున్న నూతన ఆర్థిక విధానాలు, అందులో భాగంగా అమలవుతున్న నూతన బొగ్గు విధానం అమలవుతున్నాయి. తక్కువ సమయంలో తక్కువ కార్మికులతో, తక్కువ ఖర్చుతో, తక్కువ రిస్క్‌తో అధిక ఉత్పత్తులు, అధిక లాభాలు రాబట్టుకోవడమే పాలకుల విధానం. అండర్ గ్రౌండ్ గనులలో ఆధునిక యంత్రాలను ప్రవేశపెట్టి గనులను యాంత్రీకరిస్తూ, కార్మికుల సంఖ్యను తగ్గిస్తూ రావడమే కాకుండా ఓపెన్‌కాస్టు గనులను పెంచుతూ వస్తున్నారు. అంతేగాకుండా కొన్ని అండర్ గ్రౌండ్ గనులను కూడా ఓపెన్‌కాస్టులుగా మార్చుతున్నారు. ఫలలితంగా భారీ యంత్రాలూ, వాహనలతోనే ఉత్పత్తులు జరుగుతూ, ఉద్యోగ అవకాశాలు దెబ్బతినడమే కాకుండా ఉన్న ఉద్యోగాలను కూడా వివిధ రకాలుగా తొలగించడం పెరిగిపోతున్నది. అంతేకాదు ఓపెన్‌కాస్టు గనుల వలన

వ్యవసాయం దెబ్బతింటున్నది. రైతాంగం, ఆదివాసుల జీవనోపాదులు దెబ్బతింటున్నాయి. పశుపక్షాదులు, అడవి జీవాలు అంతరిస్తున్నాయి. భూగర్భ నీటి మట్టం తగ్గుతూ నదులు, వాగులు, ఒర్రెలు, చెరువులు, కుంటలు ఎండి పోతున్నాయి. చుట్టుముట్టు గ్రామాల ప్రజలకు సాగునీరు, త్రాగునీరు కరువవుతున్నది. జల కాలుష్యం, వాయు కాలుష్యం, ధ్వని కాలుష్యం పెరుగుతున్నది. అడవులు నశిస్తూ, పచ్చదనం, పర్యావరణం దెబ్బతింటున్నది. భూమి సమతుల్యాన్ని కోల్పోతూ మట్టిదిబ్బలుగా, మరు భూమిగా మారుతుంది. భూనిర్వసితుల సంఖ్య, నిరుద్యోగుల సంఖ్య తీవ్రమవుతున్నది. ఔట్ సోర్సింగ్‌లతో, కాంట్రాక్టు కార్మికులతో ఉత్పత్తి అవసరాలు తీర్చుకోవడం పెరుగుతున్నది. ఈ అన్ని కారణాల రీత్యా 1990 నాటికి సింగరేణిలో 1,16,918 ఉన్న కార్మికుల సంఖ్య 2013 నాటికి 62,728కి తగ్గిపోయింది. క్రమంగా ఈసంఖ్యను యేటేటా మరెంతగానో తగ్గించదల్చుకున్నారు. 2015 నాటికి 56,224కు 2020 నాటికి 36,301కి, 2025 నాటికి 17,654కు సింరేణి కార్మికుల సంఖ్యను తగ్గించదల్చుకున్నారు. ఒకవైపు కార్మికుల సంఖ్య తగ్గుతూ పోతుంటే మరోవైపు యేటేటా బొగ్గు ఉత్పత్తులు పెద్ద ఎత్తున పెరిగి పోతున్నాయి. 1973-74లో సింగరేణి బొగ్గు ఉత్పత్తి 5.3 మిలియన్ టన్నులు కాగా 1990-91లో 1,16,918 మంది కార్మికులు పని చేస్తున్నప్పుడు 17.71 మిలియన్ టన్నుల ఉత్పత్తి, 2003-04లో 93,252 మంది కార్మికులు పని చేసినప్పుడు 35 మిలియన్ టన్నుల ఉత్పత్తి, 2012-13 సంవత్సరంలో 62,728 మంది కార్మికులు పని చేసినప్పుడు 53.100 మిలియన్ టన్నుల ఉత్పత్తిని రాబట్టు కోవడం జరిగింది. 2013-14 సం॥లో 54.300 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని పెట్టుకోవడం జరిగింది. గత 20 ఏండ్లలో బొగ్గు ఉత్పత్తులు 300 శాతం పెరుగగా కార్మికుల సంఖ్య 42 శాతం తగ్గింది. 1975 ఓపెన్‌కాస్టు గనుల తవ్వకం ప్రారంభమై 2014 నాటికి ఓపెన్‌కాస్టు గనుల సంఖ్య 15కు పెరిగింది. అలాగే 1997లో అండర్ గ్రౌండ్ (భూగర్భ) గనుల సంఖ్య 71 ఉండగా 2014 నాటికి 49కి తగ్గింది. ఓపెన్‌కాస్టు గనుల మూలంగా 200 గ్రామాలు ప్రభావితమయ్యాయి. నూతన ఆర్థిక విధానంలో భాగంగా అమలు అవుతున్న నూతన బొగ్గు విధానం వల్లే దేశ వ్యాప్తంగా అందులో భాగంగా సింగరేణి ప్రాంతంలోనూ పై విధంగా దుష్పరిణామాలు పెరిగిపోతున్నాయి.

## 50 ఆకుల తునికాకు కట్టకు 3 రూపాయాల ధరకై పోరాడి సాధించుకోండి!

### జల్-జంగల్-జమీన్-ఆత్మగౌరవంకై పోరాడండి- గ్రామ సభలకు సర్వాధికారాలు దక్కించుకొండి!

ఏజెన్సీలో రైతు కూలీలు ముఖ్యంగా ఆదివాసీలు ఆర్థిక అవసరాల కోసం ఆధారపడుతున్న అడవి ఉత్పత్తుల్లో ప్రధానమైనది తునికాకు సేకరణ ఒకటి. తునికాకు సేకరణ అనగానే ఆకలితో అలుమటిస్తున్న కూలీలు బ్రతుకు బండి లాగడానికి కోడి కూతకు ముందే నిద్ర లేచి కలో, గంజో వున్నదాంట్లో సద్దన్నం మూట కట్టుకొని దట్టమైన అడవుల్లో క్రూర మృగాల నడుమ, మండుటెండలను సైతం లెక్క చేయక చెట్టు చెట్టుకు తిరిగి, చెమటోడ్చి ఒక్కొక్క ఆకును సేకరించి లెక్క తప్పక కట్టను పేర్చి, కాంట్రాక్టరు దగ్గరుకు తీసుకెళ్తే కనీసం న్యాయమైనా ధరను చెల్లిండం లేదు. కట్ట రేటు యేండ్లు గడిచిన 2రూ.లు దాటలేదు.

దోపిడీ పాలక వర్గాలు ఇక్కడి 5వ, 6వ షెడ్యూల్, పెసా చట్టాలన్నింటిని పాతర పెట్టి చట్టాలకు విరుద్ధంగా టెండర్ల పేరుతో అధికారాలన్ని కాంట్రాక్టర్లకు కట్టబెడుతుండటంతో ప్రజలు తీవ్ర దోపిడీకీ గురవుతున్నారు. 50 ఆకుల కట్టకు రూ.1.50 పైసలు మాత్రమే చెల్లించి కాంట్రాక్టర్లు మాత్రం కిలోకి 300 రూపాయాల చొప్పున అమ్ముకొని అధిక లాభాలు గడిస్తున్నారు. గ్రామాభివృద్ధి ఫండ్‌ను, తునికాకు బోనస్‌ను ప్రజలకు ఇవ్వకుండా కోట్లాది రూపాయాలు మెక్కుతున్నారు.

**ప్రియమైన ప్రజలారా!**

వేసవి సీజన్‌లో తునికాకు కార్మికుల శ్రమకు న్యాయమైన ధరలను చెల్లించాలని టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, తునికాకు కాంట్రాక్టర్లను డిమాండ్ చేయండి.

1. **50 ఆకుల కట్టకు 3 రూపాయాలు, మోడెం కొట్టిన కూలీకి రోజుకు 500 రూపాయాలు చెల్లించాలి.**
2. **కల్లెదార్, లూజింగ్ కార్మికుల వేతనాలు పెంచాలి.**
3. **తునికాకు సేకరిస్తున్న గ్రామాల్లో గ్రామాభివృద్ధి ఫండ్‌ను, తునికాకు బోనస్‌ను ప్రభుత్వం చెల్లించాలి.**
5. **ప్రమాదంలో చనిపోయిన వ్యక్తికి 5 లక్షల రూపాయాలు, గాయపడిన వారికి 2 లక్షలు రూపాయాల ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలి.**
4. **5వ, 6వ షెడ్యూల్, పెసా చట్టాల ప్రకారం సర్వాధికారాలు గ్రామ సభలకే కట్టబెట్టాలి. ఆదివాసీ సొసైటీలకే తునికాకు యూనిట్లు వర్తింప చేసి గ్రామ సభలలో తునికాకు సంబంధిత ధరలు నిర్ణయించబడాలి.**

పై డిమాండ్లను సాధించుకునే వరకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించండి.

# జననాంగ సమస్యలు

జననాంగాలకు సంబంధించి ఏ ఒక్క భాగంలో ఇన్‌ఫెక్షన్ వున్నా... అది ప్రక్క భాగాలకు కూడా సోకే అవకాశం వుంది. ఆ లక్షణాలు కూడా దాదాపు ఒకే రకంగా వుంటాయి.

జననాంగాలకు సంబంధించి ఏదైనా ఇన్‌ఫెక్షన్ వుంటే -పెల్విక్ పరీక్ష స్పెక్యులర్‌తో పరీక్షించడం ద్వారా నిర్ధారించవచ్చును.

యోని గర్భాశయకంఠం, గర్భాశయం, అండవాహికలు, అండాశయాలు, పెల్విక్ ప్రదేశం.. వీటిలో దేనికి ఇన్‌ఫెక్షన్ వచ్చినా నొప్పి, వాపు, ఆ భాగం ఎర్రబడడంతో పాటు తెల్లబట్ట ఎక్కువవుతుంది.

## వెజైనైటిస్

ఇది యోనికి సంబంధించిన ఇన్‌ఫెక్షన్ దీన్ని తెల్లబట్ట అంటారు. యోని చుట్టూ విపరీతమైన దురద, మంట వుంటుంది. ఇది హఠాత్తుగా గాని క్రమక్రంగా గాని రావచ్చును. చిక్కగా జిగటగా లేదా పలుచని ద్రవపదార్థం యోని చుట్టూ ద్రవిస్తూ యోనిలోపల మంట పుట్టిస్తుంది.

దీనివలన మూత్రవిసర్జన చాలా బాధాకరంగా వుంటుంది. లైంగిక కలయికలో భరించలేనంత బాధగా వుంటుంది.

ఇది సుఖవ్యాదా?..కాదా?..అందరిలో ఈ సమస్య వుంటుదా?..ఎలా వస్తుంది?..అనే జవాబు దొరకని ప్రశ్నలు చాలా వుంటాయి. గర్భాధారణ సమయంలో యోని మామూలుగా కొద్దిపాటి తడిని, జిగట పదార్థాన్ని స్రవిస్తూ వుంటుంది. ఇది నీళ్ళలాగా లేదా తెలుపు రంగులోనైనా వుండవచ్చు. ఇందులో కొన్ని సూక్ష్మ జీవులుంటాయి.

అయితే... యోనిపై హార్మోనుల ప్రభావం మామూలుగా స్రవించే ద్రవంలోనున్న ఆమ్లాలు ఈ సూక్ష్మజీవులను అదుపులో వుంచుతాయి. ఈ విషయంలో తేడా వచ్చినా తెల్లబట్ట ఇన్‌ఫెక్షన్ రావచ్చు.

ఈ సమస్యను సరిగా అర్థం చేసుకుంటేనే వ్యాధిని సరిగా చికిత్స చేయటం కుదురుతుంది. కొంత మంది సిగ్గువలనో... అదే తగ్గిపోతుందిలే అనో అశ్రద్ధ చేస్తుంటారు. ఈ వ్యాధి లక్షణాలను గుర్తించలేక పోయినా... లైంగిక కలయికలో బాధ, మంటగా వుంటే మాత్రం వెంటనే డాక్టరుని సంప్రదించి పరీక్ష చేయించుకోవాలి.

గైనకలాజికల్ పరీక్ష ద్వారా... ఇన్‌ఫెక్షన్ ఎంత వరకూ వ్యాపించిందనేది తెలుసుకోవచ్చు. గర్భాశయ కంఠానికి ఇన్‌ఫెక్షన్ రావటం, పుండు పడటం జరిగితే వెంటనే చికిత్స అవసరమవుతుంది.

ఇది ప్రమాదకరమైన, ప్రాణాపాయాన్ని కలిగించేదీ కాదని దీని గురించి చాలా మంది పట్టించుకోరు. సాధారణంగా 60 నుండి 70 శాతం వరకూ స్త్రీలలో ఈ వ్యాధి ఉంటుంది.

యోని బైటగానీ, లోపలగానీ గాయమవడం వలన, బాధ కలిగించే లైంగిక కార్యం, టాంపూన్స్ వాడటం, వలన... ఈ వ్యాధిని కలిగించే సూక్ష్మజీవులు ప్రవేశించవచ్చును. మూత్రం విసర్జించిన తర్వాత, రతి అనంతరం యోనిని శుభ్రం చేసుకోకపోయినా, గర్భనిరోధక మాత్రలు వాడటం వలన యోనిలో ఆమ్లాలలో మార్పు రావడం వలన, యాంటీ బయాటిక్స్ మందులు దీర్ఘకాలం వాడటం వలన కూడా ఈ వాధి రావచ్చును.

గర్భంతోనున్నపుడు, మెనోపాజ్ దశలోనూ హార్మోనుల ప్రభావం వలన యోనిలో నున్న ఆమ్లాలలో మార్పురావడం వలన కూడా తెల్లబట్ట సమస్య ఏర్పడవచ్చు.

సెర్విసైటిస్ (ప్రొలాప్స్), కణుతులు, కాన్సర్ సర్విక్స్, ఫిస్టులా వంటి సమస్యలంటే వాటితో పాటు వెజైనైటిస్ వచ్చే అవకాశముంది.

## ట్రైకోమోనాస్

ట్రైకోమోనాస్ అనే బాక్టీరియా వలన కూడా తెల్లబట్ట వ్యాధి రావచ్చు. ఈబ్యాక్టీరియా వలన స్త్రీ-పురుషుల ఇద్దరి జననాంగాలు ఇన్‌ఫెక్షన్‌కి గురికావచ్చు. ఇది ఒకళ్ళ నుండి ఒకరికి సంక్రమిస్తుంది.

ఈబాక్టీరియా క్షారసంబంధమైన వాతావరణంలో ఎక్కువగా పెరుగుతుంది. కాబట్టి వినిగర్ వంటి ఆమ్ల పదార్థపు చుక్కలు కొన్ని నీళ్ళతో కలిపి శుభ్రం చేసుకుంటుంటే ఈ ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉండదు.

సాధారణంగా తెల్లబట్ట ద్రవంగా, చెడు వాసనతో పచ్చగా, నురగలాగా ఉంటుంది. వేరే రకమైన ఇన్‌ఫెక్షన్ కూడా తోడయితే ఈ ద్రవమే చిక్కగా తెల్లగా అవుతుంది.

మైక్రోస్కోప్‌లో పరీక్షిస్తే సూక్ష్మజీవులు, వాటి వలన ఎటువంటి ఇన్‌ఫెక్షన్ వచ్చింది అనేది తెలుస్తుంది. ట్రైకోమోనస్ ఇన్‌ఫెక్షన్‌కి... భార్యాభర్త లిద్దరికీ ఒకేసారి చికిత్స ప్రారంభిస్తారు. 'మెట్రోనైడజాల్-400 మి.గ్రా' మాత్రలు రోజుకి మూడు సార్లు చొప్పున వారం-పదిరోజుల పాటు వాడమంటారు డాక్టర్లు. ఆడవాళ్ళ కోట్రోమజోల్ మాత్రలు రోజుకి ఒకటి చొప్పున 3 రోజులు యోనిలో ఉంచాలి.

## కాండిడియాసిస్

ఇది ఫంగస్ ఇన్‌ఫెక్షన్. చాలా కాలంగా గర్భనిరోధక మాత్రలు వాడుతున్న వాళ్ళకు, యాంటిబయాటిక్స్ మందులు విపరీతంగా వాడిన వాళ్ళకి అకస్మాతుగా యోనిలో దురద, మంట పుట్టడం, చిక్కని - తెల్లని ద్రవం స్రవించడం జరిగుతుంది.

మధుమేహంతో బాధపడుతున్న వారికి, గర్భవతులుగా ఉన్న వాళ్ళకు కూడా ఈ ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశముంది. పురుషాంగపు చర్మం క్రిందన శుభ్రం చేసుకోకుండా వున్న పురుషునితో కలిసినా ఈ ఫంగస్ అంటూకునే అవకాశముంది.

మధుమేహాన్ని ఎప్పటికప్పుడు పరీక్షించుకుంటూ అదుపులో ఉంచుకోవాలి. ఫంగస్ సూక్ష్మజీవులు ఏ మేరకు ఉన్నాయనేది తెలుసుకోవడానికి మైక్రోస్కోప్ పరీక్ష చేస్తారు.

ఈ వ్యాధికి 'నీస్టాటిన్' లేదా 'మైకోస్టేటిన్' వైజనల్ మాత్రల్ని రోజుకి

ఒకటి లేదా రెండు సార్లు యోనిలో పెట్టుకోవాలి. ఇలా పది రోజులు వాడాలి. ఈ రోజుల్లో భర్తతో కలసే పక్షంలో – వెజైనల్ మాత్రల్ని పొడి చేసి, గ్లిజరిన్‌తో గానీ పేస్ట్‌లాగా చేసి... పురుషాంగం మీద, లోపలి చర్మం – గ్లాన్స్ భాగమంతా పూయాలి.

ఈ మాత్రల వలన ప్రయోజనం కనబడక పోతే... 'క్లోట్రిమజోల్' లేదా 'మైకోనసోల్' వజైనల్ మాత్రల్ని దంపతులు వాడాలి.

యోనికి సంబంధించిన కొన్నిరకాల ఇతర ఇన్‌ఫెక్షన్ రావడానికి... ఈస్టు, ట్రైకోమోనస్ సూక్ష్మజీవులు కారణమవుతున్నాయి.

వీటి వలన వచ్చే ఇన్‌ఫెక్షన్స్‌ని 'నాన్ స్పెసిఫిక్ వెజైనైటిస్' అంటారు. అకస్మాత్తుగా చెడువాసనతో... పచ్చరంగులో లేదా తెల్లగా వున్న పదార్థం ఎప్పుడూ ప్రవించడం జరుగుతుంది. దీని వలన కొన్నిసార్లు దురద వుండనూవచ్చు – లేకపోనూవచ్చు. మూత్రం విసర్జించేటపుడు నొప్పిగానూ, వెన్ను క్రింది భాగంలో నొప్పి, నరాల పోట్లు ఉండవచ్చు.

కడుపు క్రింది భాగంలో, తొడలలోనున్న గ్రంథులు వాయడం, లైంగిక కలయికలో బాధ వంటివి ఉండవచ్చు. ఇది లైంగిక కలయిక వలన గానీ, మరే విధంగానైనా వచ్చే అవకాశం ఉంది. దీనికి ఫ్లాజిల్, టెట్రాసైక్లిన్, ఆంపిసిలిన్ వంటి యాంటిబయాటిక్స్‌తో కలిపి వాడాల్సి వుంటుంది. ఈ ఇన్‌ఫెక్షన్ మానే వరకూ లైంగిక కలయిక ఉండకూడదు.

**ఈ ఇన్‌ఫెక్షన్స్ రాకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.**

– వాసనలేని సబ్బుతో స్నానం చేయాలి. ఎవరి సబ్బు వాళ్ళే వాడాలి. ఎక్కువ వాసనలు గల సబ్బుల వలన యోని ప్రదేశంలో దురద వచ్చే అవకాశముంది. మూత్ర ద్వార భాగాన్ని పొడిగా ఉంచుకోవాలి. అక్కడ తడిగా, వెచ్చగా ఉంటే వెజైనైటిస్ వచ్చే అవకాశముంటుంది.

– యోని పైభాగంలోనున్న రోమాలను బాగా చిన్నగా కత్తిరించాలి. ధరించే కడ్రాయర్‌లను అన్ని బట్టలతో పాటు కాకుండా ప్రత్యేకంగా ఉతకాలి. వదులుగా ఉండే కాటన్ డ్రాయర్స్ వేసుకోవడం మంచిది. నైలాన్ డ్రాయర్ల వలన వేడి, చెమట ఎక్కువవడం వలన సూక్ష్మజీవులు పెరిగే అవకావం ఎక్కువవుతుంది.

– మల విసర్జనానంతరం – శుభ్రం చేసేటప్పుడు ముందు నుండి వెనుకకు కడగటం వలన సూక్ష్మజీవులు పెరిగే అవకాశం యోని భాగానికి వ్యాపించకుండా వుంటాయి.

– ఇన్‌ఫెక్షన్ తగ్గే వరకూ లైంగిక కార్యంలో పాల్గొనకూడదు. టాంపూన్స్ ఉపయోగివచకూడదు.పంచదార వస్తువులు తినడం మానేయాలి.

## సర్విసైటిస్

గర్భాశయ కంఠానికి పుండుపడే ఇన్‌ఫెక్షన్‌ను 'సర్విసైటిస్' అంటారు. ప్రసవించిన తర్వాత గానీ, గర్భస్రావం తర్వాత గానీ ఇతర జననాంగ సమస్యలతోగానీ ఈ సమస్య ఏర్పడవచ్చును. వెంటనే వైద్యం చేయించాలి.

సాధారణంగా ఈ వ్యాధితో పాటు యోని ఇన్‌ఫెక్షన్ కూడా వుంటుంది. గర్భస్రావం అయిన తర్వాత గానీ – ప్రసవం చాలా కష్టమైనప్పుడు గానీ సుఖ వ్యాధులున్నప్పుడు గానీ ఈ వ్యాధి వస్తే... వెంటనే లక్షణాలు బయటపడతాయి.

యోని ద్వారంలో చురుక్కు మనిపించే మంట, నొప్పితో పాటు చీము కారడం కూడా ఉంటుంది. దీనితో విపరీతమైన నడుంనొప్పితో పాటు... పొత్తి కడుపు ఉబ్బినట్లుంటుంది.

ఈ ఇన్‌ఫెక్షన్ వచ్చిన తర్వాత లైంగిక కలయికల్లో నొప్పితో పాటు రక్తస్రావం ఉంటుంది. జ్వరం కూడా రావచ్చు. మూత్రనాళానికి కూడా ఇన్‌ఫెక్షన్ రావచ్చు.

ఈ వ్యాధి ముదిరినట్లయితే – గర్భాశయానికి పాకి, లోపలి ఎండోమెట్రియమ్ పొరకు కూడా వ్యాధి సోకుతుంది. దీన్ని – 'ఎండోమెట్రైటిస్' అంటారు. ఇదే అండవాహికలకు సోకితే 'సాల్‌పింజైటిస్' అంటారు.

ఈ వ్యాధి తీవ్రంగా ఉంటే... గర్భాశయం కంఠం నుండి కారే చీమును దూదితో అద్దితీసి, కల్చరు పరీక్షకు పంపుతారు. దీనివలన సూక్ష్మ క్రిముల్ని పరిశీలించడం జరుగుతుంది. వారం పది రోజుల పాటు ఆంపిసిలిన్‌తో పాటు ఫ్లాజిల్ మాత్రలు వేసుకోవాల్సి ఉంటుంది. డాక్టరు సూచనలు బట్టి యోనిలో పెట్టుకునే వెజైనల్ మాత్రలు కూడా వాడాల్సి వుంటుంది. ఇది తగ్గేవరకూ లైంగిక కలయిక ఉండకూడదు.

## సర్వైకల్ ఇరోజన్

సర్విసైటిస్ తీవ్రమైతే... దీర్ఘకాల సమస్యగా పరిణమించి, సర్వైకల్ ఇరోజన్‌కి దారితీస్తుంది. ఇది గర్భాశయ కంఠానికి పెద్దపుండైనా కావచ్చు – చిన్న పుండైనా కావచ్చు. స్పెక్యులమ్‌తో పరీక్షిస్తే ఇది తెలుస్తుంది.

గర్భాశయ ద్వారానికి ప్రక్కన లేదా గర్భాశయ ముఖద్వారానికి దగ్గర ఎక్కువ పుండు పుడుతుంది. ఇది లేత ఎరుపు రంగులో ఉండి చర్మానికుండే మృదుత్వాన్ని కోల్పోయేటట్లు చేస్తుంది. ఈ పుండు పిల్లల్ని కనే వయసులోనున్న వారికి 95 శాతం మందిలో ఎప్పుడో ఒకసారన్నా వస్తుందని శాస్త్రజ్ఞుల అంచనా.

జననాంగ సమస్యలున్న స్త్రీ లెవరికన్నా ఇది రావచ్చు. స్త్రీ గర్భంతోనున్నపుడు విపరీతంగా ప్రవించిన ఈస్ట్రోజన్ హార్మోన్ ప్రభావంతో గర్భాశయ కణాల విభజన విపరీతంగా జరగటం కూడా ఒక కారణం కావచ్చు.

యోని, గర్భాశయ కంఠానికి వచ్చే అంటువ్యాధులను నయం చేయించుకోపోయినా ఈ పుండు ఎక్కువవుతుంది. గర్భ, ప్రసవ సమయాలలో ఇది మరీ తీవ్రం అవుతుంది. ఎక్కువగా పిల్లల్ని కన్న స్త్రీలకి, యోని ఇన్‌ఫెక్షన్‌కి సరిగా వైద్యం చేయించుకొని వారికి... స్పెక్యులమ్‌తో పరీక్షించినపుడు ఇది పెద్దపుండయి, ఎర్రటి రంగంలో చీము ద్రవిస్తున్నట్లు కనబడుతుంది.

తరచుగా వచ్చే నడుం నొప్పులకి, గర్భాశయ కంఠానికి పుండుకు సంబంధం ఉండొచ్చు... అని కొందరి అభిప్రాయం. కానీ ఆరోగ్యశాస్త్రంలో ఎటువంటి ఆధారాలు లేవు.

ఈ వ్యాధికున్న చాలా సాధారణ లక్షణం – తెల్లబట్ట అవడం. తెల్లబట్ట అవుతున్నపుడు కొంచెం దురదగా ఉండొచ్చు... దుర్వాసన కూడా ఉండొచ్చు. సాధారణంగా పెల్విక్ పరీక్ష చేయించుకుంటేనే తప్పితే... ఈ పుండు ఉందనేది తెలియదు.

ఈ రోగ నిర్ధారణ జరిగిన తర్వాత... క్యాన్సరును సూచించే కణాలేమైనా వున్నాయోమోనని గర్భాశయపు టిష్యూని తీసి మైక్రోస్కోప్ పరీక్ష చేయాలి. దీన్ని 'బయాప్సి' అంటారు. దీని వలన గర్భాశయం కంఠం పుండయినదీ - గర్భశయపు క్యాన్సర్ అయినదీ స్పష్టంగా తెలుస్తుంది.

గర్భాశయం కంఠానికి పుండు పడి... చికిత్స లేకుండా అశ్రద్ధ చేయడం వలన గర్భాశయ ముఖ క్యాన్సరుకు దారి తీయవచ్చు. ఇది గర్భాధారణ శక్తిని కూడా సన్నగిల్లేట్లు చేస్తుంది. పుండు నుండి కారే చీము... యోనిలోనున్న ఆమ్లాల లక్షణాలను దెబ్బతీసి, యోనిలో వీర్యకణాలు జీవించకుండా చేస్తుంది.

ఈ వ్యాధి మొదటి దశలో - సల్ఫాక్రీమ్, వెజైన్ క్రీమ్, ఎలిసి క్రీమ్ లాంటివి వాడొచ్చు. ఈ క్రీమును బాగా యోనిలోపలికి పెట్టాలి. దీనితో పాటు భర్తతో సహా ఫ్లాజిల్ ఒక కోర్స్ తీసుకోవాలి.

## ఎండోమెట్రైటిస్

ఇది గర్భాశయం లోపలి పొర అయిన... ఎండోమ్రైట్రియంకు వచ్చే ఇన్‌ఫెక్షన్. ఈ పొరకు పుండవడాన్ని ఎండోమెట్రైటిస్ అంటారు. ఇది చాలా అరుదుగా వచ్చే వ్యాధి.

జననాంగాలకు క్షయవుంటే తప్పితే ఈ సమస్య ఉండదు. ఈ వ్యాధి వలన గర్భాధారణ శక్తిని కోల్పోయే ప్రమాదం వుంది.

ఎండోమెట్రియమ్‌కు చిన్న చిన్న ఇన్‌ఫెక్షన్స్ ఏవైనా వచ్చినా సాధారణంగా నెలనెలా బహిష్టులతో పాటు ఈ పొర బయటికి పోతుంది. కాబట్టి... బాక్టీరియా వృద్ధి చెందే అవకాశం తక్కువ.

ఎండోమెట్రియమ్‌కు ఇన్‌ఫెక్షన్ రావడానికి కారణం - కణతులు, గర్భాశయ కంఠానికి క్యాన్సర్ గానీ, గర్భాశయ కంఠానికి బాగా పుండుపడటం కానీ కావచ్చు. పొత్తికడుపు క్రింది భాగంలో నొప్పి, గర్భాశయం పచ్చిపుండులా ఉండటం దీని ప్రధాన లక్షణం.

కొన్నిసార్లు ఏలక్షణాలు కనిపించకపోవచ్చు. స్పెక్యులమ్ యోనిలోనికి పోనిచ్చి పరీక్షిస్తే - దుర్వాసనతో కూడిన చిక్కని ద్రవం గర్భాశయ కంఠం దగ్గర కనపడుతుంది.

సాధారణంగా దీనికి ఆంపిసిలిన్‌తో లేదా టెట్రాసైక్లిన్‌తో వారం రోజుల పాటు వైద్యం చేస్తారు. కాపర్-టి వేయించుకున్నట్లయితే... తీసేసి బాగా విశ్రాంతి తీసుకుంటూ, రెండు వారాల పాటు సెక్స్‌కు దూరంగా ఉండాలి.

## పెల్విక్ ఇన్‌ఫ్లిమేటరీ డిసీజ్ (పి.ఐ.డి.)

ఇది పొత్తి కడుపులో వచ్చే ఇన్‌ఫెక్షన్. అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి, చలితో కూడిన జ్వరం వస్తుంది. పొత్తి కడుపులో వుండే తీవ్రమైన నొప్పి అపెండీసైటిస్ అనో లేక ఎక్టోపిక్ గర్భమనో అనుమానాన్ని కలిగించవచ్చు. దీనినే పి.డి.ఐ. అంటారు.

ఒక్కొక్కసారి ఈ వ్యాధి మెల్లగా ఎక్కువవుతుంది. లైంగిక కలయికలోనూ, బహిష్టు సమయాలలోనూ... భరించలేనంతగా నొప్పి వస్తుంది. బహిష్టులో అధిక రక్తస్రావం, రక్తం గడ్డలుగా పడటంతో పాటు పొత్తి కడుపులో నొప్పి కూడా వస్తుంది.

ఈ ఇన్‌ఫెక్షన్‌తో పాటు మూత్ర, నాళ వ్యాధి, విరేచనాలు కూడా రావచ్చు. ఇది గర్భకోశానికి, అండవాహిక, అండాశయాలు చుట్టూ ఉండే కణజాలానికి వచ్చే వ్యాధిగా చెప్పవచ్చు. ఇది ఇతర బాక్టీరియా, వైరస్ లేక సుఖవ్యాధుల వలన కూడా రావచ్చు.

ఈ వ్యాధి సాధారణంగా గర్భనిరోధక సాధనం కాపర్-టి వేయించుకున్న తర్వాత, గర్భస్రావం తరువాత, పిల్లలు పుట్టకుండా - ఆపరేషన్ చేయించుకున్న తర్వాత, బహిష్టు సమయంలో గానీ రావచ్చు. ఈ సమయాలలో గర్భాశయ కంఠం ద్వారా బాక్టీరియా లోపలికి ప్రవేశిస్తుంది. ఈ బాక్టీరియా గర్భాశయం వరకూ వ్యాపించి, అండ వాహిక లోపలి పొరల్లో స్థిరపడిపోతుంది.

ఈ విధంగా... పొత్తి కడుపు, యోనిలోని భాగాలన్నిటినీ విపరీతమైన ఇన్‌ఫెక్షన్‌కి గురిచేస్తాయి. వాపుతో కూడిన ఎర్రదనంగా ఉండి... ఈ ఇన్‌ఫెక్షన్ పెల్విక్ ప్రాంతంలోని అండాశయాలను కూడా దెబ్బతీస్తుంది.

ఈ వ్యాధిలో టిష్యూ వాయడం, తిరిగి తగ్గుతూ ఉండటం వలన కణాలు విపరీతంగా విభజన జరిగి, పొత్తి కడుపులో జిగటపదార్థంగా తయారవుతుంది. ఈ పదార్థం క్రమంగా గట్టిపడి కాయలా ఉంటుంది. దీన్ని 'ఎడిషన్' అంటారు.

ఈ కాయ గట్టిపడ్డ తర్వాత ఒక అవయవాన్ని ఇంకో దానితో బందిస్తూ... అవయవాల అమరికను పాడు చేస్తుంది. దీనివలన గర్భాశయం పేగులు అతుక్కుపోతాయి. అలాగే గర్భాశయం - మూత్రాశయంతో గానీ, పొత్తి కడుపు గోడలతో గానీ అతుక్కుపోవచ్చు.

ఏమాత్రం చురుకైన కదలిక అయినా విపరీతమైన నొప్పికలుగుతుంది. అండ వాహికలు పూడుకునిపోయి అస్సలు పిల్లలు పుట్టని పరిస్థితికి దారితీయవచ్చును.

ఈ ఇన్‌ఫెక్షన్ రావడానికి మరో కారణం క్షయవ్యాధి. క్షయవ్యాధిని కలుగజేసే బాక్టీరియా రక్త ప్రవాహంతో కలిసి అండవాహికల్ని చేరుకున్నా కూడా ఈవ్యాధి వస్తుంది.

దీనివలన అండవాహిక పాక్షికంగా పూడుకుపోవడం, సన్నబడటం వలన, గర్భాశయం బైటనే పిండం పెరిగే పరిస్థితి ఏర్పడుతుంది. దీన్నే 'ఎక్టోపిక్ గర్భధారణ' అంటారు. సాధారణంగా సన్నగా, బలహీనంగా నుండే వారిలో ఈ వ్యాధి ఎక్కువగా రావచ్చు.

ఈ వ్యాధికి చికిత్స అంత సులభం కాదు. దీనికి ఆంపిసిలిన్ లేక టెట్రాసైక్లిన్, ఫ్లాజిల్ వంటి యాంటిబయాటిక్స్‌తో పాటు... నొప్పిని తగ్గించే మందులు, వాపును కూడా తగ్గించే మందులను ప్రతిరోజూ వాడాలి. పది-పదిహేను రోజుల వరకూ వాడాల్సి వుంటుంది.

ఈ వ్యాధి దీర్ఘకాలంగా ఉంటున్నప్పుడు, తీవ్రతరమైనపుడల్లా మందు వాడాల్సి ఉంటుంది. వాపు వలన పెరిగిపోయిన కణజాలం బాక్టీరియా పెరగాడానికి అనువుగా ఉండటం వలన... దీర్ఘకాలంగా యాంటిబయాటిక్స్‌తో చికిత్స చేస్తున్నా దీన్ని నిర్మూలించలేకపోవచ్చు.

పొత్తి కడుపులో చీమున్న వాళ్ళకి ప్రత్యేకంగా ఈ చీమును సాధారణంగా తొలగించాల్సి వుంటుంది. యాంటిబయాటిక్స్‌తో ఈ వ్యాధి తగ్గని పక్షంలో... శస్త్రచికిత్స ద్వారా - గర్భాశయాన్ని, దానిచుట్టూ గట్టిపడిపోయిన టిష్యుని తీసేసే పరిస్థితి ఏర్పడుతుంది.

యోనికి సంబంధించిన ఇన్‌ఫెక్షన్ ఉంటే - లూప్ వేసేటపుడు గానీ, డి&సి చేసేటపుడు గానీ, పిల్లలు పుట్టకుండా ఆపరేషన్

చేసేటపుడు గానీ ఈ వ్యాధి కార్చిచ్చులాగా వ్యాపించే అవకాశం వుంది. కాబట్టి... యోనికి, సంబంధించిన వ్యాధులు ఏమి వచ్చినా సరైన జాగ్రత్తలు, వెంటనే చికిత్స తీసుకోవాలి.

## ఫైబ్రాయిడ్స్

మనదేశంలో ప్రతి ఐదుగురు స్త్రీలలో... ఒకరికైనా ఫైబ్రాయిడ్ వచ్చే అవకాశముంది. వీటినే కణతులు అంటారు. ఇవి సాధారణంగా పిల్లలు పుట్టే వయసులోనే వస్తుంటాయి. ఈ కణతులు నిదానంగా పెరుగుతాయి.

ఇవి చాలా వరకూ ప్రమాదమైనవి కావు. అయితే ఇందులో అతి తక్కువ శాతం మాత్రమే క్యాన్సర్‌కు దారితీసే అవకాశముంది.

ప్రతినెలా బహిష్టులు అవుతూ చాలాకాలం వరకూ గర్భధారణ జరగకపోయినా, ఒకరిద్దరు పిల్లలు కలిగినా కూడా గర్భాశయం లోపలికి లైనింగ్ అంత కంతకూ మందం కావడం వలన... ప్రతినెలా ఆ లైనింగ్‌ను పూర్తిగా గర్భాశయం విసర్జించే తత్వాన్ని కోల్పోవడం వలన కూడా ఫైబ్రాయిడ్స్ వచ్చే అవకాశముంది.

ఈస్ట్రోజన్ హార్మోనుల మూలంగా ఫైబ్రాయిడ్స్ ఏర్పడే ప్రమాదముందని, బహిష్టు కాని ఆడపిల్లల్లో ఫైబ్రాయిడ్స్ రావని.. అలాగే ముట్లుడికి పోయిన తర్వాత ఫైబ్రాయిడ్స్ తగ్గిపోతాయని అంటారు.

రక్తం ఎక్కువగా పోతున్నా, ఎక్కువగా తెల్లబట్ట అవుతున్నా, గర్భం వచ్చిందేమోనని అనుమానం కలిగినా పరీక్ష చేయించుకోవడానికి వెళ్ళినపుడు – పెల్విక్ పరీక్షతో గర్భాశయం పెద్దదిగా ఉండటాన్ని గమనిస్తారు. గర్భం పి.ఐ.డి క్యాన్సర్ వంటివి ఏమీలేవని నిర్ధారించాకనే... లాప్రోస్కోపీ లేదా స్కానింగ్ ద్వారా ఫైబ్రాయిడ్స్‌ను నిర్ధారించడం జరుగుతుంది.

సాధారణంగా కొన్ని కణతులు ఒకేసారి ఏర్పడతాయి. కొంతమందిలో చిన్న గోళీల సైజులో ఇరవై నుండి ముప్పైదాకా ఏర్పడవచ్చు. కొన్ని చిన్న పరిమాణంలో ఉంటే కొన్ని ఒకటిన్నర నుండి రెండు కిలోల బరువు కూడా ఉండొచ్చు.

ఈ కణతులు గర్భాశయం లోపల గానీ, బైటగానీ, గర్భాశయపు గోడలకు గానీ, పెరగవచ్చు. ఇవి గర్భం వచ్చినపుడు అడ్డు వచ్చే అవకాశాలున్నాయి. ట్యూబ్స్‌లో అడ్డుపడటం వలన గర్భం రాకపోయే ప్రమాదం వుంది. వీటి వలన ప్రసవం అవడం కూడా చాలా కష్టం కావచ్చు. గర్భ స్రావం కూడా జరగవచ్చు.

చాలా మందికి... ఈ కణతులు చిన్న చిన్నవిగా ఉండి ఎలాంటి సమస్యా కలిగించక పోవచ్చు. తర్వాత... తర్వాత పెద్ద వయసులో ఇవి పెద్దవై ఋతుక్రమం సరిగా రాకపోవటం కూడా జరుగుతుంది.

ఈ కణతుల మూలంగా మలద్వారం... మూత్రాశయాల మీద ఒత్తిడి పెరిగి మూత్రనాళానికి సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశముంది. వీటి వలన... అంతగా నొప్పి ఉండకపోవచ్చు. కానీ కడుపులో బరువు పెట్టినట్లు అనిపించవచ్చు.

పిల్లలు పుట్టకుండా మాత్రలు వేసుకునే వారిలో కణతులు పెద్దవయ్యే అవకాశముంది. ముట్లుడికి పోయిన తర్వాత కణతులు కుంచించుకుపోవడం గానీ లేదా పూర్తిగా పోవటం గానీ జరుగుతుంది.

కణతులు పెద్దవై సమస్యగా ఉన్నపుడు... ఆపరేషన్ ద్వారా గర్భాశయాన్ని అలాగే వుంచి, వీటిని మాత్రమే తీసేస్తారు. దీన్ని 'మైమెక్టమీ' ఆపరేషన్ అంటారు. కొన్ని సందర్భాలలో కణుతులు చాలా పెద్దవై – గర్భాశయ పొరలతో కలిసిపోయి పెరుగుతాయి. ఈ విధంగా పిల్లల్ని కనేవయసులో ఏర్పడితే పిల్లల్ని కనే అవకాశం వుండదు.

కణుతుల వలన గర్భాశయంలో పిండం ఎదగడానికి సరిపోయేంత స్థలం లేక... ప్రతిసారీ గర్భస్రావం కావచ్చు. కొన్ని సందర్భాలలో గర్భాశయాన్ని కూడా పూర్తిగా తీసేయ వలసిన పరిస్థితి రావచ్చు. దీన్ని 'హిస్టరెక్టమీ' ఆపరేషన్ అంటారు. కణుతుల వలన సాధారణంగా కాన్సర్ వ్యాధిరాదు.

కణుతుల వలన అధిక రక్తస్రావం అవుతున్నపుడు డి&సి తో కానీ, కాల్షియమ్ లేక స్ట్రెప్టోవిట్ మందులతో కూడా రక్తస్రావం తగ్గని పక్షంలో రక్తహీనత ఏర్పడే ప్రమాదం ఉంది. వయసు చిన్నదై... పిల్లల్ని కనాలనుకున్నవారు కణితులుంటే మైమెక్టమీ ఆపరేషన్ ద్వారా కణుతులు తీసేయించుకోవాలి.

నలభై సంవత్సరాలు దాటినవారు గర్భాశయం కణితితో కలిసిపోయి వున్నవారు మైమెక్టమీతో పాటు హిస్టరెక్టమీ ఆపరేషన్ కూడా చేయించుకోవడం మంచిది.

కణుతులు ఏర్పడటం వలన... గర్భాశయం లోపల అండవాహికలకు ఇవి అడ్డుపడటం, అండం అండవాహికలోకి పోలేకపోవడం జరుగుతుంది. లేకపోయినా, ఫలదీకరణ తర్వాత అండం గర్భాశయంలో ఎదగలేక గర్భస్రావం జరుగుతుంటే గర్భాశయం దెబ్బతినకుండా మైమెక్టమీ ఆపరేషన్ చేయించుకోవాలి. ఆపరేషన్ అయిన తర్వాత... తిరిగి గర్భం వచ్చే అవకాశం ఉంటుంది.

కొంత మందిలో కణితి చాలా తొందరగా పెరుగుతుంది. దీనివలన పొత్తి కడుపు క్రిందిభాగం ఒత్తిడికి గురై... మూత్రాశయం, మలద్వారం మీద ఒత్తిడి పెరుగుతూ మూత్రనాళ వ్యాధులు, మలబద్ధకం, సిస్టైటిస్ వస్తుంది. మూత్రనాళంలో రాళ్ళు తయారవడం వలన ఈ సమస్య రావచ్చు. బైటనుండి కణితులు పెరగటం వలన కూడా ఇది రావచ్చు.

కొన్నిసార్లు కణితి త్వరగా పెద్దదై పొత్తి కడుపు ఉబ్బుతుంది. ఇది చాలా బరువు ఉండవచ్చు. ఆపరేషన్ ద్వారా తొలగించ వలసి రావచ్చు.

పొత్తి కడుపులో ఉన్నట్లుండి విపరీతంగా నొప్పిరావడానికి కారణం లోపల కణితి మడత పడటం. కణితికి జరిగే రక్తప్రసారం ఒక్కసారిగా ఆగిపోవడంతో అది నీలం రంగుగా మారిపోతుంది.

అది అలాగే చాలాసేపు ఉండిపోతే – నొప్పి, వాపు లేకుండానే కుళ్ళిపోయి ప్రమాదానికి దారి తీయవచ్చు. ఇటువంటి పరిస్థితిలో వెంటనే ఆపరేషన్ చేయాల్సి ఉంటుంది. ఒక్కోసారి గర్భాశయం కూడా తీసేయాల్సి రావచ్చు.

ఒక్కొక్కసారి కణితి పగిలి రక్తస్రావమైనా... బాగా నొప్పి వచ్చి... ప్రమాదానికి దారితీయవచ్చు. వెంటనే ఆపరేషన్ చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది.

## ప్రొలాప్స్

దీనినే గర్భసంచి జారడం అంటారు. మూత్ర, మల విజర్జనలపుడు కూర్చున్నా, దగ్గినపుడు, ఎక్కువ బరువు ఎత్తినపుడు, పొత్తి కడుపులో

ఒత్తిడిని పెంచే పని ఏదైనా చేస్తున్నపుడు యోని నుండి ఏదో బయటికి జారుతున్నట్లనిపిస్తుంది.

పొత్తి కడుపు క్రింది భాగంలోని కండరాలు పట్టులేక సడలిపోవడం వలన... మల, మూత్రాలు పూర్తి చేయడానికి, లేచి, నించోడానికి చాలా ఇబ్బంది కలుగుతుంది. పడుకున్నపుడు మాత్రం సర్దుకున్నట్లవుతుంది. ఈ లక్షణాలను బట్టి గర్భసంచి జారిందని అనుకోవడం జరుగుతుంది.

ఈ లక్షణాలు కలుగుతున్నపుడు నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్ని సంప్రదించాలి. ఒక్కోసారి మల, మూత్ర విసర్జనలపుడు గర్భాశయం యోనిలోకి జారుతుంది. తిరిగి దాన్ని లోపలకు జరపవలసి వస్తుంది.

ఇలా గర్భాశయం జారినపుడు మూత్రకోశం, మూత్రనాళం, మలాశయం కూడా క్రిందికి జారవచ్చు. కానీ చాలా మందిలో... మూత్రకోశం జారటం మాత్రమే ఉంటుంది.

కండరాలను పెల్విక్ ఎముకలతో కలిపే నరాలు బలహీనం కావడంతో... గర్భిణిగా ఉన్న సమయంలోనూ, ప్రసవానికి ఎక్కువ సమయం పట్టినపుడూ పొట్టలో కలిగిన ఒత్తిడితో సాగదీయబడటం వలన గర్భసంచి జారే పరిస్థితి ఏర్పడుతుంది.

ప్రసవంలో ఫోర్సెప్స్ ఉపయోగించడం వలన, లేదా ప్రసవం చాలా తొందరగా అయినా కండరాలు క్రమంగా సాగి, ముడుచుకునే సమయం ఉండదు కాబట్టి వాటిలో ఉండే సాగేగుణం దెబ్బతినవచ్చు. పొత్తి కడుపులో ఒత్తిడి పెరిగినపుడు నరాలు గర్భాశయాన్ని నిటారుగా పట్టి ఉంచలేక పోవడమే ఇందుకు కారణం.

పోషకాహారలోపం వలన, ముట్లుడికి పోయిన తర్వాత గర్భాశయం ముదిరి పోయినట్లవ్వడం వలన... నరాలు సాగుడు గుణాన్ని కోల్పోవచ్చు. సరైన వ్యాయామం లేకపోవడం కూడా... ప్రొలాప్స్‌కి కారణం కావచ్చు.

పెద్దమనిషయిన పిల్లలని పరుగెత్త వద్దనీ, గెంతవద్దనీ, ఆటలాడవద్దని, ఈతకొట్టవద్దని పెద్దలు నిర్భందించడం మంచిది కాదు. ఈ వ్యాయామం వలన వాళ్ళలో పెరీనియం కండరాలు మంచి పటుత్వాన్ని సంతరించుకుంటాయి.

ప్రసవం అయిన తర్వాత బిడ్డపోషణ, ఇతర పనులు, రాత్రుళ్ళు సరిగా నిద్రపోక పోవడం, శారీరకంగా బాగా అలసిపోవడం వలన పొట్టనరాలు, టిష్యూలు త్వరగా కోలుకునే అవకాశం లేకుండా పోతుంది.

శరీరం లావెక్కడం, ఎప్పుడూ దగ్గుతూనే ఉండటం, మలబద్దకం వంటి సమస్యల వలన కండరాలు మరింత దెబ్బతినే ప్రమాదముంది.

గతంలో – ఎక్కువ మంది పిల్లల్ని కన్న స్త్రీలకూ, ప్రసవం కష్టమవుతున్న వాళ్ళకు మాత్రమే గర్భసంచి జారటం జరుగుతుందని చాలా మంది అనుకునేవారు. గర్భిణీ సమయంలో – పొత్తికడుపులోని భాగాలు రూపం లేకుండా సాగటం వలన నరాలకు చాలా హానికల్గడం వలన ప్రొలాప్స్ వచ్చే అవకాశముంది. కానీ పిల్లలు లేనివారికి, ఒకరిద్దరు పిల్లలున్న వారికి కూడా గర్భసంచి జారుతుందంటే – బహుశా పోషకాహారలోపం, తగిన వ్యాయామం లేకపోవడమే ముఖ్య కారణం అనుకోవచ్చు.

గర్భసంచి జారుతున్నవారు అశ్రద్ధ చేయకుండా, సిగ్గుపడకుండా వెంటనే డాక్టరును సంప్రదించడానికి వెళ్ళాలి. ఆలస్యం అయ్యేకొద్ది పొత్తికడుపు భాగంలో పెల్విక్ కండరాలు చాలా బలహీనంగా ఉంటాయి.

వెజైనైటిస్ కానీ, మూత్రనాళంలో ఇన్‌ఫెక్షన్ గాని ఉండవచ్చు. క్రిందికి జారిన గర్భాశయానికి పుండుపడటం వలన ఇన్‌ఫెక్షన్ రావడం, విపరీతమైన నొప్పి రావడం జరుగుతుంది.

**ప్రొలాప్స్ ప్రారంభ దశలో ఉన్నప్పుడు పొత్తికడుపులోని కండరాలకు బలాన్ని చేరూర్చడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించవచ్చును. అందకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.**

– పొత్తి కడుపు క్రింది భాగంలోని పెరీనియం కండరాలను బిగబట్టి... లోపలికి లాగే విధానాన్ని రోజూ వ్యాయామం లాగా చేయాలి.

– పెద్ద బరువులు ఎత్తకూడదు. బకెట్లతో, బిందెలతో నీళ్ళు మోయకూడదు. బట్టలను తడిపి.. బరువైన వస్త్రాలను బండమీద బాదటం చేయకూడదు.

– దీర్ఘకాలంగా దగ్గుతో బాధపడేవారు, మలబద్ధకంతో బాధపడేవారు వెంటనే వాటి నివారణకు తగిన చికిత్సపొందాలి. లావుగా నున్నవారు బరువు తగ్గడానికి ఆహార నియమాలు పాటిస్తూ, వ్యాయామం చేయాలి.

ప్రొలాప్స్ చికిత్సా విధానంలో యోని లోపలి భాగం జారకుండా నిలబెట్టడానికి ఒక రింగును అమర్చే పద్ధతి ఒకటుంది. కానీ, దీని వలన ఇనఫెక్షన్ ఏర్పడి పుండుపడటం, నొప్పి రావడం జరుగుతుంది. దీని వలన ఇన్‌ఫెక్షన్ పెరిగిపోతూ లోపలి భాగాలన్నీ బాగా వదులైపోయి ఇంకా సమస్యలు ఎక్కువవుతాయి.

ప్రొలాప్స్ పరిస్థితి తీవ్రంగా ఉంది. ఇక పిల్లలు వద్దనుకున్నవారూ, నలభై సంవత్సరాలు దాటినవారు గర్భసంచిని తీసేయించు కోవడమే సరైన మార్గం.

జారే అవాయవాలను యదాస్థానంలో అమర్చే ఆపరేషన్ ఒకటుంది. దీనిద్వారా పొత్తికడుపు క్రింది భాగంలోని నరాలను గట్టిపరిచి యోనిలో నుండి జారకుండా ఉండే ప్రయత్నం చేశారు. అదీ 30 సంవత్సరాలు దాటని వారికి మాత్రమే ఈ ఆపరేషన్ చేశారు. అయినా ఈ ఆపరేషన్ తర్వాత మళ్ళీ గర్భంవచ్చినా ఎడతెరిపి లేని దగ్గు వచ్చినా మళ్ళీ ప్రొలాప్స్ సమస్య ఎదురుకావచ్చు.

ఈ ఆపరేషన్స్ చేసే ముందు డాక్టర్లు –సాధారణంగా చేసే పరీక్షలతో పాటు తెల్లబట్ట మూత్ర నాళవ్యాధ్యులు, రక్తహీనత, డయాబిటీస్ పరిక్షలు అదనంగా చేస్తారు.

ఇవి గాని ఉన్నట్టయితే ఆపరేషన్ అనంతరం కోలుకోవడం చాలా కష్టతరమవుతుంది. సహజంగా చిన్నప్పటి నుండి మంచి పోషకాహారం ఆరోగ్యపు జాగ్రత్తలు శరీరానికి మంచి వ్యాయామం, శుభ్రమైనగాలి...వాతావరణం...పిల్లలను గేమ్స్‌లో పాల్గొనేట్లు చేయడం వలన...ఆడపిల్లల్లో కండరాలు శక్తివంతమవుతాయి. దీని వలన భవిష్యత్‌లో ఎటువంటి సమస్యలూ ఉండవు. అలాగే...గర్భంతో నున్నపుడు ప్రసవమయిన తర్వాత కూడా మంచి ఆహారాన్ని తీసుకోవాలి. తగిన వ్యాయామం విధిగా చేయాలి ఎన్నో సమస్యలకు ఇదే పరిష్కారం.

# కార్మికవర్గ అంతర్జాతీయతా స్ఫూర్తితో మార్చి 23 నుంచి 29 వరకు సామ్రాజ్యవాద వ్యతిరేక వారాన్ని పాటిద్దాం!

ప్రపంచవ్యాప్తంగా చెందిన 90వ వార్షిక దినమైన ఈ సంవత్సరం మార్చి 23వ తేదీన సామ్రాజ్యవాద వ్యతిరేక దినాన్ని జరుపుకోబోతున్నాం. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు పెల్లుబుకుతున్న నేపథ్యంలో, భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ఉరితీతతో కామ్రేడ్స్ భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు అమరత్వం ఈ అమరత్వం సామ్రాజ్యవాద వ్యతిరేక చైతన్యానికి ఒక ప్రతీక. రష్యన్ సామ్రాజ్యవాదం ఉక్రెయిన్‌పై దురాక్రమణ యుద్ధం చేసింది. ఈ యుద్ధం అమెరికా-ఈయూ, రష్యా మధ్య మునుపటి సోవియట్ యూనియన్ రిపబ్లిక్స్‌లో సామ్రాజ్యవాద పోటీ ఫలితం. సామ్రాజ్యవాద వ్యతిరేక స్ఫూర్తితో ఉక్రెయిన్ ప్రజలు దాన్ని గట్టిగా ప్రతిఘటిస్తున్నారు. అలాగే ఈ సంవత్సరం కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఫిలిప్పీన్స్ (సీపీపీ) 53వ వార్షికోత్సవం కూడా. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న సీపీపీకి, ఎన్‌పీఏకి, యావత్తు పీడిత ప్రజలకు, పీడిత జాతులకు విప్లవాభినందనలు తెలియజేస్తున్నది. వారి పోరాటాలలో విజయాన్ని ఆకాంక్షిస్తున్నది. ఈ పోరాటాలలో అమరులయిన వారందరికీ వినమ్రంగా నివాళులర్పిస్తున్నది. సామ్రాజ్యవాద వ్యతిరేక యుద్ధంలో రెట్టించిన స్ఫూర్తితో ఈ సందర్భంగా కార్యక్రమాలు చేపట్టవలసిందిగా మావోయిస్టు పార్టీలు, ప్రజా సంఘాలు, వివిధ విప్లవ, ప్రజాస్వామిక, జాతి విముక్తి పోరాటాలకు పిలుపునిస్తున్నది.

దేశంలో బ్రిటిషు వలసవాదం ముగిసి భారతదేశం 1947లో బూటకపు స్వాతంత్ర్యం పొందిన తరువాత, వెనుకబడిన దేశాలలో మాదిరిగానే సామ్రాజ్యవాదం దేశంలో కూడా నయా వలస దోపిడీని అమలు చేసింది. 1991 నాటి ఎల్‌పీజీ సంస్కరణలు సామ్రాజ్యవాద చొరబాటును మరింతగా పెంచాయి.

2008లో చెలరేగిన సామ్రాజ్యవాద ద్రవ్య, ఆర్థిక సంక్షోభం యావత్తు ప్రపంచాన్ని కుదిపివేసింది. సామ్రాజ్యవాదం ఈ సంక్షోభం నుంచి బయటపడడానికి ఈ భారాన్నంతా వెనకబడిన దేశాలలో సహా పెట్టుబడిదారీ దేశాల్లోని కార్మికవర్గం, మధ్య తరగతిపై మోపుతున్నది. మన దేశంలో సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా పెరుగుతున్న ఆందోళనలను అణచడం కోసం పారా మిలిటరీ బలగాల మొహరింపు, కుహనా జాతీయవాదాన్ని రెచ్చగొట్టడం కోసం బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టులైన భాజపా అధికారంలోకి రావడం అవసరంగా సామ్రాజ్యవాదం కోరుకుంది.

భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత పాలక వర్గాలు సామ్రాజ్యవాద దోపిడీ విధానాలను మరింత దూకుడుగా అమలు చేసాయి. అర్ధవలస, అర్ధభూస్వామ్య దేశంలో దళారీ నిరంకుశ బూర్జువా, బడా భూస్వామ్య వర్గాలు సామ్రాజ్యవాదులతో కలిసి దేశ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా వారికి లోబడేలా చేస్తున్నాయి. డీమానిటైజేషన్, జీఎస్‌టీ, వ్యవసాయ చట్టాలు, ప్రాకృతిక వనరుల లూటీ కోసం ఎంఓయూలు, కార్మిక వ్యతిరేక చట్టాలు, కశ్మీర్‌లో 370, 35ఏ చట్టాల రద్దు, సీఏఏ లాంటి క్రూర చట్టాల అమలు, సమాధాన్-ప్రహార్ దాడుల ద్వారా విప్లవ ఉద్యమాన్ని అణచడం, దేశాన్ని మత ప్రాతిపదిక మీద చీల్చి 'హిందు రాష్ట్ర' స్థాపనకు పునాదులు వేయడం వంటి ఫాసిస్టు చర్యలకు పూనుకుంది.

సామ్రాజ్యవాద పెట్టుబడులు మన దేశంలోకి పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల రూపంలో వచ్చి దేశ పెట్టుబడినంతా దోపిడీ చేస్తున్నది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలోకి ప్రవహించి స్మార్ట్ సిటీల పేరిట మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను వేలం వేయడం, సాగరమాల పేరిట ఓడరేవులు, దేశవ్యాప్తంగా రహదార్ల నిర్మాణం, పవర్ ప్రాజెక్టులు, రైల్వేలోకి సామ్రాజ్యవాద పెట్టుబడులు ప్రవహిస్తున్నాయి. మరో వైపు ప్రభుత్వం భీమా, బ్యాంకింగ్, రైల్వేలను ప్రైవేటీకరణ చేయడం, మూడు వ్యవసాయ చట్టాల ద్వారా భూములను సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా వర్గం తమ గుప్పిట్లోకి తీసుకోవడం లాంటి దేశద్రోహ విధానాలు అమలవుతున్నాయి.

భాజపా ప్రభుత్వం ఇల్లెక్కి అరుస్తున్న 'మేక్ ఇన్ ఇండియా', స్టార్టప్ లాంటివన్నీ దేశ ఆర్థిక వ్యవస్థను గట్టి పునాదులపై నిలబెట్టడం కాకుండా 'ఎగుమతి ప్రేరక వృద్ధి', సామ్రాజ్యవాద విలువ గొలుసులో లింకులుగా, సామ్రాజ్యవాద ట్రాన్స్‌నేషనల్ కార్పొరేటు సంస్థలకు విడి భాగాలు తయారు చేసే సప్లయర్‌గా మిగిలిపోవడం లేదా విడి భాగాలను అసెంబ్లింగ్ చేసే ప్లాంట్లుగా పరిమితమవుతాయి. ఈ విధంగా కొనసాగే ఉత్పత్తితో దేశం సామ్రాజ్యవాదుల కంట్రోల్‌లోనే ఉంటుంది.

సామ్రాజ్యవాదులు అనుసరిస్తున్న ప్రకృతి విధ్వంసం వలన, వారి యుద్ధ నీతిలో భాగంగా కరోనా లాంటి మహమ్మారులను సృష్టిస్తున్నారు. ఈ కరోనా సమయంలో ఆర్థిక రంగాలను పూర్తిగా పునర్వ్యవస్థీకరిస్తున్నారు. దీంతో అసంఘటిత రంగం, రైతాంగం, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రపంచ ప్రజలు, దేశ ప్రజలు వైద్యం కోసం లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. వాక్సిన్లు, ఇతర మందుల కొనుగోలు కోసం ప్రభుత్వ డబ్బును దళారీ నిరంకుశ పెట్టుబడిదారులకు, సామ్రాజ్యవాదులకు ధారాదత్తం చేస్తున్నారు.

సామ్రాజ్యవాదమంటేనే యుద్ధం అని లెనిన్ మహాశయుడు చెప్పాడు. సంక్షోభం నుంచి గట్టెక్కడానికి సామ్రాజ్యవాదులు యుద్ధాన్ని కోరుకుంటారు. అందులో భాగంగా ఆర్థిక, రాజకీయ, భౌగోళిక పోటీలో భాగంగా సామ్రాజ్యవాదం అనేక యుద్ధాలకు తలపడుతున్నది. అమెరికా, యూరపు (నాటో), రష్యా, చైనాల మధ్య పోటీ తీవ్రతరమైంది. రష్యా ఉక్రెయిన్‌పై దురాక్రమణ యుద్ధం చేస్తున్నది.

సామ్రాజ్యవాదులపై మిలిటరీ అవసరాలకు ఆధారపడి ఉన్న మన దేశ పాలక వర్గాలు ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణను గాని, అమెరికా నేతృత్వంలో నాటో పాత్రను గానీ ఖండించడం లేదు. క్వాడ్‌లో భాగంగా అమెరికాకు అంటకాగుతున్న మన దేశ పాలక వర్గాలు రేపో మాపో హిందూ పసిఫిక్ ప్రాంతంలోని మన దేశంలో యుద్ధ జ్వాలలకు అంకురార్పణ చేయబోతున్నాయి. సామ్రాజ్యవాదులతో కుమ్మక్కైన దళారీ నిరంకుశ పెట్టుబడిదారులైన అంబానీ, అదానీ లాంటి వాళ్లు కోట్లకు పడగలెత్తగా, 70 శాతం మంది ప్రజలు కడు దారిద్ర్యంలోకి దిగజారారు. ఈ దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలు పోరాడుతున్నారు.




రైతాంగం రోజు రోజుకూ వలస, రోజు కూలీలుగా మారుతున్నారు. మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఏడాది పాటు జరిగిన రైతుల పోరాటం గొప్ప విజయం సాధించింది. ఉన్న 44 కార్మిక చట్టాల స్థానంలో తీసుకువచ్చిన నాలుగు నూతన లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మికులు పోరాట మార్గం పట్టారు. ఈ నూతన కోడ్‌లు కార్మికులకు అనేక విధాలుగా వ్యతిరేకమైనవి. కార్మికులపై పని ఒత్తిడి ఉంటుంది. మహిళా కార్మికులకు రాత్రి డ్యూటీ నుంచి మినహాయింపు వంటి సౌకర్యాలు ఉండవు. ఇంకా ఇటువంటి కార్మిక వ్యతిరేకమైన అంశాలు చాలానే ఉన్నాయి. బ్యాంకింగ్, పరిశ్రమ మొదలయిన ప్రభుత్వ రంగాల ఉద్యోగులు కార్మికులతో కలిసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సాధారణ సమ్మెలు చేపడుతున్నారు. సామ్రాజ్యవాదుల దోపిడీకి అనుకూలంగా భారత పాలక వర్గాలు చేపడుతున్న విధానాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమస్త రకాల వృత్తికారులు, చిన్నపాటి వ్యాపారులు, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల యజమానులయిన జాతీయ బూర్జువా వర్గం తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నది. దేశ జనాభాలో దాదాపు 30 శాతం మందికి జీవనోపాధి కల్పిస్తున్న, జాతీయ ఆదాయంలో 30 శాతం భాగం ఉన్న సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు కోలుకోలేని విధంగా దెబ్బ తింటాయి. ధరల పెరుగుదల వంటి ప్రజల రోజువారీ జీవిత సమస్యలు, బహుళ జాతి కంపెనీల, దేశీయ బడా పెట్టుబడిదారుల ప్రాజెక్టుల వల్ల కలుగుతున్న విస్థాపనకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలు, నూతన పోలీసు క్యాంపులకు వ్యతిరేకంగా సాగుతున్న రాజ్య వ్యతిరేక పోరాటాలూ ఇవన్నీ కూడా సామ్రాజ్యవాద వ్యతిరేక వర్గ పోరాటంలో భాగమే. పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీ, ప్రజలు, దళితులు, ఆదివాసులు, మహిళలు, మతపర అల్పసంఖ్యాకులు మొదలయిన అణగారిన సెక్షన్‌లపై అత్యాచారాలు ఆ ప్రజలందరినీ పోరాట మార్గంలోకి తీసుకువస్తున్నాయి.

దేశ ప్రజల వాస్తవ స్థితి ఇలా ఉండగా, 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' పేరుతో ప్రభుత్వం దేశ 'స్వాతంత్ర్య' 75 సంవత్సరాల 'ఉత్సవాలు' చేపట్టింది. ప్రజలను వాస్తవ సమస్యల నుంచి పక్క తోవ పట్టించడం కోసమే ఈ కార్యక్రమం. 'న్యూ ఇండియా' కార్యక్రమం బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ఎజెండా తప్ప మరొకటి కాదు. ఈ పరిస్థితి వ్యవస్థలో నిజమైన మార్పును కోరుతున్నది. ఈ మార్పు మౌలికంగా జరగాలి. కార్మికవర్గ నాయకత్వంలో నాలుగు వర్గాల మైత్రితో దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయాలి. భారతదేశంలో సాగుతున్న దీర్ఘకాలిక ప్రజాయుద్ధం రాజ్యాధికార సాధనకు మార్గాన్ని స్పష్టం చేస్తున్నది. దేశంలో యావత్తు పీడిత వర్గాలు, సెక్షన్‌లూ సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ బూర్జువా వర్గం, బడా భూస్వాముల దోపిడీ వ్యవస్థను ధ్వంసం చేసి రాజ్యాధికారం సాధించేందుకు ముందుకు రావాలి.

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ దేశంలోను, ప్రపంచంలోనూ ఉన్న మావోయిస్టు పార్టీలకు, యావత్తు పీడిత వర్గాలు, సెక్షన్‌లు, జాతుల ప్రజలు, విద్యార్థులు, మహిళలు, యువజనులు, మతపర అల్పసంఖ్యాకులు, ఉపాధ్యాయులు, డాక్టర్‌లు, న్యాయవాదులు, సమస్త రకాల వృత్తికారులకు, జాతీయ బూర్జువా వర్గానికి సామ్రాజ్యవాద వ్యతిరేక వారాన్ని ఘనంగా నిర్వహించవలసిందిగా పిలుపునిస్తున్నది. ఈ సందర్భంగా సామ్రాజ్యవాద రష్యా ఉక్రెయిన్‌పై చేసిన దురాక్రమణ దాడికి వ్యతిరేకంగా గొంతెత్తి నినదించండి, అమెరికా కుట్రలను, నాటో రద్దునూ డిమాండ్ చేయండి. ప్రపంచవ్యాప్త సామ్రాజ్యవాద వ్యతిరేక, యుద్ధ వ్యతిరేక ప్రజా ఉద్యమాలకు సంఘీభావం తెలపండి. ప్రపంచవ్యాప్త విప్లవోద్యమాలు, ప్రజాయుద్ధాలు, కశ్మీర్, ఈశాన్య రాష్ట్రాల జాతి విముక్తి ఉద్యమాలకు మద్దతును అందించండి. మార్చి 29వ తేదీన 53వ స్థాపక దినం సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఫిలిప్పీన్స్‌కు, ఫిలిప్పీన్స్ న్యూ పీపుల్స్ ఆర్మీకి రెడ్ సెల్యూట్స్ అందజేయండి. రాజకీయ ఖైదీల విడుదల కోసం ఐసీఎస్‌పీడబ్ల్యుఐ ప్రతి సంవత్సరం చేపడుతున్న క్యాంపెయిన్ సందర్భంగా ప్రచార, ఆందోళనా కార్యక్రమాలు చేపట్టండి. ఫిలిప్పీన్స్ విప్లవోద్యమాన్ని ఎత్తిపడుతూ మార్చి 23 నుంచి 29వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించండి. కామ్రేడ్స్ భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల అమరత్వాన్ని ఎత్తిపడుతూ సభలు, ఊరేగింపులు, సదస్సులు జరపండి. వివిధ బహుళ జాతి కంపెనీలతో, దేశీయ దళారీ పెట్టుబడిదారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకున్న ఒప్పందాలను వెనక్కి తీసుకోవలసిందిగా డిమాండ్ చేయండి. కార్మికులు, రైతులు, ఆదివాసులు, జాతులు, అల్పసంఖ్యాక వర్గాలు, ఇతర ప్రజల పోరాటాలకు బలమైన సంఘీభావం తెలియజేయండి. సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటం-ప్రజాయుద్ధంలో భాగం కండి! విప్లవ ప్రతీఘాతుక ఫాసిస్టు సమాధాన్-ప్రహార్ దాడికి వ్యతిరేకంగా పోరాడండి!

**బీకేటీజే డివిజన్ రిపోర్టు**

## చర్ల-శబరి ఏరియా

### పోలీస్ క్యాంపుకు వ్యతిరేకంగా కదిలిన ప్రజలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడవి సంపదను దోచుకోవాలని, వారికి అడ్డుగా ఉన్న మావోయిస్టులను నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రతి ఐదు కిలో మీటర్లకు ఒక పోలీస్ క్యాంపు నిర్మాణం చేయడానికి పూనుకున్నారు. పెసా చట్టం ప్రకారం ఆదివాసీ ప్రాంతాలలో గ్రామ సభల అనుమతితోనే ప్రభుత్వం ఎలాంటి పనులనైనా నిర్వహించాలనే ఉంది. కానీ చట్టాలను తుంగల తొక్కుతూ ప్రజలు వ్యతిరేకిస్తున్నప్పటికీ పోలీస్ క్యాంపులను నిర్మాణం చేస్తున్నారు. అందులో భాగంగానే పూసుగుప్ప గ్రామంలో నిర్మాణం చేయనున్న పోలీస్ క్యాంపుకు వ్యతిరేకంగా 2021 డిసెంబర్ నుండి ఇప్పటి వరకు విరామం లేకుండా ప్రజలు పోరాడుతున్నారు.

మాకు పోలీస్ క్యాంపు వద్దు. మాకు చదువుకోవడానికి స్కూల్స్, హస్పటల్స్ ఇంకా నీటి సౌకర్యాలు కల్పించాలని, జల్, జంగల్, జమీన్, ఇజ్జత్, అధికారంకై పోరాడుతున్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజలపై పోలీసులు చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా గొంతెత్తి నినదిస్తున్నారు.

### భూంకాల్ దివస్‌ను జరుపుకున్న పూజారి కాంకేర్ ప్రజలు

పూజారి కాంకేర్ పరిధిలో ఉదయం 11 గంటలకు సభ ప్రారంభించడం జరిగింది. 1910 ఫిబ్రవరి 10న బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి 40 రోజులు ప్రజల పాలనను నడిపిన స్ఫూర్తితో ఆదివాసీ ప్రజలంతా జల్, జంగల్, జమీన్, ఇజ్జత్, అధికారంకై పోరాడాలని పిలునివ్వటం జరిగింది. అమాయక ఆదివాసీ మహిళలపై పోలీసులు చేస్తున్న అత్యాచార, హత్యలకు వ్యతిరేంగా, ఫారెస్టు అధికారుల జులుంకు వ్యతిరేకంగా, పోలీస్ క్యాంపులకు వ్యతిరేకంగా, దోపిడీ ప్రభుత్వాల అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలంతా కదలాలని వక్తలు మాట్లాడటం జరిగింది.

ఈ సభలో 1500 మంది ప్రజలు పాల్గొన్నారు. జేఎన్‌యమ్ కళాకారులు పాటలు, నాటికలు ప్రదర్శిస్తూ విప్లవోత్సహంతో సభ విజయవంతంగా నడిచింది.

### చర్ల-శబరి ఏరియాలో మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక దినాన్ని జరుపుకున్న ప్రజలు

### పూజారి కాంకేర్ పంచాయితీలో

పూజారికాంకేర్ పంచాయితీలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినాన్ని విప్లవ ఉత్తేజంతో జరుపుకున్నారు. ర్యాలీలో విప్లవ నినాదాలను ఇస్తూ సభ ప్రాంగణానికి వెళ్ళటం జరిగింది. ముందుగా అమరవీరులకు జోహార్లు అర్పించి సభ ప్రారంభమయ్యింది. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినం ప్రముఖ్యతను వివరిస్తూ ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిస్తూ కామ్రేడ్ చిలుక మాట్లాడింది. ప్రభుత్వం చేస్తున్న బూటకపు సంస్కరణలను తిప్పికొడుతూ నిజమైన మహిళా స్వేచ్ఛ కోసం పోరాడాలని, సమాజ విముక్తిలోనే మహిళ విముక్తి ముడిపడి ఉందనే విషయాన్ని కామ్రేడ్ కల్పన మాట్లాడింది. పీడిత మహిళలంతా రాజ్యహింసకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేపట్టాలని ఆర్‌పీసీ అధ్యక్షుడు మాట్లాడటం జరిగింది.

ఈ సభ వారం రోజుల ముందు నుండి కరపత్రాలు, పోస్టర్లతో ప్రచారం చేయడం జరిగింది. నిత్య నిర్బంధంలో ఈ సభకు 200 మందికి పైగా ప్రజలు హాజరైనారు. ఈ సభలో జన నాట్య మండలి (జేఎన్‌యమ్) కళాకారులు పాటలు, నాటికలు ప్రదర్శించారు. ప్రజలంతా విప్లవ ఉత్తేజంతో సభను విజయవంతం చేశారు.

### చెన్నాపురం ఏరియాల్లో

కొన్నెవాయి గ్రామంలో ఉదయం 11 గంటలకు 150 మంది ప్రజలతో ర్యాలీగా సభకు ప్రాంగణానికి చేరుకోవడం జరిగింది. ముందుగా అమర వీరులకు జోహార్లు అర్పిస్తూ సభను అధ్యక్షుడు ప్రారంభించాడు. మహిళలపై జరుగుతున్న రాజ్యహింసలకు, హింసలకు, ప్రభుత్వ సంస్కరణలకు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, హత్యలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలునిస్తూ వక్తలు మాట్లాడటం జరిగింది. మార్చి 8 స్ఫూర్తితో ప్రజా యుద్ధంలో చేరాలని పిలునిస్తూ వారం రోజుల ముందే నుండి కరపత్రాలు, పోస్టర్స్ ద్వారా ప్రచారం చేయడం జరిగింది.

### చింతూరు మండలంలో

మార్చి 8 అంతర్జాతీయ 112వ మహిళా దినాన్ని ప్రజలంతా విప్లవ స్ఫూర్తితో జరుపుకున్నారు. మహిళలపై పోలీసులు, రాజ్యం చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుతూ అమరులైన అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ వారి ఆశయాల బాటలో నడవాలని వక్తలు మాట్లాడారు. దోపిడీ పాలక విధానాలను చిత్తు చేస్తూ పితృస్వామ్య బంధనాలను తెంచుకొని మహిళలు పోరాటంలో చేరాలని పిలుపునిస్తూ కామ్రేడ్ గీత మాట్లాడింది.

### మార్చి 23న సామ్రాజ్యవాద వ్యతిరేక సభ

అమర వీరులకు జోహార్లు అర్పిస్తూ సభ ప్రారంభం అయ్యింది. భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ఉరితీతతో కామ్రేడ్స్ భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు అమరత్వం చెందిన 90వ వార్షిక దినమైన ఈ సంవత్సరం మార్చి 23వ తేదీన సామ్రాజ్యవాద వ్యతిరేక దినాన్ని జరుపుకుంటూ అలాగే ఫిలిప్పీన్స్ న్యూ పీపుల్స్ ఆర్మీ ఏర్పడి మార్చి 29 తేది నాటికి 53 సంవత్సరాలు పూర్తి కావొస్తున్న సందర్భంగా ఫిలిప్పిన్స్ న్యూ పీపుల్స్ ఆర్మీకి, రెడ్ సెల్యూట్ తెల్పడం జరిగింది.

బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సామ్రాజ్యవాదులు తలపెడుతున్న నూతన దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని వక్తలు మాట్లాడటం జరిగింది.

'సమాధాన్ - ప్రహార్' దాడిలో భాగంగా అటవీ ప్రాంతాలలో 3

కిలో మీటర్లకు ఒక పోలీస్ స్టేషన్ నిర్మాణం చేస్తూ, ఆదివాసీలను, అమాయక పీడిత ప్రజలను జైళ్ళలో బంధిస్తున్నారు. ఆదివాసీలను అడవుల నుండి గెంటివేయాలని కుట్రలను ఎండగడుతూ ప్రజలు పోరాటాలలో కదలాలని మాట్లాడారు. ఈ సభ పూజారి కాంకేర్ ఆర్‌పీసీ పరిధిలో 504 మంది ప్రజలతో సామ్రాజ్యవాద వ్యతిరేక వారాన్ని జరుపుకోవటం జరిగింది.

## జేయమ్‌డబ్ల్యూపీ డివిజన్ రిపోర్టు

### ఇన్ఫార్మర్స్‌కు హెచ్చరిక

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవోద్యమాన్ని నిర్మూలించాలనే పథకంలో భాగంగా తెలంగాణ భూభాగం జేయమ్‌డబ్ల్యూపీ డివిజన్‌లోకి గోదావరి దాటి ఆర్గనైజింగ్ చేయకుండ వెంకపురం–వాజేడు ఏరియాలో గత సంవత్సరం ఆలుబాకలో పోలీస్ క్యాంపు వేసాడు. కర్రెగుట్ట కేంద్రంగా ఆదివాసీలను, లంపెన్ యువకులకు సెల్‌ఫోన్స్ ఇచ్చి వేట పేరుతో అడవిలో తిరగుతూ దళం సమాచారం చెప్పాలని, కొత్త వాళ్లు గ్రామంలోకి వస్తే వెంటనే సమాచారం అందజేయాలని పోలీసులు డబ్బుల ఆశ చూపి ఇన్ఫార్మర్స్‌గా మార్చుకుంటున్నారు. అందులో భాగంగా పోలీస్ ఇన్ఫార్మర్‌గా మారిన సోడి నరసింహరావు, బొల్లరం గ్రామం కురుసం రాంబాబు, సీతారాంపురం కురుసం రాంబాబుతో పాటు ఒక మహిళ ...... కోరం సత్యంలు పోలీస్ ఇన్ఫార్మర్స్‌గా మారి ప్రజలకు, పార్టీకి ద్రోహం చేయడాన్ని మానుకోవాలని పోస్టర్స్ వేయడం జరిగింది.

### పోలీస్ ఇన్ఫార్మర్ ఖతం

వెంకటపురం–వాజేడు ఏరియా దళాన్ని నిర్మూలించడం కోసం పోలీసులు ఇన్ఫార్మర్స్‌ను తయారు చేస్తున్నారు. ములుగు జిల్లా వెంకటపురం మండలం ఆలుబాక పంచాయితీ బర్రెబొంద గ్రామానికి టీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ కోర్సా రమేష్‌ను 2019లో వెంకపురం ఎస్ఐ బూక్య తిరుపతి పోలీస్ డబ్బుల ఆశ చూపి పోలీస్ ఇన్ఫార్మర్‌గా మార్చుకున్నాడు. కోర్సా రమేష్ ఏరియా దళాన్ని పరిచయం చేసుకొని వాళ్లు చెప్పిన పనులు చేస్తూ సమాచారం ఇవ్వాలని పంపించడం జరిగింది. దళం ఎలాంటి పనులు చెప్పిన, వస్తువులు చెప్పిన నాకు చెప్పాలని చెప్పిన వస్తువులను నేను తెచ్చి ఇస్తానని చెప్పాడు.

దళానికి కావాల్సిన కొన్ని తిండి పదార్థలను కోర్సా రమేష్‌కు చెప్పడం జరిగింది. తిండి పదార్థలలో విష పదార్థం కలిపి ఇచ్చాడు. దీంతో చాలా మంది అనారోగ్యానికి గురై కామ్రేడ్ విజేందర్ అమరుడయ్యాడు. దానికి కారకుడైన కోర్సా రమేష్‌ను పట్టుకొని ఇంటరాగేషన్ చేయడం జరిగింది. ఫోన్ సిగ్నల్ ఆధారంగా దాడి చేస్తామని, దాడి జరిగిన వెంటనే వారిపై ఉన్న రివార్డును నీకే ఇస్తామని కోర్సా రమేష్‌కు పోలీసులు చెప్పారని అన్నాడు. ముందు మూడు దఫాలుగా 35000 రూ., విష ప్రయోగం జరిగిన తరువాత రెండు లక్షలు ఇచ్చాడని చెప్పాడు. డబ్బులకు ఆశ పడి ప్రజలకు, పార్టీకి ద్రోహం తలపెటిన కోర్సా రమేష్‌ను 2021 డిసెంబర్‌లో తెలంగాణ–ఛత్తీస్‌ఘడ్ బార్డర్‌లో ఖతం చేయడం జరిగింది.

తెలంగాణ, ఛత్తీస్‌గడ్ సరిహద్దులో ఉన్న కోర్సా రమేష్ శవాన్ని ఎవరు పోస్టుమటం చేయకపోవడంతో ఆగ్రహించిన ఆదివాసీ ప్రజలంతా కలిసి పోలీసులు ఆదివాసీలకు డబ్బు ఆశ చూపించి పోలీస్ ఇన్ఫార్మర్స్‌గా మార్చుకొని వాడుకొని చివరికి పోస్టుమటం కూడా చేయలేదని భద్రాచలం–వెంకపురం రోడ్డుపై శవాన్ని పెట్టి ధర్నాకు దిగడంతో ములుగు జిల్లా ఏటూరునాగారం ఏఎస్‌పీ వచ్చి కోర్సా రమేష్ కుటుంబానికి నష్ట పరిహారం ఇస్తామని బుజ్జగించి పోస్టుమటం చేయించడం జరిగింది.

కోర్సా రమేష్ పోలీస్ ఇన్ఫార్మర్‌ని శిక్షించడంతో ఆదివాసీ ప్రజలపై, ఏరియా, డివిజన్ ప్రజలపై మంచి ప్రభావాన్ని వేసింది.

### రాజకీయ ప్రచారం

మార్చి 8 అంతర్జాతీయ మహిళ దినం సందర్భంగా, మార్చి 23 నుండి 29 వరకు సామ్రాజ్యవాద వ్యతిరేక వారాన్ని గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు జరుపుకోవాలని డివిజన్ పేరుతో ప్రతిక ప్రకటన ఇవ్వడం జరిగింది. వెంకటపురం–వాజేడు ఏరియాలో మార్చి 8 కరపత్రాలు, పోస్టర్స్ వేస్తూ ప్రచారం చేయడం జరిగింది.

గోదావరిలో ఇసుకను అధికారులతో కుమ్మకై ఇసుకను అక్రమంగా తరలిస్తూ ఆదివాసీ సోసైటీలకు, ప్రజలకు డబ్బులు ఇవ్వకుండా ఎగొడుతున్న ప్రభాకర్ చౌదరి, ......., లపై పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగింది. మానేరు నదిపై ఇసుక పేరుకుపోయ్యిందనే పేరుతో మైనింగ్ అధికారులు కలెక్టర్‌కు తప్పుడు నివేదికలు ఇచ్చి ఇసుక కాంట్రాక్టులు ఇవ్వాలని చెప్పారు. కాంట్రాక్టు ఇవ్వడం పూర్తికాక ముందే ఇసుకను తరలిస్తున్నారు. అక్రమంగా ఇసుక తరలించడానికి వ్యతిరేకంగా, కాంట్రాక్టులు రద్దు చేయాలని పత్రిక ప్రకటనలు ఇవ్వడం జరిగింది.

మహదేవపూర్ మండలం పలుగులలో గత కొంత కాలం నుంచి దళితులు సాగు చేసుకుంటున్న భూమిని ఆక్రమించి ఇసుక కాంట్రాక్టర్లు వారి భూమిలో ఇసుక పోయడాన్ని బందు పెట్టాలని పత్రిక ప్రకటిన ఇవ్వడం జరిగింది.

తునికాకు కట్ట రేటు 3 రూపాయలు పెంచాలని ఆకు కోసే సమయంలో ప్రమాదవశాత్తు గాయాలైన, చనిపోయిన వాళ్లకు నష్ట పరిహారం ఇవ్వాలని పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగింది.

### చమురు ధరలు తగ్గించాలని ధర్నా

కేంద్ర ప్రభుత్వం చమురు ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ములుగు పట్టణంలో ప్రజలు ర్యాలీ నిర్వహించారు. దేశంలో పెట్రోలు, డీజిల్‌తో పాటు వంట గ్యాస్ ధరలు రోజురోజుకు ఆకాశన్నంటుతున్నాయని, వెంటనే తగ్గించాలని, కార్పొరేట్ వ్యక్తులకు కొమ్ముకాయడం కోసం ప్రధాని దేశ ప్రజలపై భారం మోపుతున్నారని విమర్శించారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నా దేశంలో ఇలాంటి పరిస్థితి ఉండడం కేంద్ర ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనమన్నారు.

### ధాన్యం కోతలపై రైతుల ఆందోళన

కొండంపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ఆందోళనకు దిగారు. బస్తాకు 3 నుంచి 4 కిలోల చొప్పున కోతలు విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనల పేరుతో మిల్లర్లు దోచుకుంటున్నారంటూ లారీలను అడ్డుకొని నిరసన తెలిపారు. అకాల వర్షాలతో దిగుబడి తగ్గిందని, పంటను అమ్ముకునేందుకు రోజుల తరబడి కేంద్రంలో నిరసిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆందోళన కొనసాగించారు.

### ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి. రోజురోజు రైతుల జీవితాలతో బీజేపి, టీఆర్ఎస్ పార్టీలు చెలగాటమాడుతున్నాయి. పంటల కొనుగోలులో ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటూ అన్నదాతలను గందరగోళానికి గురి చేస్తున్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వాలు కొనకుండా రైతులను మోసం చేస్తున్నారు. పోడు సమస్య వున్న మండలాలను, గ్రామాలను పోడు జాబితాలో చేర్చకుండా పోడు సాగుదారులకు నష్టం చేస్తున్నారు. బీజేపి, టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకే తాను ముక్కలని వీటి విధానాలన్నీ ఒక్కటే. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడమే మార్గం.

### 317 జీవో రద్దు చేయాలని ఉపాధ్యాయుల ధర్నా

జీవో 317 వెంటనే రద్దు చేయాలని ఉపాధ్యాయులు ఆందోళన చేపట్టారు. సీనియారిటీ జాబితాల్లో పొరపాట్లు జరిగాయని కౌన్సిలింగ్ సరిగా చేయడం లేదని రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేశారు. ఉపాధ్యాయుల కేటాయింపుల్లో సీనియారిటీ జాబితాలో జరిగిన తప్పులను సవరించాలని కామారెడ్డి కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా చేశారు. 317 జీవో ద్వారా తమకు స్థానికత లేకుండా చేశారని, నిజామాబాద్ నుంచి కామారెడ్డి జిల్లాకు దాదాపుగా 600 మందికి పైగా టీచర్లను బలవంతంగా పంపించారని అన్నారు. సీనియర్లకు మంచి స్థానలను కేటాయించి జూనియర్లకు మారుమూల ప్రాంతాలను ఇచ్చారని ఆరోపించారు. 317 జీవోలను రద్దు చేయాలని నిర్మల్‌లో ఉపాధ్యాయులు రాస్తారాకో నిర్వహించారు. 317 జీవో రాజ్యాంగ విరుద్ధమని ఉమ్మడి అదిలాబాద్ వ్యాప్తంగా బంద్ పాటించారు. జూనియర్ లెక్చరర్లు, డిగ్రి అధ్యాపకులను ఇష్టమొచ్చినట్లు కేటాయిస్తున్నారని ఇంటర్ బోర్డ్ ముందు ధర్నా చేశారు. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం నాన్‌లోకల్ అభ్యర్థులు ఐదు శాతం మించి ఉద్యోగాలు పొందడానికి అవకాశం లేనప్పటికీ దానికి భిన్నంగా కేటాయింపులను జరుపుతున్నారని ఆరోపించారు. 317 జీవోను రద్దు చేసి ఖాళీగా వున్న 75 శాతం పోస్టులను నిరుద్యోగ యువతతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుని నిరసిస్తూ సచివాలయాన్ని ఉపాధ్యాయులు ముట్టడి చేశారు.

### కలెక్టరేట్ ముట్టడి

జీవో 317 అమలు ద్వారా నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందని వెంటనే దీన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు కలెక్టరేట్‌ను ముట్టడించారు. దీనికి ముందు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టరేట్‌ను ముట్టడించారు. పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా కలెక్టరేట్ కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. దీనితో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. రాష్ట్రంలో జోనల్ వ్యవస్థ అమల్లో భాగంగా ఉద్యోగాల సర్దుబాటు కోసం ప్రభుత్వం విడుదల చేసిన జీవో 317 లోప భూయిష్టంగా ఉందన్నారు. ఈ జీవో ద్వారా నూతనంగా ఏర్పడిన జిల్లాల్లోని నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. వెంటనే జీవోను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### ఉపాధ్యాయుల కోసం రోడ్డెక్కిన విద్యార్థులు

కిష్టాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించాలని మండల కేంద్రంలోని రేండ్లగూడ స్టేజీ వద్ద ప్రధాన రహదారిపై విద్యార్థులు రాస్తారోకో చేపట్టారు. విద్యార్థులు వినకపోవడంతో వారి తల్లిదండ్రులతో పోలీసులు వాగ్వాదానికి దిగారు. కిష్టాపూర్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఇంగ్లీషు మీడియాంలో 650 మంది విధ్యార్థులు ఉన్నారని 28 మంది ఉపాధ్యాయులు ఉడాల్సిన పాఠశాలలో కేవలం 15 మంది ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు, పీఈటి మాత్రమే ఉన్నారని తెలిపారు. రోజుకు మూడు తరగతులు ఖాళీగా వుంటున్నాయని, దీంతో చదువు ఎలా సాగుతుందని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయుల్లో 9 మందిని బదిలీ చేయగా, ఇప్పటి వరకు కేవలం ఆరుగురు ఉపాధ్యాయులను కేటాయించారని, మరో ముగ్గురు ఉపాధ్యాయులు రాకపోవడంతో ఖాళీగా వుంటున్నామని విద్యార్థులు పేర్కొన్నారు. కలెక్టర్ వస్తేనే రాస్తారోకో విరమిస్తామని తేల్చి చెప్పారు. ఎంఈఓ రాస్తారోకో వద్దకు రావడంతో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని మీరు ఇప్పుడు ఎందుకు వచ్చారని నిలదీశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను కేటాయిస్తామని హామీ ఇచ్చాకే రాస్తారోకో విరమించారు.

### జీఎస్‌టి రద్దుచేయాలని దేశ వ్యాప్తంగా ఆందోళనలు

కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్ర ఉత్పత్తి రంగాన్ని జీఎస్‌టి పరిధిలో చేర్చడమే కాకుండా ఐదు శాతం వున్న పన్నును 12 శాతానికి పెంచడం అన్యాయమని జీఎస్‌టి పెంపుతో చేనేత రంగంపై ఆధారపడ్డ సుమారు 32 లక్షల కుటుంబాలు ఉపాధి కోల్పోయి వీదిన పడతామని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం విధించిన 12 శాతం జీఎస్‌టిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులు తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, కెరళ, కర్ణాటక రాష్ట్రాలలో నిరసనలు

చేపట్టారు.

### రైతుల రాస్తారోకో

ధాన్యం కొనుగోలులో జరుగుతున్న జాప్యంపై రైతులు కన్నెర్ర జేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తరలించి రోజులు గడుస్తున్నా ఏవో సాకులు చెబుతూ కొనుగోలు చేయడం లేదని మెదక్ జిల్లా రైతులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణ శివారులోని 161వ జాతీయ రహదారిపైకి ర్యాలీగా వెళ్లి అక్కడ బైఠాయించి రాస్తారోకో చేశారు. ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ ధాన్యాన్ని రోడ్డుపై పోసి నిప్పు పెట్టారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. తమ గోడుని ఎవరికి చెప్పుకోవాలని రైతులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కారం అయితేనే ఆందోళన విరమిస్తామని రోడ్డుపై భీష్మించుకు కూర్చున్నారు.

**కాటారం:** ధాన్యం కొనుగోళ్లలో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రైతుల ఆందోళనలు చేశారు. వడ్లను కొనుగోలు కేంద్రాలకు తెచ్చి రోజులు గడుస్తున్నా కాంటలు వేయడం లేదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద కాటారం, మంథని ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో చేశారు. మొలకెత్తిన ధాన్యాన్ని రోడ్డుపై పోసి నిప్పు పెట్టారు. వడ్లు కొనుగోలు చేస్తారా... చావ మంటారా? అని పురుగు మందు డబ్బాలను పట్టుకొని ఆందోళనకు దిగారు. వడ్లను తెచ్చి 15 రోజులు అవుతున్న కాంటలు పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ జగిత్యాల జిల్లా గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ వద్ద రైతులు బైఠాయించారు. మిల్లర్లు దోపిడికి పాల్పడుతున్నారని బీర్‌పూర్ మండలం తుంగూరులోని ప్రధాన రహదారిపై అన్నదాతలు రాస్తారోకో చేశారు. యాసంగిలో ధాన్యం కొనుగోలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. సుమారు 1000 మంది రైతులు ప్లకార్డులతో భారీ ప్రదర్శన చేశారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంకు ర్యాలీగా వెళ్ళి అక్కడ బైఠాయించారు.

## కొమరంభీం - మంచిర్యాల డివిజన్ రిపోర్టు

### విజయవంతమైన సింగరేణి కార్మికుల సమ్మె

సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సింగరేణి కార్మికులు సమ్మెకు దిగారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 88 బొగ్గు బ్లాకులను వేలం వేయాలని నిర్ణయించగా అందులో సింగరేణి పరిధిలోకి వచ్చే ఖమ్మం జిల్లాలో రెండు మంచిర్యాల జిల్లాలో రెండు బొగ్గు బ్లాకులున్నాయి. కేంద్ర సర్కారు చర్యలను కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ, నాలుగు బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. దీనితో పాటు భూగర్భ గనులను, భూగర్భ గనుల్లో ఒపెన్ కాస్టుల్లో బొగ్గు తీసే పనులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమ్మెతో ప్రభుత్వం దిగివచ్చి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ ఆపుకున్నది.

### ప్రభుత్వ కళాశాలలో సౌకర్యాలు కల్పించాలని విద్యార్థుల నిరసన

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సౌకర్యాలు కల్పించాలని కోరుతూ విద్యార్థులు నిరసన చేశారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కళాశాలలో మౌలిక సౌకర్యలను కల్పించాలని, కళాశాల భవనం శిధిలావస్థకు చేరుకుందని, గదుల్లోని స్లాబ్ పెచ్చులూడుతుందని, దీనితో విద్యార్థులు భయందోళన చెందుతున్నారని అన్నారు. ఒకేషనల్ చదువుకునే విద్యార్థులకు ప్రాక్టికల్ పరికరాలు లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా కళాశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### పోడు పట్టాల కోసం ఆదివాసుల ఆందోళన

దండెపల్లి మాకులపేట పంచాయతి పరిధిలో కొయ్యపోశగూడ గ్రామానికి చెందిన గిరిజనులు అటవీ సమీపంలో సర్వే నెంబర్ 26లో పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆందోళన చేశారు. నిరుపేదలైనా తమకు ఉండేందుకు ఇండ్లు లేవని, అటవీపైన ఆధారపడి జీవిస్తున్నామని, ఇంటి స్థలాలు కేటాయించాలని పోడు భూముల్లో బైఠాయించారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని నిరసన వ్యక్తం చేశారు.

### ఉటుపల్లిలో ఆదివాసుల ఆగ్రహం

కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ మండలం ఉటుపల్లి గ్రామంలో ఆదివాసులు గత దశాబ్దాలుగా అటవీ భూమిని నరికి పోడు వ్యవసాయం ద్వారా సాగుచేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. పోడు భూముల పట్టాల కోసం గత కొన్ని సంవత్సరాల నుండి రెవెన్యూ అధికారులకు పిటిషన్లు పెట్టుకున్న, కలెక్టర్ ఆఫీస్‌ల చుట్టూ తిరిగిన పోడు భూములకు ఇప్పటి వరకు పట్టాలు ఇవ్వలేదు. ప్రభుత్వం హరితహారం పేరుతో ఆదివాసులు సాగు చేసుకుంటున్న పోడు భూములను అటవీ అధికారుల ద్వారా ఉటూపల్లి గ్రామంపై దాడులు చేపించడానికి ఉసిగొల్పింది.

నిబంధనల పేరుతో ఆదివాసులపై వత్తిడి తీసుకొస్తూ అడవి నుండి వంట చెరుకును తీసురావటాన్ని అడ్డుకోవడం, పశువులను మేత కొరకు అడవిలో రానివకుండ చుట్టూ కంచెలు వేయటం అకారణంగా ఆదివాసులపై కేసులు పెట్టి జైళ్లోకి పంపడం చేస్తున్నారు. దీంతో ఉటుపల్లి గ్రామస్థులు ఆ గ్రామానికి వచ్చిన యఫ్‌బీఓ అధికారిని, అటవీ శాఖ సిబ్బందిని నిలదీసి వాగ్వివాదానికి దిగ్గారు. దీన్ని సహించని అటవీ సిబ్బంది ఆదివాసులపై దాడి చేయడంతో కోపోద్రిక్తులైన ఆదివాసీ మహిళలు చేతికి అందిన కర్రలతో తిరిగి దాడి చేయడంతో యఫ్‌బీఓ అధికారిని, అటవీ సిబ్బంది తోక ముడిచి వెళ్ళిపోయారు. ✪



సంఘటితం అవుతున్న బస్తర్ ఆదివాసీలు



అదిలాబాద్ కలెక్టరేట్‌లో ఉద్యోగుల విభజనను పరిశీలిస్తున్న అధికారులు



సింగరేణి కార్మికులు




పీఎస్ ముందు ధర్నాకు దిగిన జర్నలిస్టులు

# ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రెండు రోజుల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసిన భారత కార్మిక వర్గానికి విప్లవ జేజేలు

ప్రభుత్వం వ్యాపారం చేయదని బ్రాహ్మణీయ హిందుత్వ మతోన్మాద బీజేపీ మోడీ గవర్నమెంట్ దగుల్బాజి మాటలు చెప్తు ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మివేస్తున్న దేశ భక్తి ముసుగులో వున్న దేశ ద్రోహులు వీళ్ళు.

బీజేపీ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మార్చి 28, 29న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపు భారత కార్మిక వర్గం వేసిన గొప్ప ముందడుగు – దోపిడీ పాలక వర్గాలకు ఒక హెచ్చరిక.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు, కార్మిక చట్టాల్లో మార్పులకు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా రెండు రోజుల సార్వత్రిక సమ్మెలో జమ్మూకాశ్మీర్, సిక్కిం, అస్సాం, హర్యానా, ఢిల్లీ, పశ్చిమ్ బెంగాల్, ఝార్ఖండ్, బీహార్, పంజాబ్, అరుణాచల్‌ప్రదేశ్, మేఘాలయ, రాజస్థాన్, గోవా, కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో సమ్మెకు ప్రజలు పూర్తి మద్దతు తెలిపారు.

దేశ వ్యాప్తంగా సమ్మెలో పాల్గొన్న కార్మికులు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వెంటనే విరమించుకోవాలని ఉపాధి హామీ పథకం (యమ్‌యన్‌ఆర్‌ఈజీఏ) క్రింద పని చేసే కూలీలకు వేతనాలు పెంచాలని, కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలని వేలాది ప్రదేశాల్లో కార్మికులు రోడ్లు, రైల్వే ట్రాక్స్ పైకి వచ్చి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. రైల్వే, రక్షణ శాఖ ఉద్యోగులు దేశ వ్యాప్తంగా వెయ్యికి పైగా అనేక చోట్ల ప్రదర్శనలు చేశారు.

తెలంగాణలో రాజధానితో పాటు పలు జిల్లా కేంద్రాల్లో సంఘటిత, అసంఘటిత కార్మికులు, ఉద్యోగులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా బ్యాంకులు, భీమా సంస్థలు, అంగన్ వాడీలు, ఆశాలు, జ్యూట్, ప్లాంటేషన్ రంగాలలో, విద్యుత్ కార్యాలయాల వద్ద మానవహారం, రాస్తారోకోలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు.

సింగరేణిలో నాలుగు బొగ్గు బ్లాకులను అమ్మివేసి యాభైవేల కోట్ల రూపాయలు దండుకోవాలనుకునే టీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాల అక్రమాలకు వ్యతిరేకంగా సింగరేణి కార్మిక వర్గం సార్వత్రిక సమ్మెలో అత్యంత మిలిటెంట్‌గా పాల్గొన్నది. భారత కార్మిక వర్గం తలపెట్టిన రెండు రోజుల సార్వత్రిక సమ్మెతో మంచిర్యాల జిల్లాలోని సింగరేణి ప్రాంత గనుల్లో లక్ష పదివేల మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి ఆగిపోయింది. కొత్తగూడెం జిల్లా మైన్స్, డిపార్టుమెంట్స్‌లలో కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లాలో సింగరేణి కార్మికులు విధులను బహిష్కరించారు. రాంగుండం రిజియన్‌లో ఆరు భూగర్భ గనులు, నాలుగు ఓసీపీల్లో బొగ్గు ఉత్పత్తిని నిలిపివేశారు. భూపాలపల్లి జిల్లాలో సింగరేణి కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. సింగరేణి కార్మికుల సమ్మెతో నాలుగు లక్షల మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. దేశ వ్యాప్త కార్మికులతో పాటు రెండు రోజుల సార్వత్రిక సమ్మెలో సింగరేణి కార్మికులు అందరు పాల్గొన్ని సింగరేణిలో 26 భూగర్భ గనులు, 14 ఓపెన్ కాస్టు గనులలో కార్మికులు పనులను బంద్‌పెట్టి సమ్మెను విజయవంతం చేశారు.

బీజేపీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి (ఏడేళ్ల పరిపాలనలో) నయా ఉదారవాద విధానాలను దూకుడుగా అమలు చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నది. కార్పొరేట్లకు,



సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసిన కార్మిక వర్గం

పెట్టుబడుదారులకు లాభాలను దోచిపెట్టడానికి మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం సమరశీల పోరాటాలు చేసి, త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్‌గా తీసుకువచ్చి కార్మిక హక్కులను హరించివేసి కోట్లాది మంది కార్మికులకు నిల్వ నీడ లేకుండా చేసింది. పెట్టుబడుదారులకు అనుకూలంగా పొదుపు చర్యల పేరుతో కార్మిక వేతనాలు, సంక్షేమం, ఉద్యోగ భద్రతలకు కోతలు పెట్టి కార్పొరేట్ లాభాలు పెంచే చర్యలు తీసుకుంటుంది.

ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ సంపదలను సామ్రాజ్యవాద బహుళజాతి సంస్థలకు, కార్పొరేట్లకు దళారీ నిరంకుశ బడా బూర్జువాలైన అంబానీ, ఆదానీ, వేదాంత, టాటా, బిర్లా, గొయెంక, డాల్మియ లాంటి దేశ ద్రోహులకు అప్పగిస్తున్నది.

ప్రభుత్వ రంగ సంస్థలైన గనులు, బ్యాంకు, ఆర్‌టీసీ, కోల్ ఇండియా మైన్స్, సింగరేణి బొగ్గు బ్లాకులు, విశాఖ స్టీల్ ప్లాంట్,టెలికామ్, విమానాశ్రయలు, ఓడరేవులు, రోడ్లు, విద్యుత్ తదితర రంగాలను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తున్నది. నిత్యావసర ధరలు రోజు రోజుకు పెంచుతూ సామాన్యుల నడ్డి విరుసున్న పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఆశాలు, అంగన్‌వాడీలు, గ్రామ పంచాయితీ, కాంట్రాక్టు కార్మికులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు, కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండ వారి రక్తాన్ని పిండుకుంటుంది. అసంఘటిత కార్మికులను నిలువు దోపిడీ చేస్తుంది. వలస కార్మికులను రోడ్ల మీదకు నెట్టి వేసింది.

బ్రాహ్మణీయ హిందుత్వ మతోన్మాద బీజేపీ మోడీ ప్రభుత్వం కార్పొరేట్ ఎజెండాతో దేశ ప్రజలపై జరుపుతున్న దాడికి వ్యతిరేకంగా, ప్రభుత్వ రంగసంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి వ్యతిరేకంగా, దేశ సంపదలను సామ్రాజ్యవాదులకు, బహుళజాతి సంస్థలకు, కార్పొరేట్లలకు, దేశ ద్రోహులైన దళారీ నిరంకుశ బడా బూర్జువాలకు కారుచౌకగా అప్పగించడానికి వ్యతిరేకంగా రెండు రోజుల సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసిన భారత కార్మిక వర్గానికి విప్లవ జేజేలు. కార్మికులు తలపెట్టిన రెండు రోజుల సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలియజేసిన రైతాంగానికి, మహిళలకు, మత మైనార్టిలకు, విద్యార్థులకు, యువకులకు అన్ని సెక్షన్ల ప్రజలకు, ప్రజాస్వామికవాదులకు, అభ్యుదయ వాదులకు, సామాజిక కార్యకర్తలకు, మేధావులకు విప్లవ జేజేలు

సంఘటిత, అసంఘటిత కార్మికులారా, ఉద్యోగులారా! రెండు రోజుల దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక హెచ్చరిక మాత్రమే, దీనితో సమస్యలు పరిష్కారం కావు. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక మూడు వ్యవసాయ చట్టాలు రద్దు అయ్యేంత వరకు సమరశీలంగా పోరాడి బీజేపీ మోడీ ప్రభుత్వం మెడలు వొంచి రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేపించిన పోరాట స్ఫూర్తితో కార్మికవర్గం హక్కులు సాధించుకునే వరకు సమరశీలంగా నిరవధిక సమ్మె పోరాటాలకు సిద్ధం కావాలి.